

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
14-1-2025 మంగళవారం సంపుటి: 30 సంచిక: 347 పేజీలు: 14 వెల: 6.50

క్రౌడ్ ఫండింగ్‌లో సిఎం అతిశికి ఒక్కరోజే రూ. 19.26 లక్షలు 5లో
భారత్ సరిహద్దు సమీపంలో చైనా సైనిక విన్యాసాలు!



## శుభాకాంక్షలు

మా పాఠకులు,
ప్రకటనకర్తలు, ఏజెంట్లు,
శ్రేయోభిలాషులకు
సంక్రాంతి
శుభాకాంక్షలు
-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్

**సెలవు**
సంక్రాంతి పర్వదినం సందర్భంగా 'వార్త' కార్యాలయానికి 14వ తేదీ మంగళవారం సెలవు. 15వ తేదీ బుధవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం 16 వ తేదీ గురువారం



# అభివృద్ధిలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం

## విద్య, వైద్యం, తాగునీటి రంగాలకూ పిపిపి, ఏప్రిల్ ఒకటి నుంచి అమలు

**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** అభివృద్ధి పథకాలన్నీ పిపిపి (పబ్లిక్ ప్రైవేటు భాగస్వామ్యం) విధానంలోనే అమలు చేసేందుకు రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని సిఎం చంద్రబాబు ఎక్స్ వేదికగా స్పష్టం చేసారు. ఇప్పటికే పి4 విధాన పత్రాన్ని చంద్రబాబు ప్రజలకు వెల్లడించారు,సామాజిక మాధ్యమాల్లో సవివరణ ఇచ్చారు. ఇదే క్రమంలోప్రజా, ప్రైవేటు భాగస్వామ్యంతోనే రాష్ట్రంలో అభివద్ధి పథకాలు అమలు చేస్తామని తాజాగా తెలిపారు. ఆయన అన్ని శాఖలకూ ఒక కార్యచరణను నిర్దేశించినట్లు తెలిపారు. గతంలోనూ పిపిపి విధానం అమలులో ఉన్నప్పటికీ ఇప్పుడు మాత్రం ఎక్కువగా ఈ విధానంతోనే ముందుకెళ్లాలని నిర్ణయించింది. గతంలో పరిశ్రమల ఏర్పాటులో మాత్రమే కనిపించిన పిపిపి విధానం ఇప్పుడు విద్య, వైద్యం, తాగునీరు వంటి అత్యవసర రంగాలకు కూడా విస్తరించాలని యోచిస్తోంది. వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి పిపిపి విధానాన్ని విస్తృతం చేసేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారభించింది. ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరంలో ఈ విధానానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించినట్లు తెలిసింది.

అన్ని శాఖలు తమ పరిధిలోని అభివృద్ధి కార్యక్రమాలు, పనులపై ప్రతిపాదనలు కూడా సిద్ధం చేయాలని దిశానిర్దేశం చేసినట్లు తెలిసింది. సాధారణంగా పరిశ్రమలు ఏర్పాటుచేసేందుకు ముందుకు వచ్చే వారికి ప్రభుత్వం తరపున భూమి ఇవ్వడం, అవసరమైన నీరు, రోడ్ల అనుసంధానం వంటి చర్యలు తీసుకుంటోంది. ఆతరువాత ఆయా సంస్థలు పరిశ్రమల స్థాపనకు చర్యలు తీసుకుంటాయి. దీనినే పిపిపి విధానంగా చెబుతుంటారు. కొన్ని పరిశ్రమల్లో ప్రభుత్వం కూడా తన వాటా నిధులను పెడుతుంది. తద్వారా వీటిని కూడా పిపిపి విధానంగానే పరిగణిస్తారు. కొత్తగా మాత్రం అత్యంత కీలక రంగాల్లో కూడా ఇదే విధానాన్ని అమలు చేయాలని నిర్ణయించడంతో ఆయా రంగాలు పూర్తిగా ప్రైవేటు చేతుల్లోకి వెళ్లిపోయే పరిస్థితి ఉంటుందన్న విమర్శలు వస్తున్నాయి. తాజాగా చేస్తున్న ఆలోచనలో విద్య, వైద్యం, తాగునీరు, గృహ నిర్మాణం, రవాణా అనుసంధానం వంటివి కూడా పిపిపి విధానంలోకి తీసుకురానున్నారు. ఆయా రంగాలకు చేసే ఆర్థికసాయం విషయంలో పిపిపి విధానానికి ప్రాధాన్యత ఇచ్చేలా ఉండాలని అన్ని శాఖలకూ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. కాగా, బడ్జెట్ ప్రతిపాదనల్లో రాష్ట్ర అభివృద్ధి ప్రాజెక్టులు, ఎక్స్‌టర్నల్లీ ఎయిడెడ్ ప్రాజెక్టులు, హడ్కో, నాబార్డ్ ఆర్థిక సాయంతో అమలుచేసే పథకాలపైనా సూచనలు చేస్తూ అవకాశం ఉన్నంత వరకు పిపిపి విధానాన్ని అమలు చేయాలని నిర్దేశించామన్నారు.ఆరోగ్యం, ఆదాయం, ఆనంద ఆంధ్రప్రదేశ్ కోసం ప్రతి ఒక్కరూ సంకల్పం తీసుకుందామని విజ్ఞప్తి చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1995లో తాను పబ్లిక్ ప్రైవేట్‌పార్ట్‌నర్‌షిప్‌ను ప్రతిపాదించానని గుర్తుచేశారు. దీనివల్ల సామాన్య రైతు కుటుంబం నుంచి వచ్చిన వాళ్లు కూడా ఉన్నత స్థానాలకు చేరుకున్నారని, గ్లోబల్ సిటిజన్‌గా, గ్లోబల్ లీడర్లు అవుతున్నారని చెప్పారు.

ఇప్పటికీ లక్షల కుటుంబాలు పేదరికంలోనే మగ్గుతున్నాయని, కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం ఏపీలో గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎంతో మంది కటిక పేదరికంలో ఉన్నారని చెప్పారు. వారికి విద్య, వైద్యం, పౌష్టికాహారం, మంచినీరు.. వంటి కనీస అవసరాలకు కూడా నోచుకోలేకపోతున్నారని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

పేద వర్గాల చదువులు, ఉపాధి అవకాశాలు, నైపుణ్యం పెంచుకోవడానికి సహకరిస్తే ఆయా కుటుంబాలు అన్ని రకాలుగా నిలబడతాయని చంద్రబాబుచెప్పారు. సమాజంలో తమకు లభించిన అవకాశాలను అందిపుచ్చుకుని >>2

# వైభవంగా మహాకుంభ్ ఆరంభం



**ప్రయాగరాజ్, జనవరి 13:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక పండుగ మహాకుంభమేళా సోమవారం ఘనంగా ప్రారంభం అయింది. గంగా యమున సరస్వతి నదుల సంగమ ప్రదేశం ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్‌కు భక్తులు పోటెత్తారు. పుష్యపౌర్ణమి అయిన సోమవారం తెల్లవారుజామునుంచే లక్షలాదిమంది భక్తులు త్రివేణి సంగమానికి చేరుకుని పవిత్రస్నానాలు చేస్తుశారు. భక్తుల పూజలతో ఈ ప్రాంతం దేదీప్యమానంగా వెలుగుతోంది. ఉదయం 7.30 గంటలవరకే దాదాపు 35 లక్షలమంది ఇక్కడ పవిత్రస్నానాలు ఆచరించారని ప్రయాగరాజ్ మహాకుంభ్ కమిటీ ప్రకటించింది. 45రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి దేశ విదేశాలనుంచి కోట్లాదిమంది భక్తులు పర్యాటకులు రానున్నారు. మొత్తం 40 కోట్లమంది వస్తారని యుపి ప్రభుత్వం అంచనావేస్తోంది. భక్తులకు మెరుగైన సౌకర్యాలతోపాటు భద్రత కల్పించేందుకు రాష్ట్రప్రబుత్వం అన్ని ఏర్పాట్లుచేసింది. నదిలో నిరంతరం పహారా కాసేందుకు ప్రత్యేకంగా తేలియాడే పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటుచేసారు. అటు చిన్నచిన్న పడవలపై భద్రతా సిబ్బంది పెట్రోలింగ్ కూడాచేస్తున్నారు. భారతీయ >>2

## నలుగురు పిల్లల్ని కంటే రూ. లక్ష నజరానా

మధ్యప్రదేశ్ పరశురామ్ కల్యాణ్ బోర్డు కొత్త స్కీం

5లో

## తెలుగు వాకిళ్లలో
# భోగి మంటల సందడి



**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగునాట సంక్రాంతి సందడి మొదలైంది.సోమవారం తెల్లవారు జామునుంచే రాష్ట్రంలో సంక్రాంతి సందడి కనిపిస్తోంది. భోగి మంటలు గుండెల నిండుగా ఆనందరాగాన్ని పలికిస్తున్నాయి. సంక్రాంతి శోభతో తెలుగు లోగిళ్లు వెలుగులీనుతున్నాయి. భోగభాగ్యాల భోగిని సంక్రాంతిని ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు.

భోగి పర్వదినాన ఊరూవాడా తెల్లవారు జామునే సందడి నెలకొంది. ఏడాదంతా సుఖశాంతులతో ఉండాలని, నవ ధాన్యాలు, సిరి సంపదలు కలగాలని కోరుకుంటూ, భోగి మంటలు వేశారు. కొత్త కాలానికి స్వాగతం పలుకుతూ, భోగిమంటల చుట్టూ చిన్నా పెద్దా కేరింతలు కొట్టారు. విజయవాడలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇతర రాష్ట్రాల్లో స్థిరపడిన వారే కాక దేశ విదేశాల్లో ఉన్న తెలుగు వారు సైతం ఇందులో పాల్గొని ఉత్సాహంగా గడిపారు. మన సంస్కృతి సాంప్రదాయాలు నేటి తరానికి అందించాలనే లక్ష్యంతో వారిని దీనిలో భాగస్వామ్యం చేశారు. పిల్లలకు పండగ విశిష్టత, సంప్రదా >>2

# 'నామినేటెడ్'కు కసరత్తులు షురూ

**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం మూడో విడుత నామినేటెడ్ పోస్టుల భర్తీ చేసేందుకు పూర్వరంగం సిద్ధం చేసింది.ఇందుకు సంబంధించి సిఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్,బిజెపినేత,మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో పలు పర్యాయాలు మంతనాలు జరిపారు.సాధ్యమైనంత వరకు వారం,రెండు వారాల గడువుల లోపల ఈ పోస్టులను భర్తీ చేస్తారు.ఈ పర్యాయం ఆయా కార్పొరేషన్ చైర్మన్లు,డైరెక్టర్లు పోస్టులను ప్రకటించే అవకాశం ఉంది. సిఎం చంద్రబాబు ఆదేశాలను అనుసరించి ఆయా కార్పొరేషన్ పోస్టుల భర్తీ విధానాన్ని ప్రభుత్వ యంత్రాంగం వెల్లడించింది.

కార్పొరేషన్ చైర్మన్లు, కార్పొరేషన్ డైరెక్టర్లు/ బోర్డులను రెండు కేటగిరీలుగా వర్గీకరించింది. కేటగిరీలుగా వర్గీకరణ చేయడం పట్ల పదవులు పొందిన నేతలు పెదవి విరుస్తున్నారు. యాదవ, పద్మశాలీ కార్పొరేషన్లను, రాజమండ్రి, అన్నమయ్య అర్బన్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్లను ఎ కేటగిరిలో చేర్చారు. మిగిలిన కుల కార్పొరేషన్లు, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలను బి కేటగిరిలో చేర్చడం పట్ల పలు విమర్శలు వినవస్తున్నాయి. ఆర్‌టిసి జోన్ ఛైర్మన్లను కూడా ఎ కేటగిరి కింద ప్రభుత్వం చేర్చింది. ఈ మేరకు ప్రభుత్వం జిఓ ఎంఎస్ నెంబరు 8ని విడుదల చేసింది. కేటగిరి నామినేటెడ్ ఛైర్మన్‌కు నెలకు రూ.1.25 లక్షలుగా వేతనం నిర్ణయించారు. అలవెన్స్‌లు, సహాయ సిబ్బంది నియామకం, వారి జీతభత్యాలు మొత్తమ్మీద నెలకు రూ.2,77,500 డ్రా చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది. బి కేటగిరి ఛైర్మన్లు, బోర్డు ఛైర్మన్‌లకు నెలకు వేతనంగా రూ.60 వేలుగా నిర్ణయించారు. అలవెన్స్‌లు, సిబ్బంది జీత భత్యాలతో కలిపి మొత్తమ్మీద రూ.1,93,500 నెలకు డ్రా చేసే అవకాశం ఉంది. ఎ కేటగిరిగా పేర్కొన్న విభాగాల్లో డైరెక్టర్‌గా నియమించిన వారికి నెలకు రూ.20 వేలు వేతనంగా పేర్కొంది. బి కేటగిరి డైరెక్టర్లుగా ఎంత వేతనమనే విషయంపై ప్రభుత్వం స్పష్టతనివ్వాల్సి ఉంది. ఈ జాబితాలో కుల సంఘాలతో పాటు కీలకమైన ఆర్‌టిఐ ఛైర్మన్లు, ఎపిపిఎస్‌సి డైరెక్టర్లు, ప్రెస్ అకాడమీ, ఎస్‌విబిసి ఛానెల్ ఛైర్మన్, డిజిటల్ కార్పొరేషన్‌తోపాటు పలు కీలక విభాగాలకు సంబంధించిన ఛైర్మన్లకు చోటు దక్కవచ్చనే ప్రచారం జరుగుతోంది.

**కేటగిరి ఎ లో కార్పొరేషన్ బోర్డు**

## కార్పొరేషన్లకు కేటగిరీలు

20 సూత్రాల ఆర్థిక పథకం, ఎపిఎస్ఎంఇ, ఎపిఐఐసి, సివిల్ సప్లై కార్పొరేషన్, ఎపి మార్క్‌ఫెడ్, పద్మశాలీ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపిస్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపి టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపి అర్బన్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, లెదర్ ఇండిస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, సీడ్ ఎపి, శాప్, వక్ఫ్‌బోర్డు, ఎపి ట్రైకార్, ఎపిఎస్ఆర్‌టిసి, ఎపి మారిటైమ్ బోర్డు, ఎపి టిడ్కో, ఎపి హౌసింగ్ బోర్డు, ఎపి యాదవ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపి కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోయర్స్ ఫెడరేషన్ లిమిటెడ్, ఎపి ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, ఎపిఐడిసిఎల్, ఎపిఆర్‌డిసి, ఎపి స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్, ఎన్‌టిఆర్ వైద్యసేవ, స్వచ్ఛాంధ్ర ప్రదేశ్ మిషన్, అన్నమయ్య, రాజమండ్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు, తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి), ఎపిఎస్ఆర్‌టిసి విజయనగరం, విజయవాడ, నెల్లూరు, కడప జోన్ రీజిన్ బోర్డు ఛైర్మన్లను ఎ కేటగిరిలో ప్రకటించారు.

ఎపిటిపిసి, ఎపి శెట్టి బలిజ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపి గవర వెల్ఫేర్ కార్పొరేషన్, ఎపి కళింగ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపి కురుభ/కురుమ, వన్యకుల క్షత్రియ, ఎపి గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్, ఎపి స్టేట్ బయో డైవర్సీ బోర్డు, ఎపి స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ (ఎపిఎస్ఎఫ్ఎల్), ఎపిటిఎస్ఎల్, ఎపి ఎన్విరాన్‌మెంట్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్, ఎపి ఖాదీ, ఇలేజ్ ఇండిస్ట్రీస్ బోర్డు, ఎపి అగ్రికల్చరల్ మిషన్, ఆక్వాకల్చర్ డెవలప్‌మెంట్ అథారిటీ, ఎపి స్టేట్ బిల్డింగ్ అండ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వైజరీ కమిటీ, ఎపిస్టేట్ ఆర్గానిక్ ప్రొడక్ట్స్ సర్టిఫికేషన్ అథారిటీ, ఎపి ఉమెన్ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్, హ్యాండ్లూమ్ వీవర్స్ కో ఆపరేటివ్ సొసైటీ, అమలాపురం, బొబ్బిలి, బాపట్ల, చిత్తూరు, కర్నూలు, నెల్లూరు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు, ఎపి ఆర్యవైశ్య వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఎపి మాదిగ వెల్ఫేర్ కార్పొరేషన్, ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, ఎపి గిరిజన కో ఆపరేటివ్ కార్పొరేషన్ లిమిటెడ్‌లు బి కేటగిరి జాబితాలో ప్రభుత్వం పేర్కొంది.

## దావోస్‌కు సిఎం చంద్రబాబు బృందం

**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరగనున్న ప్రపంచ వాణిజ్య సదస్సులో పాల్గొనేందుకు సిఎం చంద్రబాబు నాయుడు పర్యటన ఖరారైంది. ఈ నెల 20 నుంచి 24 వరకు సిఎం చంద్రబాబు బృందం దావోస్‌లో పర్యటించనుంది. ఈ బృందంలో ఐటి మంత్రి లోకేష్, పరిశ్రమల మంత్రి టిజి భరత్, సిఎం సెక్రటరీ కార్తికేయ మిశ్రా, చీఫ్‌సెక్యూరిటీఆఫీసర్ శ్రీనాథ్ బండారు, ఆర్థికశాఖప్రిన్సిపల్‌సెక్రటరీ పీయూష్ కుమార్, ఐఅండ్‌సి డిపార్టుమెంట్ సెక్రటరీ యువరాజ్, ఎపిఇడిబి సిఇఒ సిఎం సాయికాంత్ వర్మ, కాకినాడ అర్బన్‌డెవలప్ మెంట్ అథారిటీ డైరెక్టర్ వికాస్ ముర్మట్ ఉన్నారు.

**ఐదుగురు ఐపిఎస్‌ల బదలీ**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. ఏపీలో ఐదుగురు ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. చింతపల్లి ఏఎస్పీగా నవజ్యోతి మిశ్రాకు పోస్టింగ్ ఇవ్వగా.. నంద్యాల ఏఎస్పీగా మందా జావలి ఆల్ఫోన్స్‌ను నియమించింది. కాకినాడ ఏఎస్పీగా పాటిల్ దేవ >>2

# మేం కలిసే పనిచేస్తున్నాం!

## భక్తులకు మరింత మెరుగైన సేవల కోసం సమష్టి కృషి

### తిరుమలలో టిటిడి ఛైర్మన్, ఇఓ, అదనపు ఇఓ సంయుక్త సమావేశం



సోమవారం తిరుమలలో టిటిడి ఇఓ, అదనపు ఇఓతో కలసి ఛైర్మన్ బిఆర్‌నాయుడు మీడియా సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

**తిరుమల,జనవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** దురదృష్టవశాత్తు... పొరబాటున కొందరి నిర్వాకం వల్ల తిరుపతిలో 8వతేదీ రాత్రి తొక్కిసలాట ఘటన జరిగిందని, అంతమాత్రాన పాలకమండలి,అధికారుల మధ్య విభేదాలు ఉన్నట్లు ప్రచారం చేయడం మంచిదికాదని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు ఒకింత అసహనంతో వెల్లడించారు.

తిరుమల తిరుపతి దేవస్థానంలో పాలకమండలి, అధికారులు కలసి పనిచేసినపుడే లక్షలాదిమంది భక్తులకు సౌకర్యవంతమైన సేవలందించగలమన్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న సామాన్య భక్తులకు త్వరితగతిన, మెరుగైన దర్శనం చేయించడానికి తామంతా కలసి పనిచేస్తున్నామని ఆయన నిర్మొహమాటంగా తెలిపారు.మా మధ్య భేదాభిప్రాయాలు లేవని, టిటిడిపై బురదజల్లే వార్తలు, అనవసరంగా దుష్ప్రచార వార్తలు రాసే వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పడం మరీ విశేషం. తిరుమల విషయంలో ఒకటికి రెండుసార్లు పరిశీలించి, సంబంధిత వ్యక్తుల నుండి వాస్తవ సమాచారాన్ని తెలుసుకుని వార్తలు రాయాలని సూచించారు. కొన్ని పత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో టిటిడి ఛైర్మన్‌కు, ఇఓకు మధ్య మనస్పర్థలు ఉన్నాయంటూ వార్తలు రాయడం సరికాదన్నారు.

సోమవారం మధ్యాహ్నం తిరుమల అన్నమయ్యభవనంలో టిటిడి ఇఓ జె.శ్యామలరావు, అదనపు ఇఓ చిరుమామిళ్ల వెంకయ్యచౌదరితో కలసి ఛైర్మన్ బిఆర్‌నాయుడు సమష్టిగా మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వచ్చే భక్తులకు మరింత మెరుగైన,పటిష్టమైన, పారదర్శకంగా సేవలు అందించేందుకు అందరూ కలసి సమష్టిగా నిర్ణయాలు తీసుకుంటున్నామని తెలిపారు. పాలకమండలిలో కూడా సమిష్టిగా చర్చించి నిర్ణయాలు తీసుకుంటున్నామని చెప్పారు. పాలకమండలి తీసుకునే నిర్ణయాలను అమలుచేయడంలో కొన్ని సాంకేతిక కారణాలతో ఆలస్యం కావచ్చేమోగానీ, తొందరపడి అసత్యప్రచారం చేయవద్దని మీడియాకు విజ్ఞప్తి చేశారు. తిరుమల విషయంలో మీడియా >>2





సోమవారం హైదరాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన పతంగుల పండుగ దృశ్యాలు

# మేం కలిసే పని-చేస్తున్నాం!

>> సిబ్బంది కూడా కొంత మంచి దృష్టితో ఉండాలని ఆయన కోరారు. వైకుంఠ ఏకాదశికి భక్తులకు మెరుగైన సేవలందించామన్నారు. విద్యుత్‌కాంతులు, పుష్పాలంకరణలు, చక్కటి క్యూలైన్ల నిర్వహణ, శ్రీవారి దర్శనం, అన్నప్రసాదాలు, లడ్డూప్రసాదాల నాణ్యత బావుందని పెద్దసంఖ్యలో భక్తులు అభినందనలు తెలిపారన్నారు. తిరుపతిలో జరిగిన తొక్కిసలాట ఘటనలో ఆరుగురు మరణించడం, 50మంది వరకు గాయపడటం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ,టిటిడిని, ప్రజలను ఎంతో బాధించిందన్నారు. ఇప్పటికే 31మందికి పరిహారం అందించామని, మరో 20మందికి రెండు మూడురోజుల్లో పరిహారం అందజేస్తామని ఛైర్మన్ వెల్లడించారు. ఇకపై చిన్నపొరబాట్లు కూడా జరగకుండా చాలా ముందు జాగ్రత్తతో సేవలు అందిస్తున్నామని బిఆర్‌నాయుడు తెలిపారు. ఇకనుండి దేవుడి గురించి,ఇక్కడ జరిగే మంచి కార్యక్రమాలు, నిత్యకైంకర్యాలు గురించి విస్తృత ప్రచారం చేయాలని ఆయన కోరారు.

**సమన్వయలోపం అస్సలు లేదు: ఇఒ శ్యామలరావు**

భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పన, మరింతగా మంచి పనులు చేపట్టే విషయంలో టిటిడిలో పాలకమండలిలో చర్చించి తీసుకునే నిర్ణయాలను అమలు చేయడం తమ బాధ్యత అని టిటిడి ఇఒ శ్యామలరావు తెలిపారు. ఛైర్మన్,ఇఒ మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవని, సమన్వయలోపం అస్సలు లేదన్నారు. గత ఆరునెలల కాలంలో భక్తులకు అన్నప్రసాదాలు, లడ్డూల నాణ్యత మెరుగుపరచడం జరిగిందన్నారు. దళారీ వ్యవస్థను పూర్తిగా అరికట్టగలిగామన్నారు. విజన్ డాక్యుమెంట్ 2047 ప్రకారం మాస్టర్‌ప్లాన్‌ను అమలుచేస్తున్నామన్నారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన సమయాల్లో వివిధ రంగాలకు చెందిన నిపుణుల నుండి సూచనలు, సహకారం తీసుకోవడం గత కొన్ని సంవత్సరాలుగా వస్తుందన్నారు. భక్తుల తొక్కిసలాట అంశం న్యాయవిచారణ పరిధిలో ఉందని, న్యాయవిచారణలో పూర్తి విషయాలు వెల్లడవుతాయన్నారు.

**భక్తులకు త్వరితగతిన దర్శనం: అదనపు ఇఒ వెంకయ్యచౌదరి**

శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తుల సంఖ్య రెట్టింపవుతోందని, భక్తుల రద్దీకి తగ్గట్లు ఎక్కువ సమయం వేచిఉండకుండా త్వరితగతిన స్వామివారి దర్శనం కల్పించేందుకు చూస్తున్నామని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి తెలిపారు. విచక్షణ కోటాను,మానవజోక్యాలను తగ్గించి భక్తులకు త్వరితగతిన దర్శనం చేసేలా సాంకేతికతను వినియోగించుకునేందుకు చూస్తున్నామన్నారు.

వైకుంఠ ఏకాదశి, ద్వాదశి సందర్భంగా అన్ని వర్గాల భక్తులకు భేషుగ్గా ఏర్పాట్లు చేసి సంతోషకరమైన దర్శనాలు చేయించామని వెల్లడించారు. దాతల విభాగాన్ని పూర్తిగా ఆడిట్ చేయించి, అర్హులైన దాతలకు సేవలందేలా, మధ్యవర్తులను పూర్తిగా నిషేధించేలా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. భక్తులకు మరింత పారదర్శకంగా వసతి గదులు కేటాయింపులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారి వాట్సాప్‌కే పూర్తిసమాచారం, రిజిస్ట్రేషన్ చేసే ఏర్పాట్లు జరుగుతున్నాయని అదనపు ఇఒ తెలిపారు. ఈ మీడియా సమావేశంలో ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సిపిఆర్‌ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్‌ఒ నీలిమ, విఎస్‌ఒ అల్లంసురేంద్ర పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట ప్రాంతంలో జోరుగా

# కోడి పందాలు, జూదాలు

**నిన్న పందెం బరులను ధ్వంసం చేసిన పోలీసులు.. నేడు అడ్రస్‌లేని పోలీస్‌స్పెషల్ టీమ్**



జగ్గయ్యపేట ప్రాంతంలో జోరుగా కోడి పందాలు నిర్వహిస్తున్న దృశ్యం

జగ్గయ్యపేట నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం భోగి పండుగతో పాటు కోడి పందాలు, కాయ్ రాజా కాయ్ జూదాలు జోరుగా ప్రారంభమయ్యాయి. గ్రామాల శివార్లలో పొలాలు, మామిడి తోటల్లో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేసి బెట్టింగ్స్ బృందాలు విజృంభించాయి. తొలుత పోలీస్ స్పెషల్‌టీమ్ పేరుతో పోలీసులు కఠినవైఖరి అవలంబిస్తూ చదునుచేసివున్న పందాల శిబిరాలను దున్నించి ధ్వంసం చేశారు. అయితే తెల్లవారే సరికే పందాల శిబిరాలు యధావిధిగా దర్శనమిచ్చాయి. శిబిరాల నిర్వాహకులు భారీ బెట్టింగ్స్‌తో కోడి పుంజుల కాళ్లకు కత్తులు కట్టి పందాలు మొదలుపెట్టారు. పోలీస్‌స్పెషల్ టీమ్ అడ్రస్ లేకుండా పోయింది. కత్తి వేటుకు నేరకొరుగుతున్న పుంజుల రక్తం శిబిరాల్లోని సందర్శకుల కేరింతలకు దారితీస్తూ పందెంలో గెలిచిన వారి ఆనందోత్సాహాలు, ఓడిన వారి మౌన ముద్రలతో వాతావరణమంతా ఉద్వేగభరితంగా మారిపోతున్న దృశ్యాలు కన్పించాయి. ఇదిలాఉంటే ఒకపక్క కోడి పందాలు జరుగుతుండగా మరోపక్క పేకాటలు, మూడుముక్కల జూదాలు, మద్యం అమ్మకాలతో చట్టం అపహాస్యం పాలైంది. జగ్గయ్యపేట పట్టణం, మండలం, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండాల పరిధిల్లోని పలు గ్రామాల్లో పందాల శిబిరాలు కొనసాగుతున్నట్లు సమాచారం. పోలీసు అధికారులు అంతులేకుండా పోయారని, సెల్‌ఫోన్స్‌కుకాల్‌చేసినా అధికారులు స్పందించటంలేదని పలువురు ఆరోపించారు. దీంతో జూదాలను పరోక్షంగా పోలీసుల సహకారం ఉన్నట్లు చెప్పుకుంటున్నారు. జగ్గయ్యపేట ప్రాంతంలో ప్రతి ఏడాది సంక్రాంతి పర్వదిన మూడు రోజులపాటు కోడి పందాలు, రకరకాల జూదాలు, అక్కడే లిక్కర్ అమ్మకాలు కూడా జోరుగా నిర్వహించే దళారులకు ఈదఫా పోలీసులు హడలెత్తిస్తున్నారని తొలుత ప్రజానీకం అభిప్రాయపడేలా పోలీసులు ప్రవర్తించారు. జగ్గయ్యపేట పట్టణంతోపాటు మండలం, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల పరిధుల్లో పలు రియల్ ఎస్టేట్ ప్లాట్లు, పొలాల్లో పందెం బరులు ఏర్పాట్లు జరుగుతున్న నేపథ్యంలో అసాంఘికక్రీడలు కొనసాగుతున్నాయి. సంక్రాంతి, కనుమ పండుగల రెండురోజులు కూడా ఇవి కొనసాగనున్నాయి మరి!

# తెలుగు వాకిళ్లలో భోగి మంటల సందడి

>> యాలను తెలియజేశారు. తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలు అంతరించిపోకుండా భావి తరాలకు తెలియజేయడం, వారు పాటించేలా చేయడమే ఆశయంగా వేడుకలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పట్టణం నుంచి పల్లెకు చేరిన వారంతా వేకువజామునే లేచి భోగి మంటలు వేశారు. ఆటపాటలతో సందడి చేశారు. శ్రీసత్య సాయి జిల్లా పెనుకొండలోని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత నివాసం వద్ద ఉదయాన్నే భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ఒంగోలులోని టిడిపి ఆఫీసులో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు భోగి వేడుకల్లో పాల్గొన్నారు. విజయనగరం జిల్లా వ్యాప్తంగా భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడల వేకువ జాము నుంచే భోగి మంటలతో ప్రజలు సందడి చేశారు. గంగిరెద్దులు, హరిదాసులు ఆటపాటలతో అలరించారు. సంక్రాంతి శోభతో తెలుగు ఇళ్ళన్నీ వర్ణించలేని ఆనంద ఫలాల రుచులను పండిస్తున్నాయి. భోగభాగ్యాల సంక్రాంతిని ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని)కార్యాలయంలో భోగి వేడుకలు ఘనంగా నిర్వహించారు. భోగిమంటలు వెలిగించి సంబరాల్లో ఎంపీ కేశినేని చిన్ని పాల్గొన్నారు. పల్నాడు జిల్లా నరసరావుపేట టిడిపి కార్యాలయంలో సోమవారం ఘనంగా భోగి వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో పాల్గొని అభిమానులతో కలిసి ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు నృత్యం చేశారు. భోగి పండుగను పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయం ముందు భోగి మంటలు వేశారు. వేకువ జామున ఆలయ మహాద్వారం ముందు అధికారులు,అర్చకులు భోగి మంట వేశారు. శ్రీవారి సేవకులు, భక్తులు గొబ్బిలు పెట్టారు. భోగి పూర్తైన తరువాత శ్రీవారికి ధనుర్మాస కైంకర్యాలు, నిత్య కైంకర్యాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి దర్శనానికి భక్తులను అనుమతించారు. శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండలోని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత నివాసం వద్ద ఉదయాన్నే భోగి మంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలు ప్రారంభించారు. ఒంగోలులోని టిడిపి ఆఫీసులో ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు భోగి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అందరికీ భోగి శుభాకాంక్షలు తెలిపారు. విజయనగరం జిల్లా వ్యాప్తంగా భోగి వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడల వేకువ జాము నుంచే భోగి మంటలతో ప్రజలు సందడి చేశారు. నెల్లూరు జిల్లాలో భోగి పండుగను వైభవంగా జరుపుకున్నారు. నెల్లూరులో పలు డివిజన్లలో భోగి వేడుకల్లో మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ పాల్గొన్నారు. కార్యకర్తలతో కలిసి పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మంత్రి నారాయణ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలం కొమరిపాలెంలో స్థానిక కూటమి నాయకుడు ద్వారంపూడి వెంకట రెడ్డి ఆధ్వర్యంలో భారీ భోగిమంట ఏర్పాటు చేశారు. 20 అడుగుల ఎత్తు, 40 అడుగుల చుట్టూ విస్తీర్ణతతో భోగి మంట కోసం భారీగా దుంగలు ఏర్పాటు చేశారు. అనపర్తి ఎమ్మెల్యే ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించి భోగిమంట వెలిగించి వేడుకలను ప్రారంభించారు. సంక్రాంతి శోభతో తెలుగు లోగిళ్ల వెలుగులీనుతున్నాయి. భోగభాగ్యాల సంక్రాంతిని ప్రజలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు.

**భోగి శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు**

సిఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలందరికి భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగి మంటలతో సమస్యలన్నీ పోయి ప్రజలందరికీ భోగ భాగ్యాలు కలగాలని ఆకాంక్షిస్తున్నానన్నారు. మంత్రి లోకేశ్ ప్రజలందరికి శుభాకాంక్షలు తెలుపుతూ భోగి మంటలు జీవితాల్లో సరికొత్త కాంతులు తీసుకురావాలి తెలిపారు.

రాష్ట్ర ప్రజలందరికి భోగి పండుగ శుభాకాంక్షలు. పవిత్రమైన ఈ భోగి పండుగ మీకు, మీ కుటుంబానికి కొత్త వెలుగులు తేవాలని, పాత బాధలు పోయి సానుకూల దృక్పథంతో జీవితంలో ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. భోగి మంటలతో మీ సమస్యలన్నీ తీరిపోయి మీకు భోగ భాగ్యాలు కలగాలని తెలుగువారి మక్కువైన పండుగ భోగిపండగని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్‌వేదికగా పోస్టు చేసారు.భోగి ముచ్చట్లు తెలుగువారికే స్వంతమన్నారు.ఈ పండుగ అందరికి భోగభాగ్యాలను ఇవ్వాలని కోరారు.

## మూడోరోజు సాగిన సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,( ఆత్రేయపురం) ప్రభాతవార్త :** సంక్రాంతి పండగను తలపించేలా సంక్రాంతి పండగకు ముందే అంబరాన్ని అంటేలా ఆత్రేయపురంలో నిర్వహించిన సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ పోటీలు మూడవ రోజు రసవత్తరంగా సాగిన ఈ కార్యక్రమంలో కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు,శాసన మండలి మాజీ డిప్యూటీ చైర్మన్,పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, హాజరయ్యారు. సత్యానందరావు, సుబ్రహ్మణ్యం,ఆకుల రామకృష్ణ జెండా ఊపి సెమీ ఫైనల్ డ్రాగన్ పడవ పోటీలను ప్రారంభించారు. ఉత్కంఠ భరితంగా డ్రాగన్ పడవల పోటీలు జరిగిన డ్రాగన్ పడవల పోటీల సెమీ ఫైనల్స్‌లో అద్భుతంగా ప్రతిభ కనబరిచి పల్నాడుపేంథర్స్, జంగారెడ్డిగూడెం జెయింట్స్, ఎన్టీఆర్ ఈగిల్స్ ఫైనల్‌కు చేరుకున్నాయి. ఫైనల్ పోటీలలో నువ్వా నేనా అన్నట్టు పోటీలో నిలిచిన జంగారెడ్డిగూడెం, పల్నాడు పెంథర్స్‌లో విజేత ఎవరో తేల్చడం నిర్వాహకులకు కష్టతరం అయ్యింది.ఎమ్మెల్యే సత్యానందరావు సూచనల మేరకు కను రెప్ప పాటు తేడాలో పోటీలో విజేతలుగా నిలిచిన జంగారెడ్డిగూడెం జెయింట్స్, పల్నాడు పెంథర్స్ జట్లను మొదటి విజేతలుగా నిర్వాహకులు ప్రకటించారు.రెండవ స్థానం రద్దు చేయడంతో మూడవ స్థానాన్ని ఎన్టీఆర్ ఈగల్స్ జట్టు కైవసం చేసుకున్నారు.విజేతలకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతులమీదుగా రెండు జట్లకు చెరొక లక్ష రూపాయల నగదు బహుమతి, చెరొక ట్రోఫీలను , మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసారు.ఎన్టీఆర్ ఈగిల్స్ జుట్టు తృతీయ స్థానంలో నిలిచి రూ.30 వేలు నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు.

**ముగ్గుల పోటీల విజేతలు**

ఈ సంబరాలలో భాగంగా మొదటి రోజు జరిగిన రంగవల్లుల పోటీలలో రావులపాలెం గ్రామానికి చెందిన జి అమ్మాజీ మొదటి విజేతగా,ఈతకోట గ్రామానికి చెందిన కె సృజన రెండవ విజేతగా,రాజమహేంద్రవరానికి చెందిన టి ఆదిశ్రీ మూడవ విజేతగా నిలిచారు.



సోమవారం ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి నివాసంలో జరిగిన సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మోడీ, చిరంజీవి తదితరులు

## కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి నివాసంలో సంక్రాంతి వేడుకలు

**హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి నివాసంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. దేశ రాజధాని ఢిల్లీలోని కేంద్ర మంత్రి నివాసంలో సోమవారం సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ వేడుకకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో పాటు పలువురు కేంద్ర మంత్రులు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు. కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ కుమార్, మెగాస్టార్ చిరంజీవి, ఎంపిలు డా.లక్ష్మణ్, అనురాగ్ ఠాకూర్, ఈటెల రాజేందర్, ధర్మపురి అరవింద్, రఘునందన్‌రావు, గోడెం నగేష్, బాలశౌరి, కొండ విశ్వేశ్వర్‌రెడ్డి, డి.కె.అరుణ సహా పలువురు తెలంగాణ బిజెపి నేతలు సైతం వేడుకలోపాల్గొన్నారు. అదేవిధంగా లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, హర్యానా గవర్నర్ బండారుదత్తాత్రేయలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోడి, లోకసభ స్పీకర్ ఓం బిర్లా, మెగాస్టార్ చిరంజీవి, పివి సింధు, డా.నాగేశ్వర్‌రావులు జ్యోతిప్రజ్వలన చేశారు.

## భాగస్వామ్యం

>> ఆయా రంగాల్లో అగ్రస్థానాలకు చేరుకున్న వాళ్లు చాలామంది ఉన్నారని, వాళ్లంతా సమాజానికి తమవంతు తిరిగి ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

పి4 విధానంపై ప్రతి ఒక్కరి సలహాలు, అనుభవాలు, ఆలోచనలు, సూచనలను స్వీకరించడానికి తాము సిద్ధంగా ఉన్నామని చంద్రబాబు చెప్పారు. దీనికోసం ప్రత్యేకంగా ఓ పోర్టల్‌ను తీసుకు వస్తామని, 30 రోజుల పాటు ప్రతి ఒక్కరి ఆలోచనలను స్వీకరిస్తామని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో జీరో పావర్టీని సాధిద్దామని అన్నారు. తెలుగు జాతిని నంబర్ 1 చేసే క్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని కోరారు.

## చంద్రబాబు బృందం

>> రాజ్ మనీశ్, తాడిపత్రి ఏఎస్పీగా రోహిత్ కుమార్ చౌదరి, రాజంపేట ఏఎస్పీగా మనోజ్ రామ్నాథ్ హెగ్డే బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు ఈ బదిలీలు తక్షణమే అమల్లోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పేరిట ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. బదిలీ.ఆపై పదోన్నతి పొందిన ఈ ఐదుగురు ఐపీఎస్ లు ప్రస్తుతం గ్రేహౌండ్స్ లో అస్సాల్ట్ కమాండర్లుగా పని చేస్తున్నారు.



సోమవారం జమ్మూ కాశ్మీర్‌లో సోనామార్గ్ టన్నెల్‌ను ప్రారంభించి అందులో పర్యటించిన ప్రధాని మోడీ

# వైభవంగా మహాకుంభ్ ఆరంభం

>> విలువలు సంస్కృతిని గౌరవించే కోట్లాదిమందికి ఈరోజు చాలాప్రత్యేకమైన రోజని ప్రయాగరాజ్‌లో మహాకుంభ్‌మేళా ప్రారంభం అయిందని,విశ్వాసం భక్తి,సాంప్రదాయాల సంగమంతో ఎంతోమందిని ఒకచోటచేర్చిందని అన్నారు. మనదేశ ఆధ్యాత్మిక వారసత్వాన్ని ఈ వేడుక ప్రతిబింబిస్తుందని పవిత్రస్నానాలు ఆచరించి భగవంతుడి ఆశీస్సులు తీసుకునేందుకు లెక్కలేనంతమంది రావడం ఎంతో సంతోషంగా ఉందని మోడీ రాసారు. పదివేల ఎకరాల్లో కుంభ్‌మేళాకు ఏర్పాట్లుజరిగాయని ఏసమయంలో అయినా 50 లక్షలమందినుంచి కోటి మంది ఉండగలిగేలా సౌకర్యాలను కల్పించామని సిఎం యోగి ఆదిత్యనాథ్ ఇప్పటికే వెల్లడించారు. భద్రతకోసం 55 పోలీస్ స్టేషన్లనుప్రభుత్వం ఏర్పాటుచేసింది. 45వేల మంది పోలీసులను మొహరించింది. సాధువులకు సంబంధించిన 13 అఖాడాలు కుంభమేళాలో భాగం కానున్నాయి.

**మహాకుంభ్‌కు యుపి ఆదాయం రూ.2లక్షలకోట్లు!**

ఉత్తరప్రదేశ్‌లోని త్రివేణి సంగమంలో అట్టహాసంగా ప్రారంభం అయిన ప్రపంచ ఆధ్యాత్మిక పండుగలో తొలిరోజే 35 లక్షల మందికిపైగా భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. ఈసారి 40 కోట్లమందికిపైగాభక్తులు వస్తారన్న అంచనాలువేసిన ఉత్తరప్రదేశ్ యోగి ప్రభుత్వానికి ఈ పవిత్ర వేడుకలద్వారా సుమారు రెండులక్షలకోట్ల రూపాయలకుపైబడి ఆదాయం వస్తుందని అంచనావేస్తున్నారు. నాలుగువేల హెక్టార్లలో భారీ ఏర్పాట్లుచేసిన యుపి ప్రభుత్వం ఫిబ్రవరి 26వరకూ అనుక్షణం భక్తులకు భద్రతకల్పిస్తోంది. ఏడువేల కోట్ల బడ్జెట్‌తో రూపొందించిన ఈసౌకర్యాల కల్పన ఎంతో ఆసక్తిగా మారింది. యాత్రీకులు సగటున ఒక్కొక్కరు ఐదువేలు ఖర్చుచేసినా 40 కోట్లమందినుంచి రెండులక్షల కోట్ల వరకూ యుపి రాష్ట్రం ఆదాయం రాబడుతుందని అంచనావేస్తున్నారు. ఒక వ్యక్తి సగటు వ్యయం రూ.10వేలవరకూ ఉంటుందని న్యూస్ ఏజెన్సీలు అంచనావేస్తున్నాయి. ఈ పుష్కర రాబడులు జిడిపిలో ఒకటిశాతంకుపైగా పెరుగుదలను నమోదు చేస్తుందని సర్వేలు చెపుతున్నాయి. 2019లో జరిగిన అర్థకకుంభమేళాకు 1.2 లక్షల కోట్లరూపాయలు ఆదాయం వచ్చిందని అధికారులు చెపుతున్నారు. ఆరకోజు 24కోట్లమంది భక్తులు సందర్శించారు. ఈ ఏడాది మహాకుంభమేళాకు 40 కోట్లమంది వస్తారని అంచనా. 144 ఏళ్లకు ఒకసారి వచ్చిన ఈ మహాకుంభ్‌లో పుణ్యస్నానాలకోసం దేశవిదేశాలనుంచి భక్తులు వస్తారు.

## నారావారిపల్లిలో 33 కెవి

# సెమీ ఇండోర్ సబ్ స్టేషన్

**శిలాఫలకం ఆవిష్కరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**చంద్రగిరి, జనవరి 13 ప్రభాతవార్త:** తన స్వగ్రామం నారావారిపల్లిలో 33/కెవి సెమీ ఇండోర్ సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శిలాఫలకం అవిష్కరించి శంకు స్థాపన గావించారు. సంక్రాంతి సంబరాలకు విచ్చేసిన ముఖ్యమంత్రి సోమవారం పలు అభివృద్ధి, సామాజిక, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ సూక్ష్మనీటిసాగు పథకం ద్వారా నారావారిపల్లికి చెందిన బలరాం నాయుడు, జ్యోతి ఇద్దరు రైతులకు డ్రిప్ పరికరాలను అందజేశారు. ఆ మేరకు ఏపిఎంఐపి ప్రాజెక్టు ద్వారా అర్హులైన వారికి గుర్తించి అందజేయాలని జిల్లా అధికారి సతీష్‌ను ఆదేశించారు. నారావారిపల్లిలో ప్రతి ఇంటికి సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకోవాలని ఏపిఎస్పీడిసిఎల్ సిఎండి సంతోష్ రావును ఆదేశించారు. ఏ.రంగంపేటలోని జడ్పీ హైస్కూల్‌ను స్టేట్ ఆఫ్ ఆర్ట్ ద్వారా ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడానికి శ్రీసిటీ సౌజన్యంతో రూ.1.10 కోట్లు వెచ్చించనున్నారు.

ఈనిధులతో పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్, ఐఎఫ్‌పి ప్యానెల్స్, కిచెన్ షెడ్, డైనింగ్ హాల్, ఎఐ రోబొటిక్ ల్యాబ్, క్రీడా సామగ్రి మౌళిక సదుపాయాల కల్పనకు శంకు స్థాపన గావించారు. అదేవిధంగా నారావారిపల్లి పరిధిలోని 8 అంగన్వాడి కేంద్రాలలోని కార్యకర్తలకు సామర్థ్య పెంపుల కార్యక్రమాన్ని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, కేర్ అండ్ గ్రో సామాజిక చైతన్య ప్రతినిధుల ద్వారా తిరుపతి జిల్లాలో పైలెట్ ప్రాజెక్టు అమలుకై ముఖ్యమంత్రి సమక్షంలో ఎంఒయు కుదుర్చుకున్నారు. ఇది ఇప్పటికే కుప్పంలో 480 సెంటర్లలో తమ సేవలను నిర్వహిస్తున్నారు.

### వారం - వర్జ్యం

తేది : 15-01-2025, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
విదియ రా.3.24
పుష్యమి ఉ.10.27
వర్జ్యం : రా.11.41-1.20
దు.మ.12.02-12.47
శుభసమయం: ఉ.7.00-7.40,
మ.2.30-3.15
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం:** మంచి చెడులను విశ్లేషించుకొని అడుగులను జాగ్రత్తగా ముందుకు వేస్తారు. శుభవార్తలు.

**వృషభం :** మీ పరోక్షంలో జరుగుతున్న అన్యాయాలు వెలుగు చూస్తాయి. బ్యాంక్ ఋణాలు మంజూరవుతాయి.

**మిథునం:** ముఖ్యపత్రములను పోగొట్టుకొనుట లేక తాత్కాలికముగా కనబడక పోవుట వంటి సమస్యలు ఎదురు అవుతాయి.

**కర్కాటకం :** ఋణాలు ఇవ్వడం, ఋణాలు తీసుకోవడం రెండు కలిసి రావు. అదృష్టాన్ని పెద్దగా నమ్మరు.

**సింహం:** మిత్రుల ద్వారా అందిన విలువైన సమాచారం ఆధారంగా నూతన ప్రణాళికలు ఏర్పరచుకుంటారు.

**కన్య :** కుటుంబ సమస్యల నుండి బయటపడతారు. ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ధి పొందుతారు.

**తుల :** వృత్తి వ్యాపారాలు అనుకూలంగా వుంటాయి. ఉద్యోగాలకు పదోన్నతులు లభిస్తాయి.

**వృశ్చికం:** కళలు, రాజకీయం, రంగాలలోని వారికి సన్మాన యోగం. ఆర్థిక ప్రయోజనాలు పొందుతారు.

**ధనుస్సు:** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**మకరం:** వస్త్ర, వడ్రంగి, ఫాస్ట్‌ఫుడ్ వ్యాపారస్తులకు అనుకూలంగా ఉంటుంది. ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం:** అర్థం లేని రాజకీయాలతో కాలాన్ని వ్యర్థంగా గడుపుతున్న వారిని హెచ్చరిస్తారు.

**మీనం:** బహిరంగ సమావేశాలలో పాల్గొంటారు. బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### వారం - వర్జ్యం

తేది : 14-01-2025, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
పుష్యమాసం, ఉత్తరాయణం,
హేమంత ఋతువు, కృష్ణపక్షం,
కృ.పాడ్యమి రా.3.22
పునర్వసు ఉ.10.16
వర్జ్యం : సా.6.20-7.56
దు.ఉ.9.03-9.48, 2) రా.10.27-11.12
శుభసమయం: ఉ.7.55-9.00,
సా.5.30-6.15
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారికి అనుకూలంగా ఉంటుంది. సంఘ సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**వృషభం :** ఇంటా బయటా ప్రోత్సాహకరమైన పరిస్థితి ఉంటుంది. కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడుపుతారు.

**మిథునం:** జీవిత భాగస్వామి సహాయ సహకారాలను అందుకుంటారు. ఇంటర్వ్యూలకు హాజరవుతారు.

**కర్కాటకం :** ప్రయాణాలలో నూతన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. వృత్తిలో అభివృద్ధి సాధిస్తారు.

**సింహం:** మీకు ఇష్టం లేని పనిని ఇతరుల వత్తిడి మేరకు గత్యంతరం లేకచేయవలసి వస్తుంది.

**కన్య :** గ్రంథాలను అధ్యయనం చేస్తారు. రచనా వ్యాసంగాలను సాగిస్తారు. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**తుల :** కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా కాలాన్ని గడపగలుగుతారు. నూతన పరిచయాలు.

**వృశ్చికం:** రచనా ప్రాధాన్యంగా కలిగినటువంటి రంగంలోని వారికి నూతన అవకాశాలు లభిస్తాయి.

**ధనుస్సు:** మంచి చెడులను విడమరచి చెప్పే సన్నిహిత వర్గం అందుబాటులో ఉంటారు.

**మకరం:** వృత్తి, ఉద్యోగ వ్యాపారాల పరంగా చెప్పుకోదగిన ఒడిదుడుకులేవీ ఏర్పడవు.

**కుంభం:** తినకపోతే నీరసం, తింటే ఆయాసం అన్న విధంగా ఆరోగ్యం ఇబ్బంది పెడుతుంది.

**మీనం :** మంచి ఫలితాలను సాధించాలంటే, మంచి పరిచయాలు కూడా అవసరమేనని భావిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

14-01Pg3exHMNWJQEPCS.qxd:14-01Pg3exHMNWJQEPCS.qxd 1/1/02 6:45 AM Page 1





## రాష్ట్రస్థాయి ఎడ్ల విజేత ఎస్ఎస్ బ్రదర్స్ జట్టు

**కోవూరు (నెల్లూరు), జనవరి 13, ప్రభాతవార్త :** కోవూరులో ఆదివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి ఎడ్ల పోటీలలో శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అల్లూరుకు చెందిన ఎస్ఎస్ బ్రదర్స్ ఎడ్ల జట్టు ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ప్రథమ స్థానం పొందిన ఈ జట్టుకు రూ. 40,000లతో పాటు వెండి కప్పును కూడా అందజేశారు. ద్వితీయ బహుమతిని సాధించిన వరసిద్ధి వినాయక పొట్టేపాలెం ఎడ్ల జట్టుకు రూ25,000లతో పాటు వెండి కప్పును అంద జేశారు. తృతీయ బహుమతి 20,000 సాధించిన గంగపట్నం గ్రామానికి చెందిన చాముండేశ్వరి సీ ఫుడ్స్ ఎడ్ల జట్టు, నాల్గవ బహుమతి 15,000 పొందిన పాటూరుకు చెందిన పోలేరమ్మ తల్లి ఎడ్ల జట్టు, ఐదో బహుమతి 10, 000లను రంగ నాయకులపేటకు చెందిన రంగనాథస్వామి ఎడ్ల జట్టు పొందారు.

# శ్రీకాళహస్తిలో సంక్రాంతి సంబరాలు



**శ్రీకాళహస్తి, జనవరి 13 ప్రభాతవార్త** ప్రతి ఏడాది మొదటగా వచ్చే పండుగల్లో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు ఎంతో ముఖ్యమైనవిగా చెప్పుకోవచ్చును. సంక్రాంతి సంబరాల్లో భాగంగా శ్రీకాళహస్తి పట్టణంలోని వీధుల్లో జనంతో నిండిపోయింది. ఆదివారం రాత్రి నుంచి నాలుగుమాడావీధుల్లో భోగి వెలిగించారు. కాగా ముత్యాలమ్మగుడి వీధిలోని ముత్యాలమ్మ ఆలయం,ఏడుగంగమ్మల ఆలయం, పెండ్లి మండపం, బేరివారి మండపం, శ్రీకాళహస్తీశ్వరాలయంలోని కంచుగడప వద్ద భారీ ఎత్తున భోగి మంటలను వేసి చలి కాచుకున్నారు. పట్టణంలోని ప్రధానవీధులయిన నెహ్రూవీధి, సినిమావీధి, బజారువీధి, నగరివీధులు జనంతోనూ, ద్విచక్రవాహనాలతో నిండిపోయాయి. ఈమార్గంలో ఉన్న బట్టల దుకాణాల్లో ఎటుచూసినా జనం పండగకు కొత్తబట్టలు కొనుగోలు చేస్తు కనిపించారు. మూడు రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతుంది. ఇక గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన జనంతో వీధులు నిండిపోయాయి. ఆర్టీసి బస్టాండువీధుల్లో కూడా జనం కిటకిటలాడారు. ఇక గ్రామీణ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ఇళ్లకు కొత్తశోభను సంతరించుకున్నాయి. గ్రామీణులు ఇంటికి కొత్తరంగులు వేయడానికి రంగులను తీసుకువెళ్తున్నారు. ఇక ఆర్టీసి బస్టాండు, బాబుఅగ్రహారం, కుమారస్వామి తిప్పవీధులు జనంతోనిండిపోయాయి. ఎక్కడ చూసినా ప్రజలు తమ చిన్నారులకు కొత్తబట్టలను కొనుగోలుచేసుకుని కావాల్సిన సామగ్రిని తీసుకుని వెళ్తున్నారు. ఇక మార్కెట్‌వీధిలో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. కూరగాయాల వ్యాపారస్తులుసైతం రోడ్లపైనే కూరగాయలను ఉంచి అమ్ముతున్నారు. ఇక బట్టల వ్యాపారస్తులు సైతం తమ రేట్లను తగ్గించలేదు. ఇక మహిళలు, యువతులు చీరల దుకాణాల్లో తమకు వచ్చిన వాటిని కొనుగోలు చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో దుకాణాలు కొత్తశోభను సంతరించుకున్నాయి. పండగ అంటే కొత్త బట్టల కొనుగోలుకే ప్రాదాన్యత ఇస్తున్నారు. దాంతో వీధికి నాలుగైదు బట్టల దుకాణాలు వెలుస్తున్నాయి. ఎన్ని దుకాణాలు వెలసినా రద్దీ మాత్రం తగ్గటం లేదు. ఇక సంక్రాంతి సందర్భంగా చెరుకు గడలు సిద్ధమయ్యాయి. మహిళలు రంగవల్లులకు రంగులు అద్దడం కోసం రంగులను కొనుగోలు చేయడం కనిపించింది. పెండ్లిమండపం వద్ద ట్రాఫిక్ ఎక్కువ కావడంతో పోలీసులు క్రమబద్ధీకరించారు.ఇక మహిళలు మట్టి గొబ్బెమ్మను కొనటం కనబడింది. ముత్యాలమ్మగుడివీధిలోని కుమ్మర మిట్ట వద్ద మట్టి ఏనుగులపై గొబ్బెమ్మను తయారుచేసిన విగ్రహాలను పూజలు జరిపి కొనుగోలు చేయటం కనబడింది. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో సోమవారం వ్యాపారాలకు వర్షం బ్రేక్ వేసింది. ఆదివారం రాత్రి నుంచి శ్రీకాళహస్తిలో వర్షం కురుస్తూనే ఉంది. సోమవారం వ్యాపారం సమయంలో వర్షం పట్టుకోవటంతో కిరాణ వ్యాపారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడు రోజుల పాటు భారీ ఎత్తున బట్టల వ్యాపారాలు సాగాయి.

# తిరుమల సమాచారం

## సంక్రాంతి ఆనందం నింపాలి

### - టిటిడి ఛైర్మన్,ఇఒ,అదనపు ఇఒ శుభాకాంక్షలు



**తిరుమల,జనవరి 13ప్రభాత వార్తప్రతి నిధి:** హిందువుల సంప్రదాయాలకు నిలయమైన తెలుగుపండుగల్లో ఎంతో ప్రాధాన్యత ఉన్న సంక్రాంతి ప్రజలకు ఆనందం నింపాలని టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి ఆకాంక్షించారు. శ్రీవేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ప్రజలందరి ఇళ్ళలో ఆనందం నింపాలని, ఆరోగ్యం, ఐశ్వర్యం కలగాలని కోరారు. సంక్రాంతి పర్వదినం సందర్భంగా భక్తులకు, ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తులతో కలసి ఛైర్మన్ భోగిమంటలు



**తిరుమల,జనవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై భక్తులతో కలసి సాంప్రదాయమైన భోగిపండుగను టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు జరుపుకున్నారు. సోమవారం వేకువజామున 4గంటలకు తిరుమలలోని ఛైర్మన్ క్యాంపు కార్యాలయం వద్ద భోగిమంటలు వేశారు. శ్రీవారి భక్తులకు, సిబ్బందికి భోగిపండుగ శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలతో, సుఖసంతోషాలతో శ్రీవారి భక్తులు, తెలుగుప్రజలు పండుగలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికీ శ్రీవారి ఆశీస్సులు కలగాలని తెలిపారు.

## లడ్డూ వితరణశాల కౌంటర్లో అగ్నిప్రమాదం

### - 47వ కౌంటర్‌లో మంటలు - పరుగులుతీసిన భక్తులు

**తిరుమల,జనవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** నిత్యం గోవిందనామస్మరణల నడుమ ..భక్తులరద్దీతో కిటకిటలాడే తిరుమలలోని లడ్డూప్రసాద వితరణశాలలో సోమవారం ఉదయం అకస్మాత్తుగా మంటలు లేచాయి. అక్కడ మొదటి అంతస్థులో ఒక్కసారిగా ఏం జరుగుతుందో తెలుసుకోలేని భక్తులు క్యూలైన్లల నుండి పరుగులు తీశారు. ఓ కౌంటర్లో విద్యుత్ వైర్లు షార్టుసర్క్యూట్ జరిగి కంప్యూటర్‌కు ఉన్న సిపియు వైర్లు తగలబడటంతో మంటలు పెద్దగా వ్యాప్తి చెందాయి. సోమవారం ఉదయం సామాన్య భక్తులు వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని లడ్డూప్రసాదాల కోసం వితరణశాలకు చేరుకున్నారు. ఆ సమయంలో మొదటి అంతస్థులోని 47వ నంబర్ కౌంటర్‌లో విద్యుత్‌షార్టుసర్క్యూట్ జరిగి మంటలు చెలరేగాయి. అక్కడే ఉన్న సిపియుకు తగలబడటంతో మంటలు పెద్దగా లేచాయి. దీంతో ఏం జరుగుతుందో తెలియక భక్తులు భయంతో పరుగులు తీశారు. అక్కడ ఉన్న సెక్యూరిటీ సిబ్బంది, అగ్నిమాపక సిబ్బంది అగ్నిమాపక నియంత్రణ పరికరాలతో మంటలు అదుపుచేసి పూర్తిగా ఆర్పివేయడంతో పెద్ద ప్రమాదం తప్పింది. సిబ్బంది అప్రమత్తతోనే ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. లడ్డూ వితరణశాలలో 60వరకు కౌంటర్లు ఉన్నాయి.

## ఉద్దిపిండి లింగానికి నేతితో అభిషేకం

**శ్రీకాళహస్తి,జనవరి 13 ప్రభాతవార్త** ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని జన్మనక్షత్రం సందర్భంగా సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలో విశేష పూజలతో స్వామిఅమ్మవార్లను భక్తులు దర్శించుకున్నారు. సాధారణంగా ప్రతి ఏడాది ముక్కోటికి తరువాత 'ఆరుద్రనక్షత్రం' వస్తుంది. ఆరుద్ర సోమవారం రావటంతో భక్తుల తాకిడి అధికంగా ఉన్నా సుదర్శనం,సత్వర దర్శనం కోసం ప్రత్యేంగా ఏర్పాట్లు చేసారు. ఆలయ ఇఒ టి.బాపిరెడ్డి ముందుగానే సమావేశం నిర్వహించి ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకున్నారు. దాంతో స్థానికులు సుదర్శనం చేసుకున్నారు. వేకువ జాము నుంచి ఆలయంలో ఉద్దిపిండి లింగానికి జరిపే అభిషేకం తిలకించటానికి స్థానిక భక్తులు బారులు తీరారు. ధనుర్మాసం కావటంతో వేకువ జాము నుంచి స్థానిక మహిళా భక్తులు ఆలయానికి విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఆరుద్ర రావటంతో స్థానిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఆరుద్ర రోజున ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.అరుద్ర అభిషేకం పూజల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె ఆర్ బి హెచ్ ఎన్ చక్రవర్తి కుటుంబసమేతంగా పాల్గొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరుని జన్మదిన సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు ఏర్పాటు చేసారు.ఈ రోజు మహాశివరాత్రికన్నా ప్రాధాన్యత సంతరించుకుంది. వేకువ జామున స్వామి గర్భాలయంలో ఉద్దిపిండితో అర్చకులు లింగాకారాన్ని తీర్చి దిద్దారు. భక్తిశ్రద్ధలతో ఉద్దిపిండి లింగానికి నేతితో అభిషేకాలు జరిపారు.ఆరుద్ర సందర్భంగా స్వామి అమ్మవార్లకు భక్తుల అభిషేక సేవల్ని రద్దు చేశారు. దేవస్థానమే సేవల్ని నిర్వహించింది. ఉదయం నుంచి ఆలయంలో భక్తులు సంబరాలు జరుపుకున్నారు. వేకువ జాము 3గంటలకు జే గంట, 3.30గంటలకు మంగళవాయిద్యాలు నిర్వహించారు. 3.45గంటలకు తిరుమంజనం,4గంటలకు గోపూజను నిర్వహించి భక్తులకు సర్వదర్శనానికి అనుమతించారు. 4.30గంటలకు స్వామి గర్భగుడిలో లింగోద్భవ అభిషేకం నిర్వహించారు.ఈ అభిషేకం మహాశివరాత్రి నాడు నిర్వహించే 11వ కాలాభిషేకం దర్శనం కన్నా శ్రేష్టమని అర్చకులు తెలిపారు. తరువాత స్వామి గర్భగుడిలో వెలసిన మూలవిరాట్టుకు నైవేద్యదీపారాధనలు జరిపారు. ఇఒ టి.బాపిరెడ్డి సూచనలతో ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఏర్పాట్లను డెప్యూటీ ఇఒ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఒ లోకేష్‌రెడ్డి, సిఎస్ఓ ,నాగభూషణం యాదవ్, టెంపుల్ ఇన్స్పెక్టర్ సుదర్శనం నాయుడు హరియాదవ్ పర్యవేక్షణలో కార్యక్రమాలు జరిగాయి. శివుడు అభిషేక ప్రియుడు, నాట్యప్రియుడంటారు.అందుకే కైలాసనాధునికి నటరాజు అనే పేరుకూడా ఉంది. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన శివకామి సమేత నటరాజస్వామికి ఆరుద్రనక్షత్రం సందర్భంగా అర్చకులు,సురేష్, సూరి గురుకుల్ సారధ్యంలో షోడషాభిషేకాలు నిర్వహించారు.ఆలయ అభిషేక గురుకుల్ డాక్టర్ స్వామినాధన్ శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తుండగా ప్రధానార్చకులు కరుణాకరుగురుకుల్,సంబంధం గురుకుల్స్,అచ్చితా గురుకుల్ సహకరించారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేదమంత్రాలను పఠించారు. మొదట పాలాభిషేకం, తరువాత గంధం, పన్నీరు. పెరుగు, టెంకాయనీళ్ళు, పసుపు,విభూది ఇలా 16 రకాల అభిషేకాల్ని సూరి గురకుల్ పర్యవేక్షణలో నిర్వహించారు. వేదపండితులు వేదమంత్రాల్ని చదువుతూ సంకల్పం చేయగా శనీశ్వరస్వామి ఆలయం ఎదురుగా నటరాజస్వామికి షోడషాభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలకు స్థానిక భక్తులే కాకుండా పొరుగురాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు కూడా పాల్గొన్నారు.

## రాయలసీమ నుండి విశాఖకు రైళ్లు పెంచాలి

**గుంతకల్లు రైల్వే,జనవరి 13,ప్రభాతవార్త** భారతీయ రైల్వేలో మరో కొత్త రైల్వే జోన్‌గా తాజాగా ప్రధాని మోడీ శంకుస్థాపన చేసిన దక్షిణ కోస్తా రైల్వే జోన్ ప్రధాన కేంద్రమైన విశాఖపట్నంకు,రాష్ట్రంలోని వివిధ డివిజన్‌ల నుండి ప్రయాణికుల సౌకర్యార్థం మరీ ముఖ్యంగా విశాఖపట్నం నుంచి 786కి.మీల దూరాన ఉన్న రాయలసీమలోని గుంతకల్లు డివిజనల్ ప్రధాన కేంద్రం నుంచి కొత్తగా రైలు సర్వీసులను ప్రారంభించాలని ప్రజలు కోరుతున్నారు. దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని గుంతకల్లు,గుంటూరు,విజయవాడ డివిజన్‌లతో విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గుంటూరు,విజయవాడ డివిజన్‌ల నుంచి విశాఖకు ఎలాగో తగినన్ని రైళ్ల సౌకర్యం ఉంది. ఎటు తిరిగీ గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రం నుంచే విశాఖపట్నం వెళ్లేందుకు తగినన్ని రైళ్లు లేవు. దీంతో రాబోయే రోజుల్లో తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుంది. వీటిని దృష్టిలో ఉంచుకుని రైల్వే శాఖ గుంతకల్లు నుంచి విశాఖపట్నంకు డైరెక్ట్ రైలు సర్వీసులను నడపాలని వినియోగదారులు కోరుతున్నారు. కోవిడ్-19మహమ్మారిలో రద్దు చేసిన రాయచూరు-కాకినాడ-రాయచూర్ మధ్య తిరిగిన ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను,బెంగళూరు కంటోన్మెంట్-విజయవాడ-బెంగళూరు కంటోన్మెంట్ మధ్య తిరిగిన పాసింజర్ రైలు సర్వీసులను కూడా విశాఖపట్నం వరకు పొడిగించి పునరుద్ధరించాలని ప్రయాణికులు కోరుతున్నారు. దక్షిణ కోస్తా రైల్వే జోనల్ ప్రధాన కేంద్రమైన విశాఖపట్నం నుంచి అత్యంత వెనుకబడిన రాయలసీమకే తలమానికమైన గుంతకల్లు రైల్వే డివిజనల్ కేంద్రం నుంచి డివిజనల్,జోనల్ సిబ్బంది,అధికారులు విధినిర్వహణలో భాగంగా నిత్యం డివిజినల్,జోనల్ కేంద్రాలకు రాకపోకలు సాగించాల్సి ఉంటుంది. ఈ విషయాలన్నింటిని దృష్టిలో ఉంచుకుని అధికార యంత్రాంగం జోనల్ కేంద్రమైన విశాఖకు వెళ్లేందుకు తగినన్ని రైళ్లు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుంది. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని రాబోయే రోజుల్లో ప్రజలు ఇబ్బందులు పడకుండ ఇప్పటి నుంచే విశాఖ-గుంతకల్లు-విశాఖల మధ్య రైలు సర్వీసులను నడిపేందుకు ముందస్తు ప్రణాళికలను రూపొందించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## ఘనంగా గోదాదేవి రంగనాథుల కళ్యాణం

**గండేపల్లి జనవరి 13 (ప్రభాతవార్త):** గండేపల్లి మండలం తాళ్లూరు వెంకటేశ్వర స్వామి ఆలయంలోని గోదాదేవి రంగనాథుల కళ్యాణం అత్యంత ఘనంగా జరిగింది. ధనుర్మాసం నెలరోజుల పాటు తిరుప్పావై నిర్వహించిన అనంతరం స్వామి వారి కళ్యాణం ఆలయ వేద పండితులు పొడుగు ప్రసాదాచార్యులు, భాస్కరాచార్యులు, రమేష్ ఆచార్యులు మంత్రోచ్చారణ లతో ఆలయ కమిటీ ఛైర్మన్ దాపర్తి సీతారామయ్య, మాజీ సర్పంచ్ పయిణ్ణి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళ్యాణ మహోత్సవానికి తాళ్లూరు,మల్లేపల్లి, బొర్రంపాలెం జగ్గంపేట తదితర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరై కళ్యాణాన్ని తిలకించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## గ్రామాల్లో పోటాపోటీగా భోగిమంటలు

**అంబాజీపేట, జనవరి 13, ప్రభాతవార్త..** యువకుల ఉత్సాహం, పెద్దల సహకారంతో నెల రోజులపాటు సేకరించిన దుంగలను,పాత కలపను ఒకదానిపై ఒకటి ఎత్తుగా పేర్చుకుంటూ రథం ఆకృతిని కలిగిస్తూ ఉన్న భోగి దుంగలను సోమవారం తెలవారుజామున వెలిగించారు. సంప్రదాయ దుస్తులు ధరించిన చిన్నారులు స్వయంగా తయారు చేసుకున్న భోగి పిడకల దండలను మంటలలో వేసి కేరింతలు కొట్టారు. గ్రామాల్లో ఉన్న ప్రతీ వీధిలోనూ భోగి మంటలను వెలిగించారు. మండలంలోని గంగలకుర్రు, జి.అగ్రహారం, కె.పెదపూడి, పుల్లేటికుర్రు, ముక్కామల, వక్కలంక, పసుపల్లి, కముజు వారిలంక, చిరతపూడి, ఇసుకపూడి, మాచవరం, నందంపూడి, తొండవరం, వాకలగరువు, మొసలపల్లి, అంబా జీ ఎటలలో భోగిమంటలను వేసారు. ధనుర్మాసం ముగింపు సందర్భంగా వైష్ణాలయాలతో పాటు, పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. స్థానిక కొర్లపాటివారి పాలెంలో వేంచేసి యున్న శ్రీ భూసమేత శ్రీ వెంకటేశ్వరస్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు భక్తులు తరలివచ్చారు. ఆలయ ప్రధాన అర్చకులు పాణంగిపల్లి నరసింహాచార్యులు ప్రత్యేకపూజలు నిర్వహించారు.

## స్మార్ట్ మీటర్లు పూర్తిగా రద్దు చేయాలి : సిపిఎం శ్రీనివాసరావు

**విజయవాడ,.జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** స్మార్ట్ మీటర్లు పూర్తిగా రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.విద్యుత్ బిల్లుల భారాలను వ్యతిరేకిస్తూ భోగి మంటల్లో విద్యుత్ బిల్లుల కాపీలను సీపీఎం నేతలు దగ్ధం చేశారు. కృష్ణలంకలో చేపట్టిన ఆందోళనలో సీపీఎం శ్రీనివాసరావు, బాబూరావు, కాశీనాథ్ పాల్గొన్నారు.ట్రూ అప్ చార్జీలను, పెంచిన కరెంట్ చార్జీలను రద్దు చేయాలని"స్మార్ట్ మీటర్లు పెట్టొద్దని" అదానితో కుదుర్చుకున్న విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమం జరుగుతుంది.అడ్డగోలుగా వివిధ రకాల విద్యుత్ చార్జీలను పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారని కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ట్రూ ఆఫ్ చార్జీలను 2022, 23, 24 సంవత్సరాలకు సంబంధించి అదనపు భారాన్ని బిల్లులకు జమ చేయడం సరైనది కాదని మండిపడ్డారు. దీంతో సామాన్యుడు బిల్లులు కట్టలేని పరిస్థితులు ఏర్పడ్డాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారంలోకి వస్తే విద్యుత్ చార్జీలు పెంచబోమన్న చెప్పిన చంద్రబాబు నేడు చేస్తున్న పని ఏంటని ప్రశ్నించారు.

అదేవిధంగా ఆదానితో ఒప్పందం పెట్టుకుని ఒక వైపున రైతులకు వివిధ వ్యాపార సంస్థలకు స్మార్ట్ మీటర్ల ఏర్పాటు చేస్తుండటం తప్పు పట్టారు. విద్యుత్ భారాలతో రైతులపై మరింత భారం పడుతుందని అన్నారు. ఇటువంటి విధానాలను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మీడియాతో మాట్లాడుతూ.. విద్యుత్ బిల్లుల భారాలకు వ్యతిరేకంగా భోగి మంటల్లో బిల్లులను దహనం చేశామని చెప్పారు.ప్రజలే స్వచ్ఛందంగా ఈ నిరసనలో పాల్గొన్నారని అన్నారు. విద్యుత్ భారాలు ప్రజలపై లేకుండా చూడాలని కోరారు. డిస్కంలు అప్పులపాలు అయితే ప్రజల నుంచి వసూళ్లు చేస్తారా అని ప్రశ్నించారు. ఈ సంక్రాంతి పండుగకు ప్రజలకు కనీసం నిత్యావసర వస్తువులు ఇవ్వలేదని చెప్పారు. పి4 అంటే ప్రజల ఆస్తులను ప్రైవేటు పరం చేయడమేనని ఆరోపించారు. రాష్ట్రాన్ని సంపన్నం చేయడంకాదన్నారు. సంపన్నులకు దోచి పెట్టడమే చంద్రబాబు విధానమా అని నిలదీశారు. అనిల్ అంబానీ దివాళా తీసిన పారిశ్రామిక వేత్త అని చెప్పారు. అటువంటి వారితో పెట్టుబడులు ఎలా పెట్టిస్తారని అన్నారు.ప్రభుత్వం ప్రోత్సహకాలు ఇస్తే మళ్లీ దోపిడీనే అని చెప్పారు.

చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేయాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.

## పరకామణి పెంచలయ్య దేవుని కానుకలు దండిగా నొక్కేశాడు

### - రూ.46లక్షలు విలువైన కానుకలు పోలీసులు రికవరీ



**తిరుమల,జనవరి 13ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో ఆగ్రిబోస్ ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తూ 100 గ్రాముల బంగారుబిస్కెట్‌తో విజిలెన్స్‌కు దొరికిన పెంచలయ్య దేవుని కానుకలు దండిగా నొక్కేశాడని పోలీసులు తేల్చారు. భక్తులు హుండీకి సమర్పించిన కానుకల్లో బంగారు. వెండి ఆభరణాలను కూడా గతంలో పలు మార్లు ఇదే తరహాలో చోరీచేసి ఇంటికి చేర్చాడని పోలీసులు నిర్ధారించారు. సోమవారం "వార్త"ప్రధానపత్రికలో వెలువడిన "గోవిందుని కానుకలకే కన్నం వేస్తున్న కంత్రీగాళ్ళు!-ఆధునిక పరకామణి భవనంలోనూ సిబ్బంది చేతివాటం"కథనం పోలీసులను కదిలించింది. టిటిడి విజిలెన్స్ విఐ జి.దామోదర్ ఇచ్చిన ఫిర్యాదుపై తిరుమల 1టౌన్ ఎస్ఐ చలపతి కేసు నమోదు చేశారు. అదుపులోకి తీసుకున్న తిరుపతి కొర్లగుంట మారుతీనగర్‌కు చెందిన వీరిశెట్టి పెంచలయ్య(40)ను పూర్తిస్థాయిలో సమగ్రంగా విచారణ చేశారు. పోలీసుల విచారణలో అతను గతంలో వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామికి మొక్కుబడుల రూపంలో భక్తులు సమర్పించిన కానుకలను చోరీచేసినట్లు రాబట్టారు. అతని వద్దనుండి 555గ్రామెల బంగారు బిస్కెట్స్, ఆభరణాలు మొత్తం 655గ్రాములు, 157గ్రాముల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వీటివిలువ సుమారు 46లక్షలు రూపాయలు ఉంటుందని పోలీసులు తెలిపారు. ఒక్కరోజులో అతని నుండి భారీ మొత్తంలో దేవుని సొమ్మును రికవరీ చేసిన తిరుమల పోలీసులను ఇన్‌ఛార్జి ఎస్పీ మణికంఠచందోలు, తిరుమల డిఎస్పీ విజయశేఖర్ అభినందించారు.

## ఆనంద తీర్థాచార్యులు ప్రసంగ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సత్యానందరావు

**కోనసీమ బ్యూరో, (ఆలమూరు )ప్రభాతవార్త** ఆలమూరు గ్రామంలో వేంచేసి ఉన్న అయ్యప్ప స్వామి వారి ఆలయం వద్ద తిరుమల తిరుపతి దేవస్థానముల దాస సాహిత్య ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి శ్రీ మాన్ పగడాల ఆనంద తీర్థాచార్యుల వారి ప్రసంగ కార్యక్రమానికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ శ్రీ వెంకటేశ్వర స్వామివారి సేవలో పునీతులవుతున్న తీర్థానందాచార్యులు అదృష్టవంతులని అన్నారు.వారి ప్రసంగాలను, సేవలను ప్రజలందరికీ చేరువవుతాయని తెలిపారు.ఈ సందర్భంగా సత్యానందరావు తీర్థాచార్యుల వారిని దుశ్శాలువాలు, సత్కరించారు. ఈ కార్యక్రమంలో వంటిపల్లి సతీష్, ఇదాల నల్లబాబు, వంటిపల్లి పాపారావు, సాలి సత్యనారాయణ,కేతా రాంబాబు,వెర్రియ్యా మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కు ఉద్యోగులకు ఉద్వాసన జీతాలకు లేని డబ్బులు విఆర్ఎస్‌కు ఎక్కడివి?

### ఉద్యోగ సంఘాల నిరసన

**విశాఖపట్నం,జనవరి 13, ప్రభాతవార్త:** దేశంలోనే అత్యుత్తమ కర్మాగారాలలో విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రథమంగా చెప్పుకోవచ్చు. విశాఖ స్టీల్ కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక స్థానం ఉంది. ఈ స్టీల్ ప్లాంట్ ని ఒకప్పుడు వ్యూహాత్మక ఉక్కు కర్మాగారం అని పిలిచేవారు. అదే ఇప్పుడు ఏదో ఒక వ్యూహంతో ఈ కర్మాగారాన్ని వదిలించుకోవాలని చూస్తోంది కేంద్ర ప్రభుత్వం. వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా లక్షలాదిమంది జీవితాల్లో వెలుగు నింపింది విశాఖ స్టీల్. అలాంటి ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ పెద్దలు చీకట్లోకి నెట్టుతున్నారు. ఈ కర్మాగారాన్ని సమస్యల్లోకి నెడుతూ ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. బిజెపి ప్రభుత్వాల పాలన సాగినప్పుడల్లా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసిన దాఖలాల అనేకం ఉన్నాయి. వాజ్పేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరానికి బీజం పడిందన్న ఆరోపణలు లేకపోలేదు. అప్పటినుంచి అంచలంచలుగా ఈ కర్మాగారాన్ని వదిలించుకునేందుకు పావులు కదుపుతూనే ఉన్నారు. స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతుల్లో ఇంకా ఎనిమిది వేల మందికి ఉద్యోగాలు రానేలేదు. గత కొంతకాలంగా స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు యాజమాన్యం మూడు నుంచి నాలుగు నెలల జీతాలు బకాయి పెడుతూనే ఉంది. అన్ని ప్రత్యే కతలే... అ ం ఖ ు ా అవస్థలే!దేశంలోనే ఇంత గొప్ప స్టీల్ ప్లాంట్ మరొకటి లేదు. సేలం, భద్రావతి వంటి స్టీల్ ప్లాంట్లు ఏర్పడిన తర్వాత ఆయా ప్రాంతాల్లో నగరాలు ఏర్పడ్డాయి. కానీ విశాఖ స్టీల్ ప్లాంట్ విశాఖ నగరంలోని పురుడు పోసుకుంది. అన్నిటికి మించి దక్షిణ భారతదేశంలో మొట్ట మొదటి ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ కూడా ఇదే. ఈ స్టీల్ ప్లాంట్ కోసం అప్పట్లో 22 వేల ఎకరాలు భూమిని సేకరించారు. స్టీల్ ప్లాంట్ అవసరాల కోసం వినియోగించుకున్న భూమి పోగా, ఇప్పటికీ ఎనిమిది వేల ఎకరాలు ఖాళీగా స్టీల్ ప్లాంట్ ఆధీనంలోనే ఉంది. దీని విలువ లక్షల కోట్ల రూపాయలు పలుకుతుంది. దీంతో పారిశ్రామిక దిగజాలు స్టీల్ ప్లాంట్ ను స్వాధీనం చేసుకుని తద్వారా అత్యంత విలువైన ఈ భూమిని చేతికించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఆవిర్భావానికి అప్పట్లో 5 వేల కోట్ల రూపాయలు మాత్రమే పెట్టుబడి పెట్టారు. తొలత 3. 2 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తిని ప్రారంభించి దానిని 7. 2 మిలియన్ టన్నులకు తీసుకువెళ్లారు. దేశంలోనే నాణ్యమైన స్టీలు ఉత్పత్తి చేస్తున్న కర్మాగారం విశాఖ స్టీల్ ప్లాంట్ మాత్రమే.

## బలీయమైన ఆర్థిక వ్యవస్థగా కోడి పందెలు, రూ.వేల కోట్ల లావాదేవీలు

**విజయవాడ,జనవరి13,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సంక్రాంతి కోడి పందాలు జోరందుకున్నాయి.సంక్రాంతి పండుగకు ఏపీలో కోడి పందాల నేపథ్యంలో రూ. వేల కోట్లు చేతులు మారుతున్నాయి.ఇది అతిశయోక్తి అన్పించినా.జరుగుతున్న చరిత్ర ఇదే! పండుగా సరదా సాగే ఈ పోటీలు ఇప్పుడు జూదం తరహాలో మారాయి.కోస్తాంధ్ర, పల్నాడు,ఉమ్మడి కృష్ణా జిల్లాలో కోడి పందెల సాగిపోతున్నాయి.దీనికి తోడు బరులకు దగ్గరల్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక టెంట్లులో పేకాట, కాసినోలు సాగిపోతున్నాయి.పోలీసులు నామ మాత్రపు దాడులు జరిపి, చేతులు దులపుకునే పరిస్థితి.కోర్టు ఉత్తర్వుల అమలుకు రాజకీయ నాయకులే అడ్డంకి,ఆయా ఊళ్ళలో రాజకీయపక్షాల నాయకులు బరులను మీకిన్ని,మాకిన్ని అని పంచుకుని మరి పందెలు నిర్వహిస్తున్నారు.సంక్రాంతి పండుగ సందడి చూడాలంటే ఆంధ్రప్రదేశ్ లోని గ్రామాలకు వెళ్లాల్సిందే. మూడు రోజుల పండుగకు మోడుబారిన పల్లెలు కళకళలాడుతాయి. ప్రతి ఊరు సంబురంతో నిండుతుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లోని కోస్తాంధ్ర ప్రాంతం కోలాహలంగా ఉంటుంది. పండుగకు రెండు వారాల ముందు నుంచే సందడి నెలకొనగా ఇక పండుగ మూడు రోజులు అంబరాన్నంటేలా ఒక జాతర మాదిరి ప్రతి ఊరు ఉంటుంది. వలస వెళ్లిన ప్రతి మనిషి ఈ పండుగకు సొంతూరు వస్తుంటారు. ఈ పండుగ సమయంలో ప్రత్యేక ఆకర్షణ కోళ్ల పందాలు. సంక్రాంతి అంటేనే కోళ్ల పందాలు అనే మాదిరిగా మారిపోయింది. చిన్నాపెద్దా ఎవరైనా ఈ కోడిపందాలు తెగ ఎంజాయ్ చేస్తారు. ఇక ఈ పందాలతో పాటు కాయ్ రాజా కాయ్, పేకాట తదితర ఆటలు ప్రత్యక్షమవుతాయి. ఇక మద్యం అయితే ఏరులై పారుతుంది. మాంసం అయితే టన్నులు టన్నులు అమ్ముడవుతుంది.

మహిళలు రంగవల్లులు, పిండివంటలు, ఆటాపాటలతో సందడి చేస్తుంటారు. ఇలా ఎటు చూసినా సంక్రాంతి పండుగతో ఆంధ్రప్రదేశ్ కు ప్రాణం తీసుకువస్తుంది. ఈ పండుగతో ఏపీ ఆర్థిక వ్యవస్థకు ఊపిరి అందుతుంది. కోడి పందెలు భయంకరమైన వ్యసనం కోళ్ళు బరిలోకి దిగగానే పందెం రాయుళ్లంతా ఇహం మరచి,.పందెం కాస్తారు. ఆస్తులు పోతున్నా లెక్కలు చేయరు. ఈ పందాలు కూడా వేల నుంచి మొదలై.. లక్షల దాకా వెళ్లిపోతుంది. పందెంలో ఓడితే పోయేది కోడి మాత్రమే కాదు.. పరువు కూడా! అందుకోసమే.. పుంజుని బరిలో దించాక పందెంరాయుళ్ల వెనకా ముందు ఏమీ చూసుకోరు. డబ్బులు తీస్తూనే ఉంటారు. అవసరమైతే ఆస్తి పత్రాలు కూడా పందెంలో పెట్టేస్తారు. అందుకోసమే.. ఇన్ని వేల కోట్లు చేతులు మారతాయి. ఇదంతా.. భారీ మొత్తాల్లో ఉండే వ్యవహారం కావడంతో.. ఆన్ లైన్ పేమెంట్లు కూడా అదే స్థాయిలో జరుగుతాయి. పండగ అయిపోయిన తర్వాత కానీ తెలియదు.. ఎంత వచ్చింది? ఎంత పోయింది? అనేది! సంక్రాంతి అయిపోయిన 3 రోజుల తర్వాత దిగుతుంది కోళ్ల పందాల మత్తు. ఈ పండుగకు అన్నీ కలిపి రూ.3 వేల కోట్ల నుంచి రూ.5 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని చెప్పవచ్చు. ఈ ఆదాయంలో ప్రధాన భాగం కోడిపందాలతో పాటు మద్యం విక్రయాలు సింహభాగం ఉంటాయి. కోళ్లపందాల్లో కోట్లు కోట్లు ఏపీలోని రాయలసీమ మినహా మిగతా కోస్తాంధ్ర ప్రాంతంలో సంక్రాంతి పండుగ ఆనందోత్సాహాల మధ్య జరుగుతుంది. సంక్రాంతి పండుగకు కోడిపందాల సందడి ఏ రేంజిలో ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా, ఉభయగోదావరి, కోనసీమ, కాకినాడ, కృష్ణా జిల్లా ప్రాంతాల్లో కోడిపందాల బరుల్లో కోట్లాది రూపాయలు చేతులు మారతాయన్నది అందరికీ తెలిసిందే. దాదాపు అన్ని చోట్ల కోడిపుంజులకు కత్తులు కట్టి పందాలు వేస్తుంటారు. కొన్ని చోట్ల డింకీ పందాలు (కత్తులు లేకుండా) నిర్వహిస్తున్నారు. కాకినాడ జిల్లా కరప మండలంలోనూ భారీ ఎత్తున కోడిపందాల బరులు ఏర్పాటు చేశారు. ఓ కోడిపందెం బరిలో నిర్వాహకులు బంపర్ ఆఫర్ ప్రకటించారు.

నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.

-తిరుక్కురళ్

# కార్చిచ్చు సెగ!


'సిటీ ఆఫ్ ఏంజెల్స్' గా పిలువబడే లాస్ ఏంజెల్స్ ను ఉన్నట్టుండి కార్చిచ్చు మేఘాలు కమ్మేసాయి. జనానికి ఊపిరి పీల్చుకోలేని పరిస్థితి 16 మందిని పొట్టనపెట్టుకుంది. ఈటన్, పాలిషేడ్స్ వైల్డ్ ఫైర్ సృష్టించిన విధ్వంసం ఇంతా అంతా కాదు. ఇప్పట్లో కోలుకునేదీ లేదు. పాలిషేడ్స్ దావాగ్నికి 23,707 ఎకరాలు, ఈటన్ కార్చిచ్చుకు 14,117 ఎకరాలో అటవీ ప్రాంతం భస్మీ పటలమైపోయింది. 'శాంటా ఆనా' గాలులే ఈ దావానలానికి కారణం. విచిత్రమేమిటంటే అమెరికా చరిత్రలోనే అత్యంత ఘోర ప్రకృతి ఉత్పాతంగా, ప్రకృతి భీభత్సాల వల్ల ఆ ఆ ప్రాంతం ఏ మేరకు విధ్వంసమోతుందో ఓ నిదర్శనంగా భావించబడుతోంది. అయితే ఈ విధ్వంసం ఇంకా మరికొన్ని రోజులు రావణ కాష్టంలా కాలుతూనే ఉంటుందని, మరోసారి ఇవే విషపు గాలులు వీస్తాయన్న భయాందోళనలు ప్రజల్లో లేకపోలేదు. అమెరికా సంయుక్త రాష్ట్రాలకు కార్చిచ్చులు కొత్తేమీ కాదు. అయినా నిన్న మొన్నటి లాస్ ఏంజిల్స్ కార్చిచ్చు అమెరికాలోని అత్యంత ఖరీదైన ప్రకృతి వైపరీత్యాలలో ఒకటిగా మారింది. ఇదే శాంటి మోనికా, మాలిబు ప్రాంతాలను చుట్టుముట్టి అత్యంత సంపన్న ప్రాంతాలను తనలో ఇముడ్చుకున్న దావాగ్ని వలన 2 మిలియన్ డాలర్లకు పై విలువుండే గృహాలను దగ్ధం చేసింది. ఆక్యూ వెదర్ సంస్థ అంచనాల మేరకు సుమారు 52 బిలియన్ డాలర్ల నుండి 57 బిలియన్ డాలర్ల మధ్య ఆస్తి నష్టం సంభవించినట్లు అంచనా వేసింది. తుఫాను, మంటలు వెరసి ఈ నష్టాన్ని మరింతగా పెంచేసాయి. నేషనల్ ఓషీ యానిక్ అండ్ అట్మాస్ఫియరిక్ అడ్మినిస్ట్రేషన్ ఆధారంగా 2005లో కత్రినా తుఫాను అత్యంత ఖరీదైన ప్రకృతి బీభత్సంగా భావిస్తే (200 మిలియన్ డాలర్ల నష్టం) 2018లో కాలిఫోర్నియాలో క్యాంప్‌ఫైర్ 30 బిలియన్ డాలర్ల మేరకు నష్టం కలిగించిందని అంచనా.లాస్ ఏంజిల్స్ కార్చిచ్చులో విషపూరిత పొగ మంటలు ఎగయగా అక్కడ నివాసితులను దీర్ఘవ్యాధులకు, ఆరోగ్య సమస్యలకు గురి చేసే అవకాశం కొద్ది ప్రాంతీయ పర్యాటక పరిశ్రమకు చెప్పుకోదగిన లెక్కలు నష్టం చేకూర్చగలదు. రానున్న కాలంలో అసలు సిసలు లెక్కలు పెరిగితే ఆర్థికనష్టం మరింత చేకూరే అవకాశం లేకపోలేదు. 10 వేలకి పైగా గృహ, గృహేతర నిర్మాణాలు ధ్వంసమయ్యాయని ప్రాథమిక అంచనా. కొందరు నివాసాలు వదలి వెళ్లిపోగా, ఎగసిన మంటలకు వ్యాపార సంస్థలు, నివాసాలు బుగ్గిపాలయ్యాయి.గంటకు 70 మైళ్ల వేగంతో గాలులు వీచాయి. వేలాది ఎకరాల్లో అడవులు బూడిదయ్యాయి. 27 వేల ఎకరాల్లో విస్తరించిన అగ్నికీలలు కారణంగా విశేష నష్టం వాటిల్లింది. 4లక్షల మంది తరలింపు, 4 లక్షల కోట్ల ఆస్తి నష్టం. ఈ సారి కార్చిచ్చు వలన ఎంతో విలువైన ఆస్తినష్టమైంది. మొత్తం ఏడుచోట్ల కార్చిచ్చులు వ్యాపించాయి. తొలుత రునియన్ కానియన్ వద్ద మంటలు దావానంలా వ్యాపించాయి. దాంతో హాలీవుడ్ ప్రాంతమంతా జనంతో కిక్కిరిసి పోయింది. జనం పరుగులు తీసారు. ఎన్నడూ లేని విషాదభరితంగా ఈ కార్చిచ్చును చూపరులు అభివర్ణిస్తు న్నారు. ఒక్కపక్క మంటలనార్పేందుకు ప్రయత్నిస్తున్న హెలికాప్టర్లు, మరోపక్క బాధితుల ఆర్తనాదాలతో ఆ ప్రాంతం హోరెత్తి పోయింది. పాలిసేడ్స్, ఈటాన్ వద్ద భారీ మంటలు ఎగసి పడ్డాయి. హాలీవుడ్ వాక్ ఆఫ్ ఫేమ్ సమీపంలో కూడా అదే పరిస్థితి. ఐతే అగ్ని కీలల్ని అదుపు చేయలేపోయామని ఫైర్‌చీఫ్ క్రిస్టన్ క్రౌలీ నిజాయితీగా ఒప్పేసుకున్నారు. ఈ కార్చిచ్చు ఎంతో మంది హాలీవుడ్ ప్రముఖులను నిలువ నీడలేకుండాచేయడం విశేషం. రియాల్టీసార్ పారిస్ హిల్టన్ ఇల్లు నామ రూపాల్లేకుండా దగ్ధమైంది. మరి కొంతమంది నటులు తమ ఆస్థులు కోల్పోయామని వాపోయారు. పాలిసాడ్స్ లో దివంగత విల్ రోజరెస్ ఇల్లు, హాలీవుడ్ హిల్స్ లో రన్‌యాన్ కెనాన్‌లో కార్చిచ్చు వలన వందలాది ఎకరాల్లో గృహాలు కాలిపోయాయి. హావిచ్‌లో అమెరికా అధ్యక్షుడు బైడెన్ కుమారుడు హంటర్ బైడెన్ విలాసవంతమైన ఇల్లుకూడా దగ్ధమైంది. ఎన్నో చారిత్రక నిర్మాణాలు శిథిలమైపోయాయి. ఈసారి హాలీవుడ్ ప్రాంతాలు, ప్రముఖుల గృహాలు కూడా కార్చిచ్చులో తగలబడిపోయాయి. 1976 ప్రాంతాలలో విడుదలైన క్యారీ తదితర సినిమాల్లో కనిపించిన పాలిసాడ్స్ చార్టర్ హైస్కూలు వంటి ఎన్నో కళాత్మక, చారిత్రక భవనాలు భస్మీపటలమయ్యాయి. ఇంకా కార్చిచ్చు ఇప్పట్లో ఉపశమించేటట్లు లేదు. ఈ లోగా ఇంకెన్ని హాలీవుడ్ ఐకానిక్ కట్టడాలకు ముప్పుఏర్పడుతుందని చెప్పలేం. ఈ నేపథ్యంలోనే ఏటా జరిగే ఆస్కార్ అవార్డుల ప్రదానోత్సవం జరిగే డాల్ఫిదియేటర్‌కు కూడా ముప్పు తప్పదనే ఉద్దేశ్యంతో ఆ అవార్డులను వాయిదా వేశారు. సంపన్నులు సెలబ్రిటీలు అధికంగా నివసించే లారెల్ కాన్యన్ బైలే వార్డ్, ముల్హోలాండ్ పైకలోని నివాసాలను కూడా ఖాళీ చేయించారు. వాతావరణాన్ని కలుషితం చేసిన కార్చిచ్చు పర్యవసానంగా ప్రజలకు అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని దాని వలన ఈ ప్రాంత వాసులను వైద్యులు హెచ్చరించారు. ఈ కార్చిచ్చులు దావానలంలా వ్యాపించి లాస్ ఏంజిల్స్ లోని పలు ప్రాంతాల రూపు రేఖల్ని మార్చేస్తాయన్న అనుమానంతో ఎన్నో భీమా సంస్థలు ఆ ప్రాంత ఆస్తులపై భీమా ఇవ్వడం కొన్ని మాసాలుగా ఆపేసాయి. అంటే కార్చిచ్చుల రాకపోకల విషయమై అంచనా వేసి, తెలిపే వాతావరణ హెచ్చరికలు తెలిపే వ్యవస్థలున్న అమెరికా మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటే దావాగ్ని జ్వాలల్ని నిరోధించలేకపోయినా ప్రమాద తీవ్రత నుండి జననష్టం లేకుండా కాపాడగలిగేదేమో!

చదువు డబ్బు లాంటిది. ఎంత సంపాదించినా అంతకంటే ఎక్కువ సంపాదించడానికి మనస్సు ఉబలాటపడాలి.



జోసఫ్ బిల్లింగ్స్

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరకపడితే, మళ్లీ తెలుపు కావడం కష్టం.



బెంజిమెన్ ఫ్రాంక్లిన్

# ప్రజావాక్కు



## యువతలో మార్పు రావాలి

భారతదేశాన్ని బాగు చేయడానికి ప్రపంచంలో అన్ని దేశాలు కన్నా ముందుగా నిలబెట్టడానికి నాకు బలిష్టమైన యువతరం కావాలి. పిరికివాళ్లు, కాటికి కాళ్ల చాపుకున్న ముసలి వాళ్లు, అక్షర జ్ఞానమే తెలియని చదువు లేని మూర్ఖులైన చిన్నపిల్లలు కాదుఅని స్వామి వివేకానందుడు అన్నారు. సంస్కృత భాష తెలియక అర్థం చేసుకోలేని భగవద్గీతను చదివేకంటే ,కొత్తగా నేర్చుకుని అవునో,కాదో అనే సందేహంతో మంచో చెడోఏదో ఒకటిచేస్తారు.అదీ చేతకాకపోతే ఫుట్బాల్ ఆడండి గెలుపో ఓటమో ఏదో ఒకటి వస్తుంది గుణపాఠం నేర్చుకుంటారు.

-వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

## పెరుగుతున్న జువెనైల్ నేరాలు

దేశంలో జువెనైల్ నేరాలు పెరిగిపోతున్నాయనన పలు నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. ధనిక, పేదా అనే వ్యత్యాసం లేకుండా అనేక మంది యువత పలు నేరాల్లో నిందితులుగా మారటం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డు ప్రమాదాల్లో,అమ్మాయిలపైఅఘాయిత్యాలు చేయడంలో, సైబర్ నేరాలు చేయడంలో వీరు ముందుంటున్నారు. చిన్నారులు పదమూడు సంవత్సరాల వయస్సు నుంచే వివిధ చెడు వ్యసనాలకు బానిసలవుతూ, పలు నేరాలు చేస్తూ పట్టుబడుతూ జైళ్లలో మగ్గుతున్నారు. జువెనైల్ నేరాలు పెరిగిపోతున్నాయి. తల్లిదండ్రులను బెదిరించి మరీ ఖరీదైన సెల్ ఫోన్లు, మోటార్ సైకిళ్ళు కొనడం. మరికొందరు పిల్లలు తమ తెలివితేటలను సైబర్ నేరాలు చేయడానికి వినియోగిస్తున్నారు.

- సి.హెచ్. ప్రతాప్, కోటి వీధి, శ్రీకాకుళంజిల్లా

## పెన్షన్‌దారుల సమస్యలు తీర్చండి

కేంద్రప్రభుత్వంలోనే అన్ని శాఖల పెన్షన్‌దారుల ఎన్నో అంశాలు చాలాకాలం నుండి వార్తగానే ఉంటుంది. వాటిలో ఎన్నో కోర్టుతీర్పు ఉన్నవే. అయినా ప్రభుత్వం కొంత వరకు మేలు చేసే ముఖ్యమైన వాటి గురించి ఇతర శాఖలకురిఫరెన్స్‌తో కాలయాపనజరుగుతుంది. పింఛనుదార్లు అందరూ ఆస్తిపరులు కారు. ఒకటో తారీఖుకు ముందేఎదురుచూపులు తప్పడం లేదు. ఒకపక్క ధరలు, ఛార్జీలు,వగైరా పెంపు తెలిసినదే. యూనియన్ ప్రతినిధులతో చర్చలు నామమాత్రమే.

-బొల్లోజు మేఘనాథమ్, విజయవాడ

## కోడి పందాలను నిషేధిస్తారా?

కోడి పందాలను నిషేధిస్తూ 2016లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పునిచ్చినప్పటికి ఇవి నిర్విఘ్నంగా ప్రతియేటా ముఖ్యంగా గోదావరి, కృష్ణాజిల్లాలలో ధనవంతులు, రాజకీయ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తూంటారు. లక్షలకోట్ల రూపాయలు చేతులు మారుతూంటాయి. ఈ జాఢ్యం మరికొన్ని జిల్లాలకు కూడా పాకింది. ఈ పందేలు కేవలం సంక్రాంతి పండుగ రోజుల్లోనే జరుగుతుంటాయి.ఈ చట్టవ్యతిరేక రక్తక్రీడను ఆపడానికి ప్రభుత్వం, పోలీసులు అనేకచర్యలు తీసుకుంటున్నారని వార్తలొచ్చాయి.డ్రోన్ల సహాయంతో ఎక్కడెక్కడ ఈక్రూరఆటలు ఆడిస్తున్నారో తెలుసుకునేఏర్పాట్లు చేసారట.గత సంవత్సరాలలో ఎవరిని అరెస్టు చేయలేదెందుకో? ఇప్పుడు సంక్రాంతి తరువాతనే కదా అసలు విచారణలు, అరెస్టులు ఉంటాయో లేదో తెలిసేది.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## గాడి తప్పుతున్న ఎమ్మెల్యేలు!

రాష్ట్రంలో కూటమి పక్షాల తరుపున గెలిచిన పలువురు ఎమ్మెల్యేల వ్యవహారశైలి ప్రజల్లో ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచుతుంది. చాలామంది ఎమ్మెల్యేలు కార్యకర్తలను వేధింపులకు గురి చేస్తున్నారు. అలాగే మద్యం, ఇసుక, గుత్తేదారుల నుంచి కమిషన్ల గుంజటం పరిపాటి అయిపోయింది! ఏలూరు జిల్లాలో ఓ ఎమ్మెల్యేగారిజన్మదిన వేడుకలకు ప్రభుత్వోద్యోగులను హాజరు కావాలని హుకుం జారీ చేయడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతుంది! కూటమి నేతలు వెంటనే అన్ని నియోజకవర్గాల్లో మూడు పక్షాల కార్యకర్తల సమావేశాలు నిర్వహించి ఆయా ఎమ్మెల్యేల పని తీరుపై వాస్తవాలు రాబట్టి గాడి తప్పుతున్న ఎమ్మెల్యేలను దారికి తీసుకు రావాలి. లేకుంటే చరిత్ర పునరావృతం అవుతుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

## కార్చిచ్చు ఆగేదెప్పుడు?

అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో కార్చిచ్చు ఆగడం లేదు. సముద్ర తీరా ప్రాంతం కలిగిన లాస్ ఏంజిల్స్ భూభాగంలో పీడనం ఉష్ణోగ్రత రెండు అపసవ్యదశలో ఉంటాయి. అయితే గాలిలో తేమ లేకపోవడం వర్షాభావ పరిస్థితులు కూడా ఒక కారణంగా చెప్పవచ్చు. అంతమాత్రమే కాదు స్టాక్ హోమ్ అగ్రిమెంట్‌కి గాని 2015 నాటి పారిస్ అగ్రిమెంట్ లో కుదుర్చుకున్న 1.5 ఉష్ణోగ్రతను దాటి 1.8 డిగ్రీలకు ప్రపంచ ఉష్ణోగ్రత చేరడం ప్రమాద గంటికలు మోగిస్తుంది.

-భారత అవినాష్, జనగామ

మనవి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# రైతు శ్రేయస్సుతో జాతి ప్రగతి

**ప్రభుత్వపరంగా సమర్థవంతమైన నీటిపారుదల పద్ధతులు, వర్షపునీటి సంరక్షణను అమలు చేయాలి. తీవ్రమైన వాతావరణ సంఘటనల కోసం ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను అందుబాటులోకి తేవాలి. ఆహారోత్పత్తిని పెంచేందుకు ఎప్పటికప్పుడు నిర్ణయించే ఆహార ధాన్యాల ధరలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా వారు సహేతుకమైన ఆదాయాన్ని పొందేలా చూడాలి. పారదర్శక సరసమైన ధరల విధానాలను ఏర్పాటు చేయాలి. మెరుగైన ధరల ఆవిష్కరణ కోసం సమర్థవంతమైన మార్కెట్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. రైతులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా విక్రయించే ఏర్పాట్లు చేయాలి. ఆర్థిక సహాయం మరింత చేయాలి. రైతులు అధునాతన వ్యవసాయ సాంకేతికతలు అంది పుచ్చుకోడానికి డిజిటల్ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి.**

డి జె మోహన రావు

ఈ మధ్యలో టమాటా రేటును చూస్తూ ఉన్నాం. కిలో నాలుగు రూపాయలు పలుకుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఈ పంటను సాగుచేసిన రైతన్నకు ఏంటి లాభం? కనీసం పెట్టుబడి కూడా రాని స్థితి. ఇది ఒక ఉదాహరణ మాత్రమే ! దీనికి కారణం ఏమిటి ? కర్ణుడు చావుకు కోటి కారణాలు ఉన్నట్లు వ్యవసాయం లాభసాటి కాకపోడానికి అనేక కారణాలు ఉన్నాయి. రైతే దేశానికి వెన్నెముక అనేది కేవలం కాగితాలకే పరిమితమైంది. వాస్తవానికి ఎక్కువ పెట్టుబడి తక్కువ లాభాలుఆర్జిస్తున్న రంగం ఏదయినా ఉందంటే అది వ్యవసాయ రంగం మాత్రమే ! రైతు శ్రేయస్సే జాతి శ్రేయస్సు. కారణం మనకు ఎంత సంపదున్నా మన కడుపు నింపేది రైతు మాత్రమే! వ్యవసాయం ఒక ప్రొఫెషన్ అవ్వాలి. ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద వ్యవసాయయోగ్యమైన భూమిని కలిగి ఉన్న మన దేశం ఆర్థిక వ్యవస్థలో ముఖ్యపాత్ర పోషిస్తూ ప్రజల ఆహార వసరాలు తీర్చే వ్యవసాయం గ్రామీణ ప్రజానీకానికి వెన్నెముక. దేశ మొత్తం భూభాగంలో వ్యవసాయ అవసరాల కోసం దాదాపు 60శాతం భూభాగం వినియోగించ బడుతున్నది. ఉపాధి,ఉత్పత్తి పరంగా ఆర్థిక వ్యవస్థకు ప్రధానమైనది. యాభై యెనిమిది శాతానికి పైగా గ్రామీణ కుటుంబాలకు వ్యవసాయమే ఆధారం. గ్రామాలలోనే నివసిస్తున్న 72.8శాతం మంది జనాభాలో ప్రత్యక్షంగానూ పరోక్షంగానూ యాభై శాతానికి పైగా ప్రజలకు జీవనోపాధిని అందిస్తుంది. మొత్తం శ్రామిక శక్తిలో యాభైయెనిమిది శాతం ఈ రంగంలోనే ఉన్నారు. దేశ జిడిపిలో వ్యవసాయ వాటా సుమారు పద్దెనిమిది శాతం. ఆహార పరిశ్రమల ముడిపదార్థాలు వ్యవసాయం నుండే లభిస్తున్నాయి. అధిక జనాభాతో అభివృద్ధి చెందుతున్న దేశంలో ప్రజల ఆహార భద్రతను నిర్ధారించడంలోను, పరిశ్రమలు సేవారంగాల వృద్ధికి వ్యవసాయం ఎంతగానో దోహదపడుతుంది. గ్రీన్హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి, జీవవైవిధ్యాన్ని రక్షించడానికి వ్యవసాయం సహాయపడుతుంది. ఇంతటి ప్రాముఖ్యత కలిగిన వ్యవసాయరంగానికి రైతన్నే కీలకం. వ్యవసాయం పర్యావరణ, ఆర్థిక,సంస్థాగత, సాంకేతికతపరంగాఎన్నో ఆటుపోట్లకు గురవుతున్నది. రైతులు వ్యవసాయంలో ఉత్పాదకత, లాభదాయక జీవననాణ్యతకు ఆటంకం కలిగించే అనేక సవాళ్లను ఎదుర్కొంటున్నారు. విత్తు నుండి కోత వరకూ రోజూ రైతుకు ఒత్తిడే. తరతరాలుగా కుటుంబ సభ్యుల మధ్య జరిగిన భూవిభజన వలన, జనాభా ఒత్తిడి కారణంగా, చిన్న రైతులు అప్పులు తీర్చుకోవడానికి తమ భూమిలో కొంత భాగాన్ని అమ్ముకోవడం వలన సాగుభూమి చిన్నాభిన్నంగా చిన్న కమతాలుగా మారిపోతున్న మూలాన నీటిపారుదలకు, యాంత్రీకరణకు, ఆధునిక వ్యవసాయ పద్ధతులు అవలింబించడానికి ఆటంకం కలుగుతుంది. ఇది పంటల ఉత్పాదకతను తగ్గిస్తుంది. భూమి పరిమాణంచాలా తక్కువగా ఉన్నప్పుడు సాగు ఆర్థికంగా ఉండదు. నాణ్యమైన విత్తనాల కొరత పెద్ద సమస్యగా మారింది. కొంత వ్యాపారులు నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నారు. తక్కువ ధరకి వస్తున్నాయనో లేదా అరువుగా ఇస్తున్నారనో, అవగాహనా లోపంతోనో చాలామంది రైతులు నకిలీ విత్తనాలు కొనుగోలు చేస్తున్నారు. ఎరువులు, పురుగుమందులు విషయంలో కూడా ఇంతే ! నాణ్యమైన ఎరువులు లేక నేల నిస్సారమై పంట ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపి దిగుబడి తగ్గి వ్యవసాయ ఉత్పాదకత తగ్గుతుంది. ఇలానే జరగడం వలన సరైన పంట ఉత్పత్తి కాక రైతులు ఉసూరుమంటున్నారు. నాణ్యమైన పంటలకు సరైన సమయంలో



సరైన అవకాశాలు మొత్తంలో నీరు ఉండాలి. దేశంలో ఎక్కువ శాతం వ్యవసాయం వర్షాధారంపైనే ఆధారపడి వుంది. దేశంలోని 14.1కోట్ల హెక్టార్లస్థూల విత్తన విస్తీర్ణంలో 52శాతం అంటే దాదాపు 7.3కోట్ల హెక్టార్లు నీటిపారుదల సౌకర్యాన్ని కలిగి ఉందని నీతిఆయోగ్ డేటా తెలుపుతుంది. అరవై ఐదు శాతం వ్యవసాయం ఋతుపవన వర్షపాతంపై ఆధారపడిఉంది. మొత్తం నీటిపారుదల ప్రాంతంలో 40 శాతం కాలువల మీద, మిగిలినది భూగర్భ జలాల మీద ఆధారపడి ఉంది. ఋతుపవనాలలో ఏమాత్రం తేడా వచ్చినా సరైన సమయంలో వర్షం పడకపోతే కాలువల మీద ఆధారపడిన ప్రాంతంలో కూడా పంటలు పండవు. ఇక కాలువేతర ప్రాంతాలలో కేవలం భూగర్భజలాలే ఆధారం. సాగునీరుగా భూగర్భజలాలను అధికంగా వాడడం వల్ల తాజా భూగర్భజల స్థాయిలు క్షీణించాయి. అతివృష్టి, అనావృష్టి, పంట ఉత్పత్తిపై ప్రభావం చూపుతాయి.ఫలితంగా ఆహార ధాన్యాల ఉత్పత్తి ఏటా అస్థిరత్వానికి గురవుతోంది. భూ వనరులపై అధిక జనాభా ఒత్తిడి కారణంగా వర్షాధార ప్రాంతాలు, ముఖ్యంగా పొడి భూములు తక్కువ దిగుబడిని ఎదుర్కొంటున్నాయి. వరి, గోధుమలు, పత్తి, నూనె గింజలతోసహా భారతీయ పంటల దిగుబడులు అంతర్జాతీయ ప్రమాణాలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి. హరిత విప్లవం,అస్తవ్యస్త నీటిపారుదల వ్యవసాయ పద్ధతులు భూమి క్షీణతకు దారితీశాయి. మానవ కార్యకలాపాల వల్ల వర్షాధార ప్రాంతాలు కూడా నేల కోతను క్షీణతను ఎదుర్కొంటుంది. ఒకే పంటను పదే పదే సాగుచేయడం వల్ల నేల పోషకాలును కోల్పోయి నిస్సారంగా మారింది. ఎరువులు, పురుగుమందులు, విత్తనాల ధరతో పాటుగా లేబర్ ఛార్జీలు కూడా పెరుగుతున్నాయి. పంట పెట్టుబడికి రైతులు అధికవడ్డీకి రుణాలు వాడుతున్నారు. పంట నష్టపోవడం, పంటలకు గిట్టుబాటుధర లేకపోవడం, అధికఖర్చులు వలన సగానికి పైగా వ్యవసాయ కుటుంబాలు అప్పులపాలవుతున్నారు.చాలామంది అనధికారిక వనరుల నుండి రుణాలు పొందుతున్నారు. వాణిజ్యపంటలు సాగుచేసే రైతులు ఎక్కువగా నష్టపోతున్నారు. కరువు, పంట నష్టాలు వలన అప్పుల ఊబిలో కూరుకుపోయి ఒక్కోసారి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. అసమర్థమైన వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థలు ధరల అస్థిరతకు దారితీస్తాయి. సరైన నిల్వ, రవాణా సౌకర్యాలు లేకపోవడం వలన రైతులు వెంటనే తక్కువధరకే ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. ఇదిపంట అనంతర నష్టాలను మరింత పెంచుతుంది. వీరు పండించే పంటలను విక్రయించడానికి ఇప్పటికీ దళారులపైనే ఆధారపడుతున్నారు. దళారులు రైతులను మోసం చేస్తున్నారు. నేరుగా మార్కెటింగ్ విధానం లేకపోవడంవలన వచ్చే ఆదాయంలో కొంతభాగం మధ్యవర్తుల పాలవుతున్నది.ప్రస్తుతం ఉన్న పంటల విధానం కొన్ని ప్రధాన పంటల వైపు మాత్రమే మొగ్గుచూపే విధంగా ఉన్నాయి. పంటలలో వైవిధ్యం లేకపోవడం వల్ల వ్యవసాయ రంగం తెగుళ్లు, వ్యాధులు, మార్కెట్ ఒడిదుడుకుల బారినపడుతుంది. సాగులో ఆధునిక సాంకేతికలు అమలు పరచడం లేదు. అందరూ సొంత వ్యవసాయ కమతాలు కలిగి ఉండరు. వ్యవసాయంలో సాంకేతికతను జోడించి ఖర్చులను కనిష్ఠం చేసే మార్గాలను ప్రవేశపెట్టాలి. వ్యవసాయ పని తీరును మెరుగుపరచడం, ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వం, గ్రామీణాభివృద్ధికి భరోసా ఇవ్వడానికి ఈ సవాళ్లను పరిష్క రించడం అత్యవసరం. ఇటు రైతు అటుప్రభుత్వాలు వ్యవ సాయానికి రెండు చక్రాల్లాంటివారు. నేల క్షీణతను అరికట్ట దానికి తగు చర్యలు తీసుకోవాలి. పర్యావరణ అనుకూల పద్ధతులు పాటించాలి. డ్రిప్, స్ప్రింక్లర్ సిస్టంలతో సహా, సమర్థవంతమైన నీటి నిర్వహణ పద్ధతులు అవలంబించాలి. విభిన్న పంటరకాలు,పద్ధతులను అనుసరించాలి. సేంద్రీయ ఎరువులు వాడాలి. ఇక ప్రభుత్వపరంగా సమర్థవంతమైన నీటి పారుదల పద్ధతులు, వర్షపునీటి సంరక్షణను అమలు చేయాలి. తీవ్రమైన వాతావరణ సంఘటనల కోసం ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను అందుబాటులోకి తేవాలి. ఆహారోత్పత్తిని పెంచేందుకు ఎప్పటికప్పుడు నిర్ణయించే ఆహార ధాన్యాల ధరలకు తగిన ప్రోత్సాహాన్ని అందించడం ద్వారా వారు సహేతుకమైన ఆదాయాన్ని పొందేలా చూడాలి. పారదర్శక సరసమైన ధరల విధానాలను ఏర్పాటు చేయాలి. మెరుగైన ధరల ఆవిష్కరణ కోసం సమర్థవంతమైన మార్కెట్ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలి. రైతులు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా నేరుగా విక్రయించే ఏర్పాట్లు చేయాలి. ఆర్థిక సహాయం మరింత చేయాలి. రైతులు అధునాతన వ్యవసాయ సాంకేతికతలు అంది పుచ్చుకోడానికి డిజిటల్ వ్యవసాయ పద్ధతులపై శిక్షణ అందించాలి. ●

# సువిశాల భారతావనికి సంక్రాంతి!

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

వైవిధ్యభరిత భారతంలో శీతాకాలం ముగింపుకు సూచిస్తూ, కొత్త పంటలు ఇంటికి రావడంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ,కర్ణాటక రాష్ట్రాల్లో భోగితోపాటు మకరసంక్రాంతి, పంజాబీలు నిర్వహించుకునే లోహ్రీ పండుగ, అస్సాంలో భోహగ్/భోగాలి/రంగోళి బిహూ వేడుకలు, గుజరాత్‌లో ఉత్తరాయన్,తమిళనాడు పొంగల్, కేరళలో మకర విలక్కు, త్రిపురలో హంగ్రై,మిథిలలో తిలా సక్రైయిత్, యూపీ/బీహార్ లో ఛత్ పూజలు, ఒడిసాలో మకర చౌలా,వమహారాష్ట్రలో మాఘి సంక్రాంతి, కశ్మీర్‌లో శిశుర్ సంక్రాంతి, పశ్చిమ బెంగాల్‌లో పౌశ్ సంక్రాంతి, ఉత్తరాఖండ్‌లో గుగుటి, ఇతర ప్రాంతాల్లో తెహ్రీ, సర్కత్ లాంటి పేర్లతో పర్వదినాలు ఒకే లక్ష్యంతో జరుపుకునే పవిత్ర పండుగలే. రైతుల పంటలు ఇంటికి చేరిన శీతాకాల ముగింపు శుభవేళల్లో ఘనంగా నిర్వహించుకునే వేడుకలే ఈ పర్వదినాలు. పేరు ఏదైనా, భారతదేశవ్యాప్తంగా వైవిధ్యభరితంగా మకర సంక్రాంతి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించుకోవడం మన సాంప్రదాయం. సంక్రాంతి సమయంలో సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించడం 14 జనవరి 2025న జరగడంతో మకర సంక్రాంతి పండుగ జరుపుకుంటారు. ధాన్యలక్ష్మి గృహ ప్రవేశం చేయడంతో పాటు శీతాకాలానికి వీడ్కోలుగా ఈ పర్వదినం జరుపుకోవడం జరుగుతున్నది. ఈ సమయంలో సూర్యుడు ఉత్తరం వైపు వెళ్లడంతో దీనిని ఉత్తరాయణంగా పవిత్ర భావనలతో జరుపుకుంటారు. ఈ పండుగ వేళల్లో పతంగులా ఎగిరేయడం, భోగి మంటలతో చలికి వీడ్కోలు పలకడం, ప్రత్యేక పిండివంటలు చేసుకోవడం, కోడి పందాల జోరు, ఇల్లు వాకిళ్లను ముగ్గులతో నింపేయ డం, గొబ్బెమ్మలతో అలంకరించడం, పిండి వంటలు చేసుకోవడం లాంటివని పెద్ద ఎత్తున నిర్వహిస్తారు.దక్షిణ భారత తమిళనాడు,కేరళ రాష్ట్రాల్లో పొంగల్ పండుగను జరుపుకుంటారు. తమిళంలో 'పొంగల్' అనగా 'ఉడకబెట్టడం' అని అర్థం.ఈ పండుగ నూతన సంతవత్సరంగా నాలుగు రోజుల పాటు (14 జనవరి నుంచి 17 వరకు) నిర్వహించుకుంటారు. ఈ రోజున సూర్యదేవుడికి ఉడకబెట్టిన అన్నం, బెల్లంతో చేసిన తీపి పదార్థాలను నైవేద్యంగా పెడతారు. ఈ రోజున వ్యవసాయ పని ముట్లు,పశువులను పూజించడం కూడా జరుగుతుంది. పొంగల్ రోజు తమిళ నూతన సంవత్సరం మొదలు అవుతుంది. మొదటి రోజును భోగి పొంగల్‌గా, రెండవ రోజు సూర్య పొంగల్గా, మూడవ రోజు మట్టు పొంగల్‌గా, నాలుగవ రోజు కనుమ్ పొంగల్‌గా పూజ చేయడం జరుగుతుంది. గ్రెగోరియన్ క్యాలెండర్ ప్రకారం 13 జనవరిన ఉత్తర భారత పంజాబీలు అతి పవిత్రంగా జరుపుకునే లోహ్రీ పండుగను పంజాబ్, హర్యానా ప్రాంతాల్లో జరుపుకుంటారు. లోహ్రీ పండుగను సిక్కులు, హిందువులు సమైక్యంగా, ఉత్సాహభరితంగా నిర్వహించుకుంటారు. ఒక పెద్ద లోహపు (లోహ్) పాత్రలో రుచికరమైన వేపుడు వంటలను అందరూ కలిసి కట్టెల పొయ్యిపై తయారు చేయడం అనేఆచారం ఈ పండుగ ప్రత్యేకం.ఈ సామూహిక వంటలతో పౌర సమాజంసమైక్యతను చాటుకుంటూ, జరుపుకోవడం లోహ్రీపండుగ పరమార్థం. మహారాజా రంజిత్ సింగ్ కాలం నుంచే బహుళ ప్రచారంలోకి వచ్చిన లోహ్రీపండుగ రోజున భోగిమంటలు, నూతన వస్త్రధారణ, సాంప్రదాయ నృత్యాలు, రుచికరమైన వంటలు, ప్రత్యేకకార్యక్రమాలు, ఊరువాడ ఏకమైన సామూహిక ఉత్సవాలు నిర్వహిస్తారు.ఈశాన్య రాష్ట్రమైన అస్సాంలో జరుపుకునే అతి ముఖ్యమైన పండుగల్లో భోగాలి, భోహగ్/రంగోళి బిహూ అనే పర్వదినం ఒకటి. అస్సామీల నూతన సంవత్సరం భోగాలి బిహూ రోజున ప్రారంభమవుతుంది. 'బిహూ' అనగా 'సమృద్ధి ఆనందం' అని అర్థం. పంటలు చేతికి రావడం, వసంతం రాకతో ప్రకృతి పచ్చదనంతో రంగురంగుల పూలతో శోభిల్లడంతో ఉత్సాహంగా ఈ పర్వదిన వేడుకలు జరుపుకుంటారు. గుజరాత్‌లో అతి పెద్ద పండుగ 'ఉత్తరాయణ్'.పతంగులు ఎగరేయడం,కుటుంబ సభ్యులు తీపి పదార్థాలను పంచుకోవడం జరుగుతుంది. పండుగ పరమార్థం ఒకటే అయినా వివిధపేర్లతో, వివిధ రీతుల్లో సంక్రాంతి వేడుకలను అత్యంత ఉత్సాహభరిత వాతావరణాల్లో జరుపుకుంటూ తమ సంస్కృతి వారసత్వాలను కొనసాగించడం హర్షదాయకం. ●

# విశాఖ రైల్వే జోన్‌లో గుంతకల్లు డివిజన్ విలీనం సబబేనా?

షేక్ అక్బర్ హుస్సేన్

దేశాభివృద్ధిలో అతనయంత కీలకమైన రవాణా వ్యవస్థలో రైల్వే వ్యవస్థలు మెరుగైన సదుపాయాలు కల్పించడంతో విస్తృత ప్రయోజనాల రీత్యా తీసుకునే నిర్ణయాలలో కేంద్ర, రాష్ట్రాల పాలకులు సమన్వయం సక్రమంగా లేకుంటే ఏం జరుగుతుందో విశాఖరైల్వేజోన్ ఏర్పాటులో తీసుకున్న నిర్ణయాలే నిదర్శనంగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన చట్టం-2014లోని చాప్టర్-8, షెడ్యూల్ 13మేరకు కొత్తగా ఏర్పడుతున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని స్పష్టంగా ఉన్నా పాలకులు మాత్రం అభివృద్ధిలో వెనుకబడిన రాయలసీమ ప్రాంతాన్ని గాలికి వదిలేసి ఇప్పటికే అభివృద్ధి చెందిన విశాఖపట్నంలో కొత్త రైల్వే జోన్‌ను ఏర్పాటు చేయతలపెట్టారు. తాజాగా దక్షిణ కోస్తా రైల్వే జోనల్ ప్రధాన కార్యాలయ నిర్మాణాన్ని శంకుస్థాపన చేసింది. అంతవరకు బాగానే ఉంది. రాయలసీమలోని గుంతకల్లు రైల్వే డివిజన్‌ను ఎక్కడో 786కి.మీల దూరంలో ఉన్న విశాఖపట్నం రైల్వే జోన్‌లో విలీనం చేయడమొక్కటే ఈ ప్రాంత ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. విశాఖ రైల్వే జోన్ పరిధిలో వాల్తేరు డివిజన్‌లోని కొంతభాగంతో పాటు విజయవాడ, గుంటూరు డివిజన్లను కలపడంపై ప్రజల నుంచి పెద్దగా అభ్యంతరాలు లేకపోయినా గుంతకల్లు రైల్వే డివిజన్‌ను విశాఖ రైల్వే జోన్‌లో విలీనం చేయడంపై ప్రజల్లో అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ఇందుకు కారణం లేకపోలేదు. మహారాష్ట్రలోని జిల్లా కేంద్రమైన నాందేడ్ డివిజన్ సెంట్రల్ రైల్వే జోన్ ప్రధాన కేంద్రమైన ముంబైకు 608కి.మీల దూరంలో ఉంది. అదే దక్షిణ మధ్య రైల్వే జోనల్ ప్రధాన కేంద్రమైన సికింద్రాబాద్ కేవలం 271కి.మీల దూరంలో మాత్రమే కలిగి ఉంది. దీంతో నాందేడ్‌ను మహారాష్ట్రలోని ముంబై కంటే సికింద్రాబాద్‌లోనే కొనసాగడానికి నాందేడ్ డివిజన్ వాసుల అభిలాష. రైల్వే శాఖ కూడా ప్రజాభీష్టం మేరకే నాందేడ్‌రైల్వే డివిజన్‌ను దక్షిణ మధ్య రైల్వే జోన్‌లోనే కొనసాగిస్తోంది. స్వాతంత్ర్యం అనంతరం జరిగిన రైల్వే జాతీయీకరణలో భాగంగా 1951ఏప్రిల్ 14న భారతీయ రైల్వేలో ఆరుజోన్లు ఏర్పడ్డాయి. నాడు గుంతకల్లు రైల్వే డివిజన్ మద్రాసు కేంద్రంగా ఉన్న సదరన్ రైల్వే జోన్‌లో ఉండేది. పరిపాలన సౌలభ్యం కోసం 1966 అక్టోబరు 2న దక్షిణ మధ్య రైల్వే జోన్‌ను ఏర్పాటు చేశారు. దీంతో రాయలసీమ వాసులు,గుంతకల్లు రైల్వే డివిజన్ అధికార యంత్రాంగం మద్రాసు వెళ్లి రావడానికి దూరాభారం




కావడంతో దశాబ్దం పాటు పోరాడి ఎట్టకేలకు 1977 అక్టోబరు 2నుంచి ప్రస్తుతం సికింద్రాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ మధ్య రైల్వే జోన్‌లో విలీనం చేయించుకున్నారు. నాటి నుంచి 48సం॥లుగా గుంతకల్లు రైల్వే డివిజన్ దక్షిణ మధ్య రైల్వేజోన్ పరిధిలో కొనసాగుతోంది. ఈ తరుణంలో 2019ఫిబ్రవరి 27న విజయవాడ, గుంటూరు, గుంతకల్లు డివిజన్‌లను కలిపి విశాఖ కేంద్రంగా దక్షిణ కోస్తా రైల్వే జోన్‌గా ఏర్పాటు చేయనున్నట్లు అప్పటి రైల్వే మంత్రి పియూష్ గోయల్ ప్రకటించారు. గుంతకల్లు రైల్వే డివిజన్‌ను దక్షిణ కోస్తా రైల్వే జోన్‌లో విలీనం చేయాలనుకోవడం అర్థరహితం,ఏకపక్ష నిర్ణయంగా ఈ ప్రాంతీయులు భావిస్తున్నారు. విశాఖ రైల్వే జోన్‌లో గుంతకల్లు రైల్వే డివిజన్‌ను కలపమని ఎలాంటి విజ్ఞప్తులు లేవుకానీ పాలనాసౌలభ్యాన్ని అంచనా వేసుకోలేక గుంతకల్లు రైల్వే డివిజన్ నుంచి చుట్టుపక్కల గల రైల్వే జోనల్ ప్రధాన కేంద్రాలతో పోల్చితే విశాఖపట్నం రైల్వే జోన్ చాలా దూరమవుతుంది. గుంతకల్లు నుంచి నైరుతి రైల్వే (ఎస్‌డబ్ల్యుఆర్) ప్రధాన కేంద్రమైన హుబ్లీ కేవలం 256కి.మీలు మాత్రమే ఉండగా దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సిఆర్)జోనల్ ప్రధాన కేంద్రమైన సికింద్రాబాద్-366కి. మీలు, సదరన్ రైల్వే (ఎస్ఆర్) జోనల్ ప్రధాన కేంద్రమైన చెన్నై-445కి.మీలు ఉండగా ప్రస్తుతం కొత్తగా విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటు కానున్న దక్షిణ కోస్తా సౌత్ కోస్ట్ రైల్వే జోన్ అత్యధికంగా 786కి.మీలు ప్రజలు,పాలకులు అధికార యంత్రాంగం తమ తమ అవసరాల నిమిత్తం జోనల్ కార్యాలయానికి వెళ్లి రావాలంటే 786కి.మీల దూరంలో ఉన్న విశాఖపట్టణానికి వెళ్లాల్సిన పరిస్థితి. దీంతో జోనల్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి రావాలంటే వ్యయప్రయాసలు తప్పవు. ముఖ్యంగా రైల్వే డివిజన్ కేంద్రం నుంచి జోనల్ కేంద్రానికి వివిధ విభాగాలకు చెందిన దాదాపుగా రెండు వందల మంది రైల్వే సిబ్బంది నిత్యం వృత్తిరీత్య వెళ్లి రావలసి ఉంటుంది. తద్వారా రైల్వే యాజమాన్యం ట్రావెలింగ్ అలవెన్సులు(టిఎ)ను చెల్లించవలసి ఉంటుంది. ఇది సిబ్బందికి దూరభారం కాగా రైల్వేకు ఆర్థిక భారం కూడా. సికింద్రాబాద్,హుబ్లీ జోనల్ ప్రధాన కార్యాలయాలకు ఒకే ఒక్క రోజు పట్టే సమయం, విశాఖపట్నం వెళ్లి వచ్చేందుకు మరో రోజో రెండు రోజులో పడుతుంది.ఈ ప్రతిపాదన సిఫార్సు చేసిన వారు ఇంత చిన్నలాజిక్‌ను ఎలా మిస్ అయ్యారోనని సీమ వాసులు ముక్కునవేలేసుకుంటున్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పభుత్వాలు ఈ విషయంపై దృష్టి సారించి ప్రజల అభీష్టం మేరకు గుంతకల్లు రైల్వే డివిజన్‌ను దక్షిణ మధ్య రైల్వే జోన్‌లోనే కొనసాగించాలని అశేష ప్రజానీకం కోరుతూ ఆ మేరకే గెజిట్ నోటిఫికేషన్ వెలువరించడం ఉభయ తారకంగా ఉంటుంది. ●

14-1Pg5.qxd:14-1Pg5.qxd 1/1/02 6:27 AM Page 1



# క్రౌడ్‌ఫండింగ్‌లో సిఎం అతిశికి ఒక్కరోజే రూ.19.26లక్షలు



**న్యూఢిల్లీ,జనవరి 13:** దేశరాజధాని ఢిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు గడువు సమీపిస్తున్నకొద్దీ రాజకీయ పార్టీల్లో ప్రచారం జోరందుకుంది. పోలింగ్ తేదీ దగ్గరపడుతున్న నేపథ్యంలోప్రధాన పార్టీల ప్రచారం వేడెక్కింది. ఈ క్రమంలో ఢిల్లీ సీఎం అతిశీ మర్లెనా ఎన్నికలప్రచారంకోసం క్రౌండ్‌ఫండింగ్‌ప్రారంబించారు. ఈ పిలుపునకు భారీ స్పందన వచ్చింది. ఒక్కరోజులోనే 19.26 లక్షల ఆన్‌లైన్ విరాళాలు అందాయి. కాల్‌కాజీ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి పోటీచేస్తున్న అతిశి మీడియాతోమాట్లాడుతూ ఈ క్రౌడ్‌ఫండింగ్ ప్రారంబించారు. ఎన్నికల్లో పోటీచేసేందుకు తనకు రూ.40 లక్షలు కావాలని అంతడబ్బు తనవద్ద లేనందున విరాళాలు ఇవ్వాలని ఆమెప్రజలను కోరారు. ఇందుకోసం ఒక ఆన్‌లైన్ లింక్‌ను విడుదలచేసారు. అందులో ఇప్పటివరకూ 443 మంది దాతలు రూ.19.26 లక్షలు విరాళంగా అందించారు. కల్కాజీ స్థానంనుంచి సీఎం అతిశి నామినేషన్‌కు ఏర్పాట్లుచేసుకున్నారు. ముందు స్థానికంగా ఉన్న కాల్‌కాజీ ఆలయాన్ని దర్శించుకుంటున్నట్లు ఆమెత ఎలిపారు. ఇదే స్థానంనుంచి బిజెపి తరపున మాజీ ఎంపి రమేశ్ బిదూరి కాంగ్రెస్‌నుంచి అల్కాలాంబాలుపోటీలో ఉన్నారు. అతిశిపై బిదూరిచేసిన వ్యాఖ్యలు తీవ్ర వివాదాస్పదమైన సంగతి తెలిసిందే. 70 స్థానాలనున్న ఢిల్లీలో ఫిబ్రవరి 5న ఎన్నికలు రగనున్నాయి. ఫిబ్రవరి 8న ఓట్లు లెక్కింపుచేపట్టి ఫలితాలనుప్రకటించనున్నారు. గత రెండుపర్యాయాలు విజయం సాధించిన ఆమ్ ఆద్మీపార్టీ ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్‌కొట్టాలని ఉత్సాహంగా ఉంది. అటు ఆప్‌ను అడ్డుకుని అధికారంలోకి రావాలని బిజెపి వ్యూహాలు రచిస్తోంది. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి పక్షాలైన కాంగ్రెస్, ఆప్ విడివిడిగానే పోటీచేస్తుండటం గమనార్హం.



# సరిహద్దుల వద్ద భారత సైన్యం మోహరింపులు బలంగా ఉన్నాయి

## ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది

**న్యూఢిల్లీ, జనవరి 13:** చైనాతో సరిహద్దులు పంచుకొంటున్న వాస్తవాధీన రేఖ వద్ద పరిస్థితి సున్నితంగా కొనసాగుతున్నా స్థిరంగానే ఉందని ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది పేర్కొన్నారు. తూర్పు లద్దాఖ్‌లో డెప్సాంగ్, డెమ్‌చోక్ ప్రాంతాల్లో పెట్రోలింగ్ మొదలైందని తెలిపారు. న్యూఢిల్లీలో న్యూఢిల్లీలో నిర్వహించిన వార్షిక ప్రెస్‌మీట్‌లో ఆయన ఈ విషయాలను వెల్లడించారు. భారత సైన్యం మోహరింపులు బలంగా, సమతౌల్యంతో ఉన్నాయని ద్వివేది చెప్పారు. ఎటువంటి పరిస్థితినైనా సైన్యం ఎదుర్కోగలదన్నారు. సరిహద్దుల్లో మౌలిక వసతుల కల్పనను వేగవంతం చేయడంతోపాటు సామర్థ్యాలను బలపరుస్తున్నట్లు చెప్పారు. ఇక పాకిస్థాన్ వైపు ఉన్న నియంత్రణ రేఖ వద్ద చొరబాటు యత్నాలను అడ్డుకొంటున్నట్లు ద్వివేది వెల్లడించారు. పాక్ వైపు ఉగ్ర స్థావరాలు కొనసాగుతున్నాయన్నారు. ప్రస్తుతం జమ్మూకశ్మీర్‌లో పరిస్థితి పూర్తిగా నియంత్రణలో ఉందని పేర్కొన్నారు. గతేడాది ఇక్కడ మట్టుబెట్టిన వారిలో 60 శాతం మంది ఉగ్రవాదులు పాక్ నుంచి వచ్చినవారేనని తెలిపారు. ఈశాన్య భారత్‌లోని మణిపుర్‌లో ప్రభుత్వం తీసుకొన్న చురుకైన చర్యలు ఫలితాన్ని చూపిస్తున్నాయని జనరల్ ద్వివేది చెప్పారు. ఈ రాష్ట్రంలో పరిస్థితి అదుపులో ఉందన్నారు. భద్రతా దళాలు, ప్రభుత్వం చురుగ్గా చేపట్టిన చర్యలు అక్కడి పరిస్థితిని అదుపులోకి తెచ్చాయి అని చెప్పారు.

# భారత్ సరిహద్దు సమీపంలో చైనా సైనిక విన్యాసాలు!

బీజింగ్, జనవరి 13: టిబెట్‌లోని అత్యంత ఎత్తయిన ప్రదేశంలో చైనా భారీగా సైనిక విన్యాసాలను మొదలుపెట్టింది. అత్యంత కఠిన ప్రదేశాల్లో యుద్ధ సన్నద్ధత, లాజిస్టిక్స్ సరఫరా వంటి అంశాలను దృష్టిలో పెట్టుకొని పిఎల్‌ఎ వీటిని నిర్వహిస్తోంది. ఇండియన్ ఆర్మీ ఫౌండేషన్ డే ఇంకొన్నాళ్లలో ఉండనగా చైనా వీటిని మొదలుపెట్టడం గమనార్హం. షింజియాంగ్ మిలటరీ కమాండ్‌కు చెందిన రెజిమెంట్ వీటిని చేపట్టింది. అత్యాధునిక సైనిక టెక్నాలజీ, ఆల్ టెరైన్ వెహికల్స్, అన్‌మ్యాన్డ్ సిస్టమ్స్, డ్రోన్లు, ఎక్సో స్కెలిటెన్స్ వంటి వాటిని ఈ విన్యాసాల్లో వినియోగిస్తున్నారు. మరోవైపు వీటిని దృష్టిలో ఉంచుకొని భారత దళాలు అప్రమత్తమయ్యాయి.

తాజాగా బీజింగ్ చేపట్టిన లాజిస్టిక్స్ సపోర్ట్ ఎక్సర్‌సైజ్‌లు చాలా వ్యూహాత్మకమైనవి. అత్యంత ఎత్తయిన ప్రదేశాల్లో యుద్ధం వేళ వేగంగా దళాలకు అవసరమైన పరికరాలు, ఆహారం వంటివి సరఫరా చేయడంపైనా సాధన చేస్తున్నారు. ఈ విన్యాసాలు చేపట్టిన ప్రదేశం కూడా లద్దాఖ్‌ను ఆనుకొని ఉంది. ఇక్కడి వాతావరణ కారణంగా శారీరకంగా ఎదురయ్యే సవాళ్లను తట్టుకొనేలా చైనా దళాలు ఎక్సో స్కెలిటెన్లు వినియోగించడం విశేషం. 2020లో గల్వాన్ లోయలో చోటుచేసుకొన్న భారత్-చైనా సైనిక ఘర్షణ తర్వాత ఈ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది. పలుమార్లు సైనిక-దౌత్య స్థాయిల్లో చర్చలు జరిపి పరిస్థితిని కొంత శాంతపర్చారు. బలగాలను వెనక్కి తీసుకొనే అంశంపై గతేడాది అక్టోబరులో కీలక ఒప్పందం జరిగింది.

భారత సైన్యం కూడా హిమాలయాల్లో పోరాట పటిమను పెంచుకొనేందుకు యేటా హిమ్ విజయ్ డ్రిల్స్ నిర్వహిస్తోంది. తీవ్రమైన వాతావరణ పరిస్థితుల్లో వివిధ దళాల సమన్వయంతో ఆపరేషన్లు నిర్వహించడంఐ సాధన చేశారు. చైనా దళాల కదలికలను గుర్తించేందుకు వీలుగా అత్యాధునిక నిఘా వ్యవస్థలు, ఉపగ్రహ చిత్రాలు, డ్రోన్లను భారత్ వినియోగిస్తోంది. సరిహద్దుల్లో కీలకమైన రోడ్లు, వంతెనలు, సొరంగాలు నిర్మాణాలను భారత్ వేగవంతం చేసింది.

# అప్పడే ట్రంప్‌ను విభేదిస్తున్న ఉపాధ్యక్షుడు వాన్స్



**వాషింగ్టన్, జనవరి 13:** డొనాల్డ్‌ట్రంప్ జెడివాన్స్ ఇంకా ప్రమాణ స్వీకారంచేయకుండానే ఇద్దరికీ కొన్ని అంశాల్లో అభిప్రాయభేదాలు వచ్చాయి.క్యాపిటల్ హిల్ ఘటనలో నిందితులకు క్షమాబిక్ష అంశంపై వారు ఏకాభిప్రాయానికి రాలేదు. ఇప్పటికే వారికి తన అదికారాలను ఉపయోగించి కేసులనుంచి విముక్తి కల్పిస్తానని ట్రంప్ హామీ ఇచ్చారు. మరోవైపు ఉపాధ్యక్షుడుగా వచ్చిన వాన్స్ మాత్రం సహ జంగానే వారికి ఎటువంటి క్షమాబిక్ష ఇవ్వకూడదంటున్నారు. తాజాగా వాన్స్ మాట్లాడుతూ ఇది చాలా సింపుల్. ఆరోజు శాంతియుత ఆందోళనచేసినట్లయితే మిమ్మల్ని జస్టిస్ డిపార్టుమెంట్ ఓ గ్యాంగ్ సభ్యుల్లా ట్రీట్‌చేసేది. మీకు క్షమాబిక్ష కూడా ఉండేది. కానీ ఒకవేళ మీరు ఆరోజు హింసకు పాల్పడితే మీకు క్షమావిక్షరాదు. దీనిపై కొంత అస్పష్టత ఉంది. జనవరి 6వ తేదీనాటి అల్లర్లకు సంబంధించి చాలా మంది అమాయకులు విచారణను ఎదుర్కొనడం సరికాదు. దాన్ని సరిచేయాలి అని అన్నారు. ఈ వ్యాఖ్యలపై వాన్స్‌కు తీవ్ర విమర్శలు ఎదురయ్యాయి. జనవరి ఆరు ఖైదీల నిధికి నేనుకూడా విరాళం ఇచ్చానని, నేను సెనేట్‌బరిలో నిలిచినవేళ ఈ విషయాన్ని చాలామంది విమర్శించారు. నేను చాలా ఏళ్లుగా వీరిని రక్షిస్తున్నానన్నారు. నాడు జనసమూహంలో ఫెడరల్ ఇన్ఫార్మర్లు ఉన్నారు. వారికి క్షమాబిక్ష లభిస్తుందా అలాగని నేను అనుకోనన్నారు. అధ్యక్షుడు ప్రతి కేసును పరిశీలిస్తానని చెప్పారు. అలా అంటే కొంత వెనక్కి తగ్గినట్లు కాదు.అన్యాయంగా జైళ్లకువెళ్లినవారిని రక్షిస్తాం. ఎవరి ప్రభావానికోలోనయి రెచ్చిపోయినవారు, చెత్త విచారణలు ఎదుర్కొంటున్నా వారుకూడా వీరిలో ఉన్నారని ఆయన పోస్టుపెట్టారు. అధికారంచేపట్టిన తొలిరోజే క్యాపిటల్ హిల్స్ ఘటనలో నిందితులకు క్షమాబిక్షను ప్రకటిస్తాననం ట్రంప్ చెప్పారని ఇటీవల ఎన్‌బీసి మీట్‌ది ప్రెస్‌లో మాట్లాడుతూ వీలైనంత త్వరగా దీనిని పూర్తిచేస్తానన్నారు. 2020 జనవరి 6వ తేదీ జోబైడెన్ విజయం తర్వాత ట్రంప్ మద్దతుదారులు క్యాపిటల్‌హిల్‌భవనం వద్దకు చేరి ఆందోళన చేపట్టారు. తర్వాత వారు అడ్డంకులు తొలగించుకుని ఆభవనంలోకి చొరబడి అరాచకం సృష్టించారు. 100 మంది పోలీసులు గాయపడ్డారు. సుమారు 1500మందిపై దీనికి సంబంధించి కేసులు కూడా నమోదుచేసారు.

# బంగ్లా సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, హైకమిషనర్‌కు సమన్లు

**న్యూఢిల్లీ, జనవరి 13:** బంగ్లాదేశ్ నుంచి భారత్‌లోకి చొరబాటు యత్నాలు, స్మగ్లింగ్ కార్యకలాపాలు ఆందోళన కలిగిస్తున్నాయి. దీంతో సరిహద్దుల్లో బిఎస్‌ఎఫ్ భద్రతను పటిష్టం చేసింది. ఈ క్రమంలోనే కంచె నిర్మాణానికి చర్యలు తీసుకోగా బంగ్లాదేశ్ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఈ పరిణామాల నడుమ సరిహద్దు ఉద్రిక్తతల పేరుతో భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మను బంగ్లాదేశ్ విదేశాంగశాఖ పిలిపించిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై భారత్ సైతం తగు చర్యలు తీసుకుంది. ఇక్కడి బంగ్లాదేశ్ డిప్యూటీ హైకమిషనర్ నురల్ ఇస్లామ్‌కు విదేశాంగశాఖ సమన్లు జారీ చేసింది. దీంతో ఆయన కార్యాలయానికి చేరుకుని వివరణ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఇండో, బంగ్లా సరిహద్దుల్లో అయిదుచోట్ల కంచెల ఏర్పాటుకు భారత్ ప్రయత్నిస్తోందని, ఇది ద్వైపాక్షిక ఒప్పందాన్ని ఉల్లంఘించడమేనని ఢాకా ఆరోపణలు చేసింది. ఇది జరిగిన కొన్ని గంటల్లోనే భారత హైకమిషనర్ ప్రణయ్ వర్మకు సమన్లు జారీ చేసింది. ఈ క్రమంలోనే విదేశాంగశాఖ కార్యాలయానికి వెళ్లిన వర్మ అక్కడున్న కార్యదర్శి జషీముద్దీన్‌తో సమావేశమయ్యారు.

అనంతరం వర్మ మీడియాతో మాట్లాడుతూ కంచెల విషయంలో రెండు దేశాల రక్షణ దళాలు బిఎస్‌ఎఫ్, బిజిబిలు ఓ అవగాహనతో ఉన్నాయి. సరిహద్దు వెంబడి నేరాల నియంత్రణకు ఈ అవగాహన, సహకారం కొనసాగుతాయని ఆశిస్తున్నానని తెలిపారు.

# రూ.5వేలకోట్లతో మహాకుంభమేళ ప్రధాన మౌలిక సదుపాయాల కల్పన

## - 13వేలకుపైగా రైళ్లు - 1,176సిసి కెమెరాలతో ప్రత్యేక పర్యవేక్షణ - రైల్వే బోర్డులో ప్రత్యేక వార్ రూమ్ ఏర్పాటు




**గుంతకల్లు రైల్వే,జనవరి 13,ప్రభాతవార్త** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ ాజ్(అలహాబాద్)లో జరుగుతున్న మహాకుంభ మేళ-2025కు 40కోట్లమంది యాత్రికులు సందర్శించే అవకాశం ఉందని దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలనుంచి తరలి వచ్చేయాత్రికుల సౌకర్యార్థం ఐదువేల కోట్ల రూపాయల వ్యయంతో ప్రధాన మౌలిక సదుపాయాలన ప్రాజెక్టులను చేపట్టినట్లు రైల్వే శాఖ మంత్రి అశ్వినీవైష్ణవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన రైల్వే బోర్డు చైర్మన్/సిఇవో సతీష్‌కుమార్ తదితరులతో కలిసి మాట్లాడుతూ లక్షలాది మంది యాత్రికులను సురక్షితంగా సజావుగా సాంకేతికంగా అధునాతన సేవలను అందించడమే భారతీయ రైల్వే ప్రధాన లక్ష్యమని తెలిపారు. రైల్వే బోర్డులో ఆపరేషన్స్,కమర్షియల్,సెక్యూరిటీ,మెకానికల్,సివిల్ ఇంజనీరింగ్,ఎలక్ట్రికల్ విభాగాల నుంచి ప్లాట్‌ఫాం మొదలుకొని స్టేషన్,డివిజన్,జిల్లా,జోనల్‌లో నుంచి రైల్వే బోర్డులలో ఏర్పాటు చేసిన ప్రత్యేక యంత్రాంగం ప్రయాగరాజ్,నైని,చియోకీ,సబేదార్ గంజ్ స్టేషన్లలో ఏర్పాటు చేసిన 12 భాషలలో ప్రకటన వ్యవస్థ యాత్రికులకు 22 భాషలతో కూడిన ప్రత్యేక సమాచార దర్శిని పుస్తకాన్ని వైష్ణవ్ ఆవిష్కరించారు.

కుంభమేళాలో 13వేల రైళ్లను నడుపుతుండగా వీటిలో 10వేల సాధారణ రైళ్లు,3,134ప్రత్యేక రైళ్లు గతంలో పోల్చితే 4.5రెట్లు అధికం,1,869స్వల్ప దూరం ప్రయాణించే రైళ్లు,706 సుదూరంగా (వీటిలో దక్షిణ మధ్య రైల్వే 138రైలు సర్వీసులను నడుపుతుండగా,మరో 37రైలు సర్వీసులు దక్షిణ మధ్య రైల్వే మీదుగా వెళ్లే రైలు సర్వీసులను కలుపుకుని మొత్తం 175రైలు సర్వీసులను దక్షిణ మధ్య రైల్వే జోన్ మీదుగా ప్రయాణించే రైళ్లు),కాగా 559రింగ్ రైళ్లు ఏర్పాటు చేశారు. మహాకుంభమేళాను పురస్కరించుకుని ప్రయాణికుల రైళ్ల నిర్వహణ నిమిత్తం సరుకు రవాణా రైళ్లను డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ ద్వారా మళ్లించారు.

ప్రత్యేకంగా కేటాయించిన ఐదువేల కోట్ల రూపాయాల పెట్టుబడితో రూ.3,700కోట్ల వ్యయంతో గంగానది మీదుగా బెనారస్-ప్రయాగరాజ్(వారణాసి-అలహాబాద్) మధ్య డబ్లింగ్ రైలు మార్గంతో పాటు 48ప్లాట్ ఫాంలు,21ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు,లక్షమందికి పైగా యాత్రికులకు సామర్థ్యంతో 23 శాశ్వత హోలి ్డంగ్స్,21ఆర్ఓబి/ఆర్‌యూబిల నిర్మాణం,151 మొబైల్ యూటిఎస్ కౌంటర్‌లతో పాటు,554టిక్కెట్ కౌంటర్లు,తొమ్మిది స్టేషన్‌లలో 12 భాష ప్రకటన వ్యవస్థలు,ఈ నెల 29న మౌని అమావాస్యను పురస్కరించుకుని 5కోట్ల మంది యాత్రికులు తరలివచ్చే అవకాశం ఉన్నందున రియల్‌టైం పర్యవేక్షణలో 1,176సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసి రైల్వే తరపున నిత్యం పర్యవేక్షణలో అప్రమత్తంగా ఉంటూ మహాకుంభమేళాను సాంకేతిక ఆధారిత అనుభవంతో సురక్షితంగా సమర్థవంతంగా భారతీయ రైల్వే నిబద్దతతో పనిచేస్తుందని వారు వివరించారు.

# మా దేశాన్ని ఎన్నటికీ అమ్మకానికి పెట్టం

## కెనడా ప్రతిపక్ష నేత జగ్మీత్‌సింగ్



**వాషింగ్టన్, జనవరి 13:** అమెరికాకు కాబోయే అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కెనడా తమ దేశంలో 51వ రాష్ట్రంగా విలీనం కావాలని పలుమార్లు ప్రతిపాదించిన విషయం విదితమే. ట్రంప్ వ్యాఖ్యలను ఖలిస్థానీ మద్దతుదారు, నేషనల్ డెమొక్రటిక్ పార్టీ నేత జగ్మీత్‌సింగ్ తీవ్రంగా ఖండించారు. 'డొనాల్డ్ ట్రంప్‌నకు నేనొక సందేశం ఇవ్వాలనుకుంటున్నాను. మేము మా దేశాన్ని (కెనడా) ఎప్పటికీ మీకు అమ్మకానికి పెట్టం. మీరు కోరుకుంటున్నది ఇప్పుడే కాదు.. ఎప్పటికీ జరగదు. మా దేశంపై మాకెంతో ప్రేమ, గౌరవం ఉన్నాయి. ట్రంప్ నుంచి దానిని రక్షించుకోవడానికి ఎటువంటి పోరాటానికైనా ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారు' అని జగ్మీత్‌సింగ్ అన్నారు. అమెరికాలోని లాస్‌ఏంజెలెస్‌లో కార్చిచ్చు విధ్వంసం సృష్టిస్తున్న సమయంలో భవనాలకు అంటుకున్న మంటలను ఆర్పడానికి తమ అగ్నిమాపక సిబ్బంది తీవ్రంగా కృషి చేస్తున్నారని.. అదే తమ వ్యక్తిత్వమని ఆయన అన్నారు. తాము వారి పొరుగు దేశాలకు మద్దతిస్తామన్నారు. ట్రంప్ అంటున్నట్లు కెనడాపై సుంకాలు విధిస్తే అమెరికా దానికి ప్రతిఫలం చెల్లించుకోవాల్సి ఉంటుందన్నారు. తాము కూడా అమెరికాపై ప్రతీకార సుంకాలు విధిస్తామని అన్నారు. ఇటీవల కెనడా, మెక్సికోలపై 25 శాతం సుంకం విధించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. తర్వాత కెనడా ప్రధాని ట్రూడో.. ట్రంప్‌తో భేటీ అయనఆయరు. వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాన సరిహద్దుల్లోనే కట్టడి చేయాలని, లేదా సుంకాలు పెంచుతామని ట్రంప్ హెచ్చరించారు. అంతేకాక, ఇందులో విఫలమైతే అమెరికాలో 51వ రాష్ట్రంగా చేరాలని ట్రూడోకు చురకలంటించారు. ఈ క్రమంలో 'గవర్నర్ ఆఫ్ కెనడా' అంటూ ట్రూడోను వ్యంగ్యంగా సంబోధించారు. కెనడా ప్రధానిగా జస్టిన్ ట్రూడో రాజీనామా చేసిన తర్వాత విలీనంపై ట్రంప్ మాట్లాడుతూ.. 'కెనడాలో మెజారిటీ ప్రజలకు 51వ రాష్ట్రంగా అమెరికాలో విలీనం కావడం ఇష్టమే అని అన్నారు. ఆ దేశంతో భారీ వాణిజ్యలోటును, ఇస్తున్న రాయితీలను అమెరికా ఇక ఎంతోకాలం భరించలేదని జస్టిస్ ట్రూడోకు తెలుసు కాబట్టే, రాజీనామా చేశారని పేర్కొన్నారు. కెనడా అమెరికాలో విలీనమైతే ఈ సుంకాలు, అధిక పన్నులు ఉండవని.. నిరంతరం చుట్టుముట్టి ఉండే రష్యా, చైనా నౌకల ముప్పు నుంచి సురక్షితంగా ఉండవచ్చని సూచించారు. అయితే ఈ ప్రతిపాదనకు కెనడా వైపు నుంచి పెద్దగా స్పందన కనిపించడం లేదు.

# నలుగురు పిల్లల్ని కంటే రూ.లక్ష నజరానా

## మధ్యప్రదేశ్ పరశురామ్ కల్యాణ్ బోర్డు కొత్తస్కీం



**భోపాల్, జనవరి 13:** మధ్యప్రదేశ్‌ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే పరశురామ్ కల్యాణ్ బోర్డు తమ కమ్యూనిటీని పెంచుకునేందుకు ఎక్కువ మంది సంతానాన్ని కనాలని పిలుపునిచ్చింది. నలుగురు పిల్లల్ని కనే బ్రాహ్మణ దంపతులకు రూ.లక్ష నజరానా ఇస్తామని ప్రకటించింది. మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లోజరిగిన ఒక కార్యక్రమంలో పరశురామ్ కల్యాణ్‌బోర్డు అద్యక్షుడు పండిత్ విష్ణు రాజోరియా ఈ ప్రకటన జారీచేసారు. మనం మన కుటుంబాలపై దృష్టిపెట్టడం మానేశామని ఈ మధ్య యువత ఒక బిడ్డను కని ఆగిపోతున్నారన్నారు. ఇది చాలా సమస్యాత్మకంగా మారుతోందని భవిష్యత్తు తరాన్ని కాపాడాల్సిన బాధ్యత మనదే. అందుకే కనీసం నలుగురు సంతానం ఉండాలని కోరుతున్నట్లు రాజోరియా చెప్పారు. నలుగురు పిల్లల్ని కనే మహిలలకు బోర్డు తరపున రూ.లక్ష నజరానా అందిస్తామని నేను బోర్డు అధ్యక్షుడుగా దిగిపోయిన తర్వాత కూడా ఈ అవార్డు కొనసాగుతుందని ఆయన అన్నారు. ప్రస్తుతం ఈ వార్త నెట్టింట వైరల్‌అవుతోంది.

# భార్య ప్రియాంక పుట్టినరోజు.. రాబర్ట్ వాద్రా అన్నదానం

**న్యూఢిల్లీ, జనవరి 13:** సోమవారం కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపి ప్రియాంకగాంధీ పుట్టినరోజు. ఆమె పుట్టినరోజును పురస్కరించుకుని ప్రియాంక గాంధీ భర్త, వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రా పేదలకు అన్నదానం చేశారు. న్యూఢిల్లీలో తన నివాసం వద్ద ఆయన భండారా (అన్నదానం) నిర్వహించారు. ఈ సందర్భంగా రాబర్ట్ వాద్రా స్వయంగా పేదలకు భోజనం వడ్డించారు. అయితే ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రియాంకగాంధీ కనిపించలేదు. ఇప్పటి వరకు ఎన్నికల ప్రచారాలకే పరిమితమైన ప్రియాంకాగాంధీ ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి దిగారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో బరిలో దిగి ఘనవిజయం సాధించారు. లోక్‌సభలో తన తొలి ప్రసంగంలోనే ఔరా అనిపించారు. అన్నదానం అనంతరం రాబర్ట్ వాద్రా మాట్లాడుతూ.. పేదలకు స్వయంగా భోజనం వడ్డించడం తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. అందరూ తమ భోజనాన్ని ఆస్వాదించారని చెప్పారు. ప్రతిఒక్కరికీ లోహ్రీ శుభాకాంక్షలు తెలిపానని అన్నారు. ప్రియాంకాగాంధీ ఎంపిగా గెలిచి పార్లమెంట్‌లో అడుగుపెట్టడంతో దేశంలోని చాలామంది సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. వయనాడ్ ప్రజలు ప్రియాంకను ఆశీర్వదించి పార్లమెంట్‌కు పంపారని అన్నారు.

# కాసినో, గ్యాంబ్లింగ్ బిల్లుకు థాయ్‌లాండ్ ఆమోదం



**బ్యాంకాక్, జనవరి 13:** క్యాసినో, గ్యాంబ్లింగ్‌కు సంబంధించిన ప్రతిపాదిత బిల్లుకు థాయ్‌లాండ్ కేబినెట్ ఆమోదం తెలిపింది. ఇది అమల్లోకి వస్తే థీమ్, వాటర్ పార్కులు, హోటళ్లు, షాపింగ్ మాల్స్ వంటి టూరిజం కాంప్లెక్సుల్లో క్యాసినోల ఏర్పాటుకు అనుమతికి వీలుంటుంది. ఇందుకు సంబంధించిన బిల్లు వివాదాస్పదమైనప్పటికీ పర్యాటనికి మరింత ఊతమివ్వడంతో పాటు ఉద్యోగాల కల్పన కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు థాయ్ ప్రభుత్వం వెల్లడించింది. థాయ్‌లాండ్‌లో ప్రభుత్వం నిర్వహించే గుర్రపు పందేలకు మాత్రమే అనుమతి ఉంది. కానీ అక్రమ బెట్టింగ్ మాత్రం దేశవ్యాప్తంగా భారీస్థాయిలో కొనసాగుతోంది. ఇటువంటి అక్రమ జూదం సమస్యను పరిష్కరించడంతో పాటు ఆదాయాన్ని పెంచడం,

థాయ్‌లాండ్‌లో పెట్టుబడులను ఆకర్షించే లక్ష్యాలతో తాజా నిర్ణయం తీసుకున్నామని ప్రధాన మంత్రి పేటోంగ్టార్న్ పేర్కొన్నారు. ప్రతిపాదిత బిల్లు ప్రకారం 20 ఏళ్ల కంటే తక్కువ వయసున్న వారికి క్యాసినోలకు అనుమతి ఉండదు. విదేశీలయులకు ఉచిత ప్రవేశం. కాగా థాయ్ పౌరులు మాత్రం రూ.148 డాలర్ల ప్రవేశ రుసుం చెల్లించాల్సి ఉంటుంది.

# మాట నిలబెట్టుకున్న మోడీ.. నేను సిఎంనయ్యా!

## జమ్ముకాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా



**శ్రీనగర్, జనవరి 13:** జమ్ము కాశ్మీర్‌లో ఎన్నికలు నిర్వహిస్తామనిహామీ ఇచ్చినట్లు గానేప్రధాని విజయవంతంగా ఎన్నికలు నిర్వహించారని మోడీ మూడోసారి ప్రధానిగా అధికారం చేపట్టిన తర్వాత శ్రీనగర్‌లోజరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొన్నారని ముఖ్యమంత్రి ఓమర్ అబ్దుల్లా ప్రస్తావించారు. ఆనాడే జమ్ముకాశ్మీర్‌లోఎన్నికలు నిర్వహిస్తామని ప్రజలకు వాగ్దానంచేసారని అన్నట్లుగానే నాలుగు నెలలోపు జమ్ముకాశ్మీర్‌లో ఎన్నికకలు జరిగి కొత్తప్రభుత్వం ఏర్పాటయిందని అన్నారు. దాని ఫలితంగానే తాను ముఖ్యమంత్రి పదవిలోకి వచ్చానన్నారు. జమ్ముకాశ్మీర్ ఎన్నికల్లో అన్ని ప్రాంతాలప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారని ఎక్కడా రిగ్గింగ్ అధికారి దుర్వినియోగం జరిగినట్లు ఫిర్యాదులు లేవని పేర్కొన్నారు. అదే విధంగా జమ్ముకాశ్మీర్‌కు రాష్ట్రహోదాను పునరుద్ధరిస్తానని ఇచ్చిన హామీని ప్రధాని త్వరలో నెరవేరుసానతరని నమ్ముతున్నానని అన్నారు. మళ్లీ భారత దేశంలోని ఒక రాష్ట్రంగాజమ్ముకాశ్మీర్ అవతరిస్తుందని అన్నారు. ప్రధానిమోడీ కృషివల్ల సరిహద్దుల్లో శాంతిభద్రతలు కొలిక్కి వచ్చాయని ఓమర్ అన్నారు. పర్యాటకపరంగా కూడా కాశ్మీర్ అభివృద్ధిచెందుతోందని తెలిపారు. శ్రీనగర్ లేహ్ రహదారిపై సోన్‌మార్గ్‌ప్రాంతంలో నిర్మితమైన జడ్‌మోడ్ సొరంగాన్ని నేడు ప్రధానిమోడీ ప్రారంభించడంపట్ల ఆనందం వ్యక్తంచేసారు. ఈ సొరంగం ప్రారంభంతో ఎగువ ప్రాంతాలప్రజలు ఇకపైమైదాన ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని ఏడాదిలో ఏసీజన్‌లోనైనా లడక్‌ను రహదారిమార్గంద్వారాచేరుకోడానికి వీలవుతుందని అన్నారు.


దీనివల్ల సోన్‌మార్గ్‌కు పర్యా టకుల రాకకూడా పెరుగుతుందన్నారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో జమ్ముకాశ్మీర్‌లో పర్యటించిన ప్రధానినరేంద్రమోడీ అక్కడిప్రజల అభివృద్ధికోసం పాటుపడతానని హామీ ఇచ్చారు. జమ్ముకాశ్మీర్‌ను మళ్లీ రాష్ట్రంగా మారుస్తామని అన్నారు. కాశ్మీర్ యువతచేతిలో రాళ్లను వదిలేసి విద్య అబివృద్ధివైపు వెళ్లాలని ఎదురు చూస్తున్నారని అన్నారు.

# ఉక్రెయిన్ బందీలుగా ఉత్తరకొరియా సైనికులు

**క్యీవ్, జనవరి 13:** ఉక్రెయిన్‌పై రష్యాచేస్తున్న యుద్ధంలో ఆదేశానికి మద్దతుగా ఉత్తరకొరియా సైనికులు కూడా వచ్చినసంగతి తెలిసిందే. రష్యా తరపున పోరాడుతున్న ఇద్దరు ఉత్తరకొరియా సైనికులను తాము అదుపులోకి తీసుకున్నామని అధనయక్షుడు జెలెన్స్కీ ప్రకటించారు. రష్యాలో బందీగా ఉన్న తమ సైనికులను విడుదలచేస్తే ఉత్తరకొరియా సైనికులను వారి అదినేత కిమ్‌జాంగ్ ఉన్‌కు అప్పగిస్తామని అన్నారు. రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలో ఇద్దరు ఉత్తరకొరియా సైనికులను అదుపులోకి తీసుకు నానమని ఆదేశానికి చెందిన మరికొందరు సైనికులను పట్టుకోడానికి మాదళాలుప్రయత్ని స్తున్నాయని అన్నారు. రష్యా వద్ద బందీలుగా ఉన్న మా వాళ్లను విడుదలచేస్తేనే వీరిని ఉత్తం ొరియాకు అప్పగిస్తామని జెలెన్స్కీ వెల్లడించారు. అందుకు సంబంధించిన విడియోను కూడా షేర్‌చేసారు. పట్టుబడిన సైనికులపై ఉక్రెయిన్‌భద్రతా సర్వీస్ ఎస్‌బియు అధికారులు మాట్లాడుతూ ఒక సైనికుడు దగ్గర ఎలాంటి ధృవపత్రంలేదని, మరో సైనికుడి దగ్గర రష్యా మిలిటరీ కార్డు ఉందన్నారు. రష్యాకు మద్దతుగా సుమారు 12 వేల మంది ఉత్తరకొరియా సైనికులు రంగంలోకి దిగారని ఉక్రెయిన్ ఆరోపించింది. మాస్కో ప్రకటన చేయలేదు. ఉత్తరకొరియా సైనికులు కూడా భారీగా చనిపోయినట్లు జెలెన్స్కీ ప్రకటించారు.

# రాజ్యసభలో నోట్ల కట్టలు నైతిక విలువలకు సవాల్

## ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్



**న్యూఢిల్లీ, జనవరి 13:** ఇటీవలి పార్లమెంటు సమావేశాల సందర్భంగా రాజ్యసభలో కరెన్సీ నోట్లకట్ట కనిపించడం కలకలం రేపిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ సభ్యుడు అభిషేక్ మను సంఘ్వీకి కేటాయించిన కుర్చీ వద్ద ఆ కరెన్సీ నోట్లను గుర్తించినట్లు రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ ఆ సమయంలో వెల్లడించారు. తాజాగా ఓ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఇదే వ్యవహారాన్ని ప్రస్తావిస్తూ.. ఆ డబ్బు తమదంటూ ఎవరూ ముందుకు రాకపోవడం తనను బాధించిందన్నారు. ఇది మన నైతిక విలువలకు సవాలు వంటిందని పేర్కొన్నారు. 'గత నెలలో రాజ్యసభలో ఓ సీటు వద్ద కరెన్సీ నోట్ల కట్ట లభ్యమైంది. అయితే, ఆ నగదు మాదేనంటూ ఎవరూ ముందుకు రాకపోవడం నన్ను ఎంతగానో బాధించింది. అవసరాల దృష్ట్యా తప్పనిసరి పరిస్థితుల్లో ఎవరైనా ఆ నోట్లు తీసుకెళ్తూ ఉండొచ్చు. కానీ, ఈ విషయంలో ఎవరూ ముందుకురాలేదు. ఇది చాలా తీవ్రమైన అంశం. మన నైతిక విలువలకు సవాలువంటిది' అని ధన్‌ఖడ్ వ్యాఖ్యానించారు. రాజ్యసభలో అనేక యేళ్లపాటు నైతిక విలువల కమిటీ లేదని ధన్‌ఖడ్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. 1990ల చివర్లో మాత్రమే రాజ్యసభలో తొలిసారి ఈ కమిటీ ఏర్పాటయ్యిందని తెలిపారు. 'రాజ్యసభ చైర్మన్‌గా ఒక విషయం మాత్రం చెప్పగలను. సభలో ఉన్నవారు గొప్ప అర్హతలు, అనుభవం కలిగి ఉన్నవారే. కానీ, సభ కార్యకలాపాల విషయానికి వస్తే.. వేరేవారి మార్గనిర్దేశంలో నడచుకుంటారు' అని విచారం వ్యక్తం చేశారు. పార్లమెంట్ సమావేశాల సమయంలో ధన్‌ఖన్ నోట్లకట్ట ప్రకటనతో సభలో దుమారం చెలరేగింది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ సమాధానం చెప్పాలంటూ బిజెపి ఎంపిలు డిమాండ్ చేశారు.

ధన్‌ఖడ్ ప్రకటనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ.. దర్యాప్తు పూర్తికాకముందే సభ్యుడి పేరు బయటకు చెప్పడమేమిటని ప్రశ్నించారు. సభకు తాను నోట్ల కట్టను తీసుకురాలేదని సింఘ్వీ స్పష్టం చేశారు. తన సీటు వద్ద కరెన్సీ నోట్లు దొరకడం భద్రతా వైఫల్యమేనన్నారు. సభలో ప్రతి సీటు చుట్టూ గాజు గదినిగానీ, ముళ్లతో కూడిన ఇనుప కంచెను గానీ ఏర్పాటు చేయాలని సూచించారు.

14-1Pg6exHMNWJQE.qxd:14-1Pg6exHMNWJQE.qxd 1/1/02 6:46 AM Page 1



# మందుపాతరలతో పోలీసులను టార్గెట్ చేస్తున్న మావోయిస్టులు

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** భద్రతా బలగాల దాడులతో వరుస ఎదురుదెబ్బలు తగులుతున్న ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంతోపాటు పొరుగునే వున్న తెలంగాణలో పట్టుకోసం మావోయిస్టులు మరోసారి మందు పాతరలను ఆయుధంగా ఎంచుకున్నారని నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఛత్తీస్‌ఘడ్‌తో పాటు తెలంగాణలోని ములుగు, కొత్తగూడెం జిల్లాలలో పోలీసులపై దాడులకు నక్సలైట్లు మందుపాతరలను అమర్చిన విషయమై అప్రమత్తంగా వుండాలని పోలీసులను నిఘా వర్గాలు అప్రమ త్తం చేశాయి. పది రోజుల క్రితం ములుగులో పోలీసులను లక్ష్యం చేసుకుని నక్సలైట్లు అమర్చిన మందు పాతర పేలి ఓ గిరిజన యువకుడు గాయపడ్డాడు. దీని తరువాత ఛత్తీస్‌ఘడ్‌లోని బీజాపూర్ జిల్లా కుత్రు అటవీ ప్రాంతంలో నక్సలైట్లు అమర్చిన మందు పాతరకు తొమ్మిది మంది జిల్లా సాయుధ పోలీసులు మరణించారు. ఈ ఘటనలో మరో పదిమంది గాయపడ్డారు. ఈ రెండు ఘటనలకు బావసారూప్యం వుండడంతో ఛత్తీస్‌గఢ్‌తోపాటు ఆ రాష్ట్రానికి సరిహద్దుగా వున్న తెలంగాణలోని కొన్నిచోట్ల మావోయిస్టులు పెద్ద ఎత్తున మందు పాతరలను అమర్చివుంటారని నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో నక్సల్స్ అమర్చిన మందుపాతరల కోసం ఛత్తీస్‌గఢ్, ఉత్తర తెలంగాణలో పోలీసులు గాలింపు చేబట్టసాగారు.

నక్సల్స్‌కు కోటగా వున్న ఛత్తీస్‌ఘడ్‌లో వారిని ఏరివేసేందుకు పోలీసులు చేబడుతున్న వరుస ఆపరేషన్లు తీరని నష్టం కలిగిస్తున్న పోలీసులపై ఎదురు దాడులకు మా వోయిస్టులు మందు పాతరలను అమర్చడం సంచలనం రేపుతోంది. పది రోజుల క్రితం ఛత్తీస్‌ఘడ్‌లో నక్సల్స్ మందు పాతరకు తొమ్మిది మంది మరణించారు. గడచిన కొన్ని నెలలుగా వరుసగా జరుగుతున్న ఎన్‌కౌంటర్లలో పదుల సంఖ్యలో నక్సలైట్లు మరణిస్తుండడం తెలిసిందే. ఈ క్రమంలో కొన్నిసార్లు భద్రతా బలగాల తరపున కొ ందరు గాయపడడం విదితమే. అయితే నక్సలైట్ల తరపున భారీ నష్టం జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే నక్సల్స్ ఖిల్లా అబూజ్‌మడ్‌ను కైవసం చేసుకు నేందుకు కేంద్ర బలగాలతో కలిసి రాష్ట్రాల పోలీసులు వరుసగా బేస్ క్యాంపులు ఏర్పాటు చేసుకుని ముందుకు సాగుతున్నాయి. ఈ క్రమంలో దండకారణ్యంలో గల అనేక నక్సలైట్ల శిబి రాలను పోలీసులు ధ్వంసం చేయడంతో పాటు వారికి చెందిన అనేక అమరవీరుల స్తూపాలను నేల మట్టం చేశారు. తమ నేతల స్తూపాలను పోలీసులు ధ్వంసం చేయ డం నక్సలైట్లకు రుచించడం లేదు. ఇదే సమయంలో వరుసగా తగులుతున్న ఎదురుదెబ్బలకు ప్రతీకారంగా బీజాపూర్ లోని కుత్రు అటవీ ప్రాంతంలో నక్సలైట్లు ఐఈడీ మందు పాతర పేల్చి తొమ్మిది మంది పోలీసులను హత్య చేశారు. ఛత్తీస్‌ఘడ్‌లో గతంలో అనేకసార్లు పోలీసుల వాహనాలను నక్సలైట్లు మందుపాతరలతో పేల్చి వేసిన ఉదంతాలున్నాయి. ఈ ఘటనల్లో పదుల సంఖ్యలో పోలీసులు మృత్యువాత పడ్డారు. అయితే ఛత్తీస్‌ఘడ్‌లో సిఆర్‌పిఎఫ్ బెటాలియన్ల సంఖ్య పెరిగిన తరువాత నక్సల్స్ కట్టడి ఎక్కువయ్యింది. దీంతో పోలీసులపై ఎలాగైనా ప్రతీకారం తీర్చుకోవాలని మావోయిస్టు నాయకత్వం తమ క్యాడర్‌ను ఆదేశించించడంతో పోలీసులను లక్ష్యం చే సుకుని నక్సలైట్లు మందుపాతర పేల్చినట్లు తెలుస్తోంది. ఇటువంటివి మరిన్నింటిని నక్సలైట్లు అమర్చి వుంటారని నిఘా వర్గాలు భావిస్తున్నాయి. సాధార ణంగా నక్సల్స ఏరివేతకు పోలీసులు కాలి నడకన లేదా వాహనాలలో వెళుతుంటారు. కాలినడకన వెళ్లే వ్యక్తులపై మందుపాతర పేల్చడం వల్ల నష్టం తక్కువగా వుంటుందని, వాహనంలో వెళ్లే వారిని లక్ష్యం చేసుకుంటే నష్టం ఎక్కువగా వుంటుందని నక్సలైట్లు భావిస్తుంటారు. ఇదే సూత్రం ఆధారంగా కుత్రు అటవీ ప్రాంతంలో నక్సలైట్లు పోలీ సులను లక్ష్యం చేసుకుని మందు పాతర పేల్చారు. ఛత్తీస్‌గఢ్ విషయం ఇలా వుంటే తెలంగాణలోని ములుగులోనూ నక్సలైట్లు పోలీసులను లక్ష్యం చేసుకుని మందు పా తర అమర్చారు. అయితే అదృష్టవశాత్తూ ఇక్కడ ఎటువంటి ప్రాణ నష్టం వాటిల్లలేదు. ఈ మందు పాతరపై పోలీసుల వాహనం వెళ్లివుంటే కచ్చితంగా నష్టం ఎక్కువగా వుండేది. అయితే ఓ గిరిజన యువకుడు కాలు పెట్టడంతో గాయపడ్డాడు. కుత్రు, ములుగు ఘటనల తరువాత ఛత్తీస్‌ఘడ్‌తో పాటు ఆ రాష్ట్రానికి సరి హద్దుగా వున్న ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల పోలీసులను నిఘా వర్గాలు అప్రమత్తం చేశాయి. ఈ ప్రాంతాలలో నక్సలైట్లు మరిన్ని మందు పాతరలు అమర్చి వుంటారని నిఘావర్గాలు అంచనాకు వచ్చాయి. కుత్రు, ములుగు ఘటనల నేపథ్యంలో నక్సలైట్ల కూంబింగ్‌కు వెళ్లే పోలీసులు మరింత జాగ్రత్తగా ఉండాలని, ఏమరపాటుగా వుండరాదని నిఘా వర్గాలు హెచ్చరించాయి. ఈ నేపథ్యంలో ఛత్తీస్ గఢ్ లోని బీజాపూర్, దంతేవాడ, సుకుమా జిల్లాలతో పాటు ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లాల్లో అనుమానిత ప్రాంతాల్లో మందుపాతరల కోసం గాలింపు చేబట్టారు.

**అప్రమత్తంగా ఉండాలని ఛత్తీస్‌గఢ్, తెలంగాణ భద్రతా బలగాలకు నిఘా వర్గాల హెచ్చరిక**



మర్రి చెన్నారెడ్డి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న జానారెడ్డి తదితరులు

## మచ్చలేని మహానాయకుడు మర్రి చెన్నారెడ్డి

### జయంతి సందర్భంగా నివాళులర్పించిన పలువురు నేతలు

**హైదరాబాద్ (ముషీరాబాద్), జనవరి 13, ప్రభాతవార్త:** మచ్చలేని మహానాయకుడు, మరిచిపోలేని మహానేత మర్రి చెన్నారెడ్డి అని పలువురు ప్రముఖులు కొనియాడారు. సోమవారం మర్రి చెన్నారెడ్డి 106వ జయంతి సందర్భంగా లోయర్ ట్యాంక్‌బండ్‌లోని మర్రి చెన్నారెడ్డి రాక్ గార్డెన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో తమిళనాడు మాజీగవర్నర్ పి.ఎస్. రామ్మోహన్‌రావు, మాజీమంత్రి జానారెడ్డి, సమరసింహారెడ్డి, మర్రి శశిధర్ రెడ్డి, ఎంఎల్‌ఏ కాలే యాదయ్య, బీజేపీ సీనియర్ నాయకులు మురళీధర్‌రావు, శ్యాం సుందర్‌గౌడ్, దైవజ్ఞశర్మ తదితరులు పాల్గొని నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నారెడ్డి అనేకపదవులలో తన ప్రత్యేక ముద్ర వేసుకున్నారని, పార్టీలకు అతీతంగా అందరూ చెన్నారెడ్డిని అభిమానిస్తారన్నారు. చెన్నారెడ్డి స్ఫూర్తితో ముందుకుసాగాలని పిలుపునిచ్చారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

### సంప్రదాయాలను పరిరక్షించడం మన బాధ్యత

### నారావారిపల్లిలో నారా దంపతులు

**చంద్రగిరి, జనవరి 13, ప్రభాతవార్త:** మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరీ అన్నారు. సంక్రాంతి సంబరాలను సొంతూరులో జరుపుకునేందుకు నారా వారు కుటుంబంతో సహా నారావారిపల్లికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగింటి సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో సంక్రాంతి సంబరాలలో భోగిపండుగ రోజున ప్రధానమైన గొబ్బిళ్ళు, ముగ్గుల పోటీలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అన్నారు. మహిళలకు ముగ్గుల పోటీలు, గొబ్బిళ్ళ పోటీలు, విద్యార్థులకు బెలూన్ బ్లాస్టింగ్, మ్యూజికల్ ఛైర్స్, పొటాటో గ్యాదరింగ్, గన్నీబ్యాగ్ రేస్, లెమన్ స్పూన్, వంటి అనేక ఉత్సాహభరితమైన పోటీలను ఆహ్లాదకరమైన వాతావరణంలో నిర్వహించారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వేదికపై అధిష్టించగా, నారా భువనేశ్వరీ పోటీలను ఆయనకు వివరించారు. ఈ పోటీలను తిలకించిన నారా దంపతులు క్రీడాకారులు, మహిళల ప్రదర్శనల స్ఫూర్తిని గమనించి మనస్ఫూర్తిగా నవ్వుకున్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి మనవడు నారా దేవాన్ష్ విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఉత్తేజపరచడం మరింత ఆసక్తిని కలిగించింది. ముగ్గుల పోటీలలో పాల్గొన్న వారికి రూ.10,116/-లు నగదు బహుమతులను అందజేశారు.

అదేవిధంగా విద్యార్థులకు బహమ తులు అందజేసి మహిళలు, విద్యార్థులతో వేర్వేరుగా గ్రూప్ ఫోటో తీయిం చుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, బ్రాహ్మ ణీ, నందమూరి వసుంధర, ఎంపి దగ్గుమళ్ల ప్రసాదరావు, ఎం ఎల్ఏలు పులివర్తి నాని, అమర్‌నాద్‌రెడ్డి, గాలి భానుప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు తెలుగు సాంప్రదాయాలకు ప్రతీకలు

### తెలంగాణ పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్

**తొట్టంబేడు, జనవరి 13, ప్రభాతవార్త:** మన తెలుగు సంస్కృతి, సాంప్రదాయాలను గుర్తించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణా రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ గుమ్మళ్ళ.సృజన అన్నారు. టిటిడి జెఇఒగా తిరుమలలో సేవలందించి, అటు కర్నూలు జిల్లా కలెక్టర్‌గా, ఇంటర్మీడియట్ బోర్డు కార్యదర్శిగా, దేవాదాయశాఖ కమిషనర్‌గా సేవలందించి ప్రస్తుతం పదవీవిరమణ చేసిన జి.బలరామయ్య, తమ కుటుంబసభ్యులతో సంక్రాంతి పండుగరోజున ప్రతి ఏడాది క్రమం తప్పకుండా తమ స్వగ్రామమైన తొట్టంబేడు మండలంలోని పూడి గ్రామానికి వస్తారు. ఈసందర్భంగా ఆయన కుమార్తె తండ్రిబాటలో పయనించి ఆయన్ను ఆదర్శంగా తీసుకుని నేడు తెలంగాణా రాష్ట్ర పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ గుమ్మళ్ళ సృజన ఆధ్వర్యంలో సోమవారం స్వగ్రామం పూడిలో సంక్రాంతి సంబరాలను అంగరంగవైభంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ మాట్లాడుతూ మన సంస్కృతి, నాగరికతలకు అనుగుణంగా పండుగను జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని ఇందులో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు ఎంతో ముఖ్యమైనవిగా అభిప్రాయపడ్డారు. నేడు యువత వారివారి ఉద్యోగరీత్యా, కుటుంబబాధ్యతలుకు మాత్రమే పరిమితం అవుతున్నారని రాష్ట్రం గురించి కూడా పట్టించుకోవాలని కోరారు.

అనంతరం గ్రామంలోని 'స్పందన స్వచ్ఛంద సేవాసంస్థ', పూడియువజన సేవా సంఘం ఆధ్వర్యంలో గ్రామంలోని యువకులకు,చిన్నారులకు, క్రీడాకారులకు బాల్‌బ్యాడ్మింటన్, వాలీబాల్, కబడ్డీ, కోకో, చిన్నారులకు మ్యూజికల్‌ఛైర్స్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. పండుగ సమయాల్లో స్వగ్రామంలో అందరితో గడపడం తమకు ఎంతో ఆనందమని ఆమె వివరించారు. రానురాను పండుగ ప్రాభవం తగ్గిపోతోందని సినిమాలు, టివిల వలన యువత పాశ్చాత్య సంస్కృతికి అలవాటుపడుతోందన్నారు. టివిలు, ఇంటర్‌నెట్‌లు వచ్చిన తర్వాత యువత పాశ్చాత్య సంస్కృతికి అలవాటుపడుతున్నారని భావితరాలకు మన సంస్కృతి, సంప్రదాయాలను అందించాలంటే వీటిని కాపాడుకోవాల్సి న అవసరం ఉందన్నారు. చిన్ననాటి గుర్తులు అందరికీ గుర్తుండాలంటే తాము పుట్టిన పల్లెసీమలను మరచిపోకూడదన్నారు.

రానురాను పండుగలకు ప్రాముఖ్యత తగ్గిపోతోందని పండుగ ప్రాశస్త్యాలను తెలుసుకునేందుకు తమ వంతు ప్రయత్నాలుచేస్తున్నామన్నారు. గత పది సంవత్సరాలుపైగా తాము సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నామన్నామని, గ్రామీణ క్రీడలైన గోళీలు, బొంగరాలు, చిల్లంకోడు, కబడ్డీలతో పాటు వాలీబాల్, బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు, మహిళలకు రంగవల్లులు పోటీలు నిర్వహించి నిర్వహించి చిన్నారుల్లో ఉత్సాహాన్ని నింపుతామన్నారు.

కార్యక్రమాల్లో మాజీ దేవాదాయశాఖ కమిషనర్ గుమ్మళ్ళబలరామయ్య, న్యాయవాది పి.రవితేజ, స్పందన స్వచ్ఛందసేవాసంస్థ సభ్యులు జలకంబాలమురళీ, జలకం.శ్రీనివాసులు, మాధవయ్య, చక్రి,పలువురు సభ్యులు, గ్రామస్తులు చిన్నారులు పాల్గొన్నారు. కాగా ఆయన్ను దుశ్శాలువ ఎంజిఎం హోటల్ డైరెక్టర్ గుడ్లూరు మల్లికార్జుననాయుడు దుశ్శాలువతో సత్కరించారు.

## అధికార లాంఛనాలతో మాజీ ఎంపి మంద జగన్నాథం అంత్యక్రియలు

### అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రులు పొన్నం, జూపల్లి

**హైదరాబాద్ (సైదాబాద్), జనవరి 13, ప్రభాతవార్త:** మాజీ పార్లమెంటు సభ్యులు మంద జగన్నాథం అంత్య క్రియలను అధికార లాంఛనాలతో సైదాబాద్‌లోని ధోభిఘాట్ శ్మశాన వాటికలో సోమవారం నిర్వహించారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మంద జగన్నాథం ఆదివారం సాయంత్రం తుదిశ్వాస విడిచారు. అంత్యక్రియలు సోమవారం దోభిఘాట్ శ్మశానవాటికలో ముగిసాయి. చంపాపేటలోని ఆయన నివాసం నుంచి దోభిఘాట్ శ్మశానవాటిక వరకు అంతిమ యాత్రను నిర్వహించారు. మంద జగన్నాథం అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుని అందుకు సంబంధించిన ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో అధికారులు అంత్యక్రియల కోసం తగిన ఏర్పాట్లు చేశారు.

**నివాళులర్పించిన ప్రముఖులు..**

మాజీ ఎంపి మంద జగన్నాథం మృతి చెందిన విషయం తెలుసుకున్న పలువురు ప్రముఖులు చంపాపేటలోని ఆయన నివాసానికి వచ్చి మంద భౌతిక కాయం వద్ద నివాళులర్పించారు. మంద జగన్నాథంతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకు న్నారు. ఎంపిగా ఆయన ప్రజలకు ఎన్నో సేవలందించారని, నిత్యం ప్రజల గురించి పరితపించే నాయకుడిని రాష్ట్రం కోల్పోయింద న్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కోదండరాం, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మాజీ ఎంపి రాములు, ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ రాజయ్య, ఎల్‌బినగర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మధుయాష్కీ, ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ, ఎఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్, మాజీ ఎంపి కె.కేశవరావు, బిఆర్‌ఎస్ నాయకులు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తదితరులు చంపాపేటలోని మంద జగన్నాథం నివాసానికి వచ్చి మంద భౌతికకాయం వద్ద నివా ళులర్పించి ఆయన కుటుంబసభ్యులను ఓదార్చారు.



మాజీ ఎంపి మంద జగన్నాథం అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు తదతరులు

**మాజీమంత్రి కెటిఆర్ నివాళులు..**

అనారోగ్యంతో కన్నుమూసిన మాజీ ఎంపి మంద జగన్నాథం భౌతిక కాయానికి బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ నివాళులర్పించారు. చంపాపేటలోని మంద జగన్నాథం ఇంటికి చేరుకున్న కెటిఆర్, మందా భౌతికకాయానికి నివాళు లర్పించి, ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం కెటిఆర్ మీడి యాతో మాట్లాడుతూ మంద జగన్నాథం రాజకీయాల్లో వివాదరహితుడని, సౌమ్యుడని, ఆయన మరణంతో రాష్ట్రం ఒక సీనియర్ రాజకీయవేత్తను కోల్పో యిందన్నారు. నాలుగుసార్లు ఎంపిగా ఆయన అందించిన సేవలు చిరస్మణీ యమని అన్నారు.

## పటిష్ట వ్యూహంతో ప్రశాంతంగా వైకుంఠద్వార దర్శనం

**తిరుమల, జనవరి 13, ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఏకాదశి, ద్వాదశి ఘడియల్లో వైకుంఠద్వార దర్శనాలను పటిష్ట ప్రణాళికలతో టిటిడి అధికారులు ప్రశాంతంగా చేయించగలిగారు. గత నాలుగురోజులుగా ఆన్‌లైన్‌లో పొందిన టిక్కెట్లు, ఆఫ్‌లైన్‌లో తీసుకుంటున్న దర్శన టోకెన్లతో భక్తులు తిరుమలకు చేరుకుంటే వారికి ఆలయంలోనికి సాఫీగా క్యూలైన్లలో వచ్చేలా చూస్తున్నారు. తిరుపతిలోని ప్రత్యేక కౌంటర్ల వద్ద తమిళనాడు, కేరళ, మహారాష్ట్ర, కర్నాటక రాష్ట్రాల భక్తులేగాక తెలుగురాష్ట్రాల భక్తులు కూడా తిరుపతికి చేరుకుని రోజువారీగా 43వేల టోకెన్లు ప్రశాంతంగా అందుకుంటున్నారు. ఉదయం నుండి అర్ధరాత్రి వరకు భక్తులు తిరుమలలోని వైకుంఠమ్ 2 క్యూకాంప్లెక్స్‌ద్వారా ఆలయంలోనికి చేరుకుని వైకుంఠద్వార దర్శనం చేసుకుంటున్నారు. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణునివాసం, భూదేవికాంప్లెక్స్ ప్రాంతాల్లోని టోకెన్ కౌంటర్ల వద్ద పక్కావ్యూహంతో, పటిష్ట ప్రణాళికలతో భక్తులకు సౌకర్యాలు కల్పించారు. భద్రత సిబ్బంది భక్తులను నియంత్రించి వరుసక్రమంలో అనుమతించడంతో టోకెన్లు వచ్చిన భక్తులు వచ్చినట్లు పొందుతున్నారు. ప్రవేశ,నిష్క్రమణ ద్వారాలను పటిష్టంగా నిర్వహించడంతో ఎక్కడా ఏ చిన్నపాటి అసౌకర్యం, ఇబ్బంది లేకుండా టోకెన్లు జారీ జరుగుతోంది. మూడురోజులుగా 10వతేదీ వైకుంఠ ఏకాదశిన 60,094మంది భక్తులు, 11న ద్వాదశిన 53,103మంది భక్తులు, 12న మూడోరోజు 70,966మంది భక్తులకు వైకుంఠ ద్వార దర్శనం చేయించారు. సోమవారం సాయం త్రం వరకు 42వేలమంది భక్తులు వైకుంఠద్వారంలో శ్రీవారిని దర్శించుకున్నారు. మరుసటిరోజు దర్శనానికి వస్తుండటంతో ప్రశాంతంగా సాగుతోంది. తిరుపతి పరిసరాల్లోని స్థానికులు కూడా ఆధార్‌కార్డులతో ఈ దర్శన టోకెన్లు పొందుతున్నారు.

## 'సంక్రాంతికి బంపర్ ఆఫర్' ప్రకటనలను నమ్మవద్దు

### సెల్‌ఫోన్ వినియోగదారులకు

### టిజిసిఎస్‌బి హెచ్చరిక

**హైదరాబాద్, జనవరి 7, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్లు సంక్రాంతి పండగ వేళ కొత్త తరహా మోసాలకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే మహా కుంభమేళ సందర్భంగా హో టళ్లు, గెస్ట్ హౌస్‌లు, త్రివేణి సంగమంలో ప్రత్యేక స్నానాలు, పూజల పేరిట నకిలీ వెబ్‌సైట్లు ప్రారంభించి అమాయకులను టోకరా వేసిన సైబర్ నేరగాళ్లు ఇప్పుడు సం క్రాంతి పండగ వేళ కొత్తరకం నేరాలను ఎంచుకున్నారు. పండగ వేళ సెల్‌ఫోన్‌లను ఆఫర్‌లో భాగంగా ఉచితంగా ఛార్జింగ్ చేస్తామని, ఊహించని విలువైన బహుమతు లను అందుకోండి, మేము సూచించిన మాల్స్‌లో ఉచితంగా షాపింగ్ చేసుకునే అవకాశం కల్పిస్తాం...అంటూ సైబర్ నేరగాళ్లు సోషల్ మీడియా వేదికగా రెండు రోజు లుగా ప్రకటనలు ఇస్తుండడంపై తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టిజిసిఎస్‌బి) దృష్టి సారించింది. ఈ తరహా ప్రకటనల్లో అంతా మోసం వుందని, వీటిని నమ్మి ఫోన్‌లో క్లిక్ చేస్తే బ్యాంకులో వున్న నగదు క్షణాల్లో మాయం అవుతుందని టిజిసిఎస్‌బి అధికారులు హెచ్చరించారు. ఈ కామర్స్, ఆన్‌లైన్ వెబ్‌సైట్లతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విభాగాల పేరుతో వచ్చే ఫేక్ లింకులకు క్లిక్ చేయవద్దని ఆ విభాగం అధికారులు కోరుతున్నారు. ఈ తరహా మోసాలపై బాధితులు వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని టిజిసిఎస్‌బి అధికారులు కోరారు. మహా కుంభమేళ సందర్భంగా ప్రయోగరాజ్‌లో ప్రత్యేక ఏర్పాట్ల పేరిట హైదరాబాద్‌కు చెందిన ఓ వ్యాపారి నకిలీ వెబ్‌సైట్‌ను వాడి లక్షా 50 వేల రూపాయలను పోగొట్టుకున్నాడు. ఇదే సమయంలో ఎపి సిఎం చంద్రబాబు నాయుడు పేరులో వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి రా యితీపై మాల్స్‌లో దుస్తులు, షోరూంలలో వాహనాలను కొనుగోలు చేసే అవకాశం ఇస్తున్నట్లు సోషల్ మీడియా ద్వారా తెలుగు రాష్ట్రాల్లో విరివిగా ప్రకటనలు చేయసాగారు. ఇటువంటి ప్రకటనలను నమ్మవద్దని టిజిసిఎస్‌బి అధికారులు కోరారు. ఇదంతా సైబర్ నేరగాళ్ల పన్నాగమని వారు హెచ్చరించారు.

## ఐఐటి హైదారబాద్-జెఎన్‌టియుహెచ్ మధ్య

# విద్యా, పరిశోధనా సహకారం

### ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్‌తో జెఎన్‌టియు విసి భేటీ

**హైదరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త:** ఐఐటీ హైదరాబాద్‌తో విద్యా, పరిశోధనా సహకారాన్ని పెంపొందించడం కోసం జేఎన్‌టీయూ చర్యలు తీసు కోనుంది. ఇందుకు సంబంధించి ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ డాక్టర్ బూదరాజు శ్రీనివాస మూర్తితో జేఎన్‌టీయూ ఇన్‌చార్జ్ వీసీ, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావుతో కలిసి సోమవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జేఎన్‌టీయూ, ఐఐటీ హైదరాబాద్ మధ్య విద్యా, పరిశోధనా సహ కారాన్ని బలపరచడంతోపాటు ఇన్నోవేషన్ మరియు పరిశోధనకు ఆధునిక ప్రయోగశాలలను ఏర్పాటు చేయడంతోపాటు ఇతర అనేక కీలక అంశాలపై చర్చలు జరిపారు. ప్రధానంగా పరిశోధన కార్యకలాపాలను మెరుగుపరచడం, ప్రస్తుత ప్రయోగశాలలను అభివృద్ధి చేయడం, ప్రయోగశాలలను షేర్ చేసుకునే అవకాశాలపై చర్చించారు. వివిధ కోర్సుల్లోని పాఠ్యాంశాల్లో కొత్త సాంకేతికతలను ప్రవేశపెట్టడం, విద్యార్థుల ఉద్యోగావకాశాలతోపాటు యూనివర్సిటీ అభివృద్ధిని మెరుగుపరచడం గురించి చర్చించారు. రెండు ప్రతిష్టాత్మక సంస్థల మధ్య సహకారాన్ని పెంచుకోవడం, సంయుక్త పరిశోధనా ప్రాజెక్టులు, అధ్యాపకులు, విద్యార్థుల మార్పిడి ప్రోగ్రామ్స్ తోపాటు.. అధునిక ప్రయోగశాలలను ఏర్పాటు చేయడం ద్వారా దేశంలో సాంకేతికత, ఇన్నోవేషన్ మరియు పరిశోధన రంగాలలో ప్రగతిని సాధించాలని భావిస్తున్నారు. విద్యార్థుల కోసం కటింగ్-ఎడ్జ్ పరిశోధన, టెక్నాలజీ, ఇన్నోవేషన్ వంటి రంగాలలో రెండు సంస్థలు కలిసి పని చేయడానికి అవకాశాలను పరిశీలిస్తున్నారు. రెండు సంస్థల భాగస్వామ్యం సాంకేతికత అభివృద్ధి, ఇన్నోవేషన్ మరియు పరిశోధనలో మంచి అవకాశాలను అందిస్తుందని.. ఇకపైన విద్యా రంగంలో ప్రతిష్టను పెంపొం దించేందుకు దోహదపడుతుందని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు.

**సుల్తాన్‌పూర్ క్యాంపస్‌ను సందర్శించిన బాలకిష్టారెడ్డి..**

తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్, జేఎన్‌టీయూ ఇన్‌ఛార్జ్ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ వి బాలకిష్టా రెడ్డి, వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె వెంకటేశ్వర రావుతో కలిసి సోమవారం జేఎన్‌టీయూ సుల్తాన్‌పూర్ క్యాంపస్‌ను తనిఖీ చేశారు. ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి నరసింహ, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సునీతా రెడ్డితోపాటు ఇతర బోధన సిబ్బందితో మాట్లాడారు. తరగతి గదులు, గ్రంథాలయం, వసతి గృహాలు, భోజనశాల, స్టాక్ రిజిస్ట్రర్లను వీసీ బాలకిష్టారెడ్డి పరిశీలించారు. అన్ని విభాగాలు, వసతి గృహాల్లో శుభ్రతను పరిశీలించారు. ఈ సందర్భంగా అధ్యాపకులు.. గడియార స్థంభం, ఆడిటోరియం నిర్మాణం మరియు ఫార్మసీ కళాశాల భూమి విస్తరణ కోసం ప్రతిపాదనలు సమర్పించారు. ప్రతిపాదనలను సమీక్షించి, రిజిస్ట్రార్‌తో చర్చించి వాటి అమలుకు హామీ ఇచ్చారు.

## ఎగువఘాట్‌లో అడ్డంగా తిరగబడిన ఆర్టీసి బస్సు

### ఇంజిన్‌ఆయిల్ వల్లే బ్రేక్‌లు పడక రక్షణ గోడకు ఢీ

**తిరుమల, జనవరి 13, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతినుండి తిరుమలకు వచ్చే రెండోఘాట్‌లో సోమవారం మధ్యాహ్నం ఆర్టీసి బస్సు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని రోడ్డుకు అడ్డుగా తిరగబడింది. ఈ సంఘటనలో బస్సులోని ప్రయాణీకులు, టిటిడి ఉద్యోగులు స్వల్పగాయాలతో బయటపడ్డారు. బస్సుడ్రైవర్ లోకేశ్‌కూడా గాయాలకు గురయ్యాడు. శ్రీకాళహస్తిడిపోకు చెందిన ఆర్టీసి బస్సు సోమవారం మధ్యాహ్నం తిరుమలకు వస్తున్న సమయంలో 12వ కిలోమీటర్ వద్ద హరిణి విశ్రాంతి కేంద్రానికి సమీపంలో జోరు వర్షం కురుస్తోంది. అప్పటికే అక్కడ రోడ్డుపై వాహనం ఇంజన్ ఆయిల్ ఎక్కువగానే పడివుంది. దీన్ని గమనించలేని బస్సు డ్రైవర్ సాధారణ రీతిలోనే వేగంగా వస్తుండటంతో బ్రేక్‌వేసినా అదుపులోకి రాలేదు. దీంతో కుడివైపున ఉన్న డివైడర్‌ను ఢీ కొన్ని రక్షణగోడను కొట్టి ఆగిపోయింది. బస్సు రోడ్డుకు అడ్డుగా తిరగబడింది. దీంతో తిరుమలకు వచ్చే అప్‌ఘాట్‌లో సుమారు 3కిలోమీటర్ల వరకు వాహనాలు ఆగిపోయాయి. ట్రాఫిక్ స్తంభించిపోయింది. సమాచారం అందుకున్న అలిపిరి ఏవిఎస్ఒ రాజశేఖర్ వాహనాలను టోల్‌గేట్‌లోనే నిలుపుదలచేశారు. ఆర్టీసి సిబ్బంది, తిరుమల ట్రాఫిక్ సిఐ హరిప్రసాద్, ఏవిఎస్ఒ రాజశేఖర్ తమ సిబ్బందితో సంఘటనాస్థలికి చేరుకున్నారు. చాలాసమయం శ్రమించి బస్సును క్రేన్ సాయంతో పక్కకు తరలించారు. ఆ తరువాత వాహనాలను తిరుమలకు అనుమతించారు. కాగా గాయపడిన వారిని తిరుపతి రుయాకు తరలించారు.



## కనువిందు చేసిన దేశ, విదేశీ పతంగులు

### ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జనవరి 13, ప్రభాతవార్త:** హైదరాబాద్ మినీ ఇండియా అని, దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు ఈ ప్రాంతంలో ఉంటారని రాష్ట్ర పరా ్యటక సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి క్రిష్ణారావు తెలిపారు. అంతర్జాతీయ కైట్స్ అండ్ స్వీట్ వేడుకలను సోమవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జ్యోతి ప్రజ్వల చేసిన ప్రారంభించారు. ఈ వేడుకల్లో దేశ, విదేశాల నుంచి ఈ కైట్స్ వేడుకల్లో పాల్గొన్నారు. తెలుగు ప్రజలందరికి మంత్రులు సం క్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కైట్స్ ఫెస్టివల్‌కు 16 దేశాలకు చెందిన 40 మంది అంతర్జాతీయ కైట్స్ ప్లేయర్లు, వివిధ రాష్ట్రాల నుంచి 60 మంది కైట్స్ ప్లేయర్లు పాల్గొన్నారు. 400 రకాల స్వీట్ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డి, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్ పర్సన్ వెన్నెల గద్దర్, రోడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి,రామ్‌రెడ్డి,ఫైనాన్స్ కమీషన్ మెంబర్ సుధీర్ రెడ్డి,పర్యాటక, సాంస ృ్కతిక శాఖ కార్యదర్శి స్మితా సబర్‌వాల్, పరా ్యటక సంచాలకులు జెండగే హనుమంత్, బాషా, సాంస్కృతిక శాఖ సంచాలకులు మామిడి హరిక్రిష్ణ, కైట్ ఫెస్టివెల్ కన ్సల్‌టెంట్ పవన్, డి.సోలంకి, క్లీక్కు కన్వీనర్ బెంజిమెన్, దేశ, విదేశాలకు చెందిన కైట్స్ ప్లేయర్స్, వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు.



చిలకవాగు కల్వర్టులోకి దూసుకువెళ్లిన బైక్

## అదుపుతప్పి చిలకవాగు కల్వర్టులోకి దూసుకువెళ్లిన బైక్

### యువకుడిని గమనించి బయటకు తీసిన స్థానికులు

**తాండూరు, జనవరి 13, ప్రభాతవార్త:** అదుపుతప్పి ఓ బైకు చిలుకవాగు కల్వర్టులోకి దూసుకు వెళ్లింది. యువకుడు బైక్‌తోపాటు కల్వర్టులో పడిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే తేరుకొని యువకుడితో పాటు బైక్‌ను బయటకు తీసుకువచ్చారు. ఈ సంఘటన తాండూరు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి స్థానికులు తెలిపిన వివరాలు.. తాండూరు కోడంగల్ రోడ్డు మార్గంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి సమీపంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న జాతీయ రోడ్డు పనుల్లో భాగంగా బ్రిడ్జి సమీపంలో కల్వర్టు నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. సోమవారం సాయంత్రం తాండూరు నుంచి కోడంగల్‌వైపు ఓ యువకుడు బైక్‌పై వెళ్తున్నాడు. అయితే, కల్వర్టు నిర్మాణం వద్ద ఎలాంటి బారికేడ్లు లేకపోవడంతో యువ కుడు అదుపుతప్పి బైక్‌తోపాటు కల్వర్టులోకి దూసుకుపోయాడు. గమ నించిన స్థానికులు వెంటనే యువకున్ని బైక్‌ను బయటకు తీశారు. కల్వర్టు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని స్థాని కులు వాపోయారు. నడిరోడ్డుపై కల్వర్టు పనులు చేపడుతున్నా ఎలాంటి బారికేడ్లు ఏర్పాటు చేయకపోవడం అధికారుల పర్యవేక్షణ లోపమే అంటూ మండిపడ్డారు. జరగరానిది జరిగితే బాద్యులు ఏవరంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే కల్వర్టు వద్ద జాగ్రత్తలు చేపట్టాలని, సూచిక బోర్డులు, బారికేడ్లు ఏర్పాటు చేయాలని కోరారు.



## స్పీకర్ అయ్యన్నపాత్రుడు నివాసంలో కుటుంబ సమేతంగా భోగి వేడుకలు

- వార్త 8లో..



# ఉక్కు కర్మాగారం.. ఉక్కిరి బిక్కిరి..

- శాశ్వత ఉద్యోగులను వదిలించుకోనున్నారా?
- జీతాలకు డబ్బుల్లేవట! విఆర్ఎస్ కు డబ్బు ఎక్కడిది?
- ఉద్యోగులను పొమ్మను లేక పొగ పెడుతున్న యాజమాన్యం
- చేతులెత్తేసిన కూటమినేతలు?
- ఈనెల 26 కి కార్మిక నిరసన దీక్షలకు నాలుగేళ్లు
- జీతాలు లేని తొలి సంక్రాంతి ఇది

**దేశంలోనే అత్యుత్తమ కర్మాగారాలలో విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రథమంగా చెప్పుకోవచ్చు. విశాఖ స్టీల్ కు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక స్థానం ఉంది. ఈ స్టీల్ ప్లాంట్ ని ఒకప్పుడు వ్యూహాత్మక ఉక్కు కర్మాగారం అని పిలిచేవారు. అదే ఇప్పుడు ఏదో ఒక వ్యూహంతో ఈ కర్మాగారాన్ని వదిలించుకోవాలని చూస్తోంది కేంద్ర ప్రభుత్వం. వేలాది మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా లక్షలాదిమంది జీవితాల్లో వెలుగు నింపింది విశాఖ స్టీల్. అలాంటి ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వ పెద్దలు చీకట్లోకి నెట్టుతున్నారు. ఈ కర్మాగారాన్ని సమస్యల్లోకి నెడుతూ ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.**



**విశాఖపట్నం,జనవరి 13, ప్రభాతవార్త:**

బిజెపి ప్రభుత్వాల పాలన సాగినప్పుడల్లా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేసిన దాఖలాల అనేకం ఉన్నాయి. వాజ్పేయి ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ పరానికి బీజం పడిందన్న ఆరోపణలు లేకపోలేదు. అప్పటినుంచి అంచలంచలుగా ఈ కర్మాగారాన్ని వదిలించుకునేందుకు పావులు కదుపుతూనే ఉన్నారు. స్టీల్ ప్లాంట్ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతుల్లో ఇంకా ఎనిమిది వేల మందికి ఉద్యోగాలు రానేలేదు. గత కొంతకాలంగా స్టీల్ ప్లాంట్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు యాజమాన్యం మూడు నుంచి నాలుగు నెలల జీతాలు బకాయి పెడుతూనే ఉంది.

**అన్ని ప్రత్యేకతలే... అయినా అవస్థలే!**

దేశంలోనే ఇంత గొప్ప స్టీల్ ప్లాంట్ మరొకటి లేదు. సేలం, భద్రావతి వంటి స్టీల్ ప్లాంట్లు ఏర్పడిన తర్వాత ఆయా

8 లో



## ఏయూ గ్రౌండ్స్‌లో వైభవంగా భోగి ఉత్సవం

**విశాఖపట్నం, జనవరి 13, ప్రభాతవార్త:**

భోగి పర్వదిన%శీ% సందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్స్ లో సోమవారం తెల్లవారు జామున 5.30 గంటలకు అత్యంత వైభవంగా జరిగాయి. విశాఖ వాసుల రాకతో భారీ జన సమూహం నడుమ జి.వి.ల్.నరసింహ రావు మైథిలి దంపతులు, సినీ నటులు సాయికుమార్ దంపతులు తో వేద పండితులు వేద మంత్రోర్చన లతో భోగి మంట వెలిగించడం జరిగింది. వేలాది జనాలతో తెలుగుదనం ఉట్టిపడుతూ అత్యంత కొలహాలంగా పండుగ వాతావరణం తో కళకళలాడింది.



## జిల్లాస్థాయి గుర్రపు పోటీలను ప్రారంభించిన ఎంపీ సీఎం రమేష్ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్..



**ఎలమంచిలి జనవరి 13 ప్రభాత వార్త:**

మండలంలోని జంపపాలం గ్రామంలో నూకాంబిక అమ్మవారి తీర్థ మహోత్సవములు సందర్భముగా జిల్లాస్థాయి గుర్రపు పోటీలను సోమవారం ఎంపీ సీఎం రమేష్, ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ సీఎం రమేష్ మాట్లాడుతూ పల్లెల్లోని సంక్రాంతి అంటేనే గుర్రపు పోటీలు, పలు సంస్కృతిక కార్యక్రమాలకు ఆనవాయితీగా వస్తున్నాయని ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేసుకుంటూ ఉంటున్నవారు సంక్రాంతికి తప్పకుండా తమ సొంత గ్రామానికి వచ్చి అందరితో ఆనందంగా గడుపుతారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక అభివృద్ధి దిశగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పయనిస్తుందని అన్నారు. రాష్ట్రంలోనీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోడీ కలయిక ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధితో ముందు ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన గుర్రపు పోటీలలో ఉమ్మడి జిల్లాల నుండి 17 జట్లు పాల్గొన్నాయని, పోటా పోటీగా సాగుతున్న గుర్రపు పరుగు పోటీలు. ప్రథమ బహుమతి మనీ జెర్సీ అనకాపల్లి, ద్వితీయ స్థానం సాయి వివేక్ విజయనగరం , తృతీయ స్థానం లోవాంబిక అనకాపల్లి, నాలుగు ఐదు స్థానాలు తుని అచ్యుతాపురం జట్లు గెలుపొందాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రమాకుమారి, దాడి రత్నాకర్, కమిటీ సభ్యులు పొలమరశెట్టి బ్రదర్స్ , కుమార్ , వెంకట్ , జగదీ ఆధ్వర్యంలో నిర్వహించారు.చుట్టుపక్క గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఉపమాకలో వైభవంగా గోదారంగనాథుల కళ్యాణం



**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం మధ్యాహ్నం గోదారంగనాథుల కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు.ధనుర్మాస ఉత్సవంలో భాగంగా స్వామివారి పుష్ప తోటలో ఆలయ ప్రధాన అర్చకులు వరప్రసాద్ ఆచార్యులు, అర్చకులు కృష్ణమాచార్యులు ,శేషాచార్యులు ఆధ్వర్యంలో గోదా రంగనాథుల కళ్యాణం నిర్వహించారు .పెద్ద సంఖ్యలో భక్తుల తరలివచ్చి కళ్యాణాన్ని తిలకించారు.కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.అనంతరం శ్రీదేవి,భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవమూర్తులను పుణ్యకోటి వాహనం పైన, గోదాదేవి అమ్మవారి ఉత్సవమూర్తులను శేష తల్ప వాహనంలో వేయింపజేసి తిరివీధి సేవ నిర్వహించారు.

## విశాఖ దక్షిణంలో ఘనంగా భోగి వేడుకలు

### వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**విశాఖపట్నం, జనవరి 13, ప్రభాతవార్త:**

దక్షిణ నియోజకవర్గం జగదాంబ జంక్షన్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా భోగి వేడుకలు నిర్వహించారు. తెల్లవారు జామున 5 గంటలకు చేరుకున్న కూటమి శ్రేణులు ఆనందోత్సవాలతో ,కేరింతలు , డాన్సులు వేస్తూ భోగి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ భోగి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా తప్పెటగుళ్ళు నిలిచాయి. వేడుకలో మహిళలు, యువతీ ,యువకులు అధిక సంఖ్యలో పాల్గొనడంతో జగదాంబ జంక్షన్ లో ప్రత్యేక పండుగ శోభ నెలకొంది. కార్యక్రమంలో జనసేన, టిడిపి, బిజెపి నాయకులు పాటు టిడిపి ఇన్చార్జ్ సుధాకర్, కార్పొరేటర్లు పాల్గొన్నారు. అనంతరం జనసేన పార్టీ నగర కార్యాలయంలో జరిగిన సంక్రాంతి వేడుకలలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఇస్రో సైంటిస్ట్‌గా కొయ్యూరు యువతి

### అభినందిస్తున్న ప్రజాప్రతినిధులు అధికారులు

**కొయ్యూరు జనవరి 13 ప్రభాతవార్త**

శ్రీహరికోట లో గల ఇస్రో సైంటిస్టుగా మండలంలోని రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన యువతి మావూరు మణి జ్యోతి నియమితులయ్యారు. రాజేంద్రపాలెం గ్రామానికి చెందిన మావూరు నాగేశ్వరరావు, పద్మ దంపతులకు రెండో సంతానంగా ఉన్న మణి జ్యోతి విశాఖపట్నం ఆంధ్ర యూనివర్సిటీలో బీటెక్ ఎలక్ట్రానిక్స్ పూర్తి చేశారు. విద్యాభ్యాసంలో తొలి నుండి ఉత్తమ ప్రతిభ కనబరుచుతున్న మణి జ్యోతి 2023 వ సంవత్సరంలో ఇస్రోలో టెక్నికల్ అసిస్టెంట్ గా ఉద్యోగం పొందారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరుచుతున్న మణి జ్యోతి 2024 వ సంవత్సరం సెప్టెంబర్ లో ఇస్రో ఎలక్ట్రానిక్ డిపార్ట్మెంట్లో సైంటిస్టుగా పదోన్నతి పొందారు. మణి జ్యోతి ఇస్రో సైంటిస్ట్ గా పదోన్నతి పొందడంపై మండలానికి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకులు ఆమెను అభినందనలతో ముంచెత్తుతున్నారు. కాగా మణి జ్యోతి సోదరుడు మావూరు శివ కూడా ఉద్యోగ రీత్యా ఉన్నత స్థితిని సాధించారు





## బెల్ట్ షాపులపై పోలీసుల దాడి

**చింతూరు జనవరి 13 ప్రభాతవార్త.**

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బెల్ట్ షాపుల ద్వారా మద్యం గ్రామాల్లో విచ్చలవిడిగా అమ్ముతున్న సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్టు చింతూరు ఎస్ ఐ రమేష్ ప్రభాతవార్తకు తెలిపారు. బెల్ట్ షాపుల ద్వారా గ్రామాల్లో అధిక ధరలకు మద్యన్ని అమ్ముతూ యువతను పేడతో పాటిస్తున్నారని ఆయన తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దాడులు నిర్వహించి కేసులు నమోదు చేసినట్టు ఆయన తెలిపారు .






## ఉక్కు కర్మాగారం..
# ఉక్కిరి బిక్కిరి

ప్రాంతాల్లో నగరాలు ఏర్పడ్డాయి. కానీ విశాఖ స్టీల్ ప్లాంట్ విశాఖ నగరంలోని పురుడు పోసుకుంది. అన్నిటికి మించి దక్షిణ భారతదేశంలో మొట్ట మొదటి ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ కూడా ఇదే. ఈ స్టీల్ ప్లాంట్ కోసం అప్పట్లో 22 వేల ఎకరాలు భూమిని సేకరించారు. స్టీల్ ప్లాంట్ అవసరాల కోసం వినియోగించుకున్న భూమి పోగా, ఇప్పటికీ ఎనిమిది వేల ఎకరాలు ఖాళీగా స్టీల్ ప్లాంట్ ఆధీనంలోనే ఉంది. దీని విలువ లక్షల కోట్ల రూపాయలు పలుకుతుంది. దీంతో పారిశ్రామిక దిగజాలు స్టీల్ ప్లాంట్ ను స్వాధీనం చేసుకుని తద్వారా అత్యంత విలువైన ఈ భూమిని చేతికించుకోవాలని ప్రయత్నం చేస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఆవిర్భావానికి అప్పట్లో 5 వేల కోట్ల రూపాయలు మాత్రమే పెట్టుబడి పెట్టారు. తొలత 3. 2 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తిని ప్రారంభించి దానిని 7. 2 మిలియన్ టన్నులకు తీసుకువెళ్లారు. దేశంలోనే నాణ్యమైన స్టీలు ఉత్పత్తి చేస్తున్న కర్మాగారం విశాఖ స్టీల్ ప్లాంట్ మాత్రమే. సొంత గనులు లేకపోయినా, స్టీల్ ప్లాంట్ ను నెట్టుకుంటూ వస్తున్న కార్మికులను వదిలించుకునే ప్రయత్నం చేస్తోంది స్టీల్ యాజమాన్యం. కేవలం 5000 కోట్ల రూపాయలు, సొంతగనులు ఇస్తే విశాఖ స్టీల్ ప్లాంట్ మళ్ళీ తలెత్తుకునే పరిస్థితి ఉండేది. కానీ ప్రభుత్వ పెద్దలు మాత్రం ఈ విషయాన్ని ఏ మాత్రం పట్టించుకోకుండా పోతున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ లో మూడు బ్లాస్ట్ ఫర్నెస్లు ఉన్నాయి. . అందులో ఒక బ్లాస్ట్ ఫర్నెస్లు మూసేసి చాలాకాలం అయింది. ఈ సంఘటన జరిగినప్పటినుంచి స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేస్తోంది అన్న విషయం అందరికీ అర్థమైంది. సెయిల్ లో ఒక మిలియన్ టన్ స్టీల్ ఉత్పత్తికి రెండు నుంచి మూడు వేల మంది పనిచేస్తున్నారు. అదే విశాఖ స్టీల్ ప్లాంట్లో కేవలం 1700 మంది మాత్రమే పని చేసే పరిస్థితి ఉంది, దీన్నిబట్టి కార్మికుల మీద ఒత్తిడి తెచ్చి వారంతట వారుగా ప్లాంట్ ను వదిలి వెళ్ళిపోయే ఆలోచన చేస్తోంది విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం. ఇప్పటికే స్టీల్ ప్లాంట్లో ట్రాఫిక్ డిపార్ట్మెంట్లో రెండు సెక్షన్లను వై%శీ%డప్ చేశారు. మెకానికల్ ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ల నిర్వహణను పూర్తిగా గాలికి వదిలేశారు.

**తగ్గిన ఉద్యోగులు..చేతికిందని జీతాలు**

విశాఖ స్టీల్ ప్లాంట్ లో ఒకప్పుడు 20, 000 మందికి పైగా శాశ్వత ఉద్యోగులు పనిచేసేవారు. ఐదేళ్ల నుంచి ప్లాంట్ లో రిక్రూట్మెంట్ లేకపోవడంతో ఈ సంఖ్య 12,300 కు చేరుకుంది. 2025- 26 లో మరో 2000 మంది పదవీ విరమణ చేయబోతున్నారు. అంటే ఆ సమయానికి శాశ్వత ఉద్యోగులు ఎంతమంది ఉంటారో అర్థం చేసుకోవచ్చు. ఇదిలా ఉండగా గడిచిన నాలుగు నెలల నుంచి ఉద్యోగులకు జీతాలు అందని పరిస్థితి కనిపిస్తోంది. సెప్టెంబర్లో 50% అక్టోబర్లో 35 శాతం జీతాలు మాత్రమే ఇచ్చి మిగిలిన బకాయిలు అడిగితే ముఖం చాటేస్తున్నారు అధికారులు. నవంబర్, డిసెంబర్ నెల జీతాలు ఇప్పటికీ కార్మికుల చేతికి అందలేదు. జీతాలు ఇవ్వడానికే డబ్బులు లేవని చెప్తున్న ఉక్కు యాజమాన్యం.. వి ఆర్ఎస్ కు డబ్బులు ఎక్కడ తెస్తుందని కార్మికుల ప్రశ్నిస్తున్నారు. ప్లాంట్లో పనిచేస్తున్న ఉన్నతాధికారుల నుంచి స్టీల్ యాజమాన్యం విఆర్ఎస్ దరఖాస్తులు ఆహ్వానించింది. దీంతో స్టీల్ ఉద్యోగులను పొమ్మన లేక పొగ పెడుతోందని స్పష్టమవుతోంది. అత్యుత్తమమైన విశాఖ స్టీల్ ప్లాంట్ పక్కనపెట్టి నక్కపల్లి దగ్గర మరో స్టీల్ ప్లాంట్ కు మోదీ ఎందుకు శంకుస్థాపన చేయాల్సి వచ్చిందని కార్మికుల ప్రశ్నిస్తున్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ను ఆదుకుంటామంటూ గత ఎన్నికల్లో ఓట్లు వేయించుకుని భారీ మెజార్టీతో గెలిచిన పల్లా శ్రీనివాస్ ఈ విషయమై చంద్రబాబు సహకారంతో మోడీపై ఒత్తిడి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు, ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విశాఖ స్టీల్ ప్లాంట్ ఆదుకుంటామని చెప్పుకొచ్చారు. కానీ ఈనెల 8వ తేదీన విశాఖకు వచ్చిన ప్రధాని మోదీతో స్టీల్ సమస్య గురించి మాట్లాడి కార్మికులకు భరోసా ఇవ్వాల్సింది. కాగా స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ను వ్యతిరేకిస్తూ కార్మికులు 1400 రోజులుగా దీక్ష చేస్తున్నారు ఈనెల 26వ తేదీకి ఈ ఉద్యమం ప్రారంభమై సరిగ్గా 4000 అవుతుంది ఆ రోజు భారీ నిరసన కార్యక్రమానికి కార్మికుల సిద్ధమవుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు బాధ్యత తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. కాగా ఉమ్మడి విశాఖ జిల్లాకు మంత్రిగా వున్న హెూం మంత్రి అనిత కూడా స్టీల్ కార్మికుల విషయంలో కనీసం జోక్యం చేసుకోపోవటం దురదృష్టకరం. కొసమెరుపు ఏంటంటే ఇప్పటివరకు స్టీల్ ప్లాంట్ చరిత్రలో ఎన్ని డు లేని విధంగా జీతాలు లేని తొలి సంక్రాంతిని కార్మికులు ఉద్యోగులు జరుపుకోవలసి వస్తోంది.

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు నివాసంలో కుటుంబ సమేతంగా భోగి వేడుకలు

నర్సీపట్నం, జనవరి 13,(ప్రభాతవార్త):



నర్సీపట్నం గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు తన నివాసంలో కుటుంబ సమేతంగా భోగి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణి చింతకాయల పద్మావతి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, డాక్టర్ సువర్ణ విజయ్, చింతకాయల రాజేష్, దివ్యశ్రీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు మాట్లాడుతూ, "భోగి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే పండుగ. మన సంతోషాలు, ఐక్యతతో ఈ వేడుకలు జరుపుకోవాలి అని అన్నారు. రాష్ట్ర ప్రజలందరికీ భోగి మరియు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని అన్నారు.

## అంగరంగ వైభవంగా హోంమంత్రి నివాసం వద్ద
## ప్రారంభమైన సంక్రాంతి సంబరాలు..
### ముగ్గుల పోటీలకు విశేష స్పందన..



(నక్కపల్లి, ప్రభాతవార్త)

ఈ భోగి పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త వెలుగులు నింపాలని సంక్రాంతి పండగ మన సాంప్రదాయాలకు భాగానియోజకవర్గ ప్రజలతో కలిసి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందని రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత పిలుపునిచ్చారు ఈ సందర్భంగా భోగి సంక్రాంతి శుభాకాంక్షలు ప్రజలకు తెలియజేశారు. నక్కపల్లి మండలం సొంపల్లిపాలెం హోం మంత్రి స్వగృహం వద్ద మంత్రి అనిత ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా సోమవారం జరిగాయి. భోగి మంటలు, గంగిరెద్దు ఆటలు, హరిదాసు పాటలు, రంగువల్లులు, కోలాటాలు, సంప్రదాయ వంటకాల ప్రదర్శనతో నిర్వహించిన సంబరాలు పాయకరావుపేట నియోజకవర్గ వాసులను అలరించాయి. తొలుత భోగిమంటలతో మంత్రి అనితవేడుకలను ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన గంగిరెద్దు ఆటలో సందడి చేశారు. పిల్లలపై భోగి పండ్లు పోసి ఆశీర్వదించారు. సంప్రదాయ వంటకాల ప్రదర్శనను తిలకించారు.తెలుగు ప్రజలకు హోం మంత్రి వంగలపూడి అనిత భోగి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.భోగి భోగభాగ్యాలతో పాటు జీవితాల్లో కొత్త వెలుగు నింపాలని ఆకాంక్షించారు. పాయకరావుపేట నియోజకవర్గ ప్రజలతో కలిసి సంక్రాంతి పండుగ జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని మంత్రి అనిత అన్నారు. సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో పాయకరావుపేట నియోజకవర్గం నలుమూలల నుంచి 150 మంది మహిళలు పాల్గొన్నారు. వివిధ రూపాల్లో రంగవల్లికలతో మంత్రి నివాసం ప్రాంగణం అందంగా తీర్చిదిద్దారు. అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రదానోత్సవంలో మంత్రి పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. మొదటి బహుమతి (రూ. 20,000), [illegible] ద్వితీయ బహుమతి (రూ.15,000), [illegible] తృతీయ బహుమతి [illegible] మంత్రి అనిత చేతుల మీదుగా ముగ్గుల పోటీల విజేతలకు అందజేశారు. కేరళనృత్యం,కోలాటాలు,తప్పెటగుళ్ళు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సంక్రాంతి సంబరాల్లో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్ కొప్పిశెట్టి బుజ్జి, [illegible] పాయకరావుపేట నియోజకవర్గం నాయకులు గెడ్డం బుజ్జి ,వెలగా సుధాకర్ లతోపాటు పలువురు ఉన్నారు.

# తుమ్మపాలలో ఇంటి దొంగలు
## చక్కెర కర్మాగారం లో చోరీ
### దొంగను పట్టుకున్న రైతులు

అనకాపల్లి, జనవరి, 13, ప్రభాతవార్త



తుమ్మపాల చక్కెర కర్మాగారం లో చోరీ జరిగింది. ఇది మొదటిసారి కాదు. ఇప్పటికే ఫ్యాక్టరీలో యంత్రాల విడిభాగాలు, పాత ఇనుము మాయం అవుతున్నాయి. కొంతకాలంగా ఫ్యాక్టరీ లో దొంగతనం జరుగుతున్నా ఎవరూ స్పందించకపోవడంతో రైతులే రంగంలోకి దిగి సోమవారం దొంగను పట్టుకుని పోలీసులకు అప్పగించారు. మూతపడిన ఈ కర్మాగారానికి పెద్ద మొత్తంలో జీతం తీసుకుంటున్న ఎండి ఏం చేస్తున్నట్లు ? ఒకప్పుడు ఫ్యాక్టరీ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన ప్రస్తుత ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఏం చేస్తున్నట్లు ? కొణతాల ఎమ్మెల్యే గా గెలుపొందాక తుమ్మపాల కర్మాగారానికి తిరిగి పూర్వ వైభవం వస్తుందని కార్మికులు, రైతులు భావించారు. ఫ్యాక్టరీ ని తెరిపించడం ఇక సాధ్యం కాదని కొణతాల ఇటీవల ప్రకటించడంతో రైతులు నీరుగారిపోయారు.

**ఫ్యాక్టరీ ని గాలికొదిలేసారు...!!!**

ఒకప్పుడు ఈ ఫ్యాక్టరీ రాజకీయ నాయకులకు ఓటు బ్యాంకు. ఆధునీకరణ మంత్రంతో రైతులు, కార్మికుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన విషయం అందరికీ తెలిసిందే. ఫ్యాక్టరీ ని గత ప్రభుత్వం లిక్విడేట్ చేసే ప్రయత్నానికి శ్రీకారం చుట్టింది. ఈ పనిని విజయవంతంగా చేయడానికి లిక్విడేటర్ గా శాస్త్రి అనే అధికారిని నియమించింది. దీనిని ప్రతిఘటించి రైతులు హైకోర్టు ను ఆశ్రయించి స్టే తీసుకువచ్చారు. రైతులు చేసిన పనికి తట్టుకోలేని గత ప్రభుత్వం లిక్విడేటర్ గా నియమించిన వ్యక్తినే ఎండిగా నియమించడం విశేషం. ఇక అప్పటి నుంచి ఫ్యాక్టరీ పతనం ప్రారంభమైంది. ఆస్తులు అన్యాక్రాంతం కావడం, ఫ్యాక్టరీ లో దొంగతనాలు జరగడం మొదలయ్యాయి. ఇదంతా కావాలని ఒక పథకం ప్రకారం జరుగుతుందని రైతులు భావిస్తున్నారు. ఫ్యాక్టరీ ని తిరిగి తెరిపించడంలో విఫలమైన ఎమ్మెల్యే కొణతాల కనీసం ఫ్యాక్టరీ ఆస్తులను, యంత్రాలను కాపాడాల్సిన బాధ్యత లేదా ? ఫ్యాక్టరీ ఎండీగా పెద్ద మొత్తంలో జీతం తీసుకుంటున్న ఎండీ కూడా ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని రైతులు మండిపడుతున్నారు. ఇంటి దొంగల ప్రమేయంతోనే ఫ్యాక్టరీ సొత్తు పరులపాలు అవుతుందని, కొన్ని దశాబ్దాలుగా తమ జీవితంలో భాగమైన తుమ్మపాల కర్మాగారారం ఈ దుస్థితికి వస్తుందని ఊహించలేదని కార్మికులు, రైతులు ఆవేదన చెందుతున్నారు.

## కోడి పందాలు, పేకాట శిబిరాలపై దాడులు

(నక్కపల్లి ,ప్రభాతవార్త)

ఎస్ రాయవరం మండలం తిమ్మాపురం ఎస్. రాయవరం శివారులో పేకాట, కోడిపందాలు ఆడుతున్న శిబిరాలపై ఎస్సై విభీషణరావు ఆధ్వర్యంలో ఈ దాడుల్లో నలుగురు వ్యక్తులతో పాటు, నాలుగు కోళ్లు, 870 రూపాయల నగదు స్వాధీనపరుచుకున్నామని తెలిపారు. ఇది ఇలా ఉండగా పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులతో పాటు వారి వద్ద నుంచి 3180 రూపాయలు నగదు స్వాధీన పరుచుకుని కేసులు నమోదు చేశామని తెలిపారు.

# సింహగిరిపై సంక్రాంతి శోభ
## గ్రామీణ వాతావరణాన్ని ప్రతిబింబించిన సింహగిరి
### అప్పన్న దర్శనానికి పోటెత్తిన భక్తులు

సింహాచలం ప్రభాతవార్త జనవరి 13...



భారతదేశంలో ప్రముఖ దేవాలయాల్లో ఒకటైన శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు సింహగిరిపై భక్తులకు ఎంతో ఆకర్షణయంగా కనువిందు చేశాయి. సింహగిరిపై గ్రామీణ వాతావరణాన్ని తలపిస్తూ భోగి మంట, హరిదాసు వేషాలు, సాంప్రదాయాన్ని చాటు చెబుతూ దేవస్థానం చేసిన ఏర్పాట్లు భక్తులకు ఎంతో ఆకర్షించబడ్డాయి. వేలాది మంది భక్తులు కుటుంబ సమేతంగా సింహగిరి చేరుకుని స్వామి వారి దర్శనం అనంతరం దేవస్థానం ఏర్పాటుచేసిన సాంప్రదాయ నృత్యాలు తిలకించి ఆనందించారు. తిరుపతిలో జరిగిన ఘటన పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తగా కమిషనర్ ఏర్పాట్లను చేస్తూ ,స్వయంగా తానే ముందుండి నడిపించారు. ఎటువంటి అవంతరాయ సంఘటనలు జరగకుండా దేవస్థానం ఈవో త్రినాధ రావు పటిష్టమైన ఏర్పాట్లను చేశారు.

## 61 డిఫెన్స్ మద్యం బాటిల్స్ స్వాధీనం

మాధవదార, జనవరి,13, ప్రభాతవార్త



విశాఖలో ఆశివానిపాలెం ప్రాంతంలో ఆదివారం జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి ఆదేశాలు మేరకు ఓ ఇంట్లో అనాధికారంగా శ్రీనివాస్ రెడ్డి డిఫెన్స్ మద్యం బాటిల్స్ ఉన్నట్లు పక్క సమాచారం మేరకు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ చంద్రశేఖర్ రాజు ఆధ్వర్యంలో సోదాలు చేసారు. ఈ సోదాలలో 61మద్యం బాటిల్స్ ను స్వాధీనం చేసుకున్నారు. అయితే ఆ ఇంట్లో నివాసం ఉంటున్న శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి డిఫెన్సె కాంటీన్ లో సేల్స్ రిప్రెసెంటేటివ్ పని చేస్తున్నారు. పక్క సమాచార0 మేరకు ఈ దాడులు నిర్వహించినట్లు సీఐ చంద్రశేఖర్ రాజు తెలిపారు. అయితే శ్రీనివాస్ రెడ్డి అనే వ్యక్తి పరారిలో ఉన్నారు. ఆయన కోసం గాలింపు చేస్తున్నారు. ఈ సోదాలలో ఎస్ఐ కరుణ లత,హెడ్ కానిస్టేబుల్ సత్యం,అప్పారావు,సిబ్బంది దొరబాబు,షరీఫ్,పద్మ,గాయత్రి పాల్గొన్నారు.

## ఇండస్ఫుడ్ లో తెనాలి డబుల్ హార్స్ గ్రూప్
### గ్రామీణ ఆహార పదార్థాల ప్రదర్శనే లక్ష్యం




అల్లిపురం, జనవరి 13, ప్రభాతవార్త

ఢిల్లీ ఇండియా ఎక్స్ పోజిషన్ మార్ట్లో జరగిన ఇండస్ఫుడ్ ప్రీమియం వంట సామాగ్రి ఉత్పత్తుల్లో అగ్రగామి తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ పాల్గొంది ఈ ఎక్స్పోలో 20దేశాల నుంచి ఆహార ప్రాసెసింగ్ తెనాలి డబుల్ హార్స్ గ్రూప్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ మెఆహన్ శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ గ్రామీణ ఆహార పదార్థాలను ప్రపంచానికి పరిచయం చేయడంలో ఈ వేదిక కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. మన గ్రామీణ వైద్యాన్ని గ్లోబల్ మార్కెట్ల హార్స్ స్థాపించబడిరది నాణ్యతతో కూడిన ఉత్పత్తులను అందిస్తుంది. అత్యుత్తమ ఉరద్గోటా, ఉరద్ డాల్ను అందించడం ద్వారా ప్రతి గింజలో నమ్మకం సంతృప్తి ని కల్పించడానికి కట్టుబడి ఉంది. నాణ్యత నమ్మకం సామాజిక బాధ్యత పట్ల దృఢ నిబద్ధతతో తెనాలి డబుల్ హార్స్ పరిశ్రమలో కొత్త ప్రమాణాలను సృష్టిస్తుంది.

## సెబీ వద్ద డీఆర్ హెచ్పీ దాఖలు చేసిన విద్యా వైర్స్

విశాఖపట్నం, జనవరి,13, ప్రభాతవార్త

క్లిష్టమైన పరిశ్రమలు అప్లికేషన్ల శ్రేణి కోసం వైండింగ్ మరియు వాహకత ఉత్పత్తుల యొక్క అతిపెద్ద తయారీదారులలో విద్యా వైర్స్ లిమిటెడ్, ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఓ) కోసం సెబీ వద్ద డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ (డి ఆర్ హెచ్ పి) ను దాఖలు చేసింది.పబ్లిక్ ఆఫర్లో ఈక్విటీ షేర్ల తాజా ఇష్యు రూ. వరకు ఉంటుంది. కంపెనీ ద్వారా 320 కోట్లు, ప్రతి ఈక్విటీ షేరుకు రూ. 1 ముఖ విలువతో ప్రమోటర్ సెల్లింగ్ షేర్హోల్డర్లు ద్వారా 10,000,000 వరకు ఈక్విటీ షేర్లను కలిపి ఆఫర్ ఫర్ సేల్ గా ఉన్నాయి. విద్యా వైర్స్ లిమిటెడ్ నికర ఆదాయాన్ని అనుబంధ సంస్థలో కొత్త ప్రాజెక్ట్ను ఏర్పాటు చేయడానికి మూలధన వ్యయ అవసరాల కోసం ఉపయోగించాలని ప్రతిపాదిస్తుంది. ఏ ఎల్ సి యు, కంపెనీ సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం పొందే మొత్తం లేదా నిర్దిష్ట బకాయి రుణాలలో పూర్తిగా లేదా పాక్షికంగా తిరిగి చెల్లింపు/ముందస్తు చెల్లింపు. వాహకత, మన్నిక ఉష్ణ సామర్థ్యం కోసం ఉపయోగించబడుతుంది. పాంటోమత్ క్యాపిటల్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు ఐడిబిఐ క్యాపిటల్ మార్కెట్స్ %డ% సెక్యూరిటీస్ లిమిటెడ్ ఇష్యుకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లు గా వ్యవహరించనున్నాయి.

## కోరాడ గ్రామంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడి.

పద్మనాభం, జనవరి 13, ప్రభాతవార్త:

మండలంలో కోరాడ గ్రామ సచివాలయం వెనుక బాగంన పేకాట ఆడుతున్నట్లు గ్రామ ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు పద్మనాభం సి.ఐ.శ్రీధర్, ఎస్.ఐ.జామి సురేష్, పోలీసులు సోమవారం పేకాట శిబిరంపై దాడి చేసి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఐదు వేల ఐదు వందల రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు సి.ఐ.శ్రీధర్ చెప్పారు.

## పద్మనాభంలో వైభవంగా గోదారంగనాయకుల కళ్యాణం

పద్మనాభం, జనవరి 13, ప్రభాతవార్త:



పద్మనాభం గ్రామంలో వేంచేసియున్న అనంతపద్మనాభస్వామి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాలలో బాగంగా సోమవారం గోదారంగ నాయకుల కళ్యణంను ఈ.ఒ.ఎస్.నానాజీబాబు ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీ సహకారంతో అర్చకులు, భక్తులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు సీతారామాంజనేయస్వామి, అర్చకులు అమ్మవారిని స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి ప్రత్యేక పూజలు చేసారు. అనంతరంపూలపల్లకీలో బేడాసేవతో పాటు గ్రామ సేవ చేసారు. అక్కడ నుండి పూర్వ ఆచారం ప్రకారం ఆలయం చెంతనే ఉన్న గోస్తనీ నదిలోకి తీసుకెళ్లి నీలాటిఉత్సవంను నిర్వహించారు. అనంతరం స్వామివారి, అమ్మవార్లను పట్టువస్త్రాలు,పూలమాలలతో అలంకరించి ఆలయంలో అప్పటికే ముస్తాబైన పెళ్లిపీటలపై వేంచేయించారు. వేదమంత్రాలు, సన్నాయి మేళాలు,పసుపుతలంబ్రాలతో కళ్యాణంను నిర్వహించారు. గత నెలరోజుల నుండి ఆలయంలో నిర్వహించిన ధనుర్మాస ఉత్సవాలు నేటితో ఘనంగా ముగిసాయి. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాంబాబు,సర్పంచ్ పాప, ఎంపీటీసీ లక్ష్మి,నాయకులు పద్దు,ఎర్రినాయుడు, పైడిరాజు, సన్నిబాబు పాల్గొన్నారు.

## శ్రీ కాశ్యప్ కళాశాలలో సంక్రాంతి ఉత్సవాలు



విశాఖపట్నం, జనవరి,13, ప్రభాతవార్త

నగరంలోని శ్రీ కాశ్యప్ జూనియర్ డిగ్రీ కళాశాలలో సోమవారం నాడు సంక్రాంతి సంబరాలు చాలా ఘనంగా జరిగాయి. ఇందులో విద్యార్థినీ విద్యార్థులు చాలా ఉత్సహంగా, ఉల్లాసంగా పాల్గొని అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు ముగ్గులు మరియు పతంగుల పోటీల్లో పాల్గొని ఆటపాటలతో ఎంతో సరదాగా గడిపారు. సంక్రాంతి నేపథ్యంలో ప్రతి ఏటా పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నేపథ్యంలో కళాశాలలో నిర్వహించిన సంబరాలు అంబరాన్ని అంటాయి. డూడూ బసవన్న, హరిదాసులు, భోగి మంటలు, ముగ్గులు, గొబ్బెమ్మలతో పండగ వాతావరణం నెలకొంది.

## భారత సాయుధ దళాలు 'డేర్2' అయోధ్య యాత్ర

విశాఖపట్నం, జనవరి,13, ప్రభాతవార్త



దేశ రక్షణ కోసం భారత సాయుధ దళాలు (ఇండియన్ నేవీ) ఆధ్వర్యంలో ద్విచక్ర వాహన యాత్రను విశాఖ నుండి అయోధ్య వరకు నిర్వహిస్తున్నారు. ఈ యాత్రను ప్రపంచంలో అత్యుత్తమమైన ద్విచక్ర వాహనాలు త్రిచక్ర వాహనాల సంస్థ బజాజ్ ఆటో వారు భారత సాయుధ దళాల భాగస్వామ్యంతో విశాఖపట్నం నుండి అయోధ్య వరకు 13 రోజుల ఉమ్మడి ర్యాలీ 'డేర్2' ని కమాండర్ జెండా ఊపి ప్రారంభించారు. బజాజ్ వారి పల్సర్ ఎన్ఎస్400 జెడ్ పైన భారత నావికాదళానికి చెందిన 15 మంది నిర్భయ రైడర్లు 'డేరింగ్' స్ఫూర్తిగా 1600 కి.మీ. అయోధ్య యాత్రకు పూనుకున్నారు. ఈ ర్యాలీ పల్సర్ మరియు భారత సాయుధ దళాల సాహసోపేతకు నిదర్శనం. విశాఖపట్నం నుండి అయోధ్య వరకు 13 రోజుల ర్యాలీ ఐ ఎన్ ఎస్ చిల్కా, భువనేశ్వర్, జంషెడ్పూర్, రాంచీ, గయా మరియు వారణాసి మీదుగా సాగి, గణతంత్ర దినోత్సవం రోజున అయోధ్యలోని డోగ్రా రెజిమెంట్ వద్ద ముగుస్తుంది. ఈ ర్యాలీ ప్రధాన లక్ష్యం సాయుధ దళాలలో చేరడం పట్ల యువతలో అవగాహన కల్పించడం స్ఫూర్తిని నింపటం. ఈ ర్యాలీ విశాఖపట్నంలోని తూర్పు నౌకాదళ కమాండ్ కార్యాలయం నుండి భారతదేశపు ముఖ్యమైన సముద్ర రక్షణ రంగాలలో ఒకటైన ఒడిశాలోని చిల్కా దిశగా సాగుతుంది. ఈ ర్యాలీ భారతీయ నావికాదళం గురించి అవగాహన పెంపొందించడానికి యువతను తమ దేశానికి సేవ చేయడానికి ప్రేరేపించుటకు స్థానిక సమాజాలతో అనుసంధానం కావటానికి సాయుధ దళాలను ప్రవేశపెడుతుంది. విశాఖపట్నం నుండి అయోధ్య వరకు విభిన్నమైన భూభాగాలను ఖచ్చితత్వంతో నావిగేట్ చేయగలదు. ఈరోజు ప్రారంభమైన ఈ ర్యాలీ 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని ఐక్యతను పెంపొందించుటలో 'ధైర్యవంతులస్ఫూర్తిని చాటటంలో సాయుధ దళం కీలక పాత్రను వివరిస్తూ జనవరి 26న అయోధ్యలోని డోగ్రా రెజిమెంట్ వద్ద ముగుస్తుంది. ఈ ర్యాలీ ప్రారంభం సందర్భంగా, బజాజ్ ఆటో లిమిటెడ్ మార్కెటింగ్ ప్రెసిడెంట్ సుమీత్ నారంగ్ మాట్లాడుతూ, "డేర్2 మోటార్సైకిల్ ర్యాలీని ప్రారంభించడానికి అల్టిమేట్ డిస్ట్రాయర్-ఐఎన్ఎస్ రణ్విజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న భారత నావికాదళం యొక్క గౌరవనీయమైన తూర్పు నావికాదళంతో చేతులు కలపడం మాకు ఎంతో గౌరవంగా ఉంది. సాయుధ బలగాలు ధైర్యం ప్రదర్శించుటలో మరియు సాహసాలు చేయటంలో ముందుంటాయి – బజాజ్ పల్సర్ ఇందుకు వారికి ఖచ్చితంగా తోడ్పడుతుంది అన్నారు. డేర్2 సహకారం సాయుధ దళాలతో కలిసి పనిచేయడానికి మరియు ఒక మెట్టు పైకి ధైర్యంగా ఎక్కటానికి మాకు ప్రత్యేక అవకాశం కల్పించింది అన్నారు. దేశానికి సేవ చేసే సాయుధ దళాలతో కలిసి నిస్వార్థ మార్గంలో మా పల్సర్ ప్రయాణం సాగించటం దేశంలోని యువతకు స్ఫూర్తినిస్తుందని మేము విశ్వసిస్తున్నాము అన్నారు సుమీత్ నారంగ్. "డేర్2 ర్యాలీ భారతీయ యువతలో సాయుధ బలగాల పట్ల అభిరుచిని రేకెత్తించే ఒక ఉమ్మడి ప్రయత్నం అని మరియు ఈ ర్యాలీలో బజాజ్ ఆటో లిమిటెడ్తో భాగస్వామ్యం కావడం మాకు చాల ఆనందం కలిగిస్తున్నదని భారత నౌకాదళ ప్రతినిధి ఈ సందర్భంగా చెప్పారు. సాయుధ దళాలు రెండింటి 'డేరింగ్' స్ఫూర్తిని ప్రదర్శించుటకు ఈ రైడ్ అవకాశం కల్పిస్తుంది అన్నారు. ఈ రైడ్ నందు ఉత్సాహంగా పాల్గొన్నందుకు బజాజ్ ఆటో లిమిటెడ్ వారికి మేము ధన్యావాదాలు తెలియజేస్తున్నాము అన్నారు.

## ఆకట్టుకున్న విద్యార్థుల కళా, నృత్య ప్రదర్శనలు

ఆనందపురం జనవరి 13 ప్రభాతవార్త




ఆనందపురం మండలంలోని గుడిలోవ విజ్ఞాన విహార వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన కళా నృత్య ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా అలరించాయి. మణిపూర్ విద్యార్థులు చేసిన అభినయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఉమ్మడి కుటుంబం విశిష్టత చాటు చెబుతూ పరమేశ్వరుడు కుటుంబమే అందుకు నిదర్శనమని అనుబంధాలు, ఆప్యాయతలు మాత్రమే ఉమ్మడికి మూల సూత్రాలని బంధాలు బలపడడానికి భారతీయ కుటుంబమే ఉదాహరణని విద్యార్థులు తాము చేసిన నృత్యం, అభినయం ద్వారా కళ్ళకు కట్టినట్టు ప్రదర్శించారు. నేటి మానవ జీవన లయకు పర్యావరణం ఎంత దోహదకారి కాగలదని పచ్చదనం కోల్పోతే అన్ని రకాల కాలుష్యాలు మానవజాతిని తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేస్తాయని ప్రకృతి గతి తప్పుతుందని, సకల జీవరాశి మనుగడ ప్రశ్నార్థకమవుతుందని వివరిస్తూ ప్రదర్శించిన వృక్షో రక్షిత రక్షితః నాటకం ఎందరినో ఆలోజింప చేసింది. విద్యార్థుల అద్భుత నటనకు, యోగా నృత్య ప్రదర్శనకు ప్రేక్షకులు కరతాళ ధ్వనులతో ఆశీర్వదించారు. ఈ కార్యక్రమం ఆద్యంతం ఎంతగానో రక్త కట్టింది.

## ఐక్యతతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

ఆనందపురం జనవరి 13, ప్రభాతవార్త



గ్రామస్తులందరూ ఐక్యత గా ఉన్ననాడే అభివృద్ధి సాధ్య మవుతుందని ఆనందపురం సిఐ చింతా వాసునాయుడు చెప్పారు. మండలంలోని వెల్లంకిలో సంక్రాంతి పండగ సందర్భంగా నిర్వహించిన వివిధ ఆటల పోటీలలో విజేతలకు సోమవారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐ వాసునాయుడు మాట్లాడుతూ గ్రామాలలో క్రీడలలో ఆసక్తి ఉన్న వారిని ప్రోత్సహించాలని చెప్పారు. ఈ సందర్భంగా ముగ్గులు, ఆటలు పోటీలలో విజేతలకు బహుమతులను, స్థానికంగా గల కోలాటం గ్రూపుకు మైక్ సెట్, అలంకార దుస్తులు సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పడాల అప్పల నాయుడు, ఉప సర్పంచ్ కంచరాపు శ్రీనివాసరావు, బీజేపి జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షుడు పి ప్రసాద్ రావు పట్నాయక్, గొలగాని గోవింద్, గోలి సతీష్, ఆర్మీ రమణ పాల్గొన్నారు.

## జివిఎంసి పారిశుద్ధ కార్మికులకు చీరలు దుప్పట్లు పంపిణి

జగదాంబ, జనవరి 13, ప్రభాతవార్త



సంక్రాంతి సందర్భంగా జివిఎంసి ప్రైవేట్ పారిశుద్ధ కార్మికులకు చీరలు దుప్పట్లు పండుగ వివేకనంద జయంతోత్సవాల సందర్భంగా పంపిణీ చేశారని వివేకానంద సంస్థ అధ్యక్షులు ఎస్ అప్పారావు తెలియజేశారు. ప్రతి సంవత్సరం ప్రజల ఆరోగ్యానికి రక్షకులు పారిశుద్ధ కార్మికులని నగరాన్ని కష్టపడి శుభ్రంగా ఉంచిన వాళ్లే మన ఆరోగ్యాలు శుభ్రంగా ఉంటున్నాయని , వారికి అభినందనలు తెలియజేస్తూ ప్రతి సంవత్సరం పారిశుద్ధ కార్మికులకు సేవలందిస్తున్నామని సంస్థ నిర్వాహకులు తెలియజేశారు

## 13వ వార్డులో పేదలకు బియ్యం, పండ్లు పంపిణీ



ఆరిలోవ, జనవరి 13, ప్రభాతవార్త

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తూర్పు నియోజకవర్గం ఆరిలోవ 13వ వార్డులో సోమవారం వెర్నిదుర్గ సేవా సంఘం ఆధ్వర్యంలో 200 మంది పేదలకు బియ్యం, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి వార్డు క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి మాట్లాడుతూ...గత 20 సంవత్సరాలుగా సంక్రాంతి పండుగ రోజునా గ్రామ సంఘం ఆధ్వర్యంలో పేదలకు బియ్యం, పండ్లు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ వార్డు ఇంచార్జి కెల్లా సత్యనారాయణ, జనసేన నాయకులు ప్రసంగి వాసు, టీడీపీ నాయకులు పి.ఐ. బాలరాజు, ఓశెట్టి గురుమూర్తి, పట్టా నూకరాజు, గ్రామ అధ్యక్షులు బత్తిన వెంకట సత్యనారాయణ గారు ప్రధాన కార్యదర్శి బెహరా బాగ్యరాజు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా భోగిమంటలు

**రాజవొమ్మంగి, జనవరి13, ప్రభాతవార్త**



సోమవారం వాడవాడలా భోగి మంటలతో సంక్రాంతి పండుగ సందడి ప్రారంభమైంది. ఉదయాన్నే ప్రతీ ఇంటా రకరకాల ముగ్గులను వేసి స్నానాలు చేసి భోగి మంటలు వద్ద చేరుకొన్నారు. ప్రకృతితో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలు ముడిపడి ఉన్నాయి. ఈపండుగ నాటికి పొలాల్లో పంటలు దిగుబడి అనంతరం ఇంటికి చేరుతాయి. బోగిమంటల్లో పాత సామాగ్రి, పిడకలను వేస్తారు. చెడుని తగలబెట్టి మంచిని పెంచుకోవడం పండుగ విశిష్టతగా చెప్పవచ్చు. పిడకలను మంటగా వేయడం వల్ల వాటి వల్ల పొగద్వారా శ్వాస కోశ సంభందించిన వ్యాధులు రావని , మంటలు వల్ల క్రిమికీటకాలు ఇళ్ల లోకి రాకుండా ఉంటాయని అంటారు. ప్రతీ ఇంటా కుటుంబ సమేతంగా మూడు రోజులు పాటు పండుగలను జరుపుకొంటారు.

# పండుగల పేరుతో జంతువులను వేటాడొద్దు...!

## కూనవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి కరుణాకర్

**కూనవరం, జనవరి 13, ప్రభాతవార్త:**



పండుగలు, ఆచారాలు పేరుతో జంతువులను వేటాడటం నేరమని, జంతువుల వేటకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కూనవరం ఫారెస్ట్ రేంజ్ అధికారి కరుణాకర్ అన్నారు. వన్య ప్రాణులను వేటాడ కూడదని అవగాహన కల్పిస్తూ అల్లూరి జిల్లా కూనవరం రేంజ్ పరిధిలో సోమవారం జగ్గవరం, భైరవపట్నం, పైడిగూడెం గ్రామాల్లోని ప్రజలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. అడవులే ఆనందమని, జంతు వేట వద్దు... అడవి జంతువులే ముద్దు అనే నినాదాలతో ప్రసంగిస్తూ అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ అధికారులు వి శంకర్ రెడ్డి, బీట్ ఆఫీసర్లు నాగలక్ష్మి, సుబ్బయ్య, సూరయ్య, జంపన్న రాజు, బేస్ క్యాంప్ సిబ్బంది భద్రం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి ఏఎస్పీగా నవజ్యోతి మిశ్రా నియామకం

**చింతపల్లి జనవరి 13 ప్రభాతవార్త.**



చింతపల్లి పోలీస్ సబ్ డివిజన్ ఏఎస్పీగా ఐపీఎస్ అధికారిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. తాజాగా ఐదుగురు ఐపీఎస్ అధికారులకు పోస్టింగ్ లిస్టు రాష్ట్ర ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. బీహార్ రాష్ట్రానికి చెందిన నవజ్యోతి మిత్ర 20 21 బ్యాచ్ కు చెందినవారు. ఐపీఎస్ శిక్షణ పూర్తి చేసుకుని ప్రస్తుతం గ్రేహౌండ్స్ అసాల్ట్ కమాండర్ గా విధులు నిర్వహిస్తున్నారు. తాజా నియామకాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఈయనకు చింతపల్లి సబ్ డివిజన్ ను కేటాయించారు. చింతపల్లి సబ్ డివిజన్లో ఏఎస్పీ, అదనపు ఎస్పీగా పనిచేసిన కొమ్మి ప్రతాప్ శివ కిషోర్ ను గత ఏడాది పదోన్నతి పై ఏలూరు ఎస్పీగా ప్రభుత్వం బదిలీ చేసింది. ఆయన స్థానంలో చింతపల్లి డిఎస్పీగా గత ఏడాది నవంబర్ లోని 20 22 గ్రూపు 1 అధికారి షేక్ షహబాజ్ అహ్మద్ను నియమించారు. మూడు నెలల వ్యవధి గడవక ముందే ఈయన స్థానంలో ఏఎస్పీని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. చింతపల్లి డిఎస్పి ని ఎక్కడికి బదిలీ చేస్తారు అనే దానిపై ఇంకా స్పష్టత లేదు.

# సర్దుబాటు ఛార్జీలు రద్దు చేయాలని
# భోగి మంటల్లో విద్యుత్ బిల్లులు దగ్ధం

**అరకులోయ, జనవరి 13, ప్రభాతవార్త:-**



రాష్ట్ర ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ బారాలను మోపి పేద మధ్య తరగతి ప్రజల నడ్డి విరుస్తుందని, పెంచిన సర్ ఛార్జీలు, సర్దుబాటు ఛార్జీలు ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆదివాసి గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజనులు విద్యుత్ బిల్లులను భోగి మంటల్లో వేసి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యుత్ భారాన్ని తీవ్రస్థాయిలో మోపిందని, సర్దుబాటు ఛార్జీల పేరుతో గతంలో వాడుకున్న విద్యుత్ ను ప్రస్తుత బిల్లులో కలిపి వందలాది రూపాయలు పెంచుతున్నారని, విద్యుత్ ప్రైవేటీకరణ చేయరాదని, పెంచిన సర్ ఛార్జీలు,సర్దుబాటు ఛార్జీలు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో 2000 సంవత్సరంలో జరిగిన విద్యుత్ పోరాటం స్ఫూర్తితో మరో విద్యుత్ పోరాటం కు నాంది పలుకుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యువకులు ప్రభుదాస్, స్వామి,భరత్ దేవ్, హప్ప దేవ్, సోమేశ్ కుమార్ చైతన్య, ప్రదీప్, సుమిత్ర, బంకా మోజెస్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఛార్జీలు తగ్గించాలి

## స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలి - భోగి మంటలో విద్యుత్ బిల్లు నమోనా దగ్ధం:

**పాడేరు,జనవరి13, ప్రభాతవార్త:**



పాడేరు మండల కేంద్రంలో విద్యుత్ నమోనా విద్యుత్తు బిల్లును భోగి మంట వద్ద దగ్ధం చేసారు. పెంచిన విద్యుత్ సర్ చార్జీలు, ట్రూ ఆఫ్ చార్జీలు, స్మార్ట్ మీటర్లు వెంటనే, విద్యుత్ సంస్థలు అప్పాజెప్ప వద్దు అని ఉపసంహరించుకోవాలని, అదిక ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తు సిపిఎం ఆధ్వర్యం ఆందోళన చేపట్టారు, అనంతరం సిపిఎం అల్లూరి జిల్లా కార్యదర్శి పి. అప్పలనర్స మాట్లాడారు,ప్రజల పై భారీగా విద్యుత్ చార్జీలు పెంచి తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని తెలిపారు. ప్రజలు ఒక ప్రక్క నుండి వ్యతిరేక కీస్తున్న మరో ప్రక్కన దొంగ చాటున స్మార్ట్ మీటర్లు బిగించడాన్ని తప్పు బట్టారు. స్మార్ట్ మీటర్ల ప్రమాదాన్ని ప్రజలు గుర్తించి ఎక్కడికక్కడ వ్యతిరేకిస్తున్న ప్రజలను భయ పెట్టి బిగి స్తున్నారని తెలిపారు. ఎన్నికల ముందు స్మార్ట్ మీటర్ల బిగిస్తే పగలు గొట్టాలని నారాలోకేష్ పిలుపు నిచ్చారని తెలిపారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే వైసిపి చేసిన పనినే శర వేగంగా స్మార్ట్ మీటర్ల బిగింపుకు పూనుకుందని, కార్పొరేట్ సంస్థలకు అప్ప జెప్ప వద్దు అని తెలిపారు. [illegible] ...రాష్ట్రంలో మొదటి స్మార్ట్ మీటరిను తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ, విశాఖ ప్రజారోగ్య శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిందని తెలిపారు ఇప్పుడు ఇది గ్రామాల్లోనే ను బిగిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ముందు.వ్యవసాయ పంపు సెట్లకు మాత్రమే మీటర్లు బిగిస్తామని ప్రకటించారని తెలిపారు, ఇప్పుడు ఇల్లలకు కూడా బిగింపుకు పూనుకుందని తెలిపారు. [illegible] 2023–2024 సంవత్సరంలో వినియోగించుకున్న విద్యుత్ యూనిట్ కు 50 పైసలు నుండి 2,50 పైసలు భారం పడుతుందని తెలిపారు నెల ప్రకారం 6,072 కోట్ల [illegible] వెంటనే పెంచిన విద్యుత్ చార్జీల రద్దు చేయాలని స్మార్ట్ మీటర్ల బిగింపు [illegible] లింగేటి.సుందరరావు, దాస్, చిన్నారావు,చలపతి రాంబాబు, సింహాద్రి, పార్వత్తమ్మ, కాసులమ్మ,పాల్గొన్నారు.

# తేడబరికి సురేష్ కుమార్‌కు ఏయు డాక్టరేట్



**పాడేరు,జనవరి13,ప్రభాతవార్త:**

ఆంధ్రా యూనివర్సిటీ లోని పాలిటిక్స్ & పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగం పరిశోధక విద్యార్థి తేడబరికి సురేష్ కుమార్ కు వర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఈమేరకు వర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ధనుంజయరావు చేతులమీదుగా తేడబరికి సురేష్ కుమార్ కు డాక్టరేట్ ఉత్తర్వులు అందజేసారు. ఉమ్మడి విశాఖ మన్యం హుకుంపేట మండలం తడిగిరి గ్రామానికి చెందిన సురేష్ వ్యవసాయ కుటుంబం. తండ్రి పేరు సన్యాసి రావు, తల్లీపేరు సింహాచలం. భార్య పేరు లిల్లీ సురేష్. సురేష్ ప్రాథమిక విద్యాభ్యాసం 1–5 వరకు ప్రాథమిక పాఠశాల–తడిగిరిలో, 6–10 వరకు గవర్నమెంట్ హైస్కూల్ హుకుంపేట. ఇంటర్మీడియట్‌లో సి ఇ సి గ్రూప్ –గవర్నమెంట్ జూనియర్ కాలేజీ – హుకుంపేట, బిఏ డిగ్రీ –ప్రభుత్వ డిగ్రీ కాలేజీ – పాడేరులో పూర్తి చేసారు. పొలిటికల్ సైన్స్ &పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ లో మాస్టర్స్ డిగ్రీ ని, పరిశోధనను ఆంధ్ర యూనివర్సిటీ లో సురేష్ కుమార్ పూర్తి చేశారు. సురేష్ ప్రస్తుతం అల్లూరి సీతారామరాజు జిల్లా వైస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా వ్యవహరిస్తున్నారు. ప్రజలకు సేవ చేయాలనే లక్ష్యంతో దా. వైస్సార్, డా. టి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ను స్థాపించారు. డాక్టరేట్ ఉత్తర్వులు అందుకున్న డాక్టర్ సురేష్ కుమార్ ను పరిశోధన పర్యవేక్షకులు ప్రొఫెసర్ వీర్రాజు, విభాగధిపతి ప్రొఫెసర్ ప్రేమా నందం, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హరీష్, విద్యార్థులు, అభిమానులు ప్రత్యేకంగా అభినందించారు.సురేష్ కుమార్ కు ఎ యు డాక్టరేట్ ప్రధానం చేయడం పట్ల అల్లూరి జిల్లా వై ఎస్ ఆర్సిపి నాయకులు,పార్టీ శ్రేణులు,ప్రజా ప్రతినిధులు,సోషల్ మీడియా హర్షం వ్యక్తం చేస్తూ అభినందిస్తున్నాను.

## పాడేరు శ్రీ అక్షర హైస్కూల్‌లో
# ప్రశాంతంగా నవోదయ మోడల్ పరీక్ష



**పాడేరు,జనవరి13 ప్రభాతవార్త:**

పీ అర్ టి యు ఆద్వర్యంలో అల్లూరి జిల్లా పాడేరు లోచలిపుట్టులో ఉన్న శ్రీ అక్షర హైస్కూల్ నందు నిర్వహించిన నవోదయ మోడల్ పరీక్ష లు ప్రశాంతంగా జరిగాయి. పీఅర్ టియు ప్రెసిడెంట్ వంజంగి హేమలత ఆద్వర్యంలో జరిగిన నవోదయ మోడల్ పరీక్షలకు 48 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు రాశారు. ఈ పరీక్షలు పి ఆర్ టి యు ప్రెసిడెంట్ వంజంగి హేమలత,కిముడు దేముళ్ళ నాయుడు,రేగం సత్యారావు,కాంతారావు,బా కు రు గోపాలరాజు,శోభన్,శ్రీ అక్షర హైస్కూల్ ప్రిన్సిపాల్ ఐ.రాజేష్ పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

**పదేళ్ల తర్వాత చదువులమ్మ ఒడికి చేరిన వైనం - భావోద్వేగానికి గురైన ఉపాధ్యాయులు, విద్యార్థులు**

**ఎటపాక: జనవరి 13 ( ప్రభాత వార్త):**



వారంతా ఆ పాఠశాలలో పదేళ్ల కిందట చదువుకున్నారు. ప్రస్తుతం వివిధ ప్రాంతాల్లో పలు ప్రభుత్వ, ప్రయివేటు రంగాల్లో ఉద్యోగాలు చేస్తున్నారు. ఎటపాక గౌరిదేవిపేట జడ్పి ఉన్నత పాఠశాలలో సోమవారం నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కలుసుకొని నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. 2013–14 లో పదో తరగతి పూర్తి చేశామని ఇక్కడ ఆనాటి గురువులతో ఎంతో సంతోషంగా ఉన్నామని, సాఫ్ట్ వేర్ రంగంలో, ప్రభుత్వ, ప్రైవేట్ రంగ బ్యాంకులు, దేశ రక్షణలో సైనికులుగా, వ్యాపార రంగంలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ భావోద్యోగానికి గురయ్యారు. ఇందులో భాగంగా పాఠశాలకు ఎలక్ట్రికల్ బెల్ అందించారు. భవిష్యత్తులో తమ వంతు సహాయం చేస్తామని చెప్పారు. గురువులను సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు. నవీన్, ప్రశాంత్, శ్యామ్, దుర్గాప్రసాద్, సుందర్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ మృతి



**జనవరి 13: ప్రభాతవార్త:**

మండలం లోని భూర్జ పంచాయితీ మాజీ సర్పంచ్ సీదరి దామోదార్ పార్థీవ దేహాన్ని అనంతగిరి జెడ్పిటి సి దీసరి గంగరాజు నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించించి వారిని ఓదార్చి మనోధైర్యంతో ఇచ్చారు, ఈసందర్భంగా అయన మాట్లాడుతూ దామోదర్ మరణం కుటుంబానికే కాదు పంచాయితీ ప్రజలకు కూడ తీరాన్ని లోటునీ ఆయన కొనియాడారు. మారుమూ ల గ్రామాల్లో ప్రజల సమస్యలపై అధికారుల దృష్టికి తీసుకునీ వెళ్లి పరిష్కారం కోసం తోడ్పాటు అందించేవారు అన్నారు. మారు మూల గ్రామాల్లో నా ఆయన అంచేలంచేలుగా ఎదుగుతు చిన్న వయస్సులో మరణించడం చాలా బాధాకరం వారి ఆత్మకు భగవంతు డు శాంతి ఇవ్వాలని ఆయన కోరారు. ఈ అంత్యక్రియల కార్యక్ర మంలో అనంతగిరి మండలం బొర్రా సర్పంచ్ జన్ని.అప్పారావు,వాలాసి సర్పంచ్ సేంబీ.సన్యాసిరావు, అడ్వొకేట్ సోమెల.రాంబాబు, టిడిపి పార్లమెంట్ కోశాధికారి వంతల.నాగేశ్వరరావు, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ గిరిజన ఉద్యోగుల సంఘం నాయకుడు నోగేల. అప్పన్న,భూర్జ ఎంపిటిసి మజ్జి.హరి, సూపర్ సర్పంచ్ పాంగి.బొంజుబాబు,అనంతగిరి వైస్ సర్పంచ్ పాంగి.అర్జున్, టిడిపి నాయకుడు బోయిన శంకర్ నాయు డు,జన్ని.గుండు,నిన్నిరావు కుటుంబ సభ్యులు బంధుమిత్రులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలి

## భోగి మంటలో విద్యుత్ బిల్లులు దహనం

**చింతూరు, జనవరి 13 ప్రభాతవార్త :**



రాష్ట్రంలో ఏర్పడినటువంటి నూతన ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న విద్యుత్ వినియోగదారులపై 16,000 కోట్లు భారాలు వేస్తూ విద్యుత్ చార్జీలను పెంచిందని, పెంచిన విద్యుత్ చార్జిలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా చింతూరు మండలంలో వివిధ గ్రామాల్లో భోగిమంటల్లో విద్యుత్ బిల్లులను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్, కార్యదర్శివర్గ సభ్యులు సిసం సురేష్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదని హామీ ఇచ్చి ఎన్నికలు గెలిచిన ఆరు నెలలకే 16 వేల కోట్లు రాష్ట్ర ప్రజలపై బారాలు వేసిందని ఇది అత్యంత దుర్మార్గమని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రజల ఆదాయ స్థాయి పెరగపోక ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రజలపై ప్రభుత్వాలు చేసే తప్పిదాలను ప్రజల పైన రుద్దడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. విద్యుత్ పంపిణీ సంస్థలకి రాష్ట్ర ప్రభుత్వాలు బకాయిలు పెట్టి ప్రజల నుండి వసూలు చేయదానికి సిద్ధపడటం దుర్మార్గమని అన్నారు. అదా నీతో లోపాయికారి ఒప్పందాలు చేసుకొని విద్యుత్ని ప్రైవేట్ కంపెనీలకు అప్పచెప్పేందుకు ప్రభుత్వాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రజలందరూ అర్థం చేసుకుని ప్రజా వ్యతిరేక విధానాలపైన నిరసనలు తెలియజేయాలని అన్నారు. తక్షణమే పెంచిన విద్యుత్ ఛార్జిలను తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎర్రం శెట్టి శ్రీనివాస్, ముర్రం రంగమ్మ, వేక రాజ్ కుమార్, పాండు సుబ్బారావు, పాండు నాగార్జున్, కారం రాజయ్య, కలుముల మల్లేష్, కూర సత్యనారాయణ, సోడి లేనిన్ తదితరులు పాల్గొన్నారు

# ముగ్గులు పోటీల్లో విజేతలకు బహుమతులు

**నక్కపల్లి, జనవరి, 13, ప్రభాతవార్త**



మండలం లోని ఉపమాక గ్రామం లో పల్లపు వీధి రామాలయం కమిటీ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా భోగి పండుగ పురస్కరించుకొని ముగ్గులు పోటీలు నిర్వహించారు. ముగ్గులు పోటీల్లో మహిళలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేదాల గాయత్రి దేవి మాట్లాడుతూ సంస్కృతి సంప్రదాయాలు ఎప్పుడు మర్చిపోవద్దు అని పెద్దలును గౌరవం తో చూస్తే వారి ఆశీస్సులు మరల మన ఎదుగుదలకు కారణం అవుతాయి అని తెలిపారు .జీవితంలో ప్రతి కార్యక్రమంలో పోటీ తత్త్వం ఉండాలని అలాంటప్పుడు మనలోని పట్టుదల పెరుగుతుందన్నారు. అప్పుడు విజయం వరిస్తుందన్నారు. ఈ ముగ్గులు పోటీలు నిర్వహించడం చాలా సంతోషం అని పల్లెల్లో ఇలాంటి సంప్రదాయం జీవితంలో ఒక భాగం అని అన్నారు. ఈ సందర్భంగా పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రిఫ్రీజీరేటర్ గ్రామానికి చెందిన ఉప్పలపు వేణుశ్రీ గెలుపొందగా ద్వితీయ బహుమతి కుట్టు మిషన్ బుద్దాల దేవి, తృతీయ బహుమతి ఆకుల ధన గెలుపొందారు. ఈ పోటీల్లో విజేతలకు వేదాల గాయత్రి దేవి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మొదటి బహుమతికి ఎంపిటిసి పార్వతి బుజ్జి, ద్వితీయ బహుమతికి పి. నానాజీ, యు. చంద్రయ్య, కే. రాజు. సురేష్, కే. సాయి, తృతీయ బహుమతికి కక్కిరాల చిట్టి రాజు,కాంత రాజు,ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమం లో గొల్లపల్లి అప్పారావు.నానాజీ (సిద్ధాంతి),గొల్లపల్లి కనకారావు పాల్గొన్నారు.

# ఉగ్గినపాలెంలో కోడిపందాలు ఆడుతున్న ఐదుగురు అరెస్టు

**అనకాపల్లి, జనవరి, 13, ప్రభాతవార్త**

మండలంలోని ఉగ్గిని పాలెం గ్రామ శివారులో కోడిపందాలు ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసామని సీఐ అల్లు స్వామి నాయుడు తెలిపారు. సోమవారం తమకు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు తమ సిబ్బందికి సూచించిన మేరకు కోడిపందాల స్థావరంపై దాడి చేశారు. ఈ దాడుల్లో రెండు కోడిపుంజులు, 1200 నగదు స్వాధీనం చేసుకొని ఐదుగురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై మనోజ్ కుమార్, రైటర్ సూర్యారావు, సిబ్బంది పాల్గొన్నారు.



# తిమ్మరాజు పేటలో భక్తిశ్రద్ధలతో మేలుకొలుపు



**అనకాపల్లి, జనవరి 13, ప్రభాత వార్త :**

తిమ్మరాజుపేట గ్రామంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి మేలుకొలుపు, పల్లకి సేవ కార్యక్రమాలను గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. స్వామి వారి కీర్తనలు ఆలపిస్తూ గ్రామమంతా తిరిగారు. చిన్నపిల్లల కోలాటం, స్త్రీ మూర్తుల కోలాటం, శ్రీ అన్నమాచార్య ఆలాపన బృందం వారిచే గానాలాపన కార్యక్రమాలు జరిగాయి. ఈ అన్నమాచార్య ఆలాపన బృందం గురువు నాగేశ్వరి ని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. అనంతరం స్వామి వారి నిర్మాణ కార్యక్రమంలో తమ సంపూర్ణమైన సేవను అందించినటువంటి వారికి బహుమతి ప్రధానోత్సవం జరిగింది. బహుమతి ప్రధానోత్సవం ఎస్ టి వి రాజేశ్వరరావు చేతుల మీదుగా జరిగింది. శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ ట్రస్టు చైర్మన్ రామేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

# చోడవరంలో సీసీ రోడ్లు కాలువలు ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్ రాజు

**చోడవరం, జనవరి13, ప్రభాతవార్త:**



చోడవరం మండలంలో ఎన్ఆర్ఈజీఎస్ గ్రాంట్ లో సీసీ రోడ్లు కాలువలను ఎమ్మెల్యే కేఎస్ఎన్ ప్రారంభోత్సవం చేశారు మండలంలో మూడు కోట్ల నిధులతో సుమారు 60 పనులు పూర్తి చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంకా పూర్తి కావలసిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అభివృద్ధి సంక్షేమం కూటమి ప్రభుత్వానికి రెండు కళ్ళు లాంటివని ఇచ్చిన మాట ప్రకారం ప్రతి హామీని నెరవేరుస్తామని ఈ సందర్భంగా గుర్తు చేశారు అన్నవరం గ్రామంలో ఇచ్చిన హామీలను 90 శాతం పూర్తి చేసామని మిగిలిన పనులు పూర్తి చేయాలని గ్రామ పెద్దలను ఆదేశించారు ఇంకా ఏమైనా చేయాల్సిన పనులు ఉన్నట్లయితే నాకు తెలియజేసినట్లయితే గ్రాంట్స్ ఇస్తానని తెలియజేశారు స్వర్ణాంధ్రప్రదేశ్గా రాష్ట్రాన్ని తయారు చేసే దృఢ సంకల్పంతో చంద్రబాబు నాయుడు కంకణం కట్టుకున్నారని, చోడవరం పంచాయతీ అభివృద్ధి రాష్ట్రస్థాయిలో నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు ఉపాధ్యక్షుడు మల్లు నాయుడు, మాజీ ఎంపీపీ పెదబాబు, టిడిపి పట్టణ అధ్యక్షులు దేవరపల్లి వెంకట అప్పారావు, ఎర్రం శెట్టి చిన్న, మండల ఇంజనీరింగ్ అధికారి శాంతారాం, సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ దీపిక ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# రోలర్ స్కేటింగ్ పోటీల్లో నక్కపల్లి విద్యార్థులు

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



జనవరి 11,12 న కోనసీమ జిల్లా జి.ఎం.సి. బాలయోగి స్టేడియం అమలాపురంలో, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ రోలర్ స్కేటింగ్ క్లబ్ వారి ఆధ్వర్యం లో జరిగిన 2వ అంతర్ జిల్లాల రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ –2025 పోటీలో నక్కపల్లి మండలం, రేబాక గ్రామం లో రైడ్ అండ్ రైజ్ లో చదువుతున్న వి.నిషాన్, అఖిరా అవినాష్ (1వ తరగతి) రెండు వెండి పతకాలు వి.నయన్ అనన్య (5వ తరగతి) ఒక వేండి కాంస్య పతకాలు సాదించినందుకు, పాఠశాల యజమాన్యం , ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆ విద్యార్థులకు అభినందనలు తెలియజేసారు. వీరి ఇరువురు తుని స్పీడ్ స్కేటింగ్ అకాడమీలో కోచ్లు కేదార్ ఈశ్వర్ వంశీ వద్ద శిక్షణ పొందుతున్నారు.

# హోమియోపతి వైద్యురాలిగా కిల్లాడ హేమలత నియామకం

**గొలుగొండ జనవరి 13, ప్రభాతవార్త**



కృష్ణాదేవిపేట హెూమియోపతి, వైద్యురాలుగా కిల్లాడ హేమలత నూతనంగా నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం బాధ్యతలు స్వీకరించి అనంతరం మాట్లాడుతూ ఏపీపీఎస్ సి నుండి నూతనంగా నియమితులయ్యామని తెలియజేశారు. అయితే ఇక్కడ ప్రభుత్వం ద్వారా నిర్వహిస్తున్న హెూమియోపతి వైద్యశాల గత కొన్ని సంవత్సరాలుగా నిరుపయోగంగా మారింది. వైద్యులు లేక సేవలు నిలిచిపోయాయి. దీంతో ప్రభుత్వం నూతనంగా నియమించి ప్రజలకు హెూమియోపతి వైద్య సేవలు అందే విధంగా చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. వైద్యాలయంలో అందుబాటులో ఉండి రోగులకు సేవలు అందిస్తానని ఇకపై పూర్తిస్థాయిలో హెూమియోపతి వైద్య సేవలు అందుతాయని డాక్టర్ హేమలత తెలిపారు.

# నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న ప్రగడ..



**ఎలమంచిలి జనవరి 13 ప్రభాతవార్త:**

మండలంలోని జంపపాలం గ్రామంలో గ్రామ దేవత అయిన నూకాంబిక అమ్మవారి తీర్థ మహెూత్సవాలు సందర్భంగా రాష్ట్ర రోడ్డు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ సంక్రాంతి పండగ అంటేనే పల్లె పండగని ప్రతి గ్రామంలోని సంక్రాంతి శోభ తో ప్రతి గ్రామం పండుగ వాతావరణం నెలకొందని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి దిశగా పైనుంచి ఎందుకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ స్టేడియంలో భోగిమంట వెలిగించిన స్పీకర్ అయ్యన్నపాత్రుడు

**నర్సీపట్నం, జనవరి 13,ప్రభాతవార్త:**



నర్సీపట్నం ఎన్టీఆర్ స్టేడియంలో వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో సంప్రదాయ పద్ధతిలో భోగి వేడుకలు నిర్వహించారు. గౌరవ స్పీకర్ అయ్యన్న పాత్రుడు గారు ముఖ్య అతిథిగా హాజరై భోగి మంటలను ప్రారంభించారు. ఆయన గంగిరెద్దులను పట్టుకుని ఆహుతులను అలరించడమే కాకుండా, వివిధ వేషధారణ దారులతో ముచ్చటించారు. పిల్లలకు గాలిపటాలు పంపిణీ చేసి వారిలో ఆనందాన్ని నింపారు. ఈ సందర్భంగా గౌరవ స్పీకర్ అయ్యన్న పాత్రుడు గారు మాట్లాడుతూ, భోగి పండగ మన సంప్రదాయాన్ని గుర్తు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన వాకర్స్ క్లబ్ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. తెలుగు పండగలను కుటుంబ సభ్యుల సమక్షంలో ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. పండగ అంటే మద్యం లేదా జూదం మాత్రమే కాకుండా, గ్రామాల్లో పండగ వాతావరణాన్ని కల్పించాల్సిన అవసరాన్ని గుర్తు చేశారు. యువత మరియు చిన్నారులకు సంక్రాంతి సంప్రదాయాలను పరిచయం చేయాలని పిలుపునిచ్చారు. తెలుగు సంప్రదాయాలను ప్రపంచానికి చాటేందుకు మన వంతు ప్రయత్నం చేయాలని సూచించారు. సంక్రాంతి పండగ సందర్భంగా జరిగే మకరజ్యోతి ఉత్సవాల్లో కుటుంబ సమేతంగా పాల్గొని వాటిని జయప్రదం చేయాలని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి పంచాయతీలో ఉగాది పండగను నిర్వహించేందుకు ప్రత్యేక జీవో కోసం సీఎం చంద్రబాబు గారిని విన్నవించానని తెలిపారు. నర్సీపట్నంలో కంచిపీఠం ఏర్పాటుకు సంబంధించి పీఠాధిపతిని విన్నవించామని, అవసరమైన స్థలాన్ని అందించేందుకు సిద్ధమయ్యామని వివరించారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ క్లబ్ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.

# ముగ్గులు పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ



**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

మండలంలోని వేంపాడు గ్రామంలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నిర్వాహకులు మాజీ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ తోట నగేష్, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇందుకూరి రవిరాజు, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు అయినంపూడి మణి రాజు తదితరుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర టెక్నాలజీ చైర్మన్ కొయ్య ప్రసాద్ రెడ్డి, ఇందుకూరి సుధారాజు, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు), అయినంపూడి చిన్న పేర్రాజు (బాబు) ,కల్లేపల్లి సుబ్బరాజు, ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు, కల్లేపల్లి నాగుల రాజు, వెంకటపతి రాజు, రాము రాజు, రవిరాజు, శ్రీను రాజు, కల్లేపల్లి వరహాల రాజు, అయినంపూడి సురేష్‌రాజు, అయినంపూడి దత్తుడు అప్పలరాజు, కల్లెపల్లి అప్పలరాజు, బిజెపి మండల శాఖ అధ్యక్షులు కోసూరు శ్రీనివాసరావు ,సూరకాసుల గోవిందు తదితరులు ఉన్నారు.

# భక్తిశ్రద్ధలతో భోగి పండగ



**(నక్కపల్లి, ప్రభాతవార్త)**

మండలంలోని ప్రజలు భక్తిశ్రద్ధలతో భోగి పండుగను ఘనంగా నిర్వహించారు. ముందుగా ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ తర్వాత భోగిమంటను వేశారు. మండలంలోని అన్ని గ్రామాల్లో తెల్లవారుజామున మేల్కొని ఈ భోగి పండుగ కార్యక్రమాన్ని కుటుంబ సభ్యులతో కలిసి పలుచోట్ల భోగి మంటలు వేశారు.

# ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ



**(నక్కపల్లి, ప్రభాతవార్త )**

రాష్ట్ర హెూం మంత్రి నివాసం వద్ద సంక్రాంతి సందర్భంగా ఏర్పాటుచేసిన ముగ్గుర్రు పోటీలకు విశేష స్పందన లభించింది. ఈ పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి నగదు బహుమతులను సీల్డ్ ను ఆమె చేతుల మీదుగా అంద జేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి లాలం కాసినాయుడు టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, మాజీ జెడ్పిటిసి కురందాసు నూకరాజు అమలకంటి అబద్ధం, గోసల శ్రీకాంత్ ఉన్నారు.

# కేరళ దింసానృత్యంలో హోంమంత్రి అనిత

**( నక్కపల్లి ప్రభాతవార్త )**



రాష్ట్ర హెూంమంత్రి వంగలపూడి అనిత ఇంటి వద్ద సోమవారం ప్రారంభించిన సంక్రాంతి సంబరాలు సందర్భంగా కేరళ దింసా నృత్యం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాకారులతోపాటు హెూంమంత్రి అనిత ,కుమారుడు నిఖిల్, కుమార్తె కలసి కొద్ది సమయం ఆ డబ్బులు వాయిస్తూ అందరిని ఆనంద పరిధిలో చేశారు.


వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

**CHANGE OF NAME**

★ I, BETHANABILLI RAMESH S/O BETHANABILLI THAVITINAIDU previously called BETHANABELLI RAMESH R/O 1-47, MAIN ROAD, PENTA, BOBBILI, VIZIANAGARAM, now changed my name from BETHANABELLI RAMESH to BETHANABILLI RAMESH Henceforth I will be called as BETHANABILLI RAMESH for all purposes.

(Ro.No.38348)

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

# పశుసంపద అభివృద్ధే పాడి రైతుల లక్ష్యం కావాలి

సోంపేట, జనవరి 13 ప్రభాతవార్త

పశు సంపద అభివృద్ధి చెందితే పాడి పరిశ్రమలు అభివృద్ధి చెంది రైతులకు లాభం చేకూరుతుందని రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పాడి పరిశ్రమలకు జీవం పోసేవి మినీ గోకులాలేనని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి సూరాడ చంద్రమోహన్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా సోంపేట మండలం సిరిమామిడి, తాళ్లభద్ర పంచాయతీల్లో ఉపాధిహామీ పథకం రూ.2.30 లక్షల నిధులతో నిర్మించిన మినీ గోశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. గత ప్రభుత్వం మినీ గోకులాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయకపోవడంతో పాడి రైతులు ఇబ్బందులు పడ్డారని ప్రస్తుత ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. మినీ గోకులాలను రాష్ట్ర ప్రభుత్వం 2016వ సంవత్సరంలో భారీ ఎత్తున ప్రారంభించడం జరిగిందన్నారు. 2019 నుంచి 2024 వరకు గత ప్రభుత్వం కొత్తగా మంజూరు చేయకపోగా పాత వాటికి బిల్లులు చెల్లించలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్రంలో చాలా చోట్ల ధ్వంసమైన రోడ్ల నిర్మాణాలు ప్రస్తుతం జోరుగా సాగుతున్నాయని అన్నారు. ప్రతి గ్రామంలో పూర్తిస్థాయిలో రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు బిన్నాల జగన్నాధం, దున్న వాను, లక్ష్మీనారాయణ, ఏపీఓ ప్రమీల, సార అప్పారావు, పందిరి వల్లభరావు, మండల నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# స్థానిక సమస్యలు పరిష్కారమే తొలి ప్రాధాన్యత

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు

కోటబొమ్మాళి, జనవరి 13 ప్రభాతవార్త



సంక్రాంతి సందర్భంగా రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సోమవారం నిమ్మాడలో గ్రామస్తులతో ముచ్చటించారు. సొంతూళ్లో సంక్రాంతి వేడుకలను జరుపుకుంటున్నారు. భోగి పండగ వేళ కింజరాపు కుటుంబం అంతా ఒకే చోట చేరి ఆనందాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ సిరి సంపదలతో రాష్ట్రం తులతూగాలని ఆకాంక్షిస్తున్నానని అన్నారు. అనంతరం తనను కలిసిన గ్రామస్తులతో ముచ్చటించి వారి సమస్యలను సావధానంగా విని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పండుగ వేళ సకల శుభాలు కలగాలని, కూటమి ప్రభుత్వం వ్యవసాయదారులకు అండగా ఉండేందుకు నిరంతరం పని చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో రైతుల అభ్యున్నతికి తమ కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. రాగద్వేషాలకు అతీతంగా గ్రామాల్లో ఈ పెద్ద పండుగ చేసుకోవాలని, పల్లెల వృద్ధే దేశాభివృద్ధి అని అన్నారు. ఆయన వెంట కింజరాపు హరివరప్రసాద్, గ్రామస్తులు ఉన్నారు.

# గ్రామాల్లో ఘనంగా భోగి మంటలు

కోటబొమ్మాళి, జనవరి 13 ప్రభాతవార్త



మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం భోగి మంటలు వెలుతురులతో గ్రామాలు కళకళ లాడాయి. ఈ పండుగనాడు తెల్లవారుజామునే యువకులు, పెద్దలు కలిసి వీధుల్లో భోగి మంటలు వేశారు. యువకులు ఈ పండుగ కోసం గత వారం రోజులు ముందుగానే కట్టెలు, పిడకలు సేకరించి ఈ భోగిమంటలు వేశారు. మహిళలైతే ఉదయాన్నే తలస్నానం చేసి కొత్తబట్టలు ధరించి భోగి దండలను మంటలో వేసి భక్తిశ్రద్ధలతో నమస్కరిస్తారు. మండలంలో గల ఊడికలపాడు, కోటబొమ్మాళి, దంత, కురుడు, హరిశ్చంద్రపురం, లఖందిడ్డి, గంగరాం, యలమంచిలి, పాకివలస, శ్రీజగన్నాధపురం, నిమ్మాడ, తిలారు తదితర గ్రామాల్లో ఘనంగా భోగి పండుగ నిర్వహించారు. అలాగే స్థానిక శ్రీకొత్తమ్మతల్లి ఆలయంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి వాకచర్ల రాధాకృష్ణ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు భోగి మంటలు, ముగ్గులు వేసి గోమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి సందడిగా గడిపారు.

# మన్యంలో ఘనంగా భోగిమంటలు

సీతంపేట, జనవరి 13 ప్రభాతవర్త



సీతంపేట మన్యంలో భోగి మంటలు ఘనంగా జరుపుకున్నారు. సోమవారం ఉదయం 4 గంటల నుంచి భోగి మంటలకు కుటుంబ సమేతంగా వెళ్లి భోగి జరుపుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉందని పలువురు ఆనందం వ్యక్తం చేశారు.



# శరవేగంతో రోడ్డు పనులు

ఆముదాలవలస, జనవరి 13 ప్రభాతవార్త:

శ్రీకాకుళం నుంచి ఆముదాలవలస వరకు సాగుతున్న రోడ్డు పనులు శరవేగంతో పూర్తి అవుతున్నాయి. జిల్లాలో ఉన్న ప్రజలందరూ ఈ రోడ్డు వైపే ఎదురు చూస్తున్నారు. ఎన్నో ఏళ్ల నుంచి ఈ రోడ్డు పనులు జరగకపోవడంతో ప్రజలు ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రయాణాలు సాగిస్తున్నారు. ఈ రోడ్డు మీద చాలా మంది మృత్యువాత పడ్డారు. అప్పట్లో గత వైకాపా ప్రభుత్వంపై ప్రజలు విరుచుకుపడ్డారు. ఎట్టకేలకు రోడ్డు విస్తరణ పనులు ప్రారంభించినప్పటికీ అరకొర పనులు చేపట్టడంతో జిల్లా ప్రజలు చాలా ఇబ్బందులు పడ్డారు. ప్రధానంగా ఆముదాలవలసకు రైల్వే స్టేషన్ ఉండటం వల్ల ప్రజలందరూ ఈ రోడ్డువైపే దృష్టి సారించారు. పలుమార్లు ఈ విస్తరణ పనులు చేయాలని మొరపెట్టుకున్నప్పటికీ అధికారులు గానీ, ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోకపోవడంతో 2024లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఈ రోడ్డు పనులు చేయకపోవడం వల్లే ఆముదాలవలస నియోజకవర్గం వైకాపా అభ్యర్థులు ఓడిపోయారని ప్రచారం ఉంది. ఎన్నికల్లో శ్రీకాకుళం అభ్యర్థి శంకర్, ఆముదాలవలస అభ్యర్థి కూన రవికుమార్, టీడీపీ అధికారం చేపట్టిన మూడు నెలల్లోనే పనులు చేసి ప్రజలకు అందిస్తామని హామీ ఇచ్చారు. హామీలో భాగంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనూ, ఆర్అండ్‌బి మంత్రితోను మాట్లాడి కాంట్రాక్టర్‌తో త్వరగా పనులు చేపట్టడానికి కృషి చేశారు. దానిలో భాగంగా సంక్రాంతిలో కూడా రోడ్డు పనులు జోరుగా సాగుతున్నాయి. ఆర్అండ్‌బి ఏఈ ఎస్.శ్రీనివాసరావు, సిబ్బంది దగ్గరుండి నాణ్యత ప్రమాణాలతో రోడ్డు విస్తరణ పనులు త్వరగా సాగుతున్నాయి.

# సీతంపేట మన్యంలో పర్యాటకులు సందడి

సీతంపేట, జనవరి 13 ప్రభాతవార్త



సీతంపేట మన్యంలో సోమవారం పర్యాటకులు పెద్ద ఎత్తున తరలివచ్చి సందడి చేశారు. స్థానిక ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్క్ మెట్టుగూడ జలపాతం ఆడలి వ్యూ పాయింట్ వద్ద పర్యాటకులతో సందడి నెలకొంది. 5డి థియేటర్ బోట్ షికార్, హ్యాంగింగ్ బ్రిడ్జ్ పర్యాటకులు తిలకించారు. పండుగ సెలవులు ఇవ్వడంతో పెద్దఎత్తున మైదాన ప్రాంతాలకు చెందిన పర్యాటకులు తరలివచ్చారు.



సంక్రాంతి పర్వదినం సందర్భంగా మొదటి రోజు భోగి పండుగ సందర్భంగా సోమవారం ఉర్లాం రాజావారి వీధిలో భోగి మంటలు యూత్ కమిటీ వారు వేశారు. భోగి స్నాం చేసిన అనంతరం భోగి విభూదిని పెట్టుకున్నారు. ప్రభాతవార్త-జలుమూరు

# సందడి సందడిగా భోగి పండుగ

ఆముదాలవలస, జనవరి 13 ప్రభాతవార్త



భోగి పండుగ సందర్భంగా గ్రామాల్లోను, ఇటు పట్టణ ప్రాంతాల్లోను అన్ని చోట్ల భోగి మంటలు వేసి ప్రజలు సందడి చేశారు. చెడును మంటల్లో వేసి మంచిని ఆహ్వానించే ఈ భోగి పండుగ ప్రతి ఒక్కరూ భక్తిభావంతో సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. అర్ధరాత్రి నుంచి భోగి మంటలు వెలిగించి పండుగకు స్వాగతం పలికారు. చిన్న పెద్ద తేడా లేకుండా అందరూ భోగి మంటలకు దగ్గరకు వెళ్లి భోగి పిడకలు వేసి ఆనందంగా గడిపారు. మధ్యాహనం చిన్న పిల్లలకు భోగి పళ్లు పోశారు. మండలంలో అన్ని గ్రామాల్లో సాంప్రదాయబద్ధంగా భోగి మంటలు వేయగా, పురపాలక సంఘం పరిధిలోని అన్ని వార్డుల్లోనూ భోగి మంటలు వేశారు. మోనంగివీధి భవిత మోడల్ స్కూల్ వద్ద విద్యార్థుల ఆధ్వర్యంలో పాఠశాల కరస్పాండెంట్ సువ్వారి మురళిరావు ఆధ్వర్యంలో భోగి మంటలు వేశారు.

# నేటి నుంచి మూడు రోజుల పాటు సంగమేశ్వర జాతర

ఆముదాలవలస, జనవరి 13 ప్రభాతవార్త



ఆముదాలవలస మండలం గాజుల కొల్లివలస గ్రామం సమీపంలో సంగమేశ్వర ఆలయం వద్ద నేటి నుంచి మూడు రోజుల పాటు జాతర నిర్వహించనున్నారు. పండగ సందర్భంగా సంక్రాంతి, కనుమ, ముక్కనుమతో కలిపి మూడు రోజులు పాటు ప్రతి ఏడాది ఇక్కడ జాతర నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం. ఈ ఏడాది కూడా జాతరను నిర్వహించేందుకు నిర్వహణ కమిటీ సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయం నుంచి మెయిన్‌రోడ్డు వరకు లైటింగ్‌ను ఏర్పాటు చేశారు. జాతరకు వచ్చే యాత్రికులకు ఎటువంటి అంతరాయం కలగకుండా పార్కింగ్, ఇతర సదుపాయాలను కల్పిస్తున్నారు. ఈ జాతరకు ఆమదాలవలస నియోజకవర్గం నుంచి శ్రీకాకుళం జిల్లా నుంచి, ఇతర జిల్లాల నుంచి, పక్క ఒడిశా రాష్ట్రం నుంచి కూడా లక్షలాది జనం హాజరు కానున్నారని అంచనాలు వేస్తున్నారు. పూర్వీకుల కాలం నుంచి వస్తున్న ఈ జాతరలో యాత్రికులు పాల్గొని ఆనందంగా గడుపుతారు. దేశాల నుంచి ఇతర జిల్లాల నుంచి వచ్చిన వలస కూలీలు, ఉద్యోగులు, స్నేహితులు, బంధువులు అంతా కలిసి ఈ యాత్రలో పాల్గొంటారు. సంగమేశ్వర జాతర అనేది రాష్ట్రంలో ప్రసిద్ధి గాంచింది. అటువంటి జాతర ఆముదాలవలస పట్టణానికి సమీపంలోనే జరుగుతుంది. దీంతో సంగమేశ్వర జాతరతోనే పండగ వాతావరణం మొదలు కానుంది. ఈ జాతర నిర్వహించేందుకు పూర్వీకుల కాలం నుంచి సంగమేశ్వరస్వామి చరిత్ర కథలు చెప్పుకుంటారు. కొండపై ఉన్న సంగమేశ్వర ఆలయం వద్ద హిందూ, జైన, బౌద్ధ మతాలకు చెందిన విగ్రహాలు ఉండటం ఆ క్షేత్ర విశేషం. ఈ కొండను సంగమయ్య కొండ అని, గోపకొండ అని కూడా పిలుస్తారు. ఈ కొండ, ఆలయం జైన, బౌద్ధ, హిందూ మతాలకు కేంద్రస్థానమై ఉన్నాయి. అతి ప్రాచీనమైన సంగమయ్య కొండ గురించి చిత్ర విచిత్ర కథలు వాడుకలో ఉన్నాయి. ఈ కొండ చరిత్ర 12వ శతాబ్ధానిదని 1982లో సర్వే చేసిన పురవాస్తు శాఖ ప్రతినిధి జవహర్‌లాల్ పేర్కొన్నారు. జైన మతస్తులు ఈ కొండను ఆశ్రయించి తమ మతాలను మరింత ప్రభావితం చేశారని చరిత్రకారులు చెబుతుంటారు. సంగమేశ్వర కొండ దిగువన గొల్లభామగా పిలవబడే స్త్రీ దేవతా విగ్రహం ఉంటుంది. 164 మెట్లు ఎక్కి పైకి వెళితే కొండ నట్టినడుమ భాగంగా 25 అడుగుల లోపలకి ఒక గుహ ఉంది. ఈ గుహలో ఆరు అడుగుల ఎత్తున్న పురుషాకృతి కలిగిన విగ్రహం, దాని ముందు ఒక శివలింగం, నంది, దుర్గాదేవి, విఘ్నేశ్వర విగ్రహాలు ఉన్నాయి. ఇవి కాక ఆలయం మొదటి భాగంలో ప్రవేశం నంది విగ్రహం, కుడి పక్కన బౌద్ధ విగ్రహం, ఎడమవైపున పెద్ద బౌద్ధుని విగ్రహం కనిపిస్తాయి. ఈ కొండపై 151 ఏళ్ల క్రితం చిన్న దేవాలయం, 111 ఏళ్ల క్రితం మెట్ల నిర్మాణాలు జరిగాయని పెద్దలు చెబుతుంటారు. కొండ దిగువ నుంచి చూసినట్లయితే కొండ మెట్లు, దేవాలయం సర్పాకారం పోలి ఉంటాయి. మహ్మాదీయుల మత దురహంకారానికి ఇక్కడి విగ్రహం కూడా పాడుబడి ఉండవచ్చునని చరిత్రకారులు అనుమానిస్తున్నారు. బౌద్ధమతం వ్యాప్తి చెందిన కాలంలో ఈ కొండ బౌద్ధ విగ్రహ స్థాపకకు అవకాశం ఏర్పడి ఉండవచ్చునని కూడా వేరొక కథ వాడుకలో ఉంది. ఇక్కడ ఉన్న విగ్రహం కర్ణాటక రాష్ట్రంలోని శ్రావణ బెళగొలలో ఉన్న గోమండేశ్వరుడైన బాహుబలి విగ్రహాన్ని పోలి ఉంటుందని చెప్పవచ్చును. అఖండ భారతావని చరిత్ర పుటల్లో ఎన్నో వింతలు, విశేషాలు నిక్షిప్తమై ఉన్నాయి. అటువంటిదే ఆముదాలవలస పట్టణ సమీపంలో ఉన్న సంగమేశ్వర ఆలయం. పూర్వ రాజుల ఔన్నత్యానికి ఒక సజీవ సాక్షిగా ఈ కొండ దర్శనమిస్తుంది. ఈ యాత్రకు పరిసర ప్రాంతాల ప్రజలతో పాటు శ్రీకాకుళం రూరల్ మండలం, ఎచ్చెర్ల మండలం, హిరమండలం, నరసన్నపేట, పాతపట్నం, ఎల్ఎన్‌పేట, సరుబుజ్జిలి, బూర్జ, సంతకవిటి మండలాలతో పాటు జిల్లాలో ఉన్న సుదూర ప్రాంతాల నుంచి కూడా ఈ సంగమేశ్వర యాత్రకు ప్రజలు మూడు రోజుల పాటు వచ్చి యాత్రతో పాటు శ్రీసంగమేశ్వర స్వామిని దర్శించుకుని వెళ్లడం ఆనవాయితీగా వస్తున్న ఆచారం.

# విక్రంపురం ఉద్యోగులకు విశిష్ట గౌరవ పురస్కారం

## సర్పంచ్ మహేష్ అరుదైన ఔదార్యం

వీరఘట్టం, జనవరి 13 ప్రభాతవార్త



సర్పంచ్ మాచర్ల మహేష్.. ఈ పేరు చెబితే చాలు... విక్రమపురం గ్రామ ప్రజలు ఉల్లాసంగా.. ఉత్సాహంగా గెంతిలేస్తుంటారు. అందేంటి పేరులోనే అంత గొప్పతనం ఉందా అంటే ఉందనే చెప్పాలి మరి. ఎందుకంటే ప్రధాన కారణం ఆయన అన్ని వర్గాల ప్రజల్లో కలిసిపోవడమే ప్రధాన కారణం. గ్రామ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటూ అందరి నోట్లో నాలుకలా మెసులుతూ ఆపదలో ఉన్నవారికి నేనున్నానంటూ అభయమిస్తూ ప్రజలను ఆదుకుంటున్న నేతగా ఎదగడమే ఆయనకున్న ప్రత్యేకత. తాను విక్రమపురం గ్రామానికి ప్రథమ పౌరుడినని గాని ఏనాడు విర్రవీగిన దాఖలాలు లేవని ప్రజలే చెబుతుంటారు మరి. అటువంటి కోవకు చెందిన విక్రమపురం సర్పంచ్ మాచర్ల మహేష్ సోమవారం సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన విక్రమపురం గ్రామ విశిష్టతను గుర్తింపు పురస్కార ప్రధాన ఉత్సవాన్ని నిర్వహించి అందరికీ ఆదర్శప్రాయుడుగా నిలిచాడు. గ్రామంలో వివిధ రంగాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు నిర్వహిస్తున్న వారందరినీ ఒకే వేదికపైకి తీసుకు వచ్చి దుశ్శాలువతో సన్మానించి మెమెంటోలతో సన్మానించడం అనేది చాలా అరుదైన విషయమే మరి. దీన్ని సర్పంచ్ మహేష్ ఛాలెంజ్‌గా తీసుకుని వారందరికీ గ్రామం తరపున విశిష్ట పురస్కారాన్ని అందించి వారిని గౌరవించడంతో విక్రంపురం గ్రామ ప్రజలందరూ మహేష్‌కు అభినందనలతో ముంచెత్తుతున్నారు. ప్రభుత్వ కొలువులో ఒక చిన్న ఉద్యోగం నుంచి పెద్ద ఉద్యోగి వరకు సమానంగా గౌరవించి గ్రామంలో ఒక వేడుకలా నిర్వహించడం ఎంతో ఆరోగ్యకర విషయమనే చెప్పాలి మరి. ఈ విషయంలో తమను ఇంతలా గుర్తించి గ్రామంలో తమ విలువను పెంచేలా చేసిన సర్పంచ్‌కి తామంతా అభినందనలు తెలుపుతున్నామని, ఈ విశిష్టత కార్యక్రమంలో రానున్న భవిష్యత్తు తరానికి మార్గ సూచికంగా ఉండడమే కాకుండా, నిరుద్యోగులకు తాము భవిష్యత్తులో ప్రభుత్వ కొలువులు సాధించాలనే తపన వారిలో ప్రేరణ కలిగేందుకు ఈ పురస్కార ప్రధానోత్సవం నిలుస్తుందని వారంతా ప్రగాఢ విశ్వాసాన్ని తెలియజేయడం ఎంతైనా గర్వించదగ్గ విషయమే మరి. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సర్పంచ్ మహేష్‌కు మనం కూడా అభినందనలు తెలిపేద్దాం మరి.

# గెలాక్సీ ఎస్ సిరీస్ కోసం ముందస్తు రిజర్వేషన్‌ను ప్రారంభించిన సామ్‌సంగ్

టెక్కలి, జనవరి 13 ప్రభాతవార్త

భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ ఈరోజు నుంచి తమ తదుపరి గెలాక్సీ ఎస్ సిరీస్ స్మార్ట్‌ఫోన్‌ను వినియోగదారులు ముందస్తు రిజర్వు చేసుకోవచ్చని వెల్లడించింది. మొబైల్ ఏఐలో ఒక కొత్త అధ్యాయన్ని కొత్త గెలాక్సీ ఎస్ సిరీస్ ఆవిష్కరిస్తుంది. జీవితంలోని ప్రతి క్షణంలోకి సజావుగా సౌలభ్యాన్ని తీసుకువచ్చే ప్రీమియం గెలాక్సీ ఆవిష్కరణలను ఆవిష్కరిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. వినియోగదారులు సామ్‌సంగ్ డాట్ కామ్, సామ్‌సంగ్ ఎక్స్‌క్లూజివ్ స్టోర్‌లు భారతదేశం అంతటా ప్రముఖ ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ రిటైర్ స్టోర్‌లలో రూ.2000 టోకెన్ మొత్తాన్ని చెల్లించడం ద్వారా ఫ్లాగ్‌షిప్ గెలాక్సీ ఎస్ సిరీస్‌ను ప్రీ-రిజర్వ్ చేసుకోవచ్చు అన్నారు.



# మెట్టూరు బిట్ 2లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

కొత్తూరు, జనవరి 13 ప్రభాతవార్త

కొత్తూరుమండలం మెట్టూరు బిట్ 2కు చెందిన యూత్ మరియు ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగులతో సహా గ్రామంలో ఉన్న గ్రామ పెద్దలు, యువత, మహిళలు, చిన్నపిల్లలు అందరూ పాల్గొని సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సంక్రాంతి సంబరాల్లో భాగంగా చిన్నపిల్లలకు యువకులకు మహిళలకు వివిధ రకాలైన ఆటల పోటీలు నిర్వహించారు. అలాగే మహిళలకు ప్రత్యేకంగా ముగ్గులు (రంగవల్లి) పోటీలు కూడా నిర్వహించడం జరిగింది. ముగ్గులు పోటీల్లో గెలిచిన విజేతలకు వెండి విగ్రహాలు బహుమతులుగా అందజేశారు. అలాగే యువకులకు ట్రోఫీలు అందజేయడం జరిగింది. చిన్నపిల్లలకు విద్యకు ఉపయోగపడే ఐటమ్స్‌ని బహుమతులుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ తరపున ముఖ్య సలహాదారుడైన బూడిద శేఖర్ మాట్లాడుతూ యూత్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ యొక్క ముఖ్య ఉద్దేశం వారి లక్ష్యాలు వారు చేసినటువంటి సేవా కార్యక్రమాలు గురించి ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గవర మధుసూదనరావు (డివిజనల్ ఇంజనీర్), పెద్దకోట అశోక్ (సర్కిల్ ఇన్‌స్పెక్టర్) గవర శ్రీధర్ (సర్కిల్ ఇన్‌స్పెక్టర్)లు మాట్లాడుతూ నిర్వాసిత గ్రామాలైన మనందరం ఇక్కడ కలవడం ఎంతో సంతోషంగా ఉందని, ఊరంతా ఐకమత్యంగా ఉండి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తే గ్రామస్తుల మధ్య ఎటువంటి అభిప్రాయ బేధాలు రావని తద్వారా గ్రామం కూడా అభివృద్ధి పథంలో నడిపించవచ్చని వారంతా సూచించారు. యువకులు కూడా మంచి మార్గాల్లో నడిచే విధంగా అసోసియేషన్ బాధ్యతలు తీసుకుంటుందని ఈ సందర్భంగా తెలిపారు. అలాగే అసోసియేషన్ సేవా కార్యక్రమాలు నిర్వహించడానికి ఎల్లవేళలా తాము అండగా ఉంటామని కొంత మంది దాతలు గ్రామానికి ఉపయోగపడే కార్యక్రమాలు చేయవల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో పిల్లలు యువకులు ఆటపాటలతో సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. డాన్సుల్లో అలరించిన విజేతలకు బహుమతులు అందజేయడమైంది. యువకులు మరియు ఉద్యోగస్తులు గ్రామస్తులు మహిళలు పెద్దఎత్తున పాల్గొనడం విశేషం

శ్రీకాకుళం వార్త



# అంగరంగ వైభవంగా గొబ్బి పూజలు

కంచిలి, జనవరి 13 ప్రభాతవార్త



కంచిలిలో సోమవారం గొబ్బి పూజలు అంగరంగ వైభవంగా జరిగాయి. చిన్నారులు ఎంతో భక్తిశ్రద్ధలతో నెల రోజులు పాటు ఈ పూజలు జరుపుకున్నారు. చివరి రోజు భోగి సందర్భంగా ఉద్యాపన చేస్తున్నారు.



# ఘనంగా భోగి పండుగ

కంచిలి, జనవరి 13 ప్రభాతవార్త

సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా మొదటి రోజు ఆదివారం భోగి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వేకువజామునే చాలా చోట్ల యువకులు, చిన్నారులు పెద్దలు కర్రలు తెచ్చుకుని భోగి మంటను ఏర్పాటు చేసుకుని వేడిని కాచుకున్నారు. చిన్నారులు భోగి మంటల్లో పిడకల దండలు వేసి భోగి పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.

# వైభవంగా గోదాదేవి కళ్యాణం

ఇచ్ఛాపురం, జనవరి 13 ప్రభాతవార్త



స్థానిక పెద్ద జగన్నాథస్వామి ఆలయంలో వైభవంగా గోదాదేవి కళ్యాణం జరిగింది. భోగి రోజు కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీ. శ్రీరంగ నాథునికి సతీ కావాలని దీక్ష చేసి ఐక్యం అయిన గోదాదేవికి గుర్తుగా ధనుర్మాసంలో 30 రోజుల పాటు 30 పాశురాలు పఠించారు.

# అక్రమంగా తరలిస్తున్న 503 మద్యం బాటిళ్లు పట్టివేత

సీతంపేట, జనవరి 13 ప్రభాతవార్త

సీతంపేట ఆర్ఆర్ వైన్ షాప్ నుంచి అక్రమంగా బెల్ట్ షాపులకు తరలిస్తున్న 503 మద్యం బాటిళ్లను పట్టుకోవడం జరిగిందని ధోని భాయ్ ఎస్సై మస్తాన్ సోమవారం తెలిపారు. ఆదివారం రాత్రి వాహనాలు తనిఖీలో భాగంగా కొత్తకోట జంక్షన్ వద్ద బొల్లారం వాహనంలో అక్రమంగా మద్యం తరలిస్తూ పట్టుబడ్డారని ఇద్దరిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని వాహనం కూడా సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

# కరవంజిలో శ్రీకాశీ విశ్వేశ్వర దేవాలయం 5వ వార్షికోత్సవం

జలుమూరు, జనవరి 13 ప్రభాతవార్త




మండలంలోని కరవంజ గ్రామంలో శ్రీకాశీ విశ్వేశ్వర దేవాలయం 5వ వార్షికోత్సవ జాతర మహోత్సవం సోమవారం నుంచి బుధవారం వరకు జరుగుతుందని ఆలయ కమిటీ వారు తెలిపారు. సోమవారం (భోగి) ఉదయం 9 గంటలకు స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం జరిగింది. ఈ మూడు రోజులు ఉదయం 5 గంటల నుంచి స్వామి వారి నిత్యాభిషేకం మరియు దర్శములు జరుగునని ఆలయ కమిటీ వారు పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా సోమవారం బుర్రకథ, మంగళవారం (సంక్రాంతి), మధ్యాహ్నం రెండు గంటలకు జిల్లాస్థాయి బలప్రదర్శన పోటీలు నిర్వహిస్తున్నారు. సీనియర్ మరియు జూనియర్ విభాగాలలో మహిళలు, పురుషులు వేర్వేరుగా పోటీలు నిర్వహించబడును. బంపర్స్ మహిళలు, పురుషులకు తీత సంగిడి, విసురుడు గుండు, ఉలవల బస్తా పోటీలు నిర్వహిస్తూ అందులో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ విజేతలకు నగదు బహుమతులు ఇస్తున్నట్లు తెలిపారు. మంగళశారం రాత్రి 9 గంటలకు ఈటీవీ-శ్రీదేవి డ్రామా కంపెనీ ఫోక్ సింగర్, అదేరోజు విజయనగరం సురేష్‌చే రేలారే రేలా అను అద్భుతమైన జానపద నృత్య ప్రదర్శన నిర్వహించబడుతున్నట్లు తెలిపారు. బుధవారం (కనుమ) సాయంత్రం ఆరు గంటలకు సినీ ఫీల్డ్ సాక్సోఫోన్ శ్రీనివాస్ టీటీడీ నాదనిరాజనం, కరవంజి ఫ్లూట్ చిట్టిబాబుతో అద్భుత సినీ సంగీత కచేరి, నెల్లూరు కవిత మెగా డ్యాన్స్ ఈవెంట్ నిర్వహిస్తున్నట్లు కమిటీ వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన వారిలో గ్రామ సర్పంచ్, గ్రామపెద్దలు, పురజనులు, సాయి యూత్ కరవంజి కమిటీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# శ్రీసాయిస్వర్ణ హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ వారి గోల్డ్ జూబ్లీ క్యాంపెయిన్

నరసన్నపేట, జనవరి 13 ప్రభాతవార్త

స్థానిక శ్రీసాయి స్వర్ణ హెచ్‌పి గ్యాస్ ఏజెన్సీ వారు ఇదేం నుండి సంక్రాంతి వరకు కొనుగోలు చేసిన వినియోగదారులకు లక్కీ డ్రా ప్రకటించడం జరిగింది. సోమవారం తీసిన లక్కీ డ్రాలో మొదటి బహుమతి ఊరికి శ్రీధర్ టీవీని సొంతం చేసుకున్నారు. రెండవ బహుమతిగా ఎన్.చంద్ర వాటర్ ప్యూరిఫైర్‌ను పొందారు. ఈ విజేతలకు నరసన్నపేట మాజీ సర్పంచ్ గొద్దు చిట్టిబాబు, ప్రస్తుత ఉపసర్పంచ్ కృష్ణబాబు, వార్డు సభ్యులు బోయిన సతీష్‌లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో శ్రీసాయి స్వర్ణ డిస్ట్రిబ్యూటర్ డోకి బాలకామేశ్వరరావు మేనేజ్‌మెంట్ సభ్యులు గాడ్డే నానాజీ పాల్గొన్నారు.






# భోగ బాగ్యాలతో అందరూ సుఖంగా ఉండాలి

చీపురుపల్లి, జనవరి 13 ప్రభాతవార్త :



భోగబాగ్యాలతో ప్రతీ కటుంబం సుఖంగా ఉండాలని వైఎస్సార్ సిపి కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాస్ నాయుడు అన్నారు. సోమవారం చీపురుపల్లి పట్టణం, దేవాంగుల వీధిలో జడ్పీటీసీ నివాసం ఆవరణలో జడ్పీటీసీ వలిరెడ్డి శిరీషతో కలిసి ఘనంగా బోగి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. పాడి పంటలతో రైతులు అందరూ బాగుండాలని తెలిపారు. సంక్రాంతికి ఒక రోజు ముందు బోగి పండుగతో సంబరాలు మొదలవుతాయి బోగి అంటే బోగి బాగ్యాలను అనుభవించే రోజు అని అర్థం అని అన్నారు. పాడి పంటలు సమృద్ధిగా ఇళ్లకు వచ్చే కాల సమయం, తెలుగు ప్రజలు జరుపుకునే అతిపెద్ద పండుగ సంక్రాంత్రి ముఖ్యంగా కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంత ప్రజలు ఈ పండుగను నాలుగు రోజుల పాటు ఘనంగా జరుపుకొంటారన్నారు. సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించిన రోజునే మకర సంక్రాంతి పండుగ జరుపుకొంటారు. కాబట్టి గొబ్బెమ్మలు, బోగి మంటలు, గంగిరెద్దులు, పిండి వంటలు, హరిదాసు కీర్తనలు, రథం ముగ్గులు, కోడి పందాలు, ఇలా సంక్రాంతి వచ్చిందంటే ఆ సందడే పండుగ వాతావరణం అని వివరించారు. ఈ పండుగ తొలి రోజును బోగిగా పిలుస్తారు. రెండో రోజును మరక సంక్రాంతిగా మూడోరోజును కనుమగా పిలుస్తారు. నాలుగో రోజున మక్కునుమ అంటారు. బోగి రోజు సూర్యోదయానికి పూర్వమే నిద్రలేచి స్నానం చేసి ప్రతి ఇంటి ముందు బోగి మంటలు వేసి పాతకు స్వస్తి పలికి నూతనసత్యానికి స్వాగతం పలుకుతూ బోగి మంటలలో పాత పనికిరాని వస్తువులను అరిష్టాలను తొలగించుకుంటారు. మండల నాయకులు, ప్రజాప్రతినిదులకు అందరికీ సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష్, వైఎస్సార్ సిపి ప్రచార విభాగం జిల్లా అధ్యక్షుడు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు వలిరెడ్డి రవీంద్రనాయుడు ప్రభాత్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలలో సూర్యదయ డిఫెన్స్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు

లక్కవరపుకోట, జనవరి 13 ప్రభాతవార్త :



మండలంలోని గంగుబూడి గ్రామంలో కిమ్స్ ఆర్గనైజేషన కండక్ట్ చేసినటువంటి శ్రీనివాస్ రామానుజన్ మ్యాథ్స్ ఒలింపియాడ్‌లో 1,3,4 ర్యాంకులు సాధించిన సూర్యోదయ డిఫెన్స్ కాన్సెప్ట్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభ చూపించారు. ఆదివారం గంగుపూడి గ్రామంలో ఉత్తరాంధ్ర క్విజ్ మాస్టర్ కర్రి రాము ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలలో ఈ విద్యార్థులకు జనసే విజయనగరం డిస్ట్రిక్ట్ ఇన్‌చార్జి వబ్బిన సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతులు అందుకున్నట్లు డైరెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం వివేకానంద జన్మదిన వేడుకలు సందర్భంగా వీరికి నగుదు, మోమెంట్‌లు ఇచ్చి సత్కరించారన్నారు. ఈ ఒలింపియాడ్ ఎగ్జామ్‌లో ఒకటవ ర్యాంకు పి.సుగణ, మూడవ ర్యాంకు యోగిత, నాల్గవ ర్యాంకు జి.హరిత ఇలా టాప్ ఐదులో ఒకటవ, మూడవ, నాల్గవ ర్యాంకులు వచ్చినందుకు స్కూల్ యాజమాన్యం, డైరెక్టర్ బి.గణేష్ పిల్లలను అభినందించారు.

# ఘనంగా ధనుర్మాసం ఉత్సవాలు

గరుగుబిల్లి, జనవరి 13 ప్రభాతవార్త :



శ్రీ వెంకటేశ్వర స్వామి, శ్రీ కోదండరామస్వామి దేవస్థానంలో తోటపల్లి గ్రామం దనుర్మాసం ఉత్సవాలు సోమవారం బోగి రోజు శ్రీ గోదాదేవి కల్యాణంతో ముగిసింది. ముందుగా ఆలయ అర్చకులు వి.వి. అప్పలాచార్యుల ఆధ్వర్యంలో ఉభయ దేవాలయాలు లోని స్వామి వారికి సుప్రభాత సేవ, విశేష పూజలు నిర్వహించడం జరిగింది. దనుర్మాసం ముగింపు సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు విచ్చసి స్వామి వారి దర్శనం చేసుకున్నారు. అధిక సంఖ్యలో భక్తుల విచ్చేసి స్వామి దర్శనం చేసుకున్నారు. అధిక సంఖ్యలో గోవింద మాల దీక్షాదారులు వచ్చి గోవింద మాల విరమణ చేసి స్వామి వారికి తలనీనాలు సమర్పించుకున్నారు. అనంతరం అత్యంత వేడుకగా శ్రీ గోదాదేవి రంగనాథస్వామి వారి కల్యాణం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాలకు సహకరించి సేవకులకు, మీడియా ప్రముఖలకు కృతజ్ఞతలు తెలుపున్నామని ఆలయ కార్యనిర్వహణ అధికారి వి.వి. సూర్యనారాయణ తెలిపారు.

# కరెంటు చార్జీలు పెంపుకు నిరసన

పాచిపెంట, జనవరి 13 ప్రభాతవార్త



పెంచిన విద్యుత్ చార్జీలు తక్షణమే రద్దు చేసి సామాన్యులపై పడిన బారం తగ్గించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. సిపిఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బోగిమంటల్లో కరెంటు బిల్లులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు కోరాడ ఈశ్వరరావు, మండల నాయకులు మంచాల శ్రీనివాసరావు, ఎస్.అప్పలస్వామి, గౌరునాయుడు ఆధ్వర్యంలో పాచిపెంటలో నిరసన కార్యక్రమం సిపిఎం ఆధ్వర్యంలో జరిగింది. ఆదాని సంస్థలకు లాబాల కోసం సామాన్య ప్రజలపై బారాలు వేస్తున్నారని ఇచ్చిన హామీలు కూటమి ప్రభుత్వం అమలు చేసి నాణ్యమైన కరెంటును అందించి ప్రజలను ఆదుకోవాలని ట్రూ ఆఫ్ చార్జీలు పేరుతో బారలు వేసే ఆలోచన మానుకుంటే మంచిదని లేదంటే పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

# కరెంటు బిల్లులు బోగిమంటల్లో వేసి నిరసన

సాలూరు, జనవరి 13 ప్రభాతవార్త :



కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీల ప్రకారం విద్యుత్ చార్జీలు పెంచబోమని చెప్పి అమలు చేయకుండా నేడు కరెంటు చార్జీలు పెంచి, పేదవాడిపై బారం మోపినందుకు బోగి మంటలు సాక్షిగా సోమవారం కార్మికులు బిల్లులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.వై.నాయుడు మాట్లాడుతూ గత ఏడాది ప్రభుత్వం సాధారణ ఎన్నికలకు ముందు విద్యుత్ చార్జీలు పెంచమని హామీ ఇచ్చి, అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కాలంలో 6072 కోట్లు విద్యుత్ బారాలు ప్రజలపై మోపిందని పలు విమర్శలు చేశారు. అంతేకాకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం విధానాలపై భవిష్యత్‌లో ప్రజలందరినీ కలుపుకుని పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఎం.శ్రీను, రాముడు, వెంకట్రావు, రవి, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వైభోవోపేతంగా గోదాదేవి కల్యాణం

గరివిడి, జనవరి 13 ప్రభాతవార్త



స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం గోదాదేవి కల్యాణం వైభవోపేతంగా జరిగింది. వేద పండితులు మంత్రోచ్చరణ, మంగలవాయిద్యాల నడుమ గోదాదేవి అమ్మవారి కల్యాణోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ దర్మకర్త ఈ గున్ను ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి కల్యాణోత్సవాన్ని తిలకించి తరించారు. వేదపండితులు మంత్రోచ్చారణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వనంలా తయారైంది.

# పేదలకు సహాయం చేయడంలో తృప్తి

పార్వతీపురం, జనవరి 13 ప్రభాతవార్త



తాను ఉన్నంతవరకు పేదలకు తనకు చేతనైన సహాయం అందిస్తానని సీనియర్ వైసిపి నాయకుడు సంఘ సేవకుడు, విస్డం కోచింగ్ సెంటర్ డైరెక్టర్ అయిన కేతిరెడ్డి రాఘవ కుమారు మాస్టారు అన్నారు. సంక్రాంతి సందర్భంగా బోగి రోజు తన అమ్మ నాన్న అయిన స్వామి నాయుడు, సావిత్రమ్మ సోదరుడు కృష్ణ ప్రసాద్‌ల జ్ఞాపకార్థం పేద ప్రజలకు చీరలు పంపణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఉన్నదాంట్లో తనకు చేతనైనంత సాయం పేదలకు చేయడంలో తనకెంతో సంతృప్తి ఇస్తుందన్నారు. తన వద్దకు సాయం కోరి వచ్చే వారికి సాయం అందించడంలో ఎంత తృప్తి ఉందన్నారు. అంతేకాకుండా తనవంతు సంఘసేవ కార్యక్రమంలో చెట్లు నాటడం వంటి కార్యక్రమాలు నిర్వహించి వల్లూరి మన్ననలు పొందారు.



# బట్టలు పంపిణీ

బలిజిపేట, జనవరి 13 ప్రభాతవార్త

మండలంలోని బర్లి గ్రామంలో ఎగిరెడ్డి నారాయణరావు, భార్య అన్నపూర్ణమ్మ చేతుల మీదుగా బట్టలు పంపిణీ చేశారు. స్వర్గీయ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఈ కార్యక్రమం ప్రతీ సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. గ్రామంలో పలు సేవా కార్యరకమాలు చేయాలని ఆశిస్తున్నానని అందుకు మీరు సహకరించాలని ప్రజల్ని కోరారు.

# ఘనంగా భోగి సంబరాలు

వేపాడ, జనవరి 13 ప్రభాతవార్త :



మండలంలోని అన్ని గ్రామాలలో బోగి పండుగను చిన్నా, పెద్ద అన్న తేడా లేకుండా ఘనంగా జరుపుకొన్నారు. సోమవారం తెల్లవారుజామున పిల్లలకు బోగి స్నానాలు చేయించి, బోగి పళ్లను వేసి కొత్త బట్టలు ధరించి సందడిగా గడుపుతూ భారీ స్థాయిలో బోగి మంటలు వేసి పాటలు పాడుకుంటూ వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. మునుపెన్నడూ లేని విధంగా వంద ఏళ్లకు ఒక్కసారి ఈ బోగి వస్తుందన్న పండితుల సూచన మేరకు ఈ బోగి పండుగను ప్రతి ఒక్కరూ ఎంతో ఆనందంగా అంగరంగవైభవంగా జరుపుకోవడం విశేషం.

# మంచి సంప్రదాయాన్ని కొనసాగించండి



గజపతినగరం, జనవరి 13 ప్రభాతవార్త

గజపతినగరం బడి పూర్వ విద్యార్థులు ప్రతి యేటా నిర్వహిస్తున్న బోగి సంబరాలు సాంప్రదాయాన్ని కొనసాగించాలని రాష్ట్ర మంత్రి కొండపలి శ్రీనివాస్ అన్నారు. ప్రతియేడాది లాగే ఈ ఏడాది కూడా గజపతినగరం బడి పూర్వ విద్యార్థులు స్థానిక హైస్కూల్ గ్రౌండ్‌లో బోగి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా అందరూ ఒకచోట కలుసుకుని బోగి సంబరాలు నిర్వహించడం అనేది మంచి సంప్రదాయమన్నారు. ఇది భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. అంతకుముందు గజపతినగరం బడి పూర్వ విద్యార్థులు తెల్లవారుజామున ఐదు గంటలకే బోగి మంట వద్దకు చేరుకున్నారు. ఆనంద డోలికల్లో మునిగి తేలారు. ఏ బ్యాచ్ ఆ బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ తమ కుటుంబాలతో సమేతంగా బోగి సంబరాల్లో పాల్గొనడం విశేషం. తన వయసును మరిచి కొద్దిసేపు క్రికెట్, వాలీబాల్ గేమ్స్ ఆడుతూ ఉత్సాహంగా కనిపించారు. ఈ కార్యక్రమంలో మర్రాపు, వేణుమాస్టర్, వెటరన్ క్రికెటర్స్ పి.వి.వి. గోపాలరాజు, రావి శ్రీధర్ కె.ఎస్.ఎం శర్మ, తోనంగి శ్రీనివాసరావు, కర్రి నానాజీ, తంబ కె.ఎస్.బి విజయ్‌కుమార్, కర్రి అప్పారావులను పూలమాలలు, దుశ్శాలువలతో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ చేతు మీదుగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్రట కార్యదర్శి పి.వి.వి గోపాలరాజు, మాజీ ఎంపిపిలు మక్కువ శ్రీధర్, కంది తిరుపతినాయుడు తదతరులు పాల్గొన్నారు.

# మక్కువ ప్రధాన కూడలిలో విసిబుల్ పోలీసింగ్

మక్కువ, జనవరి 13 ప్రభాతవార్త



సంక్రాంతి పండుగ కావడంతో మక్కువ ప్రధాన కూడలి అంతా రద్దీగా ఉన్న ప్రాంతాలలో ఏఎస్ఐ శ్రీనివాసరావు హెడ్ కానిస్టుబుల్ రాజేష్, శ్రీనివాసరావులు కూడలిలో ట్రాఫిక్ నియంత్రణ చేశారు. రద్దీగా ఉన్న ప్రాంతాలలో ఉమెన్ సేఫ్టీ, వాహన చోదకులు ట్రిబుల్ రైడింగ్, రేష్ డ్రైవింగ్ వంటివి కొంతవరకు నిర్మూలన అవుతాయని ఎ.ఎస్.ఐ శ్రీనివాసరావు తెలిపారు. పండుగ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిరంతరం పోలీసులు తగు జాగ్రత్తలు తీసుకున్నామని ఆయన అన్నారు.

# కార్మికులకు శుభాకాంక్షలు : మున్సిపల్ చైర్మన్

పార్వతీపురం, జనవరి 13 ప్రభాతవార్త :



కార్మికులు ఎంతో సంతోషంఆ ఉంటేనే ప్రజలు సంతోషంగా ఉంటారని వారికి తన బోగి, సంక్రాంతి, కనుమ పండుగల శుభాకాంక్షతో తెలియజేస్తున్నామని మున్సిపల్ చైర్మన్ ఇండూపూరి గున్నేశ్వరరావు అన్నారు. సోమవారం బోగి సందర్భంగా ఆయన తన నివాసంలో మున్సిపల్ శాశ్వత పారిశుద్ధ్య కార్మికులకు, ఒప్పంద కార్మికులకు, కళాశీలకు దుప్పట్లు, చీరలు తువ్వాళ్లు నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన పరిసరాలు శుభ్రంగా ఉండి మనం ఏ రోగాల బారిన పడకుండా ఉండటానికి పారిశుద్ధ్య కార్మికులే భూమిక విశిష్టమైందని అన్నారు. వారు వేకువ జామున లేచి పరిసరాలలో శుభ్రం చేయడం వల్లే మన పట్టణం చూడముచ్చటగా, మనం ఆరోగ్యంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో సతీమణి ఇండుపూరి ఉషారాని, వారి కుమారుడు వెంకటేష్‌బాబు, కోడలు, సుష్మా తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గా మల్లేశ్వరి సేవా ట్రస్టులో బట్టలు పంపిణీ

చీపురుపల్లి, జనవరి 13 ప్రభాతవార్త



చీరురుపల్లి పట్టణం కస్పావీధిలో శ్రీశ్రీ దుర్గా మల్లేశ్వరి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో సోమవారం ఉదయం బారీ ఎత్తున పేదలకు బట్టలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సంక్రాంతి పండుగ పురస్కరించుకుని సోమవారం ఉదయం బోగి పండుగ సందర్భంగా కస్పా వీధిలో గల శ్రీ దుర్గా మల్లేశ్వరి సేవా ట్రస్టు అధ్యక్షుడు మల్లు రమణ కుటుంబ సమేతంగా పేదలకు బట్టలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. శ్రీశ్రీశ్రీ దర్గా మల్లేశ్వరి సేవాట్రస్టు అధ్యక్షుడు, తెలుగుదేశంపార్టీ చీపురుపల్లి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు ముల్లురమణ, గరివిడి మండల కొమరం గ్రామ సర్పంచ్ ముల్లు రమాదేవిలు పేదలకు బట్టలు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి చీపురుపల్లి చుట్టు పక్కల గ్రామాలతో పాటు పలు ప్రాంతాల నుంచి పేదలు సాధువులు అధిక సంఖ్యలో పాల్గొని బట్టలను బైకొన్నారు. ముల్లు రమణ మాట్లాడుతూ చీపురుపల్లిలో శ్రీశ్రీ దుర్గా మల్లేశ్వరి సేవ ట్రస్టు ఆధ్వర్యంలో నిరంతరం సేవా కార్యక్రమాలను చేపడుతున్నామని తెలిపారు. ట్రస్టు ఏర్పాటైన ఏడాది నుంచి ప్రతి ఏడాది సంక్రాంతి సందర్భంగా బట్టలు పంపిణీ కార్యక్రమం ఆనవాయితీగా జరుగుతుందన్నారు. అలాగే వివిధ ప్రాంతాల వివిధ దేవుడు ఆలయాలు, నిర్మాణానికి తనవంతు సహాయ సహకారాలను అందిస్తున్నామన్నారు.

# తోటపల్లికి ఘన వైభవం వస్తుందన్న నమ్మకం కలిగింది

గరుగుబిల్లి, జనవరి 13 ప్రభాతవార్త



తక్కువ కాలంలోనే తోటపల్ల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి ఘన వైభవం వస్తుందని నమ్మకం కలగిందని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి అన్నారు. తోటపల్లి టెంపుల్స్ డెవలప్‌మెంటు సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో దాదాపు 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మాణం చేపట్టాన ఆధ్యాత్మిక గ్రంథాలయంతో పాటు షాపింగ్ కాంప్లెక్స్‌ను ప్రభుత్వ విప్ జగదీశ్వరి ప్రారంభించారు. అదేవిధంగా నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ దొల్లు పారినాయుడు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ సంవత్సర కాలంలో ప్రదాన దేవాలయంతో పాటు మూడు ఉప దేవాలయాలు షాపింగ్ కాంప్లెక్స్‌ను పూర్తిస్థాయిలో నిర్మించడం పట్ల తక్కువ కాలంలోనే పూర్వ వైభవం కంటే ఘన వైభవం వస్తుందని నమ్మకం కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ అక్కెన మధుసూధనరావు, మాజీ ఎంపిపి మర్రాపు పురుషోత్తంనాయుడు తదతరులు పాల్గొన్నారు.

# షటిల్ బాడ్మింటన్ పోటీల విజేత రణస్థలం జట్టు

## విజేతలకు బహుమతులు అందజేసిన ఆనంద్‌కుమార్

నెల్లిమర్ల, జనవరి 13 ప్రభాతవార్త

సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని మండలంలోని అలుగోలు గ్రామంలో ఆదివారం రాత్రి నిర్వహించిన కడగల తమ్మినాయుడు స్మారక ఆహ్వాన షటిల్ బాడ్మింటన్ పోటీల్లో శ్రీకాకుళం జిల్లా రణస్థలం జట్టు క్రీడాకారులు ప్రథమ బహుమతి సాధించారు.ద్వితీయ బహుమతిని అలుగోలు జట్టు, తృతీయ స్థానాన్ని విజయనగరం జట్టు దక్కించుకున్నారు. పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి మండల కమిటి అధ్యక్షుడు, ఎయిమ్ విద్యా సంస్థల అధినేత కడగల ఆనంద్‌కుమార్ చేతుల మీదుగా ప్రథమ విజేతకు ఐదు వేలు, ద్వితీయ విజేతకు మూడు వేలు, తృతీయ విజేతకు రెండు వేల రూపాయిల నగదు బహమతులతో పాటు శాశ్వత షీల్డులను అందజేశారు. ఈ బహుమతులను కూడా ఆనంద్‌కుమార్ సమకూర్చినట్లు పోటీల నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కురిమినేని దివాకర్,కెల్ల నారాయణప్పలనాయుడు గ్రామస్తులు, కమిటి ప్రతినిధులు పాల్గొన్నారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25 Glorious years

# 40 తాగునీటి కొళాయి టేపులు చోరీ



రామభద్రపురం, జనవరి 13 ప్రభాతవార్త

రామభద్రపురం మేజర్ పంచాయతీలో గత మూడు రోజుల నుంచి 40 కొళాయి టేపులను చోరీ అయ్యాయని టిడిపి రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి చింతల రామకృష్ణ అన్నారు. ప్రజలకు పండుగలో ఇబ్బంది పెట్టాలని ప్రత్యార్థుల కోరిక తాగు నీటి కొళాయి చోరీ చేస్తే ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు. మండలంలో పూడివీధి, మారుతి కాలనీలో తాగునీటి ఈ చోరీలు జరిగాయన్నారు. ఎవరైతే చోరీ చేశారో వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. ట్యాప్‌లైతే బిగించడం జరిగింది మండలంలో అభివృద్ధిని చూసి ఓర్వలేక దుర్బిద్ధితో ఈ పని చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. ఈ పనిపై పోలీసులకు ఫిరా ్యదు చేస్తామన్నారు.

# సంక్రాంతి శోభ

చీపురుపల్లి, జనవరి 13 ప్రభాతవార్త



చీపురుపల్లి పట్టణం పురవీధులలో సంక్రాంత శోభ సోమవారం నాడు ఉట్టిపడుతోంది. సంక్రాంతి సందర్భంగా పండుగ నాడు చీపురుపల్లిలో బారీ త్తున సంత నిర్వహించడం ఆనవాయితీ. చీపురుపల్లి పట్టణంతో పాటు చుట్టుపక్కల సుమారు వంద గ్రామాల నుంచి ప్రజలు చీపురుపల్లి సంతలో వండు సామాగ్రిని బట్టలను ఇతర వస్తువులను కొనుక్కోవడం పూర్వం నుంచి వస్తున్న ఆచారం. సోమవారం బోగి సందర్భంగా సంక్రాంతి సామాన్లు నూతన వస్త్రాలు కొనుగోలు చేసుకునేందుకు వచ్చిన ప్రజలతో చీపురుపల్లి వీధులన్నీ కిటకిటలాడాయి. రాజాం విజయనగరం రోడ్డులో ఉదయం 8 గంటల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో దర్శనమిచ్చారు. పండుగ సమయం అయినందున చెరుకు గడక తర కూరగాయాలకు బారీ గిరాకీ పెరిగింది. ఇదే అదునుగా చూసుకుని వ్యాపారస్తులు ప్రజల వద్ద అధిక మొత్తంలో రేట్లును పెంచి సామాన్లను విక్రయించి జేబులు నింపుకున్నారు. బోగి సంతలో పాల్గొన్న ప్రజల రద్దీతో పట్టణంలో ట్రాపిక్‌కు అంతరాయం ఏర్పడింది. ప్రజల రద్దీతో పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. చీపురుపల్లి ఎస్.ఐ ఎల్.దామోదరరావు ఆధ్వర్యంలో సిబ్బంది రమణబాను వెంకటేష్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు ట్రాఫిక్‌ను నియంత్రించగలిగారు.

# విద్యుత్ చార్జీలు వెంటనే తగ్గంచాలి

మక్కువ, జనవరి 13 ప్రభాతవార్త :



మండలంలోని తూరు మామిడి గ్రామంలో సిపిఎం పార్టీ రాష్ట్రంలో విద్యుత్ చార్జీలను పెంచడంపై నిరసన తెలియజేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి కె.గంగునాయుడు ఆధ్వర్యంలో బోగి మంటల్లో బిల్లులను వేసి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా గంగునాయుడు బమాట్లాడుతూ ప్రభుత్వం కరెంటు చార్జీలు తగ్గించి స్మార్ట్ మీటర్లు వెనుక్కు తీసుకోకపోతే సిపిఎం ప్రజలతో కలసి పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# ఎవరి కోసం ఈ రోడ్డు వేశారు



లక్కవరపుకోట, జనవరి 13 ప్రభాతవార్త :

మండలంలోని కోనమసివానిపాలెం గ్రామంలో ఊరుకి శివారు ఎస్.కాలనీని ఆనుకుని 86 మీటర్ల సిమ్మెంటు రోడ్డుని 3.5 లక్షలు ఉపాధి హామీ నిధులను ఖర్చు పెట్టి అధికారులు వేశారు. అయితే ఈ రోడ్డు దేనికోసం ఎవరిక ఉపయోగపడుతుందని వేశారో అర్థం కావడం లేదు అటువైపుగా ఎటువంటి ఇళ్లు గాని రైతులకు సంబందించిన పాకలు గాని లేవు ఈ అప్రోచ రోడ్డు ఇలా ఎందుకు వేశారని మండల ఏఈ వీరలక్ష్మిని అడుగుగా గ్రామ పంచాయతీ తీర్మానం ప్రకారం వేసినట్లు చెబుతున్నారు. ఎవరు ఏ తీర్మానం చేసి ఖర్చు పెట్టే నిధులు ద్వారా చేసే పనులు ప్రజలకు ఉపయోగపడాలి గాని ఎంరో ఒకరికి పనికి వచ్చేలా ఎవరికో ఒకరికి లాభం చేకూర్చడం కోసం చేయకూడదు. ప్రభుత్వం గ్రామంలోని ఎక్కువ మంది ప్రజలకు పనికి వచ్చే పనులే చేపట్టామని చెబుతున్నా పెడచెవిన పెట్టే ఇలా నిధులను వృదా చేస్తున్నారని వమిర్శ వస్తుంది. ముఖ్యంగా సిమ్మెంటు రోడ్డులు అనేవి గ్రామంలో లోప వేస్తారు. గ్రామానికి వెలుపల వేయాలని లేదు ఇలా ఎక్కడబడితే అక్కడ నిబంధనలకు విరుద్ధంగా అభివృద్ధి పనుల పేరుతో ప్రజాసొమ్మును ఖర్చు చేస్తే ఎలా అని పలువురు ప్రశ్నిస్తునానరు. ఇకనైన పనులకు పంచాయతీ తీర్మానం చేసేప్పుడు సభ్యులు ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని చేయాలి తప్పితే పార్టీల నాయకులకు ఇంకెవరికో లబ్ది చేకూర్చేలా చేయకూడదని ప్రజలు సూచిస్తున్నారు.


# టమేటో రైతులు కుదేలు.. అప్పన్న హాస్తం కోసం ఎదురు చూపులు

చీపురుపల్లి, జనవరి 13 ప్రభాతవార్త :

కోటి ఆశలతో లక్షల్లో పెట్టుబడులు పెట్టాం... సంక్రాంతి సమయానికి చేతులు డబ్బులు అందుతాయి అనుకుని గంపెడ ఆశలతో టమేటో పండించిన రైతుల కంట కన్నీళ్ళు మిగిలాయి. మొక్క నాటిన దగ్గర నుంచి కొనసాయం వచ్చేవరకు కుటుంబాలతో సహా కష్టపడినప్పటికీ కష్టానికి తగిన ప్రతిఫలం రాలేదంటూ టమేటో రైతులు వాపోతున్నారు. చీపురుపల్లి వ్యవసాయశాఖ సబ్ డివిజన్ పరిధిలో సుమారు 200 ఎకరాల్లో టమేటో పండించిన రైతులు ఒక్కసారిగా ధరలు కుదేలుకావడంతో దిక్కుతోచని పరిస్థితిలో విలవిలాడుతున్నారు. పంట ప్రారంభించే సమయానికి మార్కెట్ ధర ఆశాజనకంగా ఉండటతో సంక్రాంతి సమయానికి చేతికి డబ్బులు అందుతాయన్న ఆశతో చాలా మంది రైతులు టమేటో సాగుపైన ఆసక్తి కనబరిచారు. ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చిన పాలకులారా మా బాధలను పట్టించుకోండంటూ పలువురు రైతులు వాపోతున్నారు. ప్రత్యేకించి చీపురుపల్లి మండలలోని అలజంగి, పేరిపి, ఇటకర్లపల్లి, గజ్జవలస, నడిపల్లి తదితర గ్రామంలో ఎక్కువ మంది రైతులు టమేటో రైతులు పంట సాగుపై దృష్టి సారించారు. పంటను నష్టపోయిన తమను ప్రభుత్వమే ఆదుకోవాలని రైతులు వాపోతున్నారు.

# ఈ మంచి సాంప్రదాయాన్ని కొనసాగించండి : మంత్రి కొండపల్లి శ్రీనివాస్

గజపతినగరం, జనవరి 13 ప్రభాతవార్త



మన గజపతినగరం బడి పూర్వ విద్యార్థులు ప్రతి ఏటా నిర్వహిస్తున్న భోగి సంబరాలు సాంప్రదాయానిన కొనసాగించాలని రాష్ట్ర ఎంఎస్ఎంఇ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. ప్రతి ఏడాది వల్లే ఈ ఏడాది కూడా గజపతినగంర బడి పూర్వ విద్యార్థులు స్థానిక హైస్కూల్ గ్రౌండ్‌లో భోగి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా అందరూ ఒక చోట కలుసుకుని భోగటి సంబరాలు నిర్వహించడం అనేది మంచి సాంప్రదాయమని అన్నారు. ఇది భవిష్యత్తు తరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సంబరాల్లో పాల్గొనేందుకు గజపతినగరం బడిలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ప్రతి ఏడాది దేశ, విదేశాల నుంచి కూడా రావడం ఎంతో ఆనందదాయకమని అన్నారు. తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. తెలుగు వారి పండుగల్లో ఎంతో విశిష్టమైన పండుగలో భోగి, సంక్రాంతి, కనుమ పండుగలకు ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. గజపతినగరం హైస్కూల్ గ్రౌండ్ అభివృద్ధికి తన వంతు కృషిచేస్తానని అన్నారు. గ్రౌండ్ చుట్టూ లైటింగ్ సదుపాయం కల్పించే విధంగా చర్యలు చేపడతామని అన్నారు. అనంతరం మర్రాపు వేణుమాస్టారును, వెటరన్ క్రికెటర్ పివివి గోపాలరాజు, రవి శ్రీధర్, కెఎస్ఎం వర్మ, తోనంగి శ్రీనివాసరావు, కర్రి నానాజీ, తంబి, కెఎస్‌బి విజయ్‌కుమార్,కర్రి అప్పారావులను పూలమాలలు దుశ్శాలువలతో మంత్రి కొండపల్లి చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పివివి గోపాలరాజు, మాజీ ఎంపిపిలు మకు క్కవ శ్రీదర్,కంది తిరుపతినాయుడు, టిడిపి సీనియర్ నాయకుడు రావి శ్రీధర్, కరణం ఆదినారాయణ, మండల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద డోలికల్లో పూర్వవిద్యార్థులు

అంతకు ముందు గజపతినగరం బడి పూర్వ విద్యార్థులు తెల్లవారుజ్జాము 5 గంటలకే భోగి మంట వద్దకు చేరుకున్నారు. ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకున్నారు. పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనంద డోలికల్లో మునిగి తేలారు. పూర్వ విద్యార్థులు తమ కుటుంబాలతో కలిసి భోగి సంబరాల్లో పాల్గొనడం విశేషం. తమ వయసును మరిచి కొద్దిసేపు క్రికెట్ , వాలీబాల్ గేమ్స్ ఆడుతూ ఉత్సాహంగా కనిపించారు.

## సంక్రాంతి శోభ



భోగి వచ్చింది
భోగభాగ్యాలు తెచ్చింది
సంక్రాంతి వచ్చింది
సంబరాలు తెచ్చింది
కనుమ వచ్చింది
పాడి పంటలు తెచ్చింది
బసవన్న విన్యాసాలతో..
హరిదాసుల కీర్తనలతో..
కోడిపందాల ఉత్సాహంతో..
పతంగుల కేరింతలతో..
జంగమదేవరుల శంఖారావాలతో..
బుడబుక్కలవారి వింత
నాదాలతో..
మకర సంక్రాంతి వచ్చింది
తరతరాల సంస్కృతితో!
కొత్త అల్లుళ్ల కోరికలు
ఆడబిడ్డల అలకలు
కన్నెపడుచుల గొబ్బిపాటలు
ముంగిట గొబ్బెమ్మలు,
రంగవల్లులు, భోగి మంటలు
మూడు రోజుల పండుగ
ముచ్చటైన పండుగ!

- కాయల నాగేంద్ర, హైదరాబాద్

## సంబరాల సంక్రాంతి



**మన భారతదేశం సంస్కృతి. సంప్రదాయాల సమ్మేళనం. సంప్రదాయాలు, ఆచారాలు. పండుగల సమ్మేళనాలతో భారతదేశ కీర్తి చాలా గొప్ప స్థానాన్ని సంపాదించింది. పండుగలు అంటేనే భారతదేశానికి పెట్టింది పేరు. ప్రతినెలా ఏదో ఒక సరికొత్త పండుగ వాతావరణంతో మన తెలుగు లోగిళ్ళన్నీ నిత్యం 'నిత్య కళ్యాణం పచ్చ తోరణం'ఊ అన్న చందాన కళకళలాడుతుంటాయి.**

ఈ పండుగలు అంటే మన ఆడపడుచుల ఆనందానికి పట్టపగలు ఉండవు. ప్రతి తెలుగు ఇంటి ఆడపడుచు మోములో అమ్మవారి కళ ఉట్టి పడుతుంది. ఈ ఆనందాతిరేకల్లోనే ఈ పండుగ ఉవ్వెత్తున ఎగసిపడుతుంది. ఇంతటి ఆనందాన్ని ఇచ్చే గొప్ప పెద్ద పండుగ సంక్రాంతి. సరదాల సంక్రాంతి వచ్చేసింది, సిరులు ఎన్నో తెచ్చింది అంటూ భోగభాగ్యాలను ఆహ్వానిస్తూ ఈ పండుగనాడు తెలుగు లోగిళ్ళలో ఉట్టిపడే కళే వేరు. అందమైన రంగవల్లులు, గొబ్బెమ్మలు ధన ధాన్యాలు, పడుచుల ఆటపాటలు పండుగకి ఎంతో హుషారుని తెస్తాయి. సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించడంతో ఉత్తరాయణ పుణ్యకాలం మొదలయ్యే సమయమిదే. సంక్రాంతి పండుగ విశిష్టతే వేరు. భోగితో ప్రారంభమై కనుమతో ముగిసే ఈ పండుగలో ప్రతిరోజు ప్రత్యేకమే. సంక్రాంతి వచ్చిందంటే చాలు గ్రామాలన్నీ శోభతో కళకళలాడుతుంటాయి. పిల్లల కేరింతలు, ఆటపాటలు, రంగవల్లులు, గొబ్బెమ్మలు, బసవన్నలు, హరిదాసుల కీర్తనలతో ఇల్లు వాకిళ్లు ఒక్కటేమిటి ఎటు చూసినా అంతా సందడే. కోడిపందాలు, ఎడ్ల పందాలతో ఊరు వాడ అంతా హోరెత్తిపోతుంది. ఇలా ఎన్నో విశిష్టతలు కలిగిన అందమైన పండగ మన సంక్రాంతి. రోజులో బ్రహ్మ ముహూర్తం తెల్లవారే సమయంలో ఎలా ఉంటుందో ధనుర్మాస కాలం కూడా సత్వ గుణాన్ని పెంచేదిలా ఉంటుంది. ఈ కాలంలో చేసే చక్కని ఆచరణ ఏడాది కాలం పాటు మనల్ని మంచి మార్గంలో నడిచేటట్లు చేస్తుంది. మంచి మార్గంలో పయనించడమే ఈ పండుగల యొక్క అసలు పరమార్థం. అలాగే 'సం' అంటే మంచిగా 'క్రాంతి' అంటే అడుగు పెట్టడం అని అర్థం. ఇలా అందరూ మంచిగా జీవించేందుకు తీసుకున్న గొప్ప నిర్ణయం కాబట్టి సంక్రాంతి అయ్యింది. అందుకే ఓ సినీ మహాకవి గారు అన్నారు "సంక్రాంతి వచ్చిందే తుమ్మెద సరదాలు తెచ్చిందే తుమ్మెద/ కొత్త ధాన్యాలతో కోడి పందాలతో/ ఊరే ఉప్పొంగుతుంటే/ ఇంటింటా పేరంటం, ఊరంతా ఉల్లాసమంటూ"/ పండుగ వాతావరణం నింపారు. సంక్రాంతి పండుగని మనం మూడు రోజులు అంగరంగ వైభవంగా జరుపుకుంటాం. మొదటి రోజు భోగి పండుగ, రెండవ రోజు మకర సంక్రాంతి, మూడవరోజు కనుమ పండుగ. మొదటిరోజు వచ్చే భోగి భోగభాగ్యాలతో తులతూగుతుంది. ఈరోజున బాగా గుర్తుండేవి భోగి పళ్ళు, భోగి మంటలు. తెల్లవారుజామునే లేచి కాల కృత్యాలు తీర్చుకుని ప్రతి ఇంటి ముంగిట భోగి మంటలు వేస్తారు. ఈ మంటల్లో ధనుర్మాసం నెల రోజులు పెట్టిన గొబ్బెమ్మలను ఎండబెడితే వచ్చిన పిడకలను దండలుగా గుచ్చి భోగిమంటల్లో వేస్తారు. ఈ పిడకలతో పాటు పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తని, పనికిరాని చెట్టు కొమ్మల్ని, దుంగల్ని, మన ఇంట్లో పనికిరాని చెత్తని ఈ మంటల్లో వేస్తారు. పాతకు స్వస్తి చెబుతూ కొత్తకు స్వాగతం పలుకుతారు. ఆపై తల స్నానం చేసి కొత్త బట్టలు ధరిస్తారు. ఈ రోజున కొత్త బియ్యం, పెసరపప్పు, బెల్లం కలిపి పాయసం లేదా కిచిడి చేసి భోగి పురుషునికి నివేదన చేస్తారు. అలాగే ముందుగా చేసిన అరిసెలు పిండివంటలు నివేదన చేస్తారు. సాయంత్రం బొమ్మల కొలువు పెట్టి చిన్నారులకు భోగి పళ్ళు పోస్తారు. అక్షింతలు, చిల్లర పైసలు, పూలరేకులు కలిపి చిన్నారుల చుట్టూ మూడుసార్లు తిప్పి తల మీద పోస్తారు. ఇలా పోయడం వల్ల పిల్లల్లో ఉండే దోషాలు, దిష్టి తొలగిపోతాయి. ముత్తైదువులకు శనగలు, తాంబూలం, పళ్ళు వాయినంగా ఇస్తారు. ఇంకా ఇంటి ముంగిట భోగి కుండలు ముగ్గు వేస్తారు. ఈ ముగ్గులు వేయడంలో విజ్ఞానం, ఆరోగ్యాలు, ఖగోళ శాస్త్ర విజ్ఞానం దాగి ఉన్నాయి. ఇలా నెల రోజులపాటు పేడ నీళ్లతో కళ్ళాపి చల్లి బియ్యం పిండితో ముగ్గు వేస్తే క్రిమికీటకాలు మన ఇళ్ళల్లోకి రావు. ఇలా ముగ్గు వేయడంలో అనేక ఆరోగ్య రహస్యాలు దాగి ఉన్నాయి. రెండవ రోజు వచ్చే పెద్ద పండుగ మకర సంక్రాంతి. ఈరోజు అందమైన వైకుంఠ వాకిళ్ళ ముగ్గులకు, గొబ్బెమ్మలకు, హరిదాసుల పాటలకు, బసవన్నల ఆటలకు, మిఠాయిలకు, గాలిపటాలకు పెట్టింది పేరు. ఈ మకర సంక్రాంతిని పంటల కోతల లేదా పంటల మార్పిడిల పండుగగా పిలుస్తారు. ఎందుకంటే ఈ సమయానికల్లా పంట మార్పిడిలు అయిపోయి రైతన్నలు పెద్ద ఉత్సవాలలాగా జరుపుకుంటారు. ఈరోజు పంటల్లో సహాయపడిన వారికి కృతజ్ఞతలు తెలుపుతారు. ఈరోజు కుటుంబ సభ్యులు, బంధువులు అంతా కలిసిమెలిసి జరుపుకుంటారు. ఈ రోజు అన్నదాతల కష్టాలకు ఫలితం దక్కింది. ఈ మకర సంక్రాంతి రోజున కొత్త బియ్యంతో చేసిన పాయసం పిండి వంటలు దేవతలకు సమర్పించడం, పితృదేవతలను పూజించడం, వారికి పట్టు వస్త్రాలు పెట్టడం లాంటివి చేస్తూ సంప్రదాయాల్ని పాటిస్తారు. అందుకే దీనిని పెద్దల పండుగ అని కూడా అంటారు. మకర సంక్రాంతి రోజున హరిదాసులు "హరిలోరంగ హరి" అంటు కీర్తనలు పాడుకుంటూ వచ్చి మన ఇచ్చే కానుకలు స్వీకరించి దీవిస్తారు. ఆ దీవెనలే మనకు కొండంత బలం. ఇహ మూడవ రోజు వచ్చే పండుగ కనుమ. ఇది పశువుల పండుగ. పశువులను అదృష్టానికి, శ్రేయస్సుకు చిహ్నంగా భావించే రైతులకు ఇది ప్రత్యేకమైన పండుగ. ఈ రోజున రైతులందరూ పశువులు, పశువుల కొట్టాలు, ఆవులు, ఎద్దులను రంగులు మరియు బంతిపూలతో అలంకరిస్తారు. ఈ కనుమ అనేది ఆవులు, వ్యవసాయ జంతువులు, వ్యవసాయ పరికరాలను పూజించే పండుగ. ఇది ఉత్తరాయణ దశ. సూర్యుడు తన స్థానాన్ని దక్షిణం నుండి ఉత్తర గోళానికి మార్చినప్పుడు పురాణ కాలం ప్రకారం ఈ రోజున గ్రామాల్లో భారీగా వరదలు వచ్చినప్పుడు తనను రక్షించడానికి వచ్చిన గోకుల స్థానిక ప్రజలను కృష్ణుడు రక్షించాడు. వానల దేవత ఇంద్రుడు కోపంతో గ్రామాన్ని ముంచెత్తాడని పెద్దలు చెబుతారు. శ్రీకృష్ణుడు తన చిటికెన వేలుతో గోవర్ధనగిరిని ఎత్తుకొని ఆపదలో ఉన్న గ్రామస్తులు అందరికీ ఆశ్రయము ఇచ్చాడు. ఇది చూసిన ఇంద్రుడు తన తప్పును గ్రహించి గోకులం నుండి భారీ వర్షాలను ఉపసంహరించుకున్నాడు. ఈ రోజున పశువులను పూజించడానికి గోవర్ధన పూజ నిర్వహిస్తారు. ఈరోజు ఎద్దుల పోటీలు నిర్వహించి రైతన్నలకు మంచి కానుకలు ఇస్తారు. ఇంకా కోడి పందాలు కూడా జరుపుకుంటారు. పిండివంటలు చేసి అల్లుళ్లకు విందు ఏర్పాటు చేస్తారు. నాలుగవ రోజు ముక్కనుమను జరుపుకుం టారు. ఈ రోజున బంధువులు స్నేహితులను సందర్శించి సరదాగా గడుపుతారు. ఇలా సంక్రాంతి పండుగని ఊరువాడ అందరూ ఎంతో ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకోవాలని కోరుకుంటూ ఫ్రెండ్స్ అందరికీ సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు జేజేలు, వందనాలు.



- పింగళి భాగ్యలక్ష్మి

చిన్నాపెద్ద కుచ్చులతో నిండిన రంగుల్లో జరీ అంచు మెరుపులతో కళ్లను కట్టిపడేసే పరికిణీ... బారసాల వేడుకైనా సంక్రాంతి పండుగొచ్చినా ఏంచుకునే అందమైన సంప్రద వస్త్రధారణ... దక్షిణాదిన పుట్టిన ఏ అమ్మాయికైనా ఓ మధుర జ్ఞాపకం!

## పట్టుందాలు పండుగ హేళ !

పూర్వం సంపన్నులకీ రాజకుటుంబీకులకీ మాత్రమే సొంతమైన పట్టు పరికిణీ క్రమేణా సామాన్యులకీ వచ్చింది. అప్పట్లో కంచిపట్టు వాడకమే ఎక్కువ. ఇప్పుడైతే ఆరణి, ధర్మవరం, పోచంపల్లి, ఉప్పాడ, నారాయణపేట, టిష్యూ, చందేరి, పైతానీ, గద్వాల... ఇలా అన్నింట్లోనూ పరికిణీకోసం నేస్తున్నారు. వీటికి ఇమిటేషన్లూ వస్తున్నాయి. దాంతో పేదాగొప్పా. తమ స్థాయికి తగ్గ పట్టు పరికిణీలతో పాపాయిల్ని ముద్దుగా రెడీ చేస్తున్నారు. ఏమయినా పరికిణీ కట్టిన అమ్మాయి అందమే వేరు. అందుకే ఫ్యాన్సీ డ్రెస్సులెన్ని వచ్చినా పట్టుపరికిణీ మరిన్ని కుచ్చులతో ఇంకాస్త అందంగా విచ్చుకుంటోంది. వివిధ ఎంబ్రాయిడరీలతో డిఫినిషన్ హోదాని సంతరించుకుంది, కుచ్చుల్లోనూ దానిమీద వేసుకునే బ్లౌజుల్లోనూ వైవిధ్యమైన డిజైన్లతో అమ్మాయి మనసు దోచుకుం టుంది. ఇందుకు కాదూ, పట్టు పరికిణీ అమ్మాయి జీవితంలో అందమైనది జ్ఞాపకంగా నిలిచిపోయేది! □



## చిరు ధాన్యాల లడ్డు

**కావాల్సినవి** .. కొర్రలు, రాగులు, సజ్జలు, అరికలు, సామలు, పెసరపప్పు, బార్లీ ఒక్కో కప్పు చొప్పున తీసుకోవాలి. తురిమిన బెల్లం ఆరు కప్పులు యాలకుల పొడి కొద్దిగా నెయ్యి వేయించడానికి సరిపడాజీడిపప్పు పావుకప్పు

**తయారీ:** ముందుగా స్టౌపై ప్యాన్ పెట్టి.. అందులో నెయ్యి వేడి చేసి జీడిపప్పును దొరగా వేయించుకోవాలి. ఇప్పుడు ప్యాన్ లో కొర్రలు, రాగులు, సజ్జలు, అరికలు, సామలు, పెసర పప్పు, బార్లీలను ఒక దాని తర్వాత మరొకటి విడివిడిగా వేయించు కొని చల్లార్చుకోవాలి. ఆపై వీటిని కలిపి మిక్సీలో మెత్తటి పొడిలా మిక్సీ పట్టుకోవాలి. ఆపై మళ్లీ తురిమిన బెల్లం కూడా వేసి మళ్లీ గ్రైండ్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఒక వెడల్పాటి గిన్నెలోకి తీసుకుంటే.. ఇందులో వేయించిన జీడిపప్పు, కరిగించిన నెయ్యి, యాలకుల పొడి వేసి కలుపుకోవాలి. అరచేతు లకు నెయ్యి రాసుకుంటూ ఈ మిశ్రమాన్ని లడ్డూల మాదిరిగా చుట్టుకోవాలి. ఇలా తయారైన లడ్డూలను గాలి చొరబడని డబ్బాలో నిల్వ చేస్తే 23 వారాల పాటు చేసుకుంటే నిల్వ ఉంటాయి.



## మొక్కజొన్న గారెలు



**కావాల్సినవి:** ఆరోగ్యమస్తు అనుబంధయూత్ కార్నర్ రిపురామొక్క జొన్న గింజలు ఒకటిం పావు కప్పు.. శెనగపప్పు అరకప్పు (గంట పాటు నీళ్లలో నానబెట్టాలి).. ఉల్లిపాయ ఒకటి (సన్నగా తరిగి పెట్టుకోవాలి).. పచ్చిమిర్చి రెండు (సన్నగా తరిగి పెట్టుకోవాలి)నిజూ ఇయర్, నిజూ హోమ్అల్లం చిన్న ముక్కజీలకర్ర అరటీస్పూన్.. తరిగిన కొత్తిమీర కొద్దిగాశోక ఉప్పు రుచికి సరిపోతుంది నూనె డీప్ ఫ్రైకి సరిపడ.

**తయారీ :** ముందుగా మిక్సీ జార్లో కప్పు మొక్కజొన్న గింజలు, నానబెట్టిన శెనగపప్పు, పచ్చిమిర్చి, అల్లం.. వేసి బరకగా గ్రైండ్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని ఒక గిన్నె లోకి తీసుకొని, మిగిలిన పావు కప్పు మొక్క జొన్న గింజలు, ఉల్లి పాయ ముక్కలు, జీలకర్ర, ఉప్పు, కొత్తిమీర తరుగు వేసి కలుపుకోవాలి. ఇప్పుడు అరచేతులకు కాస్త నూనె రాసుకొని, ఈ మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకొని మునివేళ్లతో కాస్త మందపాటి వడల మాదిరిగా ఒత్తుకోవాలి. ఇప్పుడు బాండీలో నూనె వేడి చేసుకొని వీటిని వేసి డీప్ ఫ్రై చేసుకోవాలి. అంతే.. ఎంతో టేస్టీగా ఉంటే మొక్కజొన్న గారెలు రడీ!

## చెరకు మురుకులు

**కావాల్సినవి:** చెరకు రసం అర కప్పు బియ్యప్పిండి కప్పువెన్న రెండు టేబు ల్స్పూన్లు (కరిగించుకోవాలి).. నువ్వులు టీస్పూన్ఉప్పు టీస్పూన్ డీప్ ఫ్రైకి నూనె సరిపడ

**తయారీ** ఒక గిన్నెలో బియ్యప్పిండి, వెన్న, నువ్వులు, ఉప్పు వేసి కలుపుకోవాలి. ఆపై ఇందులో చెరకు రసాన్ని కొద్దికొద్దిగా పోసుకుంటూ, చపాతీ పిండిలా కలుపుకోవాలి. ఇప్పుడు స్టౌ పై బాండీ పెట్టి అందులో డీప్ ఫ్రైకి సరిపడా నూనె పోసి వేడి చేసుకోవాలి. ఇందాక తయారుచేసుకున్న పిండి మిశ్రమాన్ని మురుకుల ప్రెస్సర్ వేసుకొని నూనెలో ఒత్తుకోవాలి. వీటిని డీప్ ఫ్రై చేసుకుంటే ఎంతో టేస్టీగా ఉంటే చెరకు మురుకులు రడీ అయినట్లే! □



## సరదాగా.. సంతోషంగా !

**సంక్రాంతి పండుగను ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా పిలుస్తారు. ఒక్కో సంప్రదాయాన్ని అనుసరిస్తారు. ముఖ్యంగా పంజాబ్, చండీగఢ్, హరియాణాల్లో మన భోగి రోజుని లోరీగా జరుపుకొంటారు. పంట దిగుబడిని చూసిన సంతోషంలో రైతన్నలు సూర్యభగవానుడికి కృతజ్ఞతలు చెబుతూ చేసుకునే పండుగ ఇది.** ఈ రోజు కొత్తదుస్తులు ధరిస్తారు. పిండి వంటలు వండు కుని తింటారు. అంతేనా, చలిమంట వేసి దాని చుట్టూ, మహిళలు, పిల్లలూ జానపద పాటల్ని పాడుతూ, నృత్యం చేస్తూ సంతోషంగా గడుపుతారు. ఈ పాటలన్నీ పంజాబ్ విప్లవకారుడు దుల్లాభట్టిని కీర్తిస్తూ, స్త్రీ శక్తి స్వాతంత్ర్యం, లింగ సమానత్వాన్ని ప్రస్తావిస్తూ సాగేవే అయితే, మధ్యలో కొన్నాళ్లు పురుషాధిక్యత ప్రభావంతో లోరీని మగపిల్లల మొదటి పుట్టినరోజుగా జరుపుకోవడం ఆరంభించారు. లింగనిష్పత్తి లో వ్యత్యాసాలు, బాలికల ప్రాముఖ్యతను గుర్తించేలా చేయడంతో.. పండుగ అసలు ఉద్దేశాన్ని గుర్తించేందుకు, దాని ప్రాధాన్యం తిరిగి సాధించుకునేందుకు కొన్ని స్వచ్ఛంద సంస్థలు కృషి చేస్తున్నాయి. ప్రభుత్వాలూ అమ్మాయిల పుట్టుకను సంబరంగా చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తున్నాయి. దీంతో లోరీ పండుగలో భాగంగా తమ ఇంటి ఆడబిడ్డ తొలిపుట్టినరోజు నిర్వహించడానికి అక్కడి తల్లిదండ్రులు ఉత్సాహం చూపిస్తున్నారు. బందుమిత్రులకు ఆహ్వాన పత్రికలను పంచుతున్నారు. ఈ మార్పు 'ప్రతి ఆడపిల్ల పుట్టుక ఒక పండుగ కావాలనీ, ఇది సమాజ పునరుజ్జీవానికి దారి తీయాలనీ' ఆశిద్దాం. □



## పదును పెట్టి.. తరిగేయొచ్చు !



**కూరగాయలు తరిగేందుకు ఒకప్పుడు కత్తిపీటలుండేవి.** ఇప్పుడు మాడ్యులర్ కిచెన్ల పుణ్యమా అని వాకులకూ, కటింగ్ బోర్డులకూ ప్రాధాన్యత పెరిగింది. అలాగని ఏదో ఒకటి వాడేద్దామని సరి పెట్టేసుకోలేం. ఇవి అనుకూలంగా ఉండాలి. పనీ త్వరగా పూర్తివ్వాలి. అలా ఆలోచించే వారికోసమే వచ్చింది ఈ మల్టీ ఫంక్షనల్ డబుల్ సైడెడ్ కటింగ్ బోర్డు. దీనికే హ్యాండిల్ దగ్గర చాకుకి పదును పెట్టుకునే అవకాశం, వెల్లుల్లి వంటివాటిని నూరుకునే అవకాశం ఉంది. శుభ్రం చేయడమూ సులువే. □

## సంప్రదాయ నోము



**ముత్తయిదువులు ఏటా ఏదో ఒక నోము నోచుకోవడం తెలుసు.** చిన్నపిల్లలూ నోము చేసుకునే సంప్రదాయం తెలంగాణాలో కనిపిస్తుంది. ఇది చోటు చేసుకునేదీ సంక్రాంతి సమయంలోనే ఇక్కడ అయిదేళ్ల వరకూ అందరిలాగే చిన్నారులకు భోగిపండ్లు పోస్తారు. తరువాత మిగిలిన చోట్ల ఓణీల వేడుకను ఇక్కడ గురుగుల నోము చేస్తారు. దీన్ని సాధారణంగా అమ్మాయిలకు 9, 11, 13 ఏళ్లలో ప్రారంభిస్తారు. 13 దొంతులు పెట్టి, 13వస్తువులతో నోము నోయిస్తారు. ఒక్కసారి ప్రారంభమైతే ఏటా చేసుకోవాల్సిందే. ఏటా ఒక్కోరకం నోము నోచుకుంటారు. పెళ్లయ్యాక 'పెళ్లి నోము'లు మొదలవుతాయి. వధూవరులిద్దరి తరపు బంధువులూ ఒక్కచోట కలుసు కుంటారు. వదువుచేత నోము నోయిస్తారు. ఊళ్ళో వాళ్లందరినీ బంధుత్వపు వరస కలిపి నోరారా పలకరిస్తారు. 'సందె దీపాలనోము నోచుకున్న మహిళలు సంధ్య వేళ ఇళ్లకు వెళ్లి స్వయంగా ఆ ఇళ్లలో దీపం పెడతారు. ఇంట్లో దీపం పెట్టిన ఆడపిల్ల పట్ల ఆ ఇంటివారికి బాధ్యతతో కూడిన బంధం ఏర్పడుతుంది. ఏ నోము నోచుకున్నా ఇంటింటికీ వెళ్లి నోచుకున్న వస్తువులను పంచుతారు. ఆడపిల్లల చేత నోములన్నీ చేయించే బాధ్యత పుట్టింటివారిదే. ఏటా ఆడపిల్ల పుట్టింటికి రావాలి, వాళ్లకి ఎల్లవేళలా మాతోడు అని చెప్ప డమే దీని ఉద్దేశం. ఇంకా పెళ్లి చేసి పంపించ డంతో అమ్మాయి పట్ల తల్లిదండ్రుల బాధ్యత తీరిపోలేదనీ, అమ్మానాన్నలతో పాటు బంధువులూ ఎప్పుడూ ఆమెకు అండగా నిలవడం కూడా ఈ నోముల్లోని అంతరార్థం. □

## వయసు ఆటంకం కాదు

నేనేమన్నా చిన్నపిల్లనా.... చెప్పగానే ఇట్టే పట్టేయడానికి వయసు పైబడ్డ వాళ్ళు ఇలాంటి మాటలు అనడం మనం వింటూ ఉంటాం. కానీ ఓ కళే, నైపుణ్యంతో నేర్చుకోవడానికి మనం చిన్నపిల్లలుగానే ఉండక్కర్లేదని చెబుతోంది ఈ అధ్యయనం. కోపెన్ హెగెన్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు చేసిన పరిశోధన ఇది. నాట్యం, సంగీతం ... ఇలా నైపుణ్యం ఏదైనా సరే, చిన్నవయసులోనే ఒంట పడతాయి అన్న భావన మనలో ఉంటుంది. ఆ వయసుని గోల్డెన్ పీరియడ్ అంటుంటారు. కానీ ఒక విద్యను నేర్చుకోవడానికి గోల్డెన్ పీరియడ్ అంటూ ఏది ఉండదని స్పష్టం చేస్తోంది ఈ పరిశోధన, పదేళ్లలోపు పిల్లల్ని ఒక బృందంగా, పదహారేళ్లలో ఉండేవారిని ఒక బృందంగా, అలాగే ముప్పైఏళ్లలోపు వారిని ఒక బృందంగా తీసుకుని వారికి కొన్ని నైపుణ్యాలను నేర్పించారు. ఇందులో చిన్నపిల్లలు ఎలా చురుగ్గా నేర్చుకున్నారో పెద్దవాళ్లూ అంతకన్నా చురుగ్గా, వేగంగా నేర్చుకున్నారట. కాకపోతే.... ఎంత వేగంగా నేర్చుకున్నారో అంతే వేగంగా ఆ నైపుణ్యాలని మర్చిపోయారట. పెద్దవాళ్లకుండే బాధ్యత, నిద్రలేమి కారణంగా వాళ్ళు సాధన చేయకపోవడమే ఇందుకు కారణమని తేల్చారు. తప్పు మేధో అంతే వాళ్లికే సమస్య లేదని నిర్ధయించారు. కాబట్టి శ్రద్ధా, సాధనా తోడైతే ఎంత పెద్దవాళ్లైనా కొత్త అంశాలు నేర్చుకోవచ్చు. □

## రంగవల్లి





శాంతి నర్వా
సరూర్‌నగర్

21 చుక్కలు
3 వరుసలు
రథం ఆకారంలో
పెటుకోవలెను

18 చుక్కలు
6 వరుసలు
ఇటు అటు వదిలి
6 వరకు






జానకి , కెఆర్ఆర్ హిల్స్ , హైద్రాబాద్

32 చుక్కలు
6 వరుసలు
6 వచ్చే వరకు





ఎ. మహాలక్ష్మి , టాటానగర్ బెంగళూరు

16 చుక్కలు
2 వరుసలు
2 వనరే
సరిచుక్క





చాపాకు ఇందుసాయి
తడ సూళ్ళూరుపేట
తిరుపతి జిల్లా

# 'మజాకా' టీజర్ రిలీజ్



**పీపుల్స్ స్టార్** సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమా 'మజాకా'కి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్ పై రాజేష్ దండా, ఉమేష్ కెఆర్ బన్సాల్ నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈ మాస్ ఎంటర్టైనర్లో రీతు వర్మ హీరోయిన్. ఈరోజు మజాకా హైలీ ఎంటర్ టైనింగ్ టీజర్‌ను మేకర్స్ లాంచ్ చేశారు.

సందీప్ కిషన్, రీతు వర్మ ఆర్కె బీచ్‌లో డ్రింక్ చేస్తూ పట్టుబడటంతో టీజర్ ప్రారంభమవుతుంది, ఇది వారి అరెస్టుకు దారితీస్తుంది. వారి మధ్య ఘర్షణ త్వరలో ప్రేమగా మారుతుంది.ఇద్దరూ ప్రేమలో పడతారు. వారి కథతో పాటు, సందీప్ తండ్రి పాత్రలో రావు రమేష్‌కు కూడా ఒక ప్రేమకథ వుంది. ఇది కథనానికి మరింత వినోదాన్ని జోడించింది. తండ్రీకొడుకుల డైనమిక్ ఇందులో మెయిన్ హైలైట్. వారి కెమిస్ట్రీ నవ్వులు పంచింది. మాస్ ఎంటర్‌టైనర్‌లను రూపొందించడంలో త్రినాధరావు నక్కిన మరోసారి తన మార్క్ చూపించారు,. 'తమ్ముళ్ల సీట్లు లేగుస్తాయి' అనే లైన్‌తో దర్శకుడి సిగ్నేచర్ స్టైల్ స్పష్టంగా కనిపిస్తుంది. సందీప్ కిషన్ తన డైనమిక్ క్యారెక్టర్‌లో అదరగొట్టారు, కంప్లీట్ ఎంటర్ టైనింగ్ పెర్ఫార్మెన్స్ ఇచ్చారు. తండ్రి కొడుకులుగా రావు రమేష్ సందీప్ కెమిస్ట్రీ ఈ చిత్రానికి అతిపెద్ద ఆకర్షణ.

త్రినాధ రావు నక్కినతో విజయవంతమైన ప్రాజెక్టులలో కొలబారేట్ అయిన రైటర్ ప్రసన్న కుమార్ బెజవాడ, మజాకాకు కథ, స్క్రీన్‌ప్లే డైలాగ్స్ రాద్తున్నారు. ఈ కాంబోలో ఇది మరో మెమరబుల్ ఎంటర్‌టైనర్ అవుతుందని హామీ ఇస్తుంది. టీజర్ ఇప్పటికే సంచలనం సృష్టించింది, ప్రేక్షకులల్లో క్యురియాసిటీ క్రియేట్ చేసింది. మజాకా ఫిబ్రవరి 21న గ్రాండ్‌గా విడుదల కానుంది.

టీజర్ లాంచ్ ఈవెంట్‌లో హీరో సందీప్ కిషన్ మాట్లాడుతూ..అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు. ఇది నా 30వ సినిమా.నా గత సినిమాలు భైరవకోన, రాయన్ మంచి రిజల్ట్స్ ఇచ్చాయి. ఆడియన్స్ నానుంచి మంచి ఫ్యామిలీ ఎంటర్ టైనర్‌ని కోరుకుంటున్నారని వారితో మాట్లాడినప్పుడు తెలిసింది. ముప్ఫై సినిమాలు చేయడం అంటే ప్రేక్షకులు ఇచ్చిన వరం. వారు కోరుకున్న సినిమా చేయడం నా బాధ్యత. అలాంటి సమయంలో 'మజాకా' నా దగ్గరకి వచ్చింది. 'మేము వయసుకు వచ్చాం' సినిమా చూసినప్పటినుంచి త్రినాధ్‌గారితో పని చేయాలని వుండేది. ఫైనల్ గా 'మజాకా'తో కుదిరింది. త్రినాధ్ గారు, ప్రసన్న చాలా నిజాయితీగా పని చేస్తారు. లియోన్ జేమ్స్ సూపర్బ్ మ్యూజిక్ ఇచ్చారు. అన్షు వెరీ స్వీట్ పర్సన్. రీతూ గారు సూపర్బ్ యాక్టర్. రావు రమేష్ గారు చేసిన ఫాదర్ క్యారెక్టర్ ఇందులో మేజర్ రోల్ ప్లే చేస్తుంది. మా కెమిస్ట్రీ అద్భుతంగా వచ్చింది.ఫ్యామిలీ అంతా కలసి ఎంజాయ్ చేసే సినిమా ఇది. ఖచ్చితంగా పోస్టర్ పై చాలా పెద్ద నెంబర్ కనిపిస్తుంది. అందరికీ థాంక్ యూ అన్నారు.

డైరెక్టర్ త్రినాథ్ నక్కిన మాట్లాడుతూ.. మజాకా నాకు చాలా ఇష్టమైన కథ. సినిమా ఫుల్ ఫ్యామిలీ ఎంటర్టైనర్. మన్మధుడు తర్వాత అన్షు ఈ సినిమాలో నటించడం ఆనందంగా వుంది. రీతు వర్మ ఎక్సలెంట్ యాక్టర్. సందీప్ గారితో ఎప్పటినుంచో సినిమా చేయాలని వుండేది. ఈ సినిమా తనతో చేయడం చాలా ఆనందంగా వుంది. సందీప్ గారు ఎక్సలెంట్ గా చేశారు. నిజార్ చాలా చక్కని ఫోటోగ్రఫీ ఇచ్చారు. నిర్మాత రాజేష్ గారు చాలా ఓపిగ్గా ఈ సినిమా చేశారు. ఈ సినిమా ఆయనకి పెద్ద విజయం ఇస్తుంది. ఫిబ్రవరి 21న సినిమా మీ ముందుకు వస్తోంది. ఫ్యామిలీతో వెళ్లి ఎంజాయ్ చేయండి అన్నారు.

రైటర్ ప్రసన్న మాట్లాడుతూ.. ఇది తండ్రి కొడుకుల కథ. సందీప్ కిషన్ గారు, రావు రమేష్ గారు కెమిస్ట్రీ అదిరిపోతుంది. రాజా గారు సినిమాని ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. తప్పకుండా ఈ సినిమా ఆయనకి మంచి విజయాన్ని ఇస్తుంది. మా త్రినాథ్ గారితో ఇది నాకు ఐదో సినిమా. మా జర్నీ ఇలాగే కంటిన్యూ అవుతుంది. అన్షు ఈ సినిమాతో నాకు దొరికిన మంచి ఫ్యామిలీ ఫ్రెండ్. రీతు గారు చాలా ప్రొఫెషనల్ యాక్టర్. సందీప్ కిషన్ అన్న సినిమా చూపిస్తా మామ సినిమాకి వచ్చిన ఒకే ఒక హీరో అప్పటినుంచి ఆయనతో జర్నీ ఉంది.ధమాకా లాంటి 100 కోట్ల సినిమా మేము చేసిన తర్వాత పర్ఫెక్ట్ టైంలో ఈ సినిమా సందీప్ గారికి ల్యాండ్ అయింది. నాన్ స్టాప్‌గా నవ్వుతూనే ఉంటారు. ఫ్యామిలీ అందరికీ నచ్చే సినిమా ఇది అన్నారు.


యాక్టర్ రావు రమేష్ మాట్లాడుతూ.. ప్రసన్న గారు అద్భుతమైన కథ చేశారు. తండ్రి కొడుకుల కథ. తండ్రి పాత్ర త్రూ అవుట్ వుంటుంది. ఇంత లెంత్ పాత్ర చేయాలంటే ముందు కొడుకు ఒప్పుకోవాలి. సందీప్‌కి అంత బిగ్ హార్ట్ వుంది. డైరెక్టర్ త్రినాథ్ గారికి నిర్మాతలు రాజేష్ గారు, అనిల్ సుంకర గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.మా మధ్య చాలా మంచి సీన్స్ వుంటాయి. సినిమా పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను అన్నారు.

నిర్మాత రాజేష్ దండా మాట్లాడుతూ...మజాకా కథ విన్నప్పుడు నాన్ స్టాప్‌గా రెండు గంటలు నవ్వుకుంటూనే వున్నా. ఈ సినిమాకి ఎవరు కావాలో కథే తీసుకొచ్చింది. మన్మధుడు తర్వాత అన్షు రీలాంచ్ అవుతున్నారు. చాలా మంచి పేరు వస్తుంది. సందీప్ గారు కథ వినగానే చేసేద్దామని అన్నారు. మంచి యూత్ ఫుల్ ఫ్యామిలీ ఎంటర్ టైనర్ తీశాం. నా బ్యానర్‌లో ఇప్పటివరకూ తీసిన సినిమాలన్నిటి కంటే బెస్ట్ మూవీ తీశానని గర్వంగా చెప్పుకోవచ్చు. నా బ్యానర్‌కి వందకోట్ల సినిమా ఇస్తున్నారని బలంగా నమ్ముతున్నాను అన్నారు.

**హైలీ యాంటిసిపేటెడ్** పాన్‌ఇండియా మూవీ 'నాగబంధం' నుంచి రుద్రగా యువ హీరో విరాట్ కర్ణ ప్రీలుక్ ఇటీవల విడుదలై మంచి బజ్ క్రియేట్ చేసింది. పాషనేట్ ఫిల్మ్ మేకర్ అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న ఈ గ్రాండ్‌స్కేల్ ప్రాజెక్ట్ ఫస్ట్ లుక్ పోస్టర్ ను రానా దగ్గుబాటి లాంచ్ చేశారు. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో విరాట్ కర్ణ ఫెరోషియస్ రగ్గడ్ అవతార్‌లో సాలిడ్ ఫిజక్‌తో కనిపించారు. యాక్షన్‌ప్యాక్డ్ పోస్టర్‌లో అతని సిక్స్‌ప్యాక్ అబ్స్ ప్రజెంట్ చేస్తోంది. కర్ణను స్టన్నింగ్ అవతార్‌లో, సముద్రంలో భయంకరమైన మొసలితో పోరాడుతున్నట్లు చూపిస్తున్న ఫస్ట్ లుక్ అదిరిపోయింది. తన ఒట్టి చేతులు, తాడుతో మొసలి నోరు తెరిచి పట్టుకున్న రుద్ర డేరింగ్ నేచర్ ఆకట్టుకుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ చాలా క్యురియాసిటీని క్రియేట్ చేసింది. 'ది సీక్రెట్ ట్రెజర్' అనే ట్యాగ్‌లైన్‌తో 'నాగబంధం' ఒక ఎపిక్ అడ్వెంచర్‌గా రూపుదిద్దుకుంటోంది. అభిషేక్ నామా కథ స్క్రీన్‌ప్లే రెండింటికీ తనదైన విజన్ తీసుకువస్తున్నారు.

అభిషేక్ పిక్చర్స్‌తో కలిసి ఎన్ఐకె స్టూడియోస్ ఆధ్వర్యంలో కిషోర్ అన్నపురెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రాన్ని లక్ష్మీ ఐరా, దేవాన్ష్ నామా సమర్పిస్తున్నారు.నాగబంధం పాన్‌ఇండియన్ ఎపిక్,ఆధ్యాత్మికతను ఉత్కంఠభరితమైన సాహసయాత్రతో మిళితం చేస్తుంది. ఇందులో నభా నటేష్, ఐశ్వర్య మీనన్ హీరోయిన్స్, జగపతి బాబు, జయప్రకాష్, మురళీ శర్మ,

# 'నాగబంధం' నుంచి విరాట్ కర్ణ ఫస్ట్ లుక్



బి.ఎస్. అవినాష్ కీలక పాత్రల్లో నటించారు. నాగబంధం..పద్మనాభస్వామి, పూరీ జగన్నాథ దేవాలయాల వద్ద ఇటీవల కనుగొనబడిన గుప్త నిధుల నుండి ప్రేరణపొంది, ఆధ్యాత్మిక సాహసోపేత మైన ఇతివృత్తాలతో వుంటుంది. ఈ పవిత్ర స్థలాలను రక్షించే నాగబంధం పురాతన ఆచారాలపై దృష్టి సారించి, భారతదేశంలోని విష్ణు దేవా లయాల చుట్టూ ఉన్న రహస్యాన్ని నాగబంధంలో అద్భుతంగా ప్రజెంట్ చేస్తున్నారు.

# 'పెద్ద' ఫస్ట్ లుక్ లాంచ్



**వైభవ్, సునీల్** లీడ్ రోల్స్ లో ఇళంగో రామ్ దర్శకత్వంలో ఓ ఫ్యామిలీ కామెడీ ఎంటర్ టైనర్ రూపొందుతోంది. స్టోన్ బెంచ్ ఫిలిమ్స్, బవేజ స్టూడియోస్ సమర్పణలో ఎస్ కార్తికేయన్, హర్మాన్ బవేజ, పి. హిరణ్య నిర్మిస్తున్నారు. శశి నాగ్ సహ నిర్మాత. ఈ సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ ని స్టార్ డైరెక్టర్ లోకేష్ కనకరాజ్ లాంచ్ చేశారు. ఈ చిత్రానికి 'పెద్ద' అనే ఇంట్రస్టింగ్ టైటిల్ పెట్టారు.

"ఫన్ ఫ్యామిలీ ఫ్యూనరల్" అనే ట్యాగ్ తో ప్రజెంట్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్‌లో మరణించిన కుటుంబ పెద్ద చుట్టూ గుమిగూడిన కుటుంబం, వారి డిఫరెంట్ ఎక్స్ ప్రెషన్స్ సినిమాపై ఆసక్తిని పెంచాయి.

ఈ చిత్రంలో రెడిన్ కింగ్స్లీ, దీపా శంకర్, బాల శరవన్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అరుణ్ రాజ్ మ్యూజిక్ అందిస్తున్నారు. సత్య తిలకం డీవోపీ, సూర్య కుమారగురు ఎడిటర్.

నటీనటులు: వైభవ్, సునీల్, రెడిన్ కింగ్స్లీ, దీపా శంకర్, బాల శరవన్



# 'అఖండ 2: తాండవం' మహా కుంభమేళాలో షూటింగ్ ప్రారంభం

**గాడ్ ఆఫ్ మాసెస్** నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ ఖిఅఖండ 2: తాండవంఖి కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. ఇది వారి మునుపటి స్మాష్ హిట్ ఖిఅఖండఖి కు ఇది సీక్వెల్, మరింత హై ఆక్టేన్ యాక్షన్, గ్రిప్పింగ్ డ్రామాను ప్రామిస్ చేస్తోంది. ఎం తేజస్విని నందమూరి సమర్పణలో ప్రతిష్టాత్మక 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'అఖండ 2' న్యూ షూటింగ్ షెడ్యూల్ ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహా కుంభమేళాలో ఈరోజు ప్రారంభమైయింది. మూవీ యూనిట్ చాలా కీలకమైన సన్నివేశాలని మహా కుంభమేళాలో చిత్రీకరిస్తోంది. ఈ సీక్వెల్‌పై భారీ అంచనాలు వున్నాయి. అంచనాలకు తగ్గట్టుగానే డైరెక్టర్ బోయపాటి శ్రీను అఖండ-2ను అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారు.

ఈ చిత్రానికి మ్యూజిక్ సెన్సేషన్ ఎస్ థమన్ సంగీతం అందిస్తున్నారు, సినిమాటోగ్రాఫర్ సి రాంప్రసాద్, ఎడిటర్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్టర్ ఏఎస్ ప్రకాష్‌తో సహా అత్యున్నత సాంకేతిక నిపుణుల పని చేస్తున్నారు. సెప్టెంబర్ 25, 2025న దసరా కానుకగా సినిమా గ్రాండ్ గా విడుదల కానుంది.




# రాష్ట్రాలు దాటిన 'బేబి' వైష్ణవి చైతన్య క్రేజ్



**తెలుగు చిత్ర పరిశ్రమలో** తెలుగు అమ్మాయిలకు అవకాశాలు రావడమన్నది మిరాకిల్ అన్నట్లుగా పరిస్థితులు తయారయ్యాయి. అందం, అభినయం ఉన్నప్పటికీ తెలుగు భామలను దర్శక నిర్మాతలు ఎందుకో పట్టించుకోవడం లేదు. కానీ కొందరు తెలుగు అమ్మాయిలు మాత్రం ఇలాంటి వాటికి అతీతమని నిరూపిస్తున్నారు. టాలెంట్ ఉంటే ఎప్పటికైనా అవకాశాలు అవే వెతుక్కుంటూ వస్తాయని ప్రూవ్ చేస్తున్నారు. ఇలాంటి వారిలో వైష్ణవి చైతన్య ఒకరు.

షార్ట్ ఫిల్మ్స్ ద్వారా కెరీర్ మొదలుపెట్టిన వైష్ణవి చైతన్యకు యూత్‌లో మంచి ఫాలోయింగ్ ఉంది. లవ్ ఇన్ 143 అవర్స్, ది సాఫ్ట్‌వేర్ డెవలపర్, అరెరె మానస, మిస్సమ్మ వంటి షార్ట్ ఫిల్మ్స్ వైష్ణవి చైతన్యకు పాపులారిటీ తెచ్చిపెట్టాయి. వచ్చిన ప్రతి అవకాశాన్ని ఒడిసిపట్టుకుని చిన్న పాత్రయినా సరే ఒప్పుకుని తన ముద్ర వేసింది.

ఈ దశలో సాయిరాజేష్ దర్శకత్వంలో వచ్చిన 'బేబీ' చిత్రం వైష్ణవి కెరీర్‌ను మలుపు తిప్పింది. ఏమాత్రం అంచనాలు లేకుండా వచ్చిన ఈ సినిమా బాక్స్ ఆఫీస్ వద్ద ఏకంగా రూ. 100 కోట్ల వరకు వసూళ్లను సాధించి చిత్ర పరిశ్రమను ఉలిక్కిపడేలా చేసింది. బేబీ విజయంలో వైష్ణవిదే కీలకపాత్ర.. అందుకే ఆమెకు ఉత్తమ నటిగా ఫిల్మ్ ఫేర్ అవార్డు దక్కింది. నాటి నుంచి వైష్ణవికి అవకాశాలు క్యూకట్టాయి. అలా అని ఆమె వచ్చిన ప్రతి ఆఫర్‌ని ఒకే చేయడం లేదు. సెలక్టివ్‌గా సినిమాలు చేస్తుంది.కథాబలం, కథను ముందుకు నడిపించే పాత్రలనే ఆమె ఎంపిక చేరుకుంటుంది. ప్రస్తుతం ఆమె 'జాక్' సినిమాలో సిద్దు జొన్నలగడ్డ సరసన హీరోయిన్‌గా నటిస్తోంది. ఇందులో ఆమె ముస్లిం అమ్మాయిగా కనిపించబోతుంది అని మేకర్స్ ఒక పోస్టర్ ద్వారా కన్ఫర్మ్ చేశారు. ఈ సినిమాలో ఆమె పాత్ర చాలా కీలకంగా ఉండబోతుంది.'బేబి' తో వైష్ణవి, 'టిల్లు స్క్వేర్' తో సిద్ధు రూ.100 కోట్ల క్లబ్‌లో చేరి సూపర్ ఫామ్లో ఉన్నారు. అందువల్ల 'జాక్' పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి.మరోపక్క తెలుగుతో పాటు తమిళం, కన్నడ ఇండస్ట్రీలు కూడా ఆమెకు రెడ్ కార్పెట్ పరుస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే రెండు తమిళ, కన్నడ సినిమాలకు వైష్ణవి సైన్ చేశారట. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే ఈముద్దుగుమ్మ.. తనకు సంబం ధించిన ప్రతి చిన్న అంశాన్ని అభిమానులతో పంచుకుంటారు. తాజాగా లంగా ఓణీలో పదహారణాల తెలుగు అమ్మాయిలా వైష్ణవి చేసిన ఫోటో షూట్ ఇన్‌స్టాలో వైరల్ అవుతోంది.

# విడుదలకు సిద్ధమైన 'ఎమర్జెన్సీ'

**బాలీవుడ్ ఫైర్ బ్రాండ్** 'కంగనా రనౌత్' స్వీయ దర్శకత్వంలో 'ఎమర్జెన్సీ' అనే సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే, వివాదాల్లో చిక్కుకున్న ఈ చిత్రం ఎట్టకేలకు విడుదలకు సిద్ధమైంది.ఈ క్రమంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీకి ఈ మూవీ ప్రీమియర్‌ను సినిమా టీమ్ నాగ్‌పూర్‌లో ప్రదర్శించింది. కంగనా, అనుపమ్ ఖేర్‌కు ఈ సందర్భంగా గడ్కరీ కృతజ్ఞతలు తెలుపుతూ.. దేశ చరిత్రలోని ఓ చీకటి అధ్యాయాన్ని చక్కగా తెరకెక్కించారని కొనియాడారు. ప్రతి ఒక్కరూ ఈ సినిమాను చూడాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కోరడం విశేషం.

కాగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ హయాంలో విధించిన ఎమర్జెన్సీ ఇతివృత్తం ఆధారంగా ఈ మూవీని తీసుకువస్తున్నారు. ఇందిర పాత్రలో కంగనా కనిపించబోతుంది. అలాగే, మరో కీలక పాత్రలో అనుపమ్ ఖేర్ నటిస్తున్నారు. అన్నట్టు బిజెపి నుంచి కంగనా బిజెపి ఎంపీగా గెలిచింది. ఈ క్రమంలో ఆమె ఇందిరా గాంధీ హయాంలో విధించిన ఎమర్జెన్సీ ఇతివృత్తం ఆధారంగా సినిమా చేస్తుండటం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఒకవేళ సినిమాలో ఇందిరా గాంధీని అవమానించే విధంగా సన్నివేశాలు ఉంటే తగిన బుద్ధి చెబుతాం అంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోస్టులు పెడుతున్నారు.



# 'గేమ్ చేంజర్' సినిమాపై కుట్ర



**కోట్లకు కోట్ల రూపాయల** ఖర్చుచేసి గ్లోబల్ రేంజ్‌లో ఇమేజ్ ఉన్న ఒక స్టార్ హీరో మూడేళ్లకు పైగా కష్టపడి చేసిన సినిమా విడుదల రోజు నెట్టింట లీక్ అయితే ఎలా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సంక్రాంతికి గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా శంకర్ దర్శకత్వంలో దిల్ రాజు, శిరీష్ నిర్మించిన ఖిగేమ్ చేంజర్ విడుదల రోజే ఆన్‌లైన్‌లో పైరసీప్రింట్ లీక్ అయ్యింది. దీని వెనుక సుమారు 45 మందితో కూడిన ఒక ముఠా ఉంది. 'గేమ్ చేంజర్' విడుదల ముందు నిర్మాతలతో పాటు చిత్ర బృందంలోని కీలక వ్యక్తులు కొందరికి సోషల్ మీడియా, అలాగే వాట్సాప్‌లలో కొంత మంది నుంచి బెదింపులు వచ్చాయి. తాము అడిగిన అమోంట్ ఇవ్వకపోతే సినిమా పైరసీ ప్రింట్ లీక్ చేస్తామని గొడవకు దిగారు. 'గేమ్ చేంజర్' విడుదలకు రెండు రోజుల ముందు సినిమాలో కీలక ట్విస్టులను సోషల్ మీడియా అకౌంట్‌లలో షేర్ చేశారు. ఇక విడుదలైన తర్వాత హెచ్‌డి ప్రింట్ లీక్ చేయడమే కాదు... టెలిగ్రామ్, సోషల్ మీడియాలో ఆడియన్స్ అందరికీ షేర్ చేశారు. 'గేమ్ చేంజర్' చిత్ర బృందాన్ని బెదిరించిన, పైరసీ ప్రింట్ లీక్ చేసిన 45 మంది మీద ఆధారాలతో సహా సైబర్ క్రైమ్‌లో కంప్లైంట్ చేసింది టీం. ఆ 45 మంది కలిసి ఓ ముఠాగా ఏర్పడి 'గేమ్ చేంజర్' మీద నెగెటివిటీ స్ప్రెడ్ చేశారా? పైరసీ ప్రింట్ లీక్ చేశారా? లేదంటే వాళ్ల వెనుక ఎవరైనా ఉన్నారా? అనేది తెలియాల్సి ఉంది. ఈ కేసును టేకప్ చేసిన సైబర్ క్రైమ్ పోలీసులు ఇన్వెస్టిగేషన్ చేస్తున్నారు. దర్యాప్తు తర్వాత నిజానిజాలు వెలుగులోకి రావాల్సి ఉంది. సోషల్ మీడియా (ట్విట్టర్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్ బుక్, యూట్యూబ్) పేజీలలో ఒక పథకం ప్రకారం 'గేమ్ చేంజర్' మీద పలువురు నెగెటివిటీ స్ప్రెడ్ చేశారు. సినిమా క్లిప్స్ షేర్ చేయడంతో పాటు కీలకమైన ట్విస్టులు రివీల్ అయ్యేలా చేసి ఆడియన్స్ సినిమాను ఎంజాయ్ చేయకుండా చేశారు. సదరు పేజీల మీద కూడా కంప్లైంట్స్ నమోదుచేశారు. త్వరలో ఆ సోషల్ మీడియా పేజీలమీదకూడా చర్యలు తీసుకోనున్నట్లు తెలియచేశారు. ర

14-1pg10.qxd:14-1pg10.qxd 1/1/02 6:31 AM Page 1



# రెండో వన్డేలో.. భారత్ గ్రాండ్ విక్టరీ



## ఐర్లాండ్‌పై 2-0తో సిరీస్ కైవసం

**ఢిల్లీ:** ఐర్లాండ్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో భారత మహిళలు వరుసగా రెండో విజయం నమోదు చేశారు. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా రెండో మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో భారత్ 116 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి రికార్డు స్థాయిలో 370 పరుగులు చేసింది. భారీ లక్ష్య ఛేదనలో దిగిన ఐర్లాండ్ 7 వికెట్లు నష్టానికి కేవలం 254 పరుగులకే పరిమితమైంది. భారత బౌలర్లలో దీప్తి శర్మ 3, ప్రియా మిశ్రా 2, సాధు, సయాలి తలో వికెట్ తీశారు. సూపర్ సెంచరీచో అదరగొట్టిన జెమీమా రోడ్రిగ్స్ ఖిప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుంది. ఇక భారీ లక్ష్య ఛేదనలో కౌల్టర్ (80 పరుగులు) మినహా పెద్దగా ఎవరూ రాణించలేక పోయారు. ఏ దశలోనూ ఐర్లాండ్ పోటీలో లేదు. టీమ్‌ఇండియా బౌలర్లు కట్టుదిట్టంగా బంతులేశారు. అయితే వికెట్లు పడకపోయినప్పటికీ ఐర్లాండ్ వేగంగా పరుగులు సాధించలేకపోయింది. ఫార్బెస్ (38 పరుగులు), డెలానీ (37 పరుగులు), పాల్ (27 పరుగులు) ఫర్వాలేదనిపించారు. అంతకుముందు బ్యాటింగ్ చేసిన భారత్ రికార్డు స్థాయి స్కోర్ (370 5 పరుగులు) నమోదు చేసింది. మహిళల వన్డే హిస్టరీలో భారత్‌కు ఇదే అత్యధిక స్కోర్. జెమీమా రోడ్రిగ్స్ (102 పరుగులు; 91 బంతుల్లో 124) సెంచరీతో చెలరేగగా, ఓపెనర్లు స్మృతి మంధాన (73 పరుగులు), ప్రతీకా రావల్ (67 పరుగులు) హార్లీన్ డియోల్ (89 పరుగులు) హాఫ్ సెంచరీలు బాదారు. రిచా ఘోష్ (10) వేగంగా ఆడే క్రమంలో ఔట్ అయ్యింది. ఐర్లాండ్ బౌలర్లలో ఓర్లా 2, కెల్లీ 2, డెంప్సీ ఒక వికెట్ తీశారు. తాజా విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ మరో మ్యాచ్ మిగిలుండగానే 20తో కైవసం చేసుకుంది. ఇక ఇరు జట్ల మధ్య మూడో వన్డే జనవరి 15న జరగనుంది.

## ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో..
# తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టిన నగాల్



**ఢిల్లీ:** ఆస్ట్రేలిస్ట్రేయన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నమెంట్ పురుషుల సింగిల్స్‌లో భారత కథ ముగిసింది. బరిలో ఉన్న ఏకైక భారత ప్లేయర్ సుమిత్ నగాల్ తొలి రౌండ్లోనే ఇంటిదారి పట్టాడు. ప్రపంచ 25వ ర్యాంకర్, చెక్ రిపబ్లిక్‌కు చెందిన టొమాస్ మఖచ్‌తో మెల్‌బోర్న్‌లో జరిగిన తొలి రౌండ్స్‌లో ప్రపంచ 91వ ర్యాంకర్ నగాల్ 3-6, 1-6, 5-7తో ఓడిపోయాడు. 2 గంటల 5 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో నగాల్ ఐదు డబుల్ ఫాల్ట్‌లు, 20 అనవసర తప్పిదాలు చేశాడు. 19 విన్నర్స్ కొట్టిన నగాల్ తన సర్వీసును ఏడుసార్లు కోల్పోయి, ప్రత్యర్థి సర్వీసును రెండుసార్లు బ్రేక్ చేశాడు. తొలి రౌండ్లో ఓడిన నగాల్‌కు 1,32,000 ఆస్ట్రేలియన్ డాలర్ల (భారత్ కరెన్సీలో 69 లక్షల 94 వేల రూపాయలు) ప్రైజ్ మనీ లభించింది.

# హాకీ ఇండియా లీగ్‌లో.. కళింగపై 5-1 తేడాతో హైదరాబాద్ గెలుపు

### మహిళల హాకీలో ఒడిశా వారియర్స్ శుభారంభం

**ఢిల్లీ:** పురుషుల హాకీ ఇండియా లీగ్‌లో హైదరాబాద్ తూఫాన్స్ జట్టు విజయాల పరంపర కొనసాగిస్తోంది. తాజాగా వేదాంత కళింగ లాన్సర్‌నజట్టుపై నాలుగో విజయం నమోదు చేసింది.



వేదాంత కళింగ లాన్సర్స్ జట్టుతో రూర్కెలాలో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ తూఫాన్స్ జట్టు 5-1 గోల్స్ తేడాతో గెలిచింది. తూఫాన్స్ తరఫున గొంజాలో పిలాట్ (6వ నిముషం, 30వ నిమిషాల్లో) రెండు గోల్స్ చేయగా, మైకో కసెల్లా (21వ నిమిషంలో), టిమ్ బ్రాం డ్ (47వ నిమిషంలో), అర్ దీప్ సింగ్ (54వ నిమిషంలో) ఒక్కో గోల్ సాధించారు. కళింగ లాన్సర్స్ జట్టుకు అలెగ్జాండర్ హెండ్రిక్స్ (5వ నిమిషంలో) ఏకైక గోల్ అందించాడు. ఆరు మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న హైదరాబాద్ తూఫాన్స్ జట్టు 10 పాయింట్లతో రెండో స్థానానికి చేరుకుంది.

**ఒడిశా వారియర్స్ బోణీ..** కాగా రాంచీలో మొదలైన తొలి మహిళల హాకీ ఇండియా లీగ్‌లో ఒడిశా వారియర్స్ జట్టు శుభారంభం చేసింది. ఒడిశా వారియర్స్ 4-0 గోల్స్ తేడాతో ఢిల్లీ ఎస్జీ పైపర్స్ జట్టును ఓడించింది. ఒడిశా వారియర్స్ తరఫున యిబ్బీ జాన్సెన్ (16వ నిముషంలో, 37వ నిమిషంలో) రెండు గోల్స్ చేయగా, బల్జీత్ కౌర్ (42వ నిమిషంలో), ఫ్రీక్ మోయిస్ (43వ నిమిషంలో) ఒక్కో గోల్ సాధించారు.



# భారత్‌లో ఒలింపిక్స్!

### అహ్మదాబాద్ సహా వివిధ చోట్ల విశ్వక్రీడలు

**ఢిల్లీ:** కామన్వెల్త్ క్రీడలు-2010లో బహుళ క్రీడల టోర్నీకి చివరి సారిగా ఆతిథ్యమిచ్చిన భారత్, ఇప్పుడు 2036 ఒలింపిక్స్‌ను నిర్వహించేందుకు తీవ్ర స్థాయిలో ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే ఆ విషయాన్ని తెలియజేస్తూ అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీకి ఓ లేఖను కూడా సమర్పించింది. అయితే అహ్మదాబాద్‌లో ఈవిశ్వ క్రీడలను నిర్వహించాలన్నదే కేంద్ర ప్రభుత్వ ఆలోచన. ఈ క్రమంలో ఒకవేళ బిడ్ గెలిస్తే ఒక్క అహ్మదాబాద్‌లోనే కాకుండా దేశంలోని వివిధ నగరాల్లోనూ ఈ పోటీలను నిర్వహించాలని ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే దేశంలో ఉన్న క్రీడా సౌకర్యాలను ఉపయోగించుకోవాలన్నదే వారి ఉద్దేశం. అయితే ఈ ప్లాన్ ఓకే చేసినా కూడా అహ్మదాబాద్ ప్రధాన కేంద్రంగానే పోటీలు జరుగుతాయని తెలుస్తోంది. ఖర్చును తగ్గించడం కోసం ఏ ఆతిథ్య దేశమైనా సరే ఒలింపిక్ క్రీడలను ఒకటి కంటే ఎక్కువ నగరాల్లో నిర్వహించడానికి వీలు కల్పించే ప్రతిపాదనకు అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం (ఐఓసీ) 2014లోనే ఆమోదం తెలిపింది. అందుకే ఒలింపిక్ ఆతిథ్య హక్కులు భారత్‌కు దక్కితే ఇక ఇక్కడి వివిధ నగరాల్లో ఉన్న క్రీడా వసతులకు తగినట్లుగా ఆయా ఈవెంట్లను నిర్వహించేందుకు సన్నాహాలు జరుగుతాయి. ఎలా ఉంటే హాకీ కేంద్రంగా పేరున్న ఒడిశాలో హాకీ మ్యాచ్‌లను ఆడిస్తారు. అలాగే రోయింగ్ ఈవెంట్లను భోపాల్‌లో, ఆ తర్వాత కనోయింగ్, కయాకింగ్‌లకు పుణె వేదికగా మారనుంది. ఇక క్రికెట్, రెజ్లింగ్, బ్యాడ్మింటన్ లాంటి క్రీడలకు సంబంధించిన వేదికల గురించి ప్రభుత్వం అలాగే క్రీడా మంత్రిత్వశాఖ మధ్య చర్చలు జరుగుతున్నాయి. క్రికెట్ టోర్నీలను నిర్వహించేందుందుకు ముంబయి, ఢిల్లీ, అహ్మదాబాద్‌లు టాప్ ప్రియారిటీ లిస్ట్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. అలాగే ఇండోర్ ఈవెంట్లకు చాలా వరకు అహ్మదాబాద్‌లోని స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదిక అయ్యే అవకాశం ఉంది. పెద్ద మొత్తంలో ఈవెంట్లను ఆర్గనైజ్ చేసేందుకు అవసరమయ్యే అన్ని వసతులు అక్కడ ఉన్నాయి. అయితే ఒలింపిక్స్ నిర్వహణకు సంబంధించిన సమగ్ర ప్రణాళికను అధికారులు త్వరలోనే ఐసీసీకి సమర్పించనున్నట్లు సమాచారం. కాగా 2028 ఒలింపిక్స్‌కు లాస్‌ఏంజిలెస్, ఆ తర్వాత 2032 ఒలింపిక్స్‌కు బ్రిస్బేన్ ఆతిథ్యమివ్వనున్నాయి. అయితే 2036 ఒలింపిక్ నిర్వహణ హక్కుల కోసం భారత్‌తో పాటు దక్షిణ కొరియా, మెక్సికో, ఇండోనేసియా, తుర్కియే, పోలెండ్, ఈజిప్ట్ పోటీ పడుతుండగా, మరి ఎవరికి అవకాశం వస్తుందనేది సందేహాస్పదమవుతోంది.

# ఛాంపియన్ ట్రోఫీకి 6 టీమ్‌లు రెడీ





## తేలని మరో 2 జట్ల ప్లేయర్లు

### ఖరారు కాని భారత్, పాకిస్థాన్ స్క్వాడ్‌లు

**ఢిల్లీ:** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నీకి సన్నాహాలు మొదలయ్యాయి. ఈ సన్నాహాల్లో తొలి అడుగుగా ఇప్పుడు అన్ని క్రికెట్ బోర్డులు తమ జట్లులను ప్రకటిస్తున్నాయి. ఈ ఛాంపియన్స్ ట్రోఫీలో మొత్తం 8 జట్లు పోటీపడుతున్నాయి. ఈ ఎనిమిది జట్లలో 6 జట్లను ప్రకటించారు. పాకిస్థాన్, భారత్ తమ జట్లను ఇంకా ప్రకటించలేదు. ఆతిథ్య దేశమైన పాకిస్థాన్ ఈ వారంలోనే తమ జట్టును ప్రకటించే ఛాన్స్ ఉంది. ఆ తర్వాత టీమిండియా ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఖరారైన జట్లలో దక్షిణాఫ్రికా జట్టుకు సంబంధించి టెంబా బావుమా (కెప్టెన్), టోనీ డి జోర్జి, మార్కో జాన్సెన్, హెన్రిక్ క్లాసెన్, కేశవ్ మహరాజ్, ఐడెన్ మార్క్రామ్, డేవిడ్ మిల్లర్, వియాన్ ముల్డర్, లుంగి ఎన్గిడి, హెన్రిక్ నోకియా, కగిసో రబడ, ర్యాన్ రికెల్టన్, తబ్రెజ్జ్సీ, టాబ్రెజ్సీ డస్సెన్, ట్రిస్టన్ స్టబ్స్ ఉన్నారు. ఇంగ్లండ్ జట్టులో జోస్ బట్లర్ (కెప్టెన్), జోఫ్రా ఆర్చర్, గస్ అట్కిన్సన్, జాకబ్ బెతెల్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్సే, బెన్ డకెట్, జామీ ఓవర్‌టన్, జామీ స్మిత్, లియామ్ లివింగ్‌స్టోన్, ఆదిల్ రషీద్, జో రూట్, సాకిబ్ మహమూద్, ఫిల్ సాల్ట్, మార్క్ విల్ట్, న్యూజిలాండ్ జట్టులో మిచెల్ సాంట్నర్ (కెప్టెన్), డెవాన్ కాన్వే, టామ్ లాథమ్ (వికెట్ కీపర్), కేన్ విలియమ్సన్, రచిన్ రవీంద్ర, విల్ యంగ్, మార్క్ చాప్‌మన్, గ్లెన్ ఫిలిప్స్, డారిల్ మిచెల్, నాథన్ స్మిత్, లాకీ ఫెర్గూసన్, బెన్ సియర్స్, విలియం ఒరోక్ మాట్ హెన్రీ, మైఖేల్ బ్రేస్‌వెల్, ఆఫ్ఘనిస్థాన్ జట్టులో హష్మతుల్లా షాహిదీ (కెప్టెన్), ఇబ్రహీం జద్రాన్, రహ్మానుల్లా గుర్బాజ్, సెదిఖుల్లా అటల్, రహమత్ షా, ఇక్రమ్ అలీఖిల్, గుల్బాదిన్ నాయబ్, అజ్మతుల్లా ఒమర్జాహి, మహ్మద్ నబీ, రషీద్ ఖాన్, ఏఎం గజన్‌ఫార్, నొరల్‌హక్‌మెద్, ఫరూఖీ, ఫరీద్ మాలిక్, నవీద్ జద్రాన్, బంగ్లాదేశ్ జట్టులో నజ్ముల్ హుస్సేన్ శాంటో (కెప్టెన్), ముష్ఫికర్ రహీమ్ (వికెట్ కీపర్), తౌహిద్ హృదయ్, సౌమ్య సర్కార్, తాంజిద్ హసన్, మహ్మదుల్లా, జాకర్ అలీ, మెహిదీ హసన్ మిరాజ్, రిషద్ హుస్సేన్, తస్కిన్ అహ్మద్, ముస్తాఫిజుర్ రహ్మాన్, అహ్మద్, పరిజుర్ రహ్మాన్ టాంజిమ్ హసన్, నహీద్ రాణా, ఆస్ట్రేలియా వన్డే జట్టులో పాట్ కమ్మిన్స్ (సి), అలెక్స్ కారీ, నాథన్ ఎల్లిస్, ఆరోన్ హార్డీ, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మార్నస్ లాబుషాగ్నే, మిచెల్ మార్ష్, గ్లెన్ మాక్స్‌వెల్, మాట్ షార్ట్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, మార్కస్ స్టోనిస్ జంపా ఉన్నారు.

# వాణిజ్యం

# బడ్జెట్‌పై బులియన్ మార్కెట్ ఆశలు..

**ముంబై, జనవరి 13:** ఫిబ్రవరి 1న యూనియన్ బడ్జెట్‌ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే అవకాశంఉంది. అయితే ఈ బడ్జెట్‌పైనే దేశంలో బులియన్ మార్కెట్ రంగం ఆశలు పెట్టకుంది. ముఖ్యంగా బంగారంపై జీఎస్టీ విషయంలో కేంద్ర నిర్ణయంపై ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.యాస్పెక్ట్ గ్లోబల్ వెంచర్స్ ఎగ్జిక్యూటివ్ చైర్‌పర్సన్, ఇండియా బులియన్, జ్యుయెలర్స్ అసోసియేషన్ (ఐబీజేఏ) వైస్ ప్రెసిడెంట్ అక్ష కాంబోజ్ కేంద్రం తీసుకునే చర్యలపై తన అంచనాలను ఇటీవల సోషల్ మీడియాలో వెల్లడించారు. భారతఆర్థికవ్యవస్థ, సాంస్కృతిక వారసత్వంలో బంగారు రంగం కీలక పాత్ర పోషిస్తుందని కాంబోజ్ చెప్పారు. దిగుమతి సుంకాలను తగ్గించడం వంటి పోటీతత్వాన్ని పెంచే విధానాలను తమ ఆశిస్తున్నట్లు వెల్లడించారు. ఇలాంటి చర్యలుఅక్రమ దిగుమతులను అరికట్టవచ్చని వివరించారు. అలాగే గోల్డ్ మానిటైజేషన్ స్కీమ్‌లకు మద్దతు ఇచ్చే చర్యలపై బులియన్ మార్కెట్ కూడా ఆసక్తిగా ఉందని వెల్లడించారు. ఈ కార్యక్రమాలు నిష్క్రియ బంగారం నిల్వల విలువను అన్‌లాక్ చేయడంతో పాటు అధికారిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ గోల్డ్ రసీదుల (ఈజీఆర్ఎస్)లో ట్రేడింగ్‌లో ఉన్న అడ్డంకులను పరిష్కరించేందుకు తక్షణ ప్రభుత్వ జోక్యం అవసరమని కాంబోజ్ అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా జీఎస్టీ సమ్మతిని క్రమబద్ధీకరించడంతో హాల్‌మార్కింగ్ నిబంధనలను స్పష్టం చేయాలని కోరుతున్నారు. కేంద్రం బంగారంపై తీసుకునే మార్పులు ఈ రంగం సామర్థ్యాన్ని విశ్వసనీయతను బలోపేతం చేస్తాయని కాంబోజ్ చెప్పారు. గ్రామీణ పొదుపు, ఉపాధికి అంటే ముఖ్యంగా చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈలు) గణనీయమైన సహకారాన్ని అందించే బంగారు రంగం, స్థిరత్వాన్ని నిర్ధారించే ఆర్థిక విధానాలను కోరుకుంటుందని వివరించారు. గిఫ్ట్ సిటీలో నగల ఎగుమతి కేంద్రాలు, టైర్ 2 నగరాల్లో చిన్న జ్యువెలరీ పార్కులను ఏర్పాటు చేయాలని పరిశ్రమ వాటాదారులు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. ఇలాంటి చర్యలతో బంగారం ఎగుమతులు భారీగా పెంచుతాయని కాంబోజ్ చెప్పారు.



# ఆర్‌బిఐకి రాని రూ.2వేల నోట్లు రూ.6,700కోట్లు

**ముంబై, జనవరి 13:** రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.2000 నోట్లను ఉపసంహరించుకుంటున్నట్లు ప్రకటించి ఏడాదిన్నర దాటింది. అయితే 1.88శాతం కరెన్సీ నోట్లు ఇంకా వెనక్కి రాలేదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జనవరి 1, 2025 న అధికారికంగా ప్రకటించింది. ఆర్‌బిఐ డేటా ప్రకారం, తిరిగి రాని కరెన్సీనోట్లు రూ.6,691 కోట్లు ఉందని తెలిపింది. 2023లో రూ.2 వేల నోట్లను వెనక్కి తీసుకున్నారు. తదనంతరం, భారతదేశంలోని అన్ని బ్యాంకు శాఖలలో రూ.2000 నోట్లను డిపాజిట్ చేయాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. దీని ప్రకారం ప్రజలు తమ వద్ద ఉన్న రూ.2 వేల నోట్లను బ్యాంకులతో పాటు ప్రభుత్వ ఆమోదం పొందిన స్థలాల్లో డిపాజిట్ చేశారు. ఈ పథకం చెలామణిలో ఉన్నప్పుడు మొత్తం రూ.2000 నోట్ల విలువ రూ.3.56 లక్షల కోట్లు. ఇది డిసెంబర్ 31, 2024 నాటికి రూ.6,691 కోట్లకు తగ్గిందని ఆర్‌బీఐ అధికారిక గణాంకాలు తెలిపాయి. అంటే చెలామణిలో ఉన్న రూ.2000 నోట్లలో 98.12 శాతం తిరిగి వచ్చినట్లు ఆర్బీఐ ప్రకటించింది. దానికి సంబంధించి రూ.2 వేల నోట్లలో 1.88 శాతం తిరిగి రాలేదు. ఆర్‌బీఐ అధికా రిక గణాంకాల ప్రకారం దీని విలువ రూ.6,691కోట్లు. ప్రింటింగ్ నిలిపివేత గతంలో 2018-19లో రూ.2 వేల నోట్ల ముద్రణ నిలిచి పోయింది. అంటే రూ.1000, రూ.500 నోట్ల రద్దు తర్వాత ప్రజలకు డబ్బులు అందడంలో ఇబ్బంది ఏర్పడింది. ఈ క్రమంలోనే రూ.2 వేల నోట్లను ప్రవేశపెట్టా రు. ఈ లక్ష్యం నెరవేరిన తర్వాత రూ.2వేల నోట్ల ముద్రణ నిలిపి వేసింది.



# ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ సంస్థలపై చర్యలు!



**ముంబై, జనవరి 13:** ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ దిగ్గజాలు జొమాటో, స్విగ్గీలపై చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు నేషనల్ రెస్టారెంట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎన్ఆర్ఏఐ) సన్నద్ధమవుతోంది. ఈ కంపెనీలు అనుసరిస్తున్న పద్ధతుల ద్వారా మార్కెట్ తటస్థతకు భంగం వాటిల్లుతున్నట్లు తెలిపింది. దాంతో దేశవ్యాప్తంగా వేలాది రెస్టారెంట్ల మనుగడ భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని ఎన్ఆర్ఏఐ ఆందోళన వ్యక్తం చేసింది. ఫుడ్ ఐటమ్స్ డెలివరీ చేయడానికి జొమాటో, స్విగ్గీలు, బ్లింకిట్ బిస్ట్రో, స్విగ్గీ స్నాక్ వంటి ప్రత్యేక యాప్ లను ప్రారంభించాయి. దీని వల్ల మార్కెట్‌పై గుత్తాధిపత్యాన్ని చలాయించాలని భవిస్తున్నాయి. ఇది న్యాయబద్ధమైన పోటీకి వ్యతిరేకం అని విమర్శలున్నాయి. సంబంధిత వినియోగదారుల డేటాను రెస్టారెంట్లతో పంచుకోకుండా పోటీ ఉత్పత్తులను సృష్టించడానికి జొమాటో, స్విగ్గీ పకడ్బందీ విధానాలు అనుసరిస్తున్నాయి. రెస్టారెంట్ డేటాను మాత్రం తమకుఅనుకూలంగా వినియోగిస్తున్నాయని ఎన్ఆర్ఏఐ పేర్కొంది. రెస్టారెంట్ పరిశ్రమ ప్రయోజనాలను పరిరక్షించడానికి అందుబాటులో ఉన్న అన్ని చట్టపరమైన పరిష్కారాలను అనుసరించడానికి కట్టుబడి ఉన్నామని ఎన్ఆర్ఏఐ పేర్కొంది. జొమాటో, స్విగ్గీలు మార్కెట్‌పై గుత్తాధిపత్యం సాధించకుండా నిరోధించడానికి సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయడం, చట్టపరమైన చర్యలు తీసుకోవడం వంటివి చేస్తున్నట్లు తెలిపింది. జొమాటో, స్విగ్గీ తమ వినియోగదారులకు భోజనంతో పాటు ఇతర ప్రత్యేక సేవలందించేందుకు కొన్ని యాప్‌లను ఇటీవల ప్రారంభించాయి. జొమాటో బ్లింకిట్ బిస్ట్రో పేరుతో కొత్త యాప్‌ను లాంచ్ చేసింది. భోజనం,స్నాక్స్, పానీయాలను 10 నిమిషాలు, అంతకంటే తక్కువ సమయంలో డెలివరీ చేస్తామని తెలిపింది.

# నకిలీ రూ.500 నోట్ల హాల్‌చల్!

**న్యూఢిల్లీ, జనవరి 13:** సాధారణంగా బ్రాండెడ్ వస్తువులు, బట్టలు లేదా ఏదైనా ప్రొడక్ట్స్ కాపీ చేసి ఒరిజినల్ వాటికీ అచ్చం జిరాక్స్ కాపీ చేసి అమ్ము తుంటారు. ఇండియాలో నోట్ల రద్దు గురించి మీకు గుర్తుండే ఉంటుంది. మన దేశంలో అతిపెద్ద కరెన్సీ నోటు 2000ను 2016 సమయంలో చలామణి నుండి తొలగించారు. ఇందుకు ఒక ముఖ్యమైన కారణం నకిలీ నోట్లను అరికట్టడానికి, 2000నోటు రద్దు తరు వాత ప్రస్తుతం పెద్ద కరెన్సీ అయినా రూ.500 నోటుకి సంబంధించి సోషల్ మీడియాలో ఒక వార్త చక్కర్లు కొడుతుంది. అదేంటంటే రూ.500 నకిలీ నోటు. అసలు విషయం ఏంటంటే రూ.500 నోటుపై "రిజర్వ్" అనే పదం ఉంటుంది. అయితే అది కాస్త తేడా ఉంది. ఆ నోట్‌ను చూపిస్తూ ఒకతను వీడియో తీసి సామాజిక మాధ్యమాల్లో వదిలాడు. దీంతో సోషల్ మీడియాలో ఈ వీడియో వైరల్ అవడంతో నకిలీ నోట్ల వ్యవహారం వెలుగు చూసింది. ఫేక్ 500 నోట్లను గుర్తించడం గురించి కొందరు ఫోటోలు, వివరాలతో వీడియో లు చేసి అప్రమత్తం చేస్తున్నారు. అయితే ఇవన్నీప్రజల్లో అవగాహన పెంచడానికి మాత్రమే. నకిలీ 500నోట్లను అరికట్టాలంటే వ్యాపారులు, ప్రజలు కూడా ఏదైనా లావాదేవీలు చేస్తున్నప్పుడు జాగ్రత్తగా ఉండాలని, నకిలీ నోట్ల గురించి అనుమానం వస్తే స్థానిక పోలీసులు, అధికారులు తెలియజేయాలని కోరుతున్నారు. రూ.500నోటుపై ఉన్న గ్రీన్ కలర్‌స్ట్రిప్‌ను గమనించండి. దాన్ని కాస్త క్రాస్‌గా చూస్తే బ్లూ కలర్‌లో మెరుస్తూ కనిపిస్తే అది నిజమైన నోట్. ఒక వేళ కలర్ మారకుండా గ్రీన్ కలర్‌లోనే ఉంటే అది ఫేక్ నోట్ అని గుర్తించుకోవాలి. రూ.500 నోటుపై కుడి వైపు ఉన్న నంబర్లు చిన్న సైజులో ఉండాలి. ఒకవేళ ఆలా కాకుండా పెద్దగా లేదా వేరే స్టయిల్‌లో ఉంటే అలంటి నోటు నకిలీ అని కన్ఫర్మ్ చేసుకోవాలి. రూ.500 నోటు ఎడమ వైపు కింద ఉన్న బాక్సులో సరిగ్గా గమనిస్తే 500 అని రాసి ఉండాలి. అలా లేకపోతే అసలైన నోటు కాదని తెలుసుకోవాలి. ఇండియాలో నకిలీ నోట్ల హల్చల్ కొత్తేమి కాదు, గతంలో చాలా నకిలీ నోట్ల కుంభకోణం బయట పడింది. గత సంవత్సరంతో పోలిస్తే ఈ ఏడాది 14.4 శాతం ఫేక్ నోట్లు పెరిగాయని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా యాన్యువల్ రిపోర్ట్‌లో తెలిపింది. దీన్ని బట్టి నకిలీ రూ.500 నోట్లు ఎన్ని ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు.



# ఫేస్‌బుక్ నుంచి వైదొలగుతున్న యూజర్లు

**వాషింగ్టన్, జనవరి 13:** ప్రముఖ సోషల్ మీడియాకంపెనీ మెటా తాజా నిర్ణయం బూమ్ రాంగ్ లా మారింది. సోషల్ మీడియాలో పారదర్శ కత ఉండాలనే స్ఫూర్తికి విరుద్ధంగా మారింది. దీంతో ఆ కంపెనీకి చెందిన సోషల్‌మీడియా ప్లాట్ ఫాంలు ఫేస్‌బుక్, ఇన్‌స్టా యూజర్లు తమ ఖాతాలను డిలీట్ చేస్తున్నారు. సోషల్ మీడియా విస్తృతంగా అందుబాటులోకి రావడంతో సమాచార వ్యాప్తి వేగంగా జరుగుతోంది. అదేసమయంలో తప్పుడు, నిరాధార వార్తలు కూడా వేగంగా జనంలోకి వెళుతున్నాయి. ఈ క్రమంలోనే పలు సామాజిక మాధ్యమాలు 'ఫ్యాక్ట్ చెకింగ్' ప్రమాణాలను పాటిస్తున్నాయి. తమ యూజర్లు పెట్టే పోస్టులకు సంబంధించి క్రాస్ చెకింగ్‌కు ఏర్పాట్లు చేశాయి. ఇందులో భాగంగా ఏదేని పోస్టుపై మిగతా యూజర్లు సందేహం వ్యక్తం చేస్తే సాంకేతికత సాయంతో క్రాస్ చెకింగ్ చేసి నిజాలు వెల్లడించే అవకాశం కల్పిస్తున్నాయి. సోషల్ మీడియాలో పారదర్శకతకు ఫ్యాక్ట్ చెకింగ్ టూల్స్ సాయపడుతున్నాయి. అయితే, మెటా కంపెనీ ఈ ఫ్యాక్ట్ చెకింగ్ వ్యవస్థను వినియోగించకూడదని తాజాగా నిర్ణయం తీసుకుంది. తమ కంపెనీకి చెందిన ఫేస్‌బుక్, ఇన్‌స్టా సహా పలు సామాజిక మాధ్యమాలలో పెట్టే పోస్టులకు ఫ్యాక్ట్ చెకింగ్ మెజర్స్ పాటించబోమని ప్రకటించింది. ఈ నిర్ణయంపై సాంకేతిక నిపుణులతో పాటు ఫేస్ బుక్, ఇన్ స్టా యూజర్ల నుంచి కూడా వ్యతిరేకత వ్యక్తమైంది. మెటా నిర్ణయాన్ని నిరసిస్తూ యూజర్లు తమ ఫేస్ బుక్, ఇన్ స్టా ఖాతాలను డిలీట్ చేస్తున్నారు. ఆయా సామాజిక మాధ్యమాల నుంచి వైదొలగుతున్నారు.




# ఇటిఎఫ్‌లో పెట్టుబడికి ఇదే సమయం!

**న్యూఢిల్లీ, జనవరి 13:** చాలా మంది ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ (ఇటిఎఫ్)లో ఇన్వెస్ట్ చేసి లాభాలు గడిస్తున్నారు. మ్యూచువల్ ఫండ్‌లు, షేర్ల మాదిరిగానే, ఇటిఎఫ్‌లు కూడా పెట్టుబడి సాధనం. ఇక్కడ మీరు బంగారం, ఇండెక్స్, బాండ్ ఇటిఎఫ్‌లు, అంతర్జాతీయ ఇటిఎఫ్‌లు వంటి ఏ రూపంలోనైనా పెట్టుబడి పెట్టవచ్చు. ఇది పాసివ్ ఇన్వెస్ట్‌మెంట్, చాలా మంది మ్యూచువల్ ఫండ్స్ కంటే ఇటిఎఫ్‌లను మంచి పెట్టు బడి ఎంపికగా భావిస్తారు. మీరు కూడా ఇటిఎఫ్‌లలో ఇన్వెస్ట్ చేయాలనుకుంటే పెట్టుబడికి సరైన సమయాన్ని ఎంచుకోవడం చాలా ముఖ్యమని నిపుణులు అంటున్నారు. అందుకే ఇటిఎఫ్‌లో పెట్టుబడిపెట్టడానికి ఉత్తమసమయం ఏమిటో చూద్దాం. ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ సాధారణంగా పదవీ




విరమణ ప్రణాళిక వంటి లక్ష్యాల కోసం మంచి పెట్టుబడులుగా పరిగణి స్తారు. ఎందుకంటే వాటి తక్కువ ఖర్చులు, దీర్ఘకాలికంగా అధిక రాబడిని అందించగల సామర్థ్యం ఉంటుంది. ఇటిఎఫ్ సంబంధిత పెట్టుబడులలో నిపుణులు పెట్టుబడి సమయాని కి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తారు. మీరు ఇటిఎఫ్‌లో పెట్టుబడి పెట్టాలనుకుంటే మీరు ఎప్పుడు పెట్టుబడి పెట్టాలి? అని తెలుసుకోవడం చాలా ముఖ్యం. సరైన ప్లాన్‌ను అనుసరించి పెట్టుబడి పెట్టకపోతే భవిష్యత్తులో నష్టపోయే ప్రమాదం ఉంది. అందుకే ఇటిఎఫ్‌లలో పెట్టుబడి పెట్టడానికి సులభమైన మార్గం కొనుగోలు చేయడం. స్టాక్ మార్కెట్ లేదా ఇటిఎఫ్ ఇండెక్స్ పడిపోయినప్పుడు ఇటిఎఫ్‌లలో పెట్టుబడి పెట్టడా నికి ఇది సరైన సమయం అని నిపుణులు సలహా ఇస్తారు. మరొక విషయం ఏమిటంటే ఈటీఎఫ్ నిజానికి ఒక పాసివ్ పెట్టుబడి, దానిని కొనడానికి, విక్రయించడానికి నిర్దిష్ట సమయం లేదు. కానీ మీరు తెలివిగా ఆలోచించి పెట్టుబడి పెట్టడం ద్వారా మీ పెట్టుబడికి సంబంధించిన నష్టాన్ని తగ్గించుకోవచ్చని సూచిస్తున్నారు నిపుణులు. మీరు 5 నుండి 10 సంవత్సరాల పాటు దీర్ఘకాలం పాటు పెట్టుబడి పెట్టినట్లయితే, మీరు మీ నష్టాన్ని చాలా వరకు తగ్గించుకోవచ్చు. మీరు 23 సంవత్సరాల కాలానికి పెట్టుబడి పెట్టాలనుకుంటే మీరు ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.